శ్రీ

సత్య విజయము.

SATHYA VIJAYUM.

or

TRUTH'S TRIUMPH

The tale of Harischandra in pure Telugu verse

BY

I. PARTHASARATHY CHETTY.

of the Madras Subordinate Medical Service, Penukonda.

FIRST EDITION.

PRINTED BY MESSRS. D. V. KRISTNAN & Co.
at the Ramá Vilasa Press,
BELLARY.

1897.

[*All rights Reserved.*]

Price Re. 1. Postage 2 Annas.

శ్రీ రస్తు.

సత్యవిజయము.

అను

నామాంతరముగల శుద్ధాంధ్రనిర్వచనహరిశ్చంద్రోపాఖ్యానము

ఇది

కోలాహలుండును, ఆంగ్లేయభైషజ్యకర్మచాతురీధురీణుండును,

ప్రస్తుతము అనంతపుర మండలములోని పెనుగొండ

పురనివాసియునగు.

అయ్యనకోట పార్థసారథి శ్రేష్ఠి

విరచితము.

మొదటికూర్పు

బళ్ళారి డి. వి. క్రిష్ణక్ అండుకంపెనివారి

రమావిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపంబడియె.

1897.

దీనివెల రూ ౧—౦—౦ అంచెకూలి ౦—౨—౦

[*All rights reserved.*]

OPINIONS OF THE PRESS
AND
PUNDITS.

శ్రీసత్యవిజయకృతివిమర్శనము.

—※ శ్రీ యాంధ్రభాషా సంజీవని. ※—

చెన్నపురి — హిందూరంజని సం॥ ఫిబ్రవరిమాసము.

సత్యవిజయము — ఇదియొకయచ్చతెలుఁగుపద్యకావ్యము. ఇది, అనంతపుర మండలములోని పెనుగొండలోనుండెడు, మ॥రా॥రా॥ శ్రీ. అయ్యనకోట పార్థసారథిసెట్టిగారిచే రచింపఁబడినది. ఈయది మిక్కిలిచక్కఁగానున్నది. ఇయ్యది సర్వకళాశాలాధ్యక్షులు వీక్షించిరేని, బి. ఏ పట్టపరీక్షకుందెలుఁగునఁబఠనీయగ్రంథముగా నిర్ణయింతురనియెంచెదము.

సీ॥ కన్నడచ్చతెలుఁగునఁగడు నొప్పెడుసత్యవిజయనామ సముచితంబు ఘనహరిశ్చంద్రసత్కథపద్యమయమగుఁ బార్థసారథిబాల్యపరిచితంబు; నగుటనియ్యదిగననచ్చోడు నవనీతఖాండంబనంగను 'బుబ్బుసుబ్బు' భావ్యంబులకబ్బఁబఠింపఁజవ్రులబ్బునెఱవజ్ఞానాగ్నినిజమనియెడి; నేయియుదవెడుసొక్కఁ రూపాయనిచ్చి; కొనుఁడుచదువుకగుణులు పెన్గొండనుండు. సట్టియయ్యనకోటప్పగాబ్బఁబఠరఁగు. పార్థసారథిసెట్టిదౌభవ్యకృతిని.

—:o:—

శ్రీఅముద్రితగ్రంథ చింతామణి.

సంపుటము. 10. నెల్లూరు. జూన్ 1897. సంచిక.

కృతివిమర్శనము.

1. పెనుగొండలోఁ బ్రస్తుతమునందాంధ్రేయ వైశ్యకర్తలుగనుకొనుడ వెలసియున్న మహారాజరాజశ్రీ. అయ్యనకోటపార్థసారథి శెట్టిగారిచే రచి

యింపఁబడిన “సత్యవిజయమను నామాంతరముగల శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చం
ద్రోపాఖ్యానము” విమర్శనమునకై గ్రంథకర్తగారిచేఁ బంపఁబడి మాకార్యస్థా
నమలంకరించె నంతనె మనమిట్లిలకించితిమి. ఇక్కవిపుంగవులుండు మానె
ల్లూరు పట్టణవాసుఁడు రాజకీయోద్యోగమునకై పెనుగొండలోఁగాఁపురమున్న
వాఁడు. కుమ్మరవారిలో నొకకుమ్మరయెల్లయ్యకుఁ దిక్కనవారేరును గ్రంథముల
వ్రాసినట్లగపడును. శ్రీమత్తిక్కనగారు నెల్లూరునందు భారతము రచియించుకాల
మునఁ గుమ్మరగురునాథుండను నొకరుఁడు లేఖరిగానున్నట్లు లోకప్రసిద్ధమైనవదం
తియున్నది. అది యటుండనిండు శ్రీపార్థసారథిశ్రేష్ఠిగారీగ్రంథమును మిగుల ర
మణీయముగ వ్రాసియున్నారు. వీరు శంకరకవి విరచితహరిశ్చంద్రోపాఖ్యానము
ను మాతృకగాఁగొని దీనిని శుద్ధాంధ్రనిర్వచనముగా రచియించియున్నారు. వీరు
కొన్నిస్థలములయందు దానినతిక్రమించి మంచిమార్గములంబోయియున్నారు. అ
ర్ధానుస్వారనియమము న్విడక, రేఫశకట రేఫసాంకర్యములేక, క్త్వార్థకసంధిరా
కుండునట్లు నియమముగా రచించియున్నారు. శైలితోఁబాటు తెలుఁగుసామెతల
నేకములగపడుచున్నవి. శ్లేషగలపద్యములచటచటఁగనంబడుచున్నవి. ఈగ్రంథము
నందలి చమత్కారముంజూపుటకు మాయభీష్టము చొప్పన విమర్శించినఁ బ్రతి
పద్యమును మరలనిందుఁ బ్రకటింపఁబడవలసియున్నదిగాన నాపద్ధతిని విరమించు
చున్నారము.

2. ఈగ్రంథమునందలి తృతీయాశ్వాసమున 20వ మాలినీవృత్తమున “సిరిప
డఁతిబొజుంగా చేవరా కాసిగొంగా” యనియున్నది. బొజుంగనవిటుఁడనివిస్పష్ట
ముగదా. సిరిపడఁతిబొజుంగాయను సంబుద్ధిపరముగానని తోఁచుచున్నది. బొ
జుఁగుశబ్దము భర్తయందుఁ బ్రయోగింపఁబడియుండలేదు. సిరిపడఁతికి విష్ణువు భర్త
గాని విటుఁడుగాదుగదా. అచ్చతెలుఁగురామాయణమున బొజుఁగుశబ్దము విటు
నిపరముగఁ బ్రయోగింపఁబడియున్నది. ఎట్లన,

క॥ సిరులచెలిమగనియడుగునఁ। గరమరుదుగఁబొడిమిము జ్జగంబులయందుక్।
గరగరికనెఱపుజక్కర। విరిఁబోఁడిబొజుంగపాఁతవేల్పులగొంగా॥

అని ప్రయోగింపఁబడియున్నదిగాన నీపదమునుగుఱించి గ్రంథకర్తగారియ
భిప్రాయమును వినుటకుఁ గుతూహలపడుచున్నారము.

మఱియుఁ బంచమాశ్వాసమున 308వ పద్యము.

క॥ ఎందాఁకఁ హోగ్రుజాదీ లెందాఁకఁ గంజాక్షతమినుఁ డిందాకజ్జ॥
బెందాఁకఁ జుక్కలుండునొ యందాఁక కబ్బ మొందునలరుఁ గాతఁ॥

అనియున్నది. దాఁక శబ్దముదనుక యొక్క రూపాంతరముగదా. ఇది ప్రత ప్రకృతికమా లేకకళా. ద్వైపద్యమున రెంటఁ బ్రయోగములు పడుచున్నవి. అందాఁకికబ్బము" అనునపుడు కళగాను పక్కినప్పలముల ప్రమత్ప్రకృతికములుగాఁ బ్రయోగించుటకుఁగలకారణమునువినఁగోరుచున్నారము. ఈగ్రంథమున 1189పద్యములున్నవి. గ్రంథమువెల యంచకూలితోఁ జేరి రు 1—2—0 లు భాషాభిమానులందఱుఁ దప్పక దెప్పించుకొని చదివి గ్రంథకర్తను గౌరవింతురని కోరుచున్నారము

—————— ০ ——————

ప్రభావతి.

కడప 1897సం॥ మే నెల 24 తేది

సత్యవిజయము:—ఇయ్యది అయ్యనకోట పార్థసారధిశాస్త్రియను కవులాలంకారునిచే శుద్ధాంధ్రమునవిర్వచనముగ రచియింపంబడినది- ఇక్కవి వెల్లూరుశంకరకవికృతహరిశ్చంద్రోపాఖ్యానమును మేలుబంతిగఁ గొని నిజపుత్త్ర్యాతింజేర్చి యిర్దానినై దాశ్వాసములుగరచియించినాఁడు- శ్రీమద్రామాయణము నాంధ్రమునరచియించిన మొల్లయనునిక్కులపుగరితకు యిప్పటివఱకుఁగలిగియున్న నద్వితీయత్వమునకు నిక్కవివరుందుహానిదెచ్చె- ఆయమకవిత్వమున ఛందోవ్యాకరణశాస్త్రవిరుద్ధ ప్రయోగములు పలుచోట్లఁ జూపట్టుటంబట్టి యక్కొఁ అంతవాపికొనవాయమయె యీయనగాఁబుట్టిరవింశజుఁడగుట నీహరిశ్చంద్రుచరిత్రంబును లక్షణముగాను- సరసముగానురచియించెనా జూపట్టెడు- ఈకవివ్యవహారదశలోఁదనకుఁగల ఆంగ్లేయభైషజ్య కర్మసంబంధములగు తొందరలెన్నియున్నను నీకృతివ్రాయుటకవకాశముగలిగించుకొనుట మిగులశ్లాఘ్యమైయున్నది-ఈయనకుఁగలయాంధ్రభాషాపాండిత్యమసదృశము- కవితానైపుణ్యమును అర్థసౌలభ్యమును పాకసౌష్ఠవమును నెన్నఁదగియున్నవి- శ్రీకుమారాభ్యుదయకృతికర్తయు వీరునుశ్రీవైష్ణవమతానుసారులయియున్నను నామతమునందు వారికున్నంతపక్షపాతమువీరికిలేనట్లు వారిగ్రంథములో రతిశివసంవాదమున్న, దీనిలోహరిశ్చంద్రుఁడు విశ్వేశ్వరు నిదర్శించుపట్టును జూచినవారికి విస్పష్టమగు- మఱియులోకోక్తులను నా

జముగ నిమిడించుకొను నేర్పు వీరియందు లెస్సగా గనుపడుచున్నది. దీని చతుర్థాశ్వాసములోని శుద్ధనిరోష్ఠ్యసీసము. కంటగిర్చితమణిగణనికరము వీనింజూడ వీరికి చిత్రబంధకవితా నైపుణియును గలిగినట్లు తెలియుచున్నది. అప్పకవిమతము ననుసరించి యితని గ్రంథము నిరసించువారికి గాకపోయినను నిష్పక్షపాతబుద్ధిం జూచువారికి మాత్ర మీప్రబంధము పురాతన గ్రంథములలో వన్నె మీఱుచున్నట్లు గనుపట్టక పోదు.

ఆంధ్రప్రకాశిక.

చెన్నపురి — 1897 సం॥ ఏప్రెలు 14వ తేది

దీనిని రచియించినకవి అయ్యనకోట పార్థసారధిశెట్టి. యీతండు కులాలకులుండు ఇప్పుడు పెనుగొండలో హూణవైద్యమును జేయుచుండువాఁడు. యిదివఱకెందఱో కవులు పూర్వకులు నాధునికులుం గూడ ననన్యోత్కృష్టంబగు సత్యహరిశ్చంద్రుని కథను పురాణమువలెను ప్రబంధశైలిని నాటకముగను రచియించియున్నారు. అందు శంకరకవి విరచితంబగు హరిశ్చంద్రోపాఖ్యానము మొదటిది. దీనియందలి శైలి పురాణశైలిగా నుండును. ఈసత్యవిజయము నందలి శైలి యన్నను ప్రబంధపక్కిం బోనఁగియున్నది. ఇందలి కథాభాగము "ఆబాలగోపాలముగ" మనకుఁ దెలిసినదియయినను దీని నీకవి తేటయగు నచ్చతెలుగున దనకవితాచాతురీధురీణతవలన హృదయరంజకముగ రచియించి యుండుటంబట్టి ఈగ్రంథ మెంతయుఁ జదువఁదగియున్నది. ఇతని కవిత్వము సులలితము. అచ్చ తెలుఁగుగ నుండవలయుననియు నిర్వచనముగా నుండవలయుననియుఁ గట్టుబాట్లేర్పఱచుకొనినను గ్రంథము యొక్కనడక బహుశ్లాఘ్యతరముగా నున్నది. కొందఱు పురాతనకవులవలెగాక యీయాధునికకవి పురాద్యష్టాదశవర్ణనలయందు నమితముగ దేలిపోలయక సమయోచితంబులగు శబ్దార్థాదియలంకారంబులఁ గొన్నిటిని మాత్ర మమితముగఁ బ్రయోగించి నూతనములగు నుపమానాదులఁ గల్పించి యెంతయు రమణీయముగఁ జేసియున్నాఁడు. మొట్టమొదటిదియగు నింద్రప్రభారంగమును వసిష్ఠవిశ్వామిత్రులకోపాటోపంబులను జక్కఁగ వ్రాసియున్నాఁడు. ఇక్కథాభాగముకందుకూరి వీరేశలింగము పంతులుగారిచే వ్రాయఁబడిన హరిశ్చంద్రనాటకమునందలి మొదటి యంకమునం బోలి

యున్నది. వేఁటవర్ణన పెద్దనగారి వర్ణనవలెనున్నది- రెండవయాశ్వాసము అలంకారభూయిష్ఠమయి రసికజనమనోభిరామంబుగనున్నది- అయిన నీగ్రంథమునం దెల్లయుత్తమోత్తమంబగు భాగము నాలుగైదవ యాశ్వాసంబులేయని నొక్కి వక్కాణింపఁదగియున్నవి- ఇందుశోకరసంబు అమితంబు- భీభత్సభయానకరసంబులు చెలువొందియుండుటంబట్టియు లోకోక్తులనేకములు సమయోచితంబుగఁ బ్రయోగింపఁబడుటబట్టియు చంద్రమతిహరిశ్చంద్రులయొక్క దుఃఖము కఠినచిత్తుల మనసులంగూడఁ గరగించునంతటి స్వాభావికముగనున్నది. కాలకౌశికుని కఠినస్వభావము మిగుల నసహ్యముగనుండునటుల కవి బాగుగ వ్రాసియున్నాఁడు- ఈకవి యొక్క కవితామాధుర్యప్రాశస్త్యంబులఁ బ్రకటింపనీయొక్క గ్రంథమే చాలును. చదువఁజదువనితని వాక్కు నిరర్గళమై క్లిష్టరహితమై సొంపుగనియున్నది, ఇతండీయచ్చ తెలుఁగునందు యమకములను వృత్తములను దండకమును సహజముగనుండునటుల కవనము చేసినరీతియెంతయుఁ బొగడఁదగియున్నది- అంత్యప్రాసములును ముక్తపదగ్రస్తములునుగాక శ్లేషాద్యర్థాలంకారములచే నీకవితయను బాలికారత్నమునలంకరించియున్నాఁడు- ఈయనకవిత్వమునందెల్లెడలను రమణీయంబులగు పద్యంబులనేకంబులచ్చటచ్చటఁ గాననయ్యెడి.

:o:

శశిలేఖ.

చెన్నపురి. 1897సం॥ మే నెల 4వ తేది.

సత్యవిజయము అను నామాంతరముగలశుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానమును కులాలకులుండును, ఆంగ్లేయభైషజ్యకర్మ చాతురీ ధురీణుండును ప్రస్తుతము అనంతపురమండలములోని పెనుగొండపురనివాసియునగు మ॥రా॥శ్రీ అయ్యనకోట పార్థసారథిశ్రేష్ఠిగారిచే వ్రాయంబడి మా కార్యస్థానమున కనుపంబడినది- హరిశ్చంద్రకథమనదేశములో నెల్లవారికిందెలిసినదైనందున దీనిగుఱించి వ్రాయవలసిన యవసరమంతగా లేదు- పాకము సరసముగానున్నది- సెట్టిగారికౌశలమును జూపుకొన్నిపద్యములనిటముద్రించితిమి. * * *

గీ॥ పాలబుగ్గలు చేరెల్లక్రాలుగనులు। మొలకమూఁకటులపరంజితళుకుటొడలు।
సిగ్గెఱుంగనిపిఱుఁదులుఁ జిన్నినగవు। లలరనడచెదుఁబడితప్పటడుగులిడుచు॥

గీ॥ ఆలవసిష్ఠునిపద్దేటఁగాఁపి వేరు। వడసెనెవనటంచుఁదలఁచిన, "ఎద్దియాన।
మొదలుచెఱచె" నన్నట్లు నామొదటిపలుకు। ప్రతినకేచేటు నేఁడు పొల్పడఁగనయ్యె॥

క॥ మగవారికంటెమగువలు। తెగువకెవెన నాఱులెట్లు దేరుచురనిచె।
ప్పఁగఁబెద్దలకడవింటిని। దగనీయెడనద్ది నేఁడు తా రాణించెన్॥

సెట్టిగారు ఆస్పిటల్ అస్సిస్టెంటుపనులంజూచుచు, ఆంధ్రభాషమీఁదయింతయభిమానముంగలిగి గ్రంథరచనకువ్యవధికలిగించుకొనిన దెంతయుశ్లాఘనీయము. గొప్పయుద్యోగములందుండువారికినీభాషయందిట్టి యభిమానముండినచో నిదివన్నెకెక్కుననుటకు సందేహము లేదు.

---:o:---

ఆంధ్రభాషయందు శబ్దసామగ్రియత్యల్పమగుట- గ్రంథములరచించుటమిగులకష్టముగనుండును; అయినను నీగ్రంథము బహుశ్లాఘాపాత్రముగ నిర్వహింపఁబడియున్నది,

2. శైలి:—ప్రశస్తములు- కవిసమయసిద్ధములు- మృదుమధురములు-సందర్భోచితభావరసోత్పాదకములు- విస్పష్టార్థసూచకములు- నగు, శబ్దములు, సమాసములు, వాక్యములుంగలిగి హృద్యములగు పద్యములచే నిర్దుష్టభాషాభూయిష్ఠంబును, కదళీపాకవిపాకమహితంబును, శయ్యార్థచిత్ర- శబ్దచిత్ర, స్వభావోక్త్యాదికాభిరామంబును నై మిగులసొంపునంపాదించుచున్నయది. ఈయంశములకన్నిటికి నీగ్రంథమునుండి యనేకోదాహరణములం జూపవచ్చును- గ్రంథమునుశ్రద్ధతోఁజదువనవకాశము లేనివారలు,సులభముగఁజూడనవకాశముగలుగునట్లు- కొన్నిటినిమాత్రమిటఁజూపుచున్నాను- పరిశీలింపుఁడు.

విషయము.	ఆశ్వాసము		పద్యసంఖ్య.
1. శైలి:—	1	...	54- 55- 149-160- 169-170.
	2	...	14-26-74-101-103-105-110-130-131-148-165-177-183-186-193-198
	3	...	4- 18- 126- 160- 173- 193.

	4	... 4-5-14-19-69-76-83-103-104-149-193-208.
	5	... 29-32-33-36-37-45-57-76-114-145-243-253.
2 శయ్య.	1	... 119.
	2	101-103-106-125-129-130-131-172-177
3. శబ్దచిత్రము	1	... 129-170.
	2	... 29-54-55-101-103-149-165-239.
	3	... 158-188.
	4	... 19-76-257.
	5	... 86-94-106-153.
4 అర్థచిత్రము	1	... 1-50-51-61.
	5	... 113.
5 స్వభావోక్తి	2	... 17-130-183.
	4	... 115-169-180.
	5	... 18.

3 కవిత్వధారనిరర్గళప్రచారంబై విలసిల్లుచున్నయది- పద్యములు ప్రయత్నపూర్వకంబుగఁ గూర్పఁబడినవిగాఁ దోఁపవు- శబ్దములు- తాముగాఁదమతమనెలవులనెలకొని, పద్యములుగానేర్పడి, కవికిస్ఫురించినవో యను భ్రమకలుగుచున్నది.

4. అల్లికబిగియనన్యసామాన్యంబై విరాజిల్లుచున్నది- మొదటిమూఁడాశ్వాసములయందలి పద్యములు ప్రౌఢమృదుతరబంధములుగాను, తక్కిన రెండాశ్వాసములయందలి పద్యములు ప్రౌఢతర- మృదుబంధములుగాను దోఁచుచున్నవి.

5. గణవైరళ్యంబును- యతిప్రాససౌలభ్యంబును గ్రంథంబునందంతట నేకరీతిగానిండి, యత్యంతహృదయంగమములై యున్నవి.

6. శబ్దసామగ్రియన్ననో- యాంధ్రశబ్దగ్రామమే- యీకవికిపాసగ్రాసమని రూఢిగాఁజెప్పవచ్చును.

7. ఇతరశుద్ధాంధ్రగ్రంథకర్తలవలెఁగాక, యీకవి తనగ్రంథమునను నిరంకుశ కవిత్వపాండిత్యసూచకములగు ననేకవృత్తములను రచించియున్నాఁడు యిదిమిగులశ్లాఘనీయము.

8. ఈగ్రంథమిదివఱకుఁగల శుద్ధాంధ్రగ్రంథములకెక్కువయని - కాని - తక్కువయని కాని వివరించుటకుందగిన తారతమ్యపరిజ్ఞానము నాకు లేకున్నను, వానితోనిది సర్వవిధములఁ దులఁదూఁగఁజాలియున్నదని మాత్రము నేను నొక్కి వక్కాణింపఁగలను.

9. ఈకవి - నణ - ప్రాసమైత్రి నంగీకరించియున్నాఁడు (2 యాశ్వాసమున 209 పద్యము) - ఇది ప్రమాదవశమునఁ గలిగియుండవచ్చును, మతాంతరమని భావించిన దోషముండదు,

10. కొన్నిపద్యములయందుఁ బాదాదిని అర్ధానుస్వారములును పఁబడియున్నవి. (1ఆశ్వాసము 121-125-138, 2ఆశ్వాసము 18-19.) ఇవి యచ్చుతప్పులుగా నుండవచ్చును. కొందఱిది సరియని భావించి యుండునట్లుం దెలియ వచ్చుచున్నది. పూర్ణార్ధబిందువులు, అన్వర్థమగు - అనుస్వార నామము కలవి - వాఁడు - వీఁడు మొదలగు శబ్దములయందవి యే యక్షరము ననుసరించి పలుకఁబడునదియు సువ్యక్తము కాకున్నను, అతఁడు, ఇతఁడు - మొదలగు వానియందిది పూర్ణబిందువై, తకారము ననుసరించి యుచ్చరింపఁబడి, యాతకారమును గురువర్ణముగాఁ జేయుచున్నది. ఇందువలన నీయనుస్వారములు వెనుకటి యక్షరముల ననుసరించియే యుండునని చెప్పనగు - ఈకారణము చేనట్టి యర్ధానుస్వారములు పాదాంతములయందు నిలువఁదగి యుండును గాని పాదాదియందు నిలువవు.

రొద్దము॥ హనుమంతరావు,
ప్లీడరు, పెనుగొండ.

---:o:---

సీ॥ జల్లిపదంబిడ కల్లుపథంబునఁ దెల్లమిఁ జనునచ్చఁదెలుఁగులందుఁ। దొలికవివర్ణన
ల్దొలఁగక వానికి నన్నె వెట్టు నవీనవర్ణనలను। బాకశయ్యారసభావముల్దఱుఁగని
శబ్దచిత్రార్థపౌష్కల్యములను। దోషంబు లేశము న్దొరయని వ్యాకృతి నలయలం
కృతిలక్షణానకృతుల..। కృతులకే కాక కృతులిటు కృతములగునె। యగును గద
పార్థసారథి యగుటఁ దనకు। సత్యపూర్వవిజయపరిష్కర్తయగుచు। మఱి సదార్జ
నకీర్తి చేమలయునగుట॥

పంచాంగం. దేవరాజపెరుమాళ్,
తెలుఁగు పండితుఁడు,
S. P. G. College Vepery, Madras.

శ్రీలక్ష్మీనృసింహాయనమః.

క॥ అయ్యనకోటాన్వయభవుఁ। డయ్యనవద్యగుణమణిగణాప్తిన్ సిరిన్ ।
న్నయ్యనగుపార్థసారధి । యయ్యనడపెసత్యవిజయమచ్చతెనుఁగునన్ ॥

క॥ సత్యహరిశ్చంద్రకథన్ । సత్యాధిపసత్యధీశసత్యవులక్ష్యన్ ।
సత్యవిజయమనుపేరన్ । సత్యాచ్ఛాంధ్రోక్తిఁబార్థసారధిసెప్పెన్ ॥

క॥ ధరశుద్ధాంధ్రగ్రంథము। లరుదగుటంజేసికవులకక్కఱబ్బమ్ముల్ ।
విరచించుశ్రీలక్ష్మీ। నరసింహుఁడొసంగుగాతనవసత్కరుణన్ ॥

గంజాముమండలము
పర్లాకిమిడి,

ఇట్లు,
మచ్చ- వేంకటకవి.

19—4—1897. శ్రీశుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్రాద్యనేక గ్రంథకర్త.

———:0:———

సీ॥ ముచ్చటగానున్నదచ్చతెనుంగిది, కతయన్నఁబుణ్యంపుఁగలిమికాదె । పదము
లన్నసొరసాస్పదములు, భావంబు భావరంజనమయివఱలుచుండు । శబ్దాద్య
లంకారసారస్యమునమించు నర్థగౌరవతచేనధికతఁగను । పద్యపద్యమునం
దుఁబరఁగులోకోక్తులు వృత్త్యనుప్రాసంబువిస్తరిల్లు॥

గీ॥ సొరకవిపార్థసారధిభూరికీర్తిఁ। గంటివిదినీపురాకృతకర్మఫలము।
మించెనీకృతితెనుఁగునమిన్నయనఁగ। హెచ్చుపల్కనదిమొగమిచ్చకమగు॥

క॥ ధాత్రినినీదగుసత్కృతి। చిత్రచమత్కృతులవెలసిచెల్వొందుక్రియన్ ।
మిత్రమ, నీదగుకీర్తియుఁ। బత్రిరఘునికృపనుబ్రబలిప్రస్తుతికెక్కున్ ॥

బళ్ళారి,

కోలాచలం శ్రీనివాసరావు,
2దు గ్రేడు ప్లీడరు.

———:0:———

సుధీరత్నమా॥

భవత్ప్రేషితంబగుసత్యవిజయంబను నామాంతరంబుచేఁ గ్రాలెడుశుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానంబను కావ్యరత్నంబునేనంది సంతసించితి. అదిమృదుమధురపదసందర్భములుగలిగి చక్కనిస్వభావోక్త్యాద్యలంకారములచేతను, మహాకావ్యోచితవర్ణనలచేతను శ్లాఘ్యతరమగు కవిత్వశైలిచేతను జెన్నొంది తెలగనార్య కూచిమంచితిమ్మకవి వరులకవిత్వముననుకరింపుచున్నయది. ఇట్టిశు

ర్థాంధ్రగ్రంథములఁగలశాలాధిపతులు ప్రథమశాస్త్రపరీక్షకుం బఠనీయములుగ చేర్చ అచుటొప్పగునని నాయభిప్రాయము.

బళ్ళారి, } ఇట్లు తమ నెచ్చెలి,
శ్యామజి. ఆనందరావు.

———:o:———

సన్మార్గబోధిని.

Bellary, 28th August 1897.

REVIEW.

ఓం.

ఈ యిహలోకమునందు మానవుల కనుభవింపదగిన యానందములలో కావ్యామృతరస పానానందము ముఖ్యమని యార్యులు చెప్పియున్నారు. అటులుండ, ఈ సత్యవిజయంబను గ్రంథపఠనముచేత యట్టిఆనందమును పొందుదుమోయను సందియంబువలదు. ఏలయనదీనినిరచించిన మ-రా-శ్రీ, (I. Parthasarathy Chetty) అ. పార్థసారథిశెట్టి అనువారు, సర్వజనానందకముగా జేసినవారేగాని తనపాండిత్యమును లోకమునకు వెల్లడిజేయపూనుకొన్నవారు కారు. ఈ భావము ఈ కృతినిపఠించిన తెలియఁదగును." ఇందుకు నిదర్శన మీగ్రంథమును పామరజనులకుఁదెలియునటుల వ్రాసియుండడమే. ఈగ్రంథమునందలి పదలాలిత్యము, పాకవైలక్షణ్యము, శబ్దసౌష్ఠవంబు తత్తద్ఘట్టోచితాన్యాద్ర్యశానవద్యఛేక పదార్థాభినివేశ చాతుర్య సాహిత్యము, తత్తద్వర్ణన సందర్భసముచిత సాభిప్రాయ పద్యములును గొనియాడదగియున్నవి. ఇందుకునిదర్శనములైన నీక్రింద కొన్నిపద్యములు వ్రాయబూనెదము.

సీ॥ కడిమిరాపులుదండ నడరనుంటిమి కానఁగడిమిరావులుదండ నడరఁగలిగె,
నెత్తమ్ములఁదలిర్ప నేర్చియుంటిమికాన నెత్తమ్ములఁదలిర్ప నేర్పుగలిగె। వే
గులుగనుసన్న వెలయునుంటిమికాన వేఁగులుగనుసన్న వెలయఁగలిగె।
లేఁకలుదరిఁగ్రాల వీఁకనుంటిమి కానలేకలుదరిఁగ్రాలవీకగలిగెఁ।
గంటెపైదలిమన్నెరికంబుపదవిఁ। దొలఁగివచ్చియు నయ్యాదిగలిగె మగుడ।
నమచునేరుపుఁబలుకుల ననుఁగుఁజెలియ। నడజడిదొలంగ నడజడినుడిపి
మఱియు॥

సీ॥ కరలార నీటిజక్కరలార మీరైనఁ జూపరే నాముద్దుపాపనిందు। దగులార
చెంచుసౌదరులార మీరైననరయరే ననుగన్నయనుఁగునిందు। మఖులారర్నే
యద్రిమ్మరులార మీరయినఁగానరే నాపేలికందునిందు। గడులార మెకిపుసం
గడులార మీరయినఁగంటిరే నాకూర్మికొన్పునిందు॥ కొమ్మలార నిరాహారికొ
మ్మలార। మావులార సెజాగాడ్పుమావులార। దారులార జగాజడదారులార।
ఏడనున్నాఁడొ యెఱిగింపరేకొ మారు॥

సీ॥ చిగురాకుతలిమంబుఁ జిన్నబుచ్చెడు నీదునునుగేలు గవకె యిప్పెనపుగంట్లు।
సెత్తమ్మితూండ్లమన్నింపనినీదుకై దండలకాయిట్టదడపుగట్లు। పూదుమారంబిం
తపొలయనోర్వనినీదు నంజలకాయిట్టియరిదితాళ్ళు। అలరింతమోవఁజేరల
యు నీజిగిమేనికాయిట్టి కడిఁదిపగ్గంపుటురులు॥ అనయమునవళ్ళసైనిండ్లనం
తిపురిని। గలిమిమెలఁగెడు నీకెయీావెలుచపాటు। కటకటాయల్ల తొలిజన్ని
గట్టువాతెఁత। దరమెతప్పింపఁ బుడమినెవ్వరికినేని॥

చ॥ అనియనిఁదీయువాని ననునారయరేయని వేఁడువానిఁజి। వ్వనుబులునంటు
వానిఁగయివాలిడకే మఱువానిఁబోవఁగాఁ। బనుపదునేను నేఁడరయంబైద
డలి, నందున నాలి, నేతెఱం। గునఁగొలనాక యక్కడిఁదికొంతమునకా దెగ
టార్తునక్కటా॥

ఉ॥ ఏటికివేల్పుఁ బోనికడకేగితి, నేగితిఁ బో, యతండునం। దేటికినిక్కువంబుపలుకె
త్తెనొ, యొత్తెనుబో, వసిష్ఠుఁడం। దేటికి వీనినెక్కువగసెంచెనొ, యెంచెనుబో,
యెఱుంగకే। నేటికినామికన్ బ్రతిననెన్నితిఁ గల్లరివీనిఁజేయఁగన్॥

తాత్కాలికపు స్థితినిఁబట్టిచూచిన భూమండలమంతయు రాజభాషయైన హూణభాషాచ్ఛాదనమై యున్నదనుట తెల్లంబైనవిషయము. హిందువులు మన స్వదేశభాషలయిన ఆంధ్రద్రవిడము మొదలయిన భాషాపదనములను మూలకుఁద్రోచి, విశేషముగా తమయొక్కయు, తమసంతానములయొక్కయు కుశలత్వమును హూణభాషాభివృద్ధియందే తనమాతనువిడిచిపెట్టి లంజ తల్లినిగౌరవించురీతి, ఉపయోగపరచుచున్నారు. ఇటువంటికాలములో ఈ సత్యవిజయంబను గ్రంథంబుబయలుపడినది ఆశ్చర్యమయినఅంశమై కొనియాడదగియున్నది. పూర్వపుకవీశ్వరులచేత రచియింపబడిన అన్ని కావ్యములలో శుద్ధాంధ్రమున రచియింపబడినవాటిసంఖ్య మిక్కిలికొంచము వాటిలో నిర్వచనరూపముగా నుండునవి లేనేలేవనితోచుచున్నది. ఇప్పుడుండు శుద్ధాంధ్రకావ్యములన్నియు

ఆధునిక కవులచేతరచింపఁబడినవి. అటుండ ఈ గ్రంథముశుద్ధాంధ్రనిర్వచన రూపమైవ్రాసియుండుటచుఁబట్టి ఈ గ్రంథకర్త వాణీకటాక్షమును బొందినవారై నెగడువారుగానున్నారు. ఏరివంటివారు యికకొందరు శ్రమపడి మనస్వదేశభాషలనుఅభివృద్ధిచేయుదురని నమ్మియున్నాము. పాపీచిరాయుః, సుకృతీ గతాయుః అనుటకువిరోధముగా, విశ్వాత్మకుడయిన యాపరమాత్మ, ఈసత్యవిజయపుగ్రంథ కర్తలయిన మ-రా-శ్రీ, పార్థసారధిశెట్టిగారికి ఆరోగ్యములనిచ్చి యిటువంటిగ్రంథములనింకయునేకము వ్రాసి లోకమునకుపకారమొనర్చి, యెల్లర స్వదేశాభిలాషులుగఁజేయుటకు ప్రోద్బలపరచవలెనని ఆ పరమాత్మనుకూర్చి వందనములొనర్చుచున్నాము

C. R. N,
Bellary.

:o:

— * శ్రీమతే రామానుజాయ నమః * —

ఉత్పలమాలిక

శ్రేష్ఠకవిత్వనవ్యమణిసింధువతంసము పార్థసారథి।
శ్రేష్ఠికృతంబుఁదత్కవివరేణ్యసమర్పితకావ్యసన్మణి।
ప్రేష్ఠముఁగేవలాంధ్రమునరీణవచోవిభవాతిరేకబృం।
దిష్ఠమునందినందితమతిజ్ఞనరవిజ్ఞబరియించినాఁడనే।
నిష్ఠనుదత్ప్రబంధమకనిష్ఠమనన్యకృతినాదినుండిభ్రా।
జిష్ఠము సాధువృత్తతతిచే స్తవనీయగుణక్రియాళిభా।
యిష్ఠముచిత్రచిత్రతరసైకవిధాద్భుతసద్రసాళిబం।
హిష్ఠము సౌమనస్యజనతేడితభాస్వదలంక్రియాళిబృం।
దిష్ఠము చూడఁజూడఁగమ్రదిష్ఠమనోహరవాక్యపుంజసా।
దిష్ఠము బంధరీతులఁబ్రథిష్ఠముగర్భకవిత్వనైపుణీ।
స్థేష్ఠము దోషరాశికిదవిష్ఠముచిత్రకవిత్వచాతురీ।
ధ్రేష్ఠము శ్రీవిలక్షణసుశిక్షితశిష్టప్రయోగయోగవ।
గ్రిష్ఠము ధీభ్రశిష్ఠహితరీతినిలక్షణలక్ష్యకోటనా।
ల్పిష్ఠము పాతకాళికిఁద్రపిష్ఠమటంచుఁదలంచువాఁడక్షే।
పిష్ఠప్రధావిధానసయవిష్ఠగతిజ్ఞసుధురీణమూర్ఖసే।
దిష్ఠచరిష్ణుసాటనుబత్రిష్ఠఁగనజ్ఞధరసందియుంబె, క్షో।

దిఙ్గుణాంకులై తమప్రతిష్ఠకుగాఁ బరకావ్యదూషణల్।
నిష్ఠురవృత్తిఁ జేయునవినీతులు లేనివిశిష్టశిష్టసత్।
గోష్ఠులవాసివన్నెఁగని తోరముగాఁ గధరిత్రిపై నిదా్రి।
శిష్టశుభంబుఁ గూర్చుఁ గవికిన్ గృతిభర్తకృపావశంబునన్॥

కం॥ విశ్వామిత్రుఁడుదక్కఁగ
విశ్వంబున నెవఁడుసత్యవిజయము రోయున్।
విశ్వామిత్రుఁడుదక్కఁగ।
విశ్వంబున నెవఁడుసత్యవిజయము రోయన్॥

ఉ॥ తిమ్మనయాంధ్రసత్కృతులఁదీరిచి తీరిచి నేర్చినట్టిపా। కమ్మునబార్థసారధిజగన్నుతరీతినిదొట్టతొల్తనే। న్వమ్ముగఁజేసికోఁగలిగెఁ జంద్రమతీశుకథన్ దెనుంగుప। ద్యమ్ములవ్రాసి, సత్యవిజయమ్మన సౌరికృపావశంబునన్॥

ఇట్లు
సుకవిజనవిధేయుఁడు,
వావిలికొలను సుబ్బరావు.

వైజయంతి. *Septr, & October. 1897.*

కృతివిమర్శనము — సత్యవిజయము.

మ-రా-రా-శ్రీ, అయ్యనకోట పార్థసారధిశ్రేష్ఠిగారిచే రచితమైన సత్యవిజయంబను శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానముఁ దత్కృతికర్తగారివలనం గృతజ్ఞతాపురస్సరంబుగఁ గైకొంటిమి. శుద్ధాంధ్రనిర్వచననియమ వాగురాబంధనంబులకు లోఁబడియునిక్కవి నిజానుపమరచనాపాటవంబు తేఁటవడ నీకృతిమణి నాంధ్రజనులకొసంగి కృతార్థులగుటకు సంతసించితిమి ఇక్కావ్యంబునందలి శైలియెంతయు హృద్యంబై వఱలుచున్నది.

వర్తమానకవితిలకస్తుతిపద్యంబిందుం బొడగాంచుచున్నది.

తే॥ ఇప్పటికయీనరులమఱిమెప్పుఁగన్న, కందుకూరివీరేశలింగమునకెరఁగి
పార్వతీశ్వరశాస్త్రికిబత్తిసలిపి, మదినివేంకటరత్నశర్మనుదలంతు. పు. ౩ ప. 14

అసమానశేముషీవిభవులగు నిక్కవిత్రితయంబును వినుతించు నిప్పద్దియంబే కృతికర్తగారియార్జవంబును, గుణాగుణవివేక పరిజ్ఞానవిచక్షణత్వంబుఁ జూపుచున్నది.

తనయోషిద్రత్నంబు నొక్కకటికిపాఱునికి విక్రయించియుఁ దానొకచండాలునికి సేవకుండయి శ్మశానవాటి నెలకొని నీచవృత్తిఁ జరించుచుండియుఁ సత్యవ్రతంబు రసనాగ్రంబునఁ బొరయుంపనిచ్చగొనక యార్తరక్షకుండగు దేవదేవుండె దిక్కుగుంగాతమని కాలంబుఁ బోఁదట్టు నచ్చండాంశుకులమండనుబిట్టుడికింపఁ దలపోసి యాగాధిపట్టి కట్టిఁడియయి యామహీధవునకుఁ బుత్రవియోగజనిత చింతానలంబును గూర్చియుఁ దనివొందక యాచంద్రమతీసాధ్వికొక్క యపవాదంబు గల్పించి యతనిచేఁ దత్సతీశిరంబుఁ దెగవేయనుంకింపుడాముకుందుం డెడందఁగరుణించి యింకనొప్పరికించుట తగదని కడలివెడలి కడువడిం జంద్రమతీ రక్షణార్థంబా శ్మశానవాటికకు నేగుదెంచువైఖరి యీక్రిందిపద్దెంబుల వర్ణితంబులయ్యె.

మ॥ సిరికిం జెప్పఁడు, చిందముం గనఁడు, వాసిం జుట్టువాలుంగొనం
డరయం డొద్దబలంగముం, గరుడిడాయం జీరఁ డొక్కింతయేఁ,
గురులం దీర్చుకొనండు, సాల్వొడలఁగీలొక్కల్పండు, కేల్సాఁచుకొం
చరితిం జంద్రమతిం ద్రిశంకుచ్ఛొఱనొయ్యం బ్రోవవిచ్చేయుచోఁ.

పు. 199ప 214

ఉ॥ వెన్నునివెంట, లచ్చిసిరివెంటవటారుజలంగమాపయిం
బ్రన్ననఁబక్కిఱేఁడు, నటవానిపయిం సుడివాలు నాబడిం
గ్రన్ననఁజిందముం మొదలుగాఁగలయత్తెలిదీవిపాశమే
పన్నిననివ్వెఱం వెడలివచ్చెనువచ్చినఁజూచిగుంపులై. ప. 215

క్రీడార్థంబు కాసారంబుఁ జొచ్చినకరణీనాథుండు నక్రదంష్ట్రావిటంకంబులకుఁ జిక్కి విడిపించుకొననేరక ప్రపన్నభావంబు దేఁటపడ నాఘొనలితోడి పోరు మాని యుచ్చలితశుండాదండుండయి మునిమండలాఖండలాదులకును రక్షకంబులును, నతజనార్తిలతాలవిత్రంబులునగు వైకుంఠవాసుపదకంజంబులం భక్తిపురస్సరంబుగఁదలపోయుతఱి నాచతుర్భుజుండు కరుణించి కరివరదుండయి కాసారతీరంబున నావిర్భవించు ఘట్టంబున నాపోతనామాత్యుఁడు భాగవతపురాణంబున రచించిన పద్దియంబు లిచ్చట జ్ఞప్తికివచ్చుచున్నవి.

ఇట్టి నూతనగ్రంథములఁ బరీక్షలకుఁ బఠనీయంబులుగఁ జేసి తత్కవివ రేణ్యులనింకయుం గావ్యంబులను రచింపఁ బ్రోత్సాహపఱుప మనసర్వకళాశాలాధిపతులు దొరకొందురని కోరెదము.

ఇక్కవివర్యులశైలీ రామణీయకంబుఁ దెలుప నొక కొన్నిపద్యంబుల నిందుదహరించెదము.

సీ॥ గొనబుమీఱఁగనల్లుకొనియున్నపువ్వంపుటీరంబుఁ బడకటిల్లెరహింప
లలిఁగ్రిందఁ బ్రాఁకుమల్లెలపూలజొంపంబు తలిమంపుఁబాన్పైచెలువుగొలుపఁ
బొన్నగున్నలయందెప్రోవుపెనంగినడంబుపూవిల్తుకయ్యంబుఁ దెలుప
నాగఁగొమ్మలనుగ్రమ్ముచిగురుగ్రొమ్మొగ్గలువాడమునైపులకల పొలుపుజూపఁ
దలిరుఁదిండులసులిగెలుక్కపలుకుగాఁగఁ, జెలఁగునన తేనెసోనమై చెమటగాఁగ
నొలయుపయ్యెరపెడలునిట్టూర్పుగాఁగఁ, గలసిరయహా,మనివలంతికానచెలియు.

పు. 22

చ॥ తఱియను నేఁతగాఁడు దొలిదానొడఁబడ్డవితంబుదోఁపని
నైఱవకు వెన్నెలన్ జిలుఁగుఁదెల్లని రెంటను నేసి వెండిపూల్
కొఱలఁగనంతటన్ బయఁటకొంగున మెల్లరిఁదమ్మినల్లినా
పఱలెను చుక్కలున్ నెలయు వాసిగ నాకనమందు నత్తఱిన్. పు 29 ప. 164

P. S. CHARLU.

—o:—

No. 4, Mallikeswaran Covil Street, Madras,
29th September 1897.

Dear Sir,

I have not had time to read your "Satyavijayam." On receipt of your reminder, I have read portions of it in order to form opinion. I am extremely happy to say with confidence that your work is sweet and readable, possesses much poetical merit, exhibits good taste and highly repays perusal. It is a happy exception to the general run of insipid literature now issuing from the press. The restriction of "Suddhandra" a very unhappy one in the case of other writers generally, one which is held up as an excuse for all short comings, is in your case under perfect and admirable control. In short, I seldom liked contemporary literature, but I like your work very much.

Yours very truly,
(Signed.) V. VENKATARAYA SASTRY,
Senior Sanskrit Pandit, Christian College,
Madras.

Printed at the Rama Vilasa Press :—Bellary.

OPINIONS OF THE PRESS

AND

PUNDITS.

శ్రీ సత్యవిజయకృతివిమర్శనము.

సత్యసాధని.

Madras, 30 November 1897.

గ్రంథవిమర్శనము.

సత్యవిజయము, అను నామాంతరముగల శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానము:— ఇయ్యది ప్రస్తుతము (అనంతపుర) మండలీపుర మండలములోని (పెనుగొండ) బృహచ్ఛైలమునందాంగిలేయ భీషాశాస్త్రము నం దాధునికము న్నీలచే నెన్నికంగని తద్వృత్తి నవలంబించియుండు కులాలకులావతంసమగు మ-రా-రా-శ్రీ, అయ్యనకోటయను గృహనామముగల పార్థసారథి శ్రేష్ఠిగారిచే మాకు పనుపందిలకించి మంచికైతయని యెన్నితిమిగాన మాయభిమతంబు నొకింత యిటనుగ్గడించెదము. ఈయున్న కబ్బంపుకుమ్మలైయనందగు పొల్లయు, తిగకంటి భానికీడగు తిక్కన్నగారికి లేఖకులుమెచ్చునట్టి లేఖరియనగు గురునాథుండను నై కవివంశజులగుటం జేసి యిక్కవికృతిమొనర్చుట నవీనంబుగాదు. అయినను నికబ్బంబబ్బురంబై వెలయుచున్నది. అచ్చతెలుంగున శబ్దజాలంబు మిక్కుటంబుగలేనికతన యనేకులు శుద్ధాంధ్రగ్రంథంబులు రచించుపనిని నాపుకొనిరి. ఇ తండికాలంబున శుద్ధాంధ్రగ్రంథంబులన్వరచించినవారికన్న వన్నెకెక్కునట్లు రచియించినది యత్యంతశ్లాఘనీయము. మఱియు రాచకార్యంబులందు కాలంబెల్లం గడుపవలసిన నీకంఠమింతటి రూపికతో దనకుం దీనికమైనకొంచెపుసేవను

ఊరకపోనీయక సత్కార్యంబునందే వినియోగపఱిచిన వీరి సాహసంబునందఱు నచ్చెరువొందునట్లు చేయుచున్నదిగాన నిక్కవి నెంతయుఁ గొనియాడందగియుండుటంబట్టి దీనినింతటితో విరమించి కవిత్వవిషయముం గూర్చి మా యభిమతంబు నొకింత ముచ్చటించెదము.

ఇందలి పద్యంబుల యల్లిక ధారాళంబుగను శబ్దవైచిత్రి ప్రకరణానుసరణ బద్ధంబుగను, రసంబు సమయానుసారంబుగను, పాకంబు పరిపక్వాంశుమత్ఫలా పాకంబుగను, సందర్భోచిత పదయుక్తంబుగను, అలంకారసంయుతంబుగను, కావ్యజనానుమోదంబుగను, సమ్మిళితంబై చదువఁజదువ నింపు పుట్టించుచున్నది.

ఈ కవి పాండిత్యాతిశయంబు నీదిగువనుదహరించిన సత్యవిజయంబునందలి యొక్క పద్యంబువలన దేటపడఁగలదు.

గీ॥ విన్నకల్యాణంబునను పఱివెజ్జుమందు।
నూఁదినాఁ జంగఁ జెదరిన పాదరసపు।
గుళిగెలనఁ జుక్కలమరెను కూర్చి కలువ।
నిడిన వెన్నయనన్నెలపొడపు దోఁచె॥

ఇట్టి నిరుపమ ప్రబంధంబును మన విద్యాశాఖవారు బి-ఏ-పరీక్షకుఁ బఠనీయ గ్రంథముగా నుంతురని నమ్మెదము. మఱియు నిక్కవిమతంబును మా పద్యంబు వలనఁ గనుఁడు —

సీ॥ తేటమాటలతోడ నీటు గాఁదనకృతు ల్వ్రాలి సేయ మదినెంచి తెలుఁగు నేర్చి।
రాజులసభలలో రాజిల్లగా నెపభావించి యాంగ్లేయభాష నేర్చి।
రోగసంకలితుల భోగభాగ్యులఁ జేయఁదలపోసి వైద్యంబు నెలమి నేర్చి।
సత్యవాక్ప్రౌఢిమ సాటింపఁగా నిడె సత్యవిజయకృతి నల్ప నేర్చి॥
గోపరుమెఱుఁగ నయ్యనకోటి పార్థ।
సారథి శ్రేష్ఠి శ్రేష్ఠుఁ డా నరసజనులు।
చేతులారంగ నెత్తంగఁ జేసెనౌర।
వేత్తనంతాన సత్కృతి ప్రేమనిటుల॥

———:0:———

ERRATA.

పుటల సంఖ్య	పంక్తి సంఖ్య	తప్పు	ఒప్పు
3	4	పగలుహొల్చి	పగలుఁగొల్చి
		గొనంఘలందోర్చి	గొనఁబులఁదోర్చి
5	21	యుప్పు। డిండురాయల	యుపుడు। కృష్ణరాయల
7	19	దోడొ్కనడుఁ	దోడొ్కనచుఁ
8	19	నగర్డు గల	నగర్డుఁ గల
	19	జాజీనచిల్క	జాజీనఁజిల్క
10		వటవ సీసపద్యములో మొత్తుక లోవదలిపెట్టఁబడిన మూడవ పాదము	చెలువలో లేకయుండఁపుఁగలు వలొకొ్కని।
11	22	కంబునంగ	కంబువంగ
12	10	లాలయుఁ	లడరఁ
	18	యొడనక్ గలయుండే	యొడనయునక్ గలండె
16	10	బుడిమిక్	బుడమిక్
22	6	తలిమంపుహానవై	తలిమంపుఁబానవై
23	19	గొలుపుకీటను	గొలుపుపీఁటను
	21	దాదెలిని	దాఁదెలిని
27	4	కుస్సారగట్టిన కెంపుచీరలేము	చెస్సారఁ నాట్చెడు కెంపుఁజీర లేము
32	2	జోఁకొర్చెదునూడాకొవ్వ	జోకొర్చెదునూడాకొఁవ్వు
34	17	రాకరులు	రేఁకరులు
36	1	యాకరులు	యేఁకరులు
	10	లెర్పరచి	లెర్పఁటచి
	17	నలసందులుక్	నలసందెలుక్
37	18	డాత్తారు	డాల్గారు
	21	మ॥	మత్తకోకిల
38	4	గలగొట్టు	గలిగొట్టు
	15	ఊరములఁ	నీరములఁ
	19	మొకము	మెకము
40	24	బొట్టి	చెట్టి
41	13	చిరికె	జిరికె
	14	రుటాలుపులుల	రుటాలిపులుల
	2	వసిను	వసిష్ఠ

46	16	పతి	పలఁతి
48	17	తపసి	తబిసి
49	15	కూరుమిటఁ	కూర్కుమిటఁ
56	8	నలవడ	నెలకొన
	33	నింతిఁగొమరునితోఁ	నింతిగొమరులతోఁ
57	7	నట్టువుల	నట్టువల
	18	ప్రోకఁ	పోఁక
58	6	జమిల	జమలి
59	14	నింపునీ	నింపుటీ
60	15	విటుతం	విటతటం
61	3	వాల్చ్యాపుతూపులు	వాల్చ్యాపుఁదూపులు
	21	చక్కదనము	చక్కఁదనము
65	5	ప్రచ్చెనద	ప్రచ్చెదన
67	2	ఁజేసే	ఁజేసె
74	1	బడంతియుక్ తబుసు	బడంతియుక్ దబుసు
82	18	వాసిక్	సానల్
88	23	గాళా	గాళ
114	10	వెలివాఁడ	వెలివాడ
	17	టిముత్తి	టముత్తి
115	15,16	కన్దరట	కన్దంట
	22	పసింతోలుక్	పసితోలుక్
118	4	సంగురాకాసి	సు। గున్నెటిరాకాసి
120	17	ముంజదారితైనిం	ముంజదారితేనిం
122	16	దెపుల	దెపులు
123	22,23	మఱెయట్టి కన్నకొమాళ్ళ నూఱ్వరకంటె	కొలముఁబ్రోచెదు వేయికొడుకులకంటెను
128	23	పాలిస్నెంపు	పాలిపుస్నెంపు
130	8	నన్నయా	నన్నసా
133	19	బడఁజిల్లి	బడఁజల్లి
134	20	దోచి	దోఁచి
138	13	ముస్బెట్టి	ముస్బెట్ట
141	7	జయ్యక్	చాయక్
	12	యేర్చి	యేర్చు
147	10	బాపనిత	బాఁపనత
	15	పొరట	పురఁట

సత్యవిజయకృతి విమర్శనము.

" సత్యవిజయమను పేర, అనంతపురమండలములోని పెనుగొండయందు మొదటి తరగతి వైద్యశాలాసహాయులుగానున్న మ॥ రా॥ శ్రీ, అయ్యనకోట పార్థసారధి శ్రేష్ఠిగారిచే రచియింపఁబడిన శుద్ధాంధ్రనిర్వచన హరిశ్చంద్రోపాఖ్యానము ప్రీతిపూర్వకముగా మాకార్యస్థానమునకుఁ బంపఁబడినది. ఈపద్యకావ్యమచ్చ తెలుఁగున హృద్యముగాను, రసవంతముగాను రచియింపఁ బడినది. ఇంగ్ లోకోక్తులక్కడక్కడ మిక్కిలిచక్కఁగాఁ బొందుపఱుపఁబడియున్నవి. ఈగ్రంథకర్తకులాలవంశసంభూతుఁడు. ఈకులమునందు పూర్వము మొల్లయనునామె రామాయణమును బద్యకావ్యముగా రచియించెనుగాని పురుషులెవ్వరు గ్రంథరచనచేసినట్టు కానఁబడదు. కాబట్టి కులాలజాతులగు పురుషులలో నితఁడేప్రథమ కవియనిచెప్ప నొప్పును. గ్రంథరచనకీ కవికిదియె ప్రథమ ప్రయత్నమైనను, రచియింపఁబడిన గ్రంథమచ్చ తెనుఁగైనను, గవిత్వము శ్రుతికటువుగనుండక మొత్తముమీఁద శ్రావ్యముగనున్నది. ఈగ్రంథశైలి తెలియుటకొఱకు పద్యము నిందుదాహరించుచున్నాము,

శా॥ ఆలా,యిచ్చెలినీకుఁ ? గాదుసుమి; యస్థైనట్ వెలంబుత్తువే ?,
పోలంజూడఁగఁ దెర్వుఁబట్టిచనుపూవుంబోణి నొక్కఁర్తులో,
జాలింబోకడవెట్టి, పట్టితొడవుల్ జంకింపఁగా దోచినేఁ,
డాలంచీయెడఁదెచ్చియమ్మెదవు; నాకా నేర్పఁగాఁ జెప్పటల్॥"

46	16	వతి	వలఁతి
48	17	తపసి	తబిసి

	12	యెర్చి	యుర్చు
147	10	పావనిత	బాఁపనత
	15	పొరటు	పురఁటు

152	15	దనట్టు	దనపట్టు
	23	వెండిమియేటన్	వెండియేమిటన్
156	17	వైష్టవ	వైష్ణవ
	23	చతుఘాన్	చతుర్థా
160	14	నయన్నయించు	నయ్యనన్నయించు
162	10	వాఁడపుడు	వాఁడపుడు
164	6	బాగలు	బాగులు
165	17	క్రి	క్రిం
171	6	బాగలు	బాగులు
	13	కంద	కందు
173	10	కందన్	కందున్
174	4	కందను	కందును
177	15	హరిశంద్రుని	హరిశ్చంద్రుని
181	11	బుడతకు	బుడుతకు
183	2	నరతి	నరితి
184	5	తిరుమా	తిరమా
	7	కలయుం	కలయం
	14	కొడకనై	కొడుకనై
	25	ప్రొద్ధబడి	ప్రొద్దుబడి

—*శ్రీరస్తు.*—

సత్యవిజయము.

—*శుద్ధాంధ్రనిర్వచనకావ్యము.*—

ప్రథమాశ్వాసము.

చ॥ సిరియును నీలయుం బుడమిసిబ్బితిచెల్వయుఁ గొల్వ మింటిత్రో।
వరులు వరాకుఁ డెల్పఁ దొలిసల్కులకు న్నెలవై తిరంబునై।
పరఁగెడి వాఁడు వీఁడె యని వాకొన వేల్పులు పాలవెల్లిపైఁ।
బెరిమఁ బరుండి ముజ్జగముఁ బెంచెడి మా పెరుమాళ్ళ నెంచెదన్॥ 1

చ॥ కలిగినవాఁ డవా యిరవుగల్గి చెలంగి తెతొల్లి సికొలఁ।
బిలువడి యేదియో తెలియ కించుకయున్ ననుఁ గన్న సంప్రుఁడి।
మ్ములనను నీకొసంగి తనమ్రోల నెడంబొక కొంతసీయఁ బే।
ర్వెలసితి వంచుఁ దామగని వేడ్కకు నాడెడు లచ్చి నెంచెదన్॥ 2

చ॥ కొలి పెడివింత నెన్నుడుటఁ గుత్తుక నగ్గివిసంబుఁ గాంతుపి।
బ్బలు సెగకెట్టులోర్చితని పల్కెడు నుబ్బలికాంతుఁ గాంచి చ।
ల్వలయొడయుండటుండవినువాఁకను బల్వలి గట్టుపట్టిపై।
కలిమిని వేంట్రవా నెయని క్రాలెడు నెకిటి టికంట క్రమొకేఁ దన్॥ 3

కం॥ అలనాముసవతిమెయిఁగల। కలువలువాడునని తేజుఁగలిగింపర
హిన్। నెలదాల్చితీవయనిచి। ల్వలదారిన్ గేరుగట్టుపట్టిన్ గొలు
తున్॥ 4

క॥ తెలిదమ్మిదిమ్మెగద్దియఁ। గొలువైమువ్వేల్పువేల్పుగుబ్బలిదాల్పున్।
నలుమొగములఁదొలిపలుకుల। కలిమిన్ దగఁబొగడుజన్నిగట్టున్
దలఁతున్॥ 5

ఉ॥ కూరిమిపట్టినీవెలఁదికోటలికంబిఁకఁజాల్లుమాటలన్।
జీరిబిటూరిపాటెనసిచేపడుఁబల్గురినోళ్ళనంచులో।
వేరమునల్వకున్ దెలుపువెన్నునియన్నువఁగాంచిచాలునీ।
తీరననాతరంబెయనిదెప్పెడివిద్దెలచాననెన్నెదన్॥ 6

చ॥ తరలకతల్లిమాటవినితన్జవదాఁటితినంచుఁదండ్రియు।
ర్వ్వరకునుసూడుఁబూన్పనరువున్ గనియామెపటాణిసింగమై।
పరఁగఁగగౌరుమోమిడెనుబాపురెనాకనిమిత్తిగొంగకున్।
గరముఁదలంకిమ్రొక్కు—వెనకయ్యఁదలంచెదనిచ్చనిచ్చలున్॥ 7

సీ॥ ఎవ్వాఁడుచిన్నప్పుడెలమిఁబండనియెన్నినింగిమానికమువేమ్రింగ
ఁజూచె। ఎవ్వాఁడుతొవలరాయిడికానిచూలికిఁబడయనిబలునండ
నడరఁగూర్చె। ఎవ్వాఁడుమున్నీటినేటికాల్వగదాఁటి కడిమిసోఁ
కులబ్రోలుఁగాల్చివచ్చె। ఎవ్వాఁడుతనకూర్మియేలికతమ్మునిమనుప
వేమందులమలనుదెచ్చె। బలిమిఁబదిపదులంచులబాకునెవఁడు।
డీకొనియడంచి సోఁకులపోకఁగొట్టె। నట్టిజగజెట్టికరువలిపట్టినా
కుఁ। దోడునీడైసుకంబిచ్చుఁదోరముగను॥ 8

క॥ మినుకులఁదెలుపుచుమిగితికి। మనుకువనెఱిదారిఁజూపిమతకపుఁ
దెగలన్। దునుముచువెన్నుఁడెవేల్పని। ననియెడురామానుజార్యు
నడుగులఁగొలుతున్॥ 9

క॥ నిద్దంపు టెఱుకఁగనుప। న్నిద్దఱునాళ్వార్లఁ గొలిచి నెగడెడియల
మా। యద్దంకి తాతయార్యులఁ। దద్దయుఁ జెన్నారు భక్తిఁ దపిలి తలం
తున్॥ 10

ఉ॥ కోరికలూడ్చి లోపగఱకూల్చి గొనంబులం దోర్చి నిచ్చలే।
పార వెలుంగు పేరెఱుకహోళి మదిన్ నెటిఁ జేర్చి తానమై।
పేరిమి మీఱి తన్దలఁచి పేర్కొను వారికిఁ గోర్కెలీయనె।
ల్లూరఁ జెలంగు నాతబిసి యుక్కరిఁ గొల్చెద షిన్ని సాహెబున్॥ 11

ఆ॥ కొలువు మీఁదఁ దొల్లి గోదావరి కడనే। లూరనుండ వేడ్కలూరనా
కుఁ। గయితలకు ఘనంబుఁ గఱపినయలనంది। రాజు వీరరాజు రహిఁ
దలంతు॥ 12

క॥ మున్ను దెనుంగుఁ గయీసరి। మిన్నల నన్నయ నెఱన్న మేటి ల్లినతి।
కన్నను సోమనఁ దెలగన। నన్నువ మొల్లమ్మఁ దిమ్మయన్ మదిఁ దలఁ
తున్॥ 13

తే॥ ఇప్పటి కయీసరులమఱి మెప్పుఁ గన్న। కందుకూరి వీరేశలింగము
నకెరఁగి। పార్వతీశ్వర శాస్త్రికి భక్తి సలిపి। మదిని వేంకటరత్న
శర్మను దలంతు॥ 14

క॥ చేరి పెనుగొండ బడియయ। వారై నాకయిత దిద్ది వఱలించినయా।
నారణవరమిలు పేరిటి। కూరత్తాళ్వార్ల మదినిఁ గోరి తలంతున్॥ 15

క॥ తెనుఁగు మఱి వేల్పుబాసయుఁ। జెనగొనఁ గబ్బంబుఁ జెప్పఁ బేర్కొ
నుటగు నా। తెనుఁగున్ గయితగ। నచ్చపుఁ దెనుఁగునఁ గూర్చినను
గాక తీయనినుడులన్॥ 16

చ॥ ఇదివఱకెందఱో కయితలేర్పడఁ బూని త్రిశంకు పట్టి యొ।
ప్పిదమగు సుద్దిఁ బల్లవగల వేలుపుబాస పెనంగఁ దెల్పునన్।

గుమురుగఁ జెప్ప రేనిపుడు కూర్చెదనచ్చ తెనుంగులోనని।
ప్పదిగల యావజీవకతఁ బన్నిన నెన్నినఁ బున్నె మేకదా॥ 17

తే॥ గీ॥ కబ్బ మొనరింపు నేర్పు నాకడను లేమి। తెలిసి తెలిసియు దొర
కొంటి దీని నేను। దొరహరిశ్చంద్రు నిజము నిబ్బరముఁ గూర్చి। త
వులుకు దియబ్బురంబుబ్బి తార్పఁదార్ప॥ 18

తే॥ ఇటుల వేల్పులకందఱికెఱఁగి కయిత। జాణలకు మ్రొక్కి లిడి హరి
శ్చంద్రుకతను। "సత్యవిజయంబు" పేరిట సరవిఁ జెప్పఁ। దొలు
త నెఱిఁగింతు నిందు నాకొలము తెఱఁగు॥ 19

సీ॥ ఏ వేల్పు వేల్పు మున్ని జగంబులకెల్ల యండయై మసఁగతంబై చెలం
గు। ఏ వేల్పు వేల్పు రూపెన్నిక చెయ్యులఁ దవిలియుఁ దవులకతగుల
మెుందు। ఏ వేల్పు వేల్పు పేరావలిఁ దొలగింపడంబు నైఁ బెక్కువే
సంబులందు। ఏ వేల్పు వేల్పు పెల్లేపారి పొలమేఁతరుల నేతరులఁ
బ్రొంచి మొలమినించు। నట్టి వెన్నునియందంపు టజ్జదోయిఁ। బుట్టివి
సువాఁక చెలియతోఁ బుట్టులగుచు। వఱలు నాలవవారిలో వన్నెవా
సిఁ। గలిగె యొప్పారు కుక్కారకొలమునందు॥ 20

సీ॥ ఎవ్వాఁడు తనతండ్రి కుఱ్ఱంపు బత్తిచే మినువెల్లిదాల్పు మెప్పునను
గలిగె। ఎవ్వాఁడు బతమందియెపుడు జక్కులఱేని చెలికాని పూజె
లసలిపి నెగడె। ఎవ్వాఁడు తనబత్తి నెఱుఁగ జంగము మాడిక్కి వచ్చిన
ముక్కంటి నిచ్చఁ దనిపె। ఎవ్వాఁడు వంగడంబెసఁగఁ గ్రొన్నెలదా
రి చసువందితనచానసంతుఁ బడసె। ఎవ్వడు జగంబులందు మిన్నేటి
దాల్పు। పొత్తములలోన నెక్కుడు బత్తుఁడగుచుఁ। బేరుఁ బెంపును
గీరితిఁ బెచ్చుగాంచె। నట్టి సుండయ్యవంగసముందుఁ బొదలి॥ 21

క॥ చలి "నట్టివేళ్ళ" యిటువడి। బలకొనఁ దొలిఁగొర్నెపాటివాగన

మాపె। ద్దలు వెలయఁగఁగొన్నిశరం। బులుసననటఁగొంనఅంముఁ
బొందలినబలిమిన్॥ 22

చ॥ అలవునినంపవిద్దెమెఱయన్ గడునేరిచియొంమఁబేసువెఁ।
పులనుగరంబుమోటలినప్రోలగునయ్యనకోటఁజొచ్చియ।
మ్ములయలవప్లాతిదొరమ్రోలనుజూపిననాటగోలపే।
రలవడనింటిపేరుబిరుదందిరి “యయ్యనకోట” వారనన్॥ 23

తే॥ ఆయయనకోటకోలమునవలరఁబాల। కడలిఁబుట్టినరేవెల్లుకరణిఁ
బైఁడి। వలువదాలుపుహరిమివలనఁబొడమి। తనరెఁదిరుమలసె
ట్టియాతనికినంత॥ 24

తే॥ పుట్టిపెంపొందెనరసింహసెట్టియతఁడు।హర్మిమంగమఁబెండ్లియై
కొలమునెగడఁ। జేయుచెన్నయ్యనుజినరసింహుఁగాంచి। యం
తజకిట్టినిగాఁగమంగమ్మగనిన॥ 25

సీ॥ చెలఁగియానరసింహసెట్టియచ్చమనంతఁజేకొనితిరుమలసెట్టిమ
ఱియు। వేంకటసెట్టనివెనుకవీరాసామిసెట్టినిఁగాంచనాడిట్టలం
మఁ। దొలుతటివాఁడయియలరినతిరుమలసెట్టిలక్ష్మమ్మనుజెట్టబట్టి।
పెరుమాళ్లసెట్టినప్పిదపరామస్వామిసెట్టిఁబడంపడిఁజెలువుమెఱ
యు॥ పార్థసారథిసెట్టినాఁబరగునన్నుఁ। బడయఁగానేనుమును
జెన్నపట్టణమునఁ। బుట్టియునువెనక నెల్లూరబుద్ధితెలిసి। తెనుఁ
గుఁజదివియింగ్లీషునఁదేటకొంత॥ 26

తే॥ పిదపదొరతనపున్ వారివెజ్జుబడినిఁ। జదివియటవెజ్జనైకొల్చుపది
రితడవుఁ। దెనుఁగువడనాటనెల్లనుదిరిగియుప్పు। ఉందురాయల
పెనుగొండనెసఁగుపెంఁడ॥ 27

సీ॥ ఏవెల్పుతుదమొదలెట్టివిన్నాణులకైననిట్టట్టనలవిగాదు। ఏమే

టిబొజ్జలోనిజ్జగంబులువుట్టిపొనరిమాయునునీటిబుగ్గలట్లు। ఏదం
టఁగూర్చిలోనిచ్చలూడిచిమేయిదాల్పరుల్ తబుసుమైఁదగుమరో
రిమ। ఏదిట్టతఱిఁబేరనెడమునఁదలఁపునఁగొనమునఁజిక్కఁ—కకొఱ
లుసతము॥ ఎజ్జగాప్రోడగిటికొనియిజ్జగంబు। తానెయ్యై వెండియె
ల్లచెద్దుంబులకును। సాకిరిగమీఱిమాఱుపు లేకయెపుడు। వెలయు
నోయట్టినిజమైన వేలుపునకు॥ 28

క॥ తలఁపూనిపసిఁడికడుపుఁ। వలఁతిఁ బుట్టించి తొంటిపలుకుల నె
ల్లఁ। దెలియంగఁగఅపిజగములఁ। గలిగింపఁగనాననిడినకటి వేల్పు
నకుఁ॥ 29

క॥ తుంటవిలుతుఁగాంచినజగ।జంటకునొంటమినిఁబగఱఁజదుపలకోరీ।
మంటఁగెంటినదంటకు।బంటజగావలఁతిపాలిపంటకుదొరకుఁ॥30

క॥ చెట్టలఁదబుసులకుఁ వెతఁ। బెట్టినరాకాసిమట్టు వెట్టినరారా। జె
ట్టికిగాధియనుంగుఁ। బట్టికిమదివచ్చురాచబలుబొట్టియకుఁ। 31

క॥ గుజ్జై వేడబమునమూ। డజ్జలయెడమడిగిబలినినడఁగించిపొరిఁ। ము
జ్జగముఁగొన్న వేలుపు। టొజ్జకుఁగొల తెవులుఁదొలఁచునురు వెజ్జు
నకుఁ॥ 32

క॥ బలుచిలువపాన్పుగలవకుఁ। బలువేసములందిబలిమిఁబలువలనని
లో। నలిపినవలంతివలఁతికిఁ। దొలిచదువులగనికిఁగొలలఁదో లె
డుధణికిఁ॥ 33

తే॥ అప్పనంబుగనానేర్చునట్లుకరము। నెందుజగముల వెలయఁగా నే
నొనర్పఁ। గడఁగునీసత్యవిజయమన్గబ్బమునకు। నేరుపడినట్టికత
తెఱంగెట్టులనిన॥ 34

క॥ వలనుడిగి నెత్తమునఁ దా। యలకోడిసిరుల్ దొలంగియాలరిస్త్వైత।
మ్ములతోడనడవికంగద। ఁదొలఁకుచువిచ్చేసిగొంతితొలిచూలియ
టన్॥ 35

సీ॥ కమ్మతెమ్మెరల వెన్కకుముందటికి నూఁగువలఁత్రిమ్మాఁకులబారులల
లుగాఁగ। నచ్చటచ్చటఁగొమ్మలందు విచ్చినపూలగుమురులునురు
గు మొత్తములుగాఁగ। నెడనెడఁగుప్పలై పడినపుప్పొడి చెంత నెసఁ
గెడియుసుకతిన్నియలుగాఁగ। క్రొవ్విరి తేనియల్ గ్రోలిక్రమ్మో సెడు
తేంట్లసందడితరఁగలసద్దుగాఁగ॥ కరముఁ జెలువారు తఱిసి రాక
న్నెపిండు। నిగ్గువగడంపుఁదీఁగెలజగ్గుగాఁగఁ। దనరిమున్నీటిసాబ
గొప్పద్వైతవనముఁ। జొచ్చి జముపట్టియటఁదఱిఁబుచ్చుచుండ॥ 36

సీ॥ వెలిబూదితిగరేకలఁది నెన్నుదుట నుడంబు మై మెయిబసుమంబు
మెత్తి। నిడుద కెంజడగుంపునడి నెత్తిఁగీలించి। పులికళాసమువల్వ
మొలనమర్చి। జగజంపుఁబటికంపుసరముఁ గేల్గవనంది యెదనిండ
రుదురాకపదుగుఁదాల్చి। తెలిరంగులీనుజందియములసవరించి చే
త మోదుగయాఁతలాతమూని। మినుకుకొనలందు నేర్పడు మేటి
వేల్పు। సతముఁదలఁచుచు రెండవజగమువింత। చందముననిండు
తేజునజమునికొమరుఁ। గదియఁజనుదెంచెఁదఱిసిమృకండుపట్టి॥ 37

క॥ చనుదెంచినజడదారిం। గనుఁగొనితమ్ములునుఁదానుఁగడువడి నెదు
రం। జనిసాగిలిపడిపూజల। ఁదనుపుచుఁదోడ్కొనుచుఁదెచ్చితన
రినబత్తిన్॥ 38

ఆ॥ దబ్బతలిమ మొండుఁదడయక తెప్పించి। యందుఁదఱిసిను నిచియం
డనిలిచి। సేమమడిగికొంత సేపటికటఁగొంతి। తొలికొమారుఁడి
టులఁబలికె నొదిగి॥ 39

క॥ మార్తలిపైఁ జొత్తెంచిన। మిత్తిన్ డాకాల మొత్తి మినుసిగ దొరఁ బెం।
పెత్తునఁ బోలినవాఁడవు। ముత్తాతవు నీవు తవిసి మొత్తంబునకున్॥ 40

గీ॥ ఇటుల మీరు చూడ నెందఱు రాజులు। గడచిచని రోమజ్జిజగంబు లె
న్ని। మార్లు వెళ్లి గ్రుంకి మడఁగెనో మీరింద। ఁగనని పుడమి కతలుగ
ల వెతవిసి॥ 41

క॥ ఒడయుల లోమును బుడమియు। విడిముడి రాణువయు సిరుల విడియు
డుములఁ జే। ష్పడిమగు డదొరతనంబున్। గడిమిన్ గని వెలయు
వాఁడు గలఁడె జగానన్॥ 42

క॥ అనియడుగు పాంసుకొమరుని। ఁగనుఁగొని జడదారి మిన్న గనికర
మెడఁదన్। గనియిటులను డువఁదొడఁగెన్। దనివి హరిశ్చంద్రుస
ద్దిఁ దెఱుఁగని వేడ్కన్॥ 43

క॥ పుడమికిఁ బాపటబొట్టై। యొడపక ముగిలిని డుప్రోళ్ళ నేడిఁటఁదొలి
నై। కడలి వెలందికి నీడనఁ। బడుసరయు వుదరిన యోధ్యపరఁగు జగా
నన్॥ 44

కం॥ అగడితఁగని సంరంభని; దిగిగ్రుంకు నోయనుచుఁ దమ్మి తెగ చెలికి
నిజం। బొగ నెటిఁగింపఁగఁజనెనన। ఁదగు మైనవ్వీటి కోటఁదాఁకుం
జదలున్॥ 45

తే॥ కోటప్రకారాల రతనాలగు మినగద్దు। గల మొసల్ల రలంచు మె
కరాంగఁదొలఁ చఁగ్రిందఁ జాఱిన చిల్వ వెలందులంది। దాల్తురీనే
ఁటికి నిదమతలల వాని॥ 46

చ॥ అలరనగద్దనీటఁదమి హత్తికొలంబు మునుంగఁజూచి పె।
న్నలలని గట్టుసూడలిగి మారొరనరానటగారులంతనీ।

ర్వలుచఁగఁబీల్చితొండములఁబై కెగఁజిమ్మిననీటిబొట్లుము।
లుఱ్ఱలబలెనాటవేల్పుదొరకున్ మెయిఁజిల్లులుమీఱెఁగన్నులై. 47

చ॥ పొడవయికుందనంపుఁబనిఁబొల్పగుమేడలుమిన్నుముట్టఁబో।
నెడమిఁక లేదటంచు నెలయీఁగుచుసోరణగండ్లనూరిమే।
గెడుతజీవంటయిండ్లఁబొగఁగీడ్పడికందెనుగాదటన్నఁబా।
లఱ్ఱడలియనుంగుఁబట్టికెటుకల్గెనునల్పెదఁజూడగుఱ్ఱగన్॥ 48

కం॥ కోలలువిడివడఁబుచ్చిన। నేలకుఁవ్రాలకయ పోవ నేర్చినవానిన్
బోలుపఁగవచ్చునించుక। వాలాయంబచటి వారువంబులకువ
డిన్॥ 49

సీ॥ మినుకులమనికినాఁదనరుకల్వలదాయ పగలుసే సెడివాని తగవ
దెంత। చమవులకుమగునాఁజనునల్వతలగొట్ల మారియాతని తె
ల్విసౌరదెంత। విద్దెల మేటినా వెలయు వేలుపుటొజ్జ మోటొక
ప్పుడువానిమాటదెంత। నుడులనేర్పరిచిల్వ యొడయండు రెండు
నాలుఱ్ఱలుగలాఁడతనినిక్కఱంబదెంత॥ యనుచుఁబలుఱ్ఱుమరప్వేటి
నలరునేల। వేలుపులునిండు తేజునఁగ్రాలి మొదలి। పలుకుగరువం
పుజాణలై తెలివికలిమి। వజిలినిక్కఱంపుఁబ్రోడలై వాసికెక్కి॥ 50

సీ॥ పుడమిదాల్పులుగానిపుడమిదాల్పులుగారు వేలుపుదొరకళ్ళిఱ్ఱనే
లఁగూల। నెఱసరిగమిగానినెఱసరిగమిగాదు గొబలడాఁగుచు
నార్చిగొడఁగుచుండ। వాఁగుమిన్నలుగాని వాఁగుమిన్నలుగారు
వడినెత్తములజాటికడలిఁగలయ। బలిమిరాగుమిగానిబలిమిరాగు
మిగాదు పడుకులగుట్టలఁబడిచెలంగ॥ ఁగడిమివిలువిద్దె చేవయుఁ
గలిగిమెలమి। మరములనుమించిపగతుఱఁదొడరిమూఁగి। పించ
మడఁచెడువారలప్వేటనుండు। రాయసముమీఱి మెలఁగెడురాచ
వారు॥ 51

తే॥ కొలిచి తొలిబిచ్చపుఁ బేల్పుఁగొంతసొమ్ము। నడిగి తానొక్కఁ డరొ
క్కంపుటూడయుఁడయ్యె। ననుచుగారాజు నలఁతిగ నాడు నచటి।
కోమటులు కల్మి గొలుచులఁ గొఱలుచుండ్రు॥ 52

గీ॥ పక్క నెఱరౌతు నమ్ముగులబత్తిఁగలిగి। నెగడి నాఁగేటిదారి బల్లగవె
ఱంగి। పాడిపంటల జెలఁగి మైవడి మెలంగి। వఱలుదురు కాఁపులట
మిన్నువాఁకకరణి॥ 53

సీ॥ కొమ్మలో పూవిల్తునమ్ములో చెలువంపు గుమ్మలో యపరంజిబొమ్మలో
కొక్క। ఇంతులో చెలువపూబంతులో నాడెంపు దొంతులో వేల్పు
పడంతులో కొక్క। కన్నెలో వలరాచతిన్నెలో క్రొమ్మించు వన్నె
లో నెత్తావిగన్నెలో కొక్క। ప్రోడలో వలపించు వాడలో వెలలేని
మాడలో పసిఁడిక్రొన్నీడలో కొక్క॥ వెలఁదులో లేక తమినింపుకొ
లఁకులో కొక్క। పొలఁతులో లేక మిసిమించు వలఁతులో కొక్క। య
నఁ జెలంగు మరవ్యోడన లరుఁబోండ్లు॥ 54

సీ॥ తనయసంబను నంచకును ముజ్జగంబెంచ రహిఁబెంచ నొకపంజరం
బుగాఁగ। తనలావు మగఁటిమి తగరురౌతున కెల్లకాని రారాపింపు
కానగాఁగ। తనయీవి మున్నీటికిని విన్నసఱత పైఁగొట్టిన యలనీ
టిబొట్టుగాఁగ। తనపలుక్క పలుక్క పైడలికి నిబుపిమొల్ల తగనిల్వని
క్కంపుజగముగాఁగ॥ పాడినేమంబులకు నాటపట్టుగాఁగ। వెలసి
వెన్నునివలకన్నుకొలముకడలి। నిండుజాబిల్లి వైశ్యుదకొండదనుక।
ద్రాగాలు నేలహరిశ్చంద్రుఁడే లెఁగడిమి॥ 55

సీ॥ క్రొన్నెల నెమ్మోము వెన్నెలనగవులు తెఱగంటిబువ్వ వాతెఱలచ
వులు। పావరాహడయుఁగ ప్రఁబుబలుక్క లతీరు క్రొమ్మెలరాలుపళ్లు
మరుసారు। తెలిదమ్మికన్గవ వలమురికుత్తుక వేలుపుప్రాందీవకేలు

దోయి। వెలిగొండసిబ్బెంపువలిగబ్బిగుబ్బలు చనలేటితరఁగలఁజా
లుతరులు॥ సింగపుంగౌను తెలిగౌరు చేయితొడలు। చుక్కలజెఱం
గుగోళ్ళు పెంపెక్కఁజేని। యసమువిరిబోణి మెఱసి రాయంచన
డల। మొనసి చెఱలాడుచున్నదిముజ్జగాన॥ 56

తే॥ ముజ్జగంబులెఱుంగఁగనిజ్జగానఁ దోర్లి నేలినమగఁడు మూఁడుబల్లిదం
పు। దొరలలోననితండెన్నఁదొంటివాఁడు। బలిమిగలవాఁడుని
క్కపుంబ్రతినవాఁడు॥ 57

క॥ అద్దొరముద్దియక్రొత్తడి। పెద్దలమిన్నయయికలిమివిరిబోణిజగా।
యుద్దియయిచంద్రమతియన। దద్దయుఁజెలువారుమగనిఁదవిలిన
బత్తిన్॥ 58

క॥ అయ్యిరువురకుంగలుములు। తొయ్యలికిన్ బక్కరొతుదొరకున్నన
విల్। జియ్యలలిఁబొడమినట్టుల। నొయ్యనలోహితుఁడుగలిగెనొ
అపరియగుచున్॥ 59

కం॥ తొలిదెసవజీరుకొల్వున। గలవేలుపుటొజ్జఁబోలి క్రాలఁగనా
క। ల్వాలసూడుకొలముదొరకడ। నలరారున్ సత్యకీర్తియటఁబ్రె
గ్గడమై॥ 60

సీ॥ పరుసఁదనంబెన్నఁబడఁతులపాలింద్ల వెలయవేఱిమిపాలయలుక
లందు। లేమిడిమిసిమించు లేమలకౌనులగాటంపుఁబెనఁకువకూట
ములను।కలఁతయెక్కుడులోఁతుకొలఁకులమడుఁగుల నెత్తమ్ములో
గిఁగొండమొత్తములను।విన్నఁదనంబని వెనుదీయుపగఱయందోట
మివాఁకలనొలయునీళ్ళఁ॥ గానియొండెడనించుకేఁగలుగనీక। క
డిమినెఱపాడికలిమినిఁబుడమినేలెఁ। దడవువినుమానికంబునంగ
డపురాచ। చందురుండుహరిశ్చంద్రుఁడందముగను॥ 61

ఉ॥ ఒక్కఁడుఁబచ్చజాళ్వసిమిసొంపునుసొంపురంగుతుఱంగలింపనొం।
డొకఁడుఁగప్పుజాళ్మసిమియొప్పిదమొప్పఁగనిగ్గుసుప్పవే।
ఱొకఁడమూలజాలజిగియొద్దికనెండలునిండఁజేయని।
ట్లొకఁడుటమిన్నమిన్నలకునిక్కఁగఁగ్రాలెడునట్టికొల్వునన్॥ 62

సీ॥ ఒకచాయవిన్నాణు లూరిమఁబ్రాఁబలుకఁలఁ దేటతెల్లమిగాఁగఁ
దెలియఁబలుక। నొకయొరగుదెదాల్పు సెకవేల్పుమొదలుగాఁ
గలదెసయేలికల్ బలిసికొలువ।నొకపజ్జఘల్లనియుదిరిగజ్జెలుమ్రో
యఁదవిలియచ్చరలునట్టువలుసలుప। నొకచెంతఁగుమిగొనిమొ
లసిక్రికకఁలుగెల్పుగద్దలనెలుఁగెత్తికరముఁజాటఁ॥బుడుకుమ్రాన్న
ననెత్తావు లాలయఁగన్న। తెమ్మెరలువీవఁదలఁపురాయెమ్మెగద్దె।
ఁగేలుగెందమ్మిమూలజావాలుమెఱయ। వేలుపులఱేఁడువెలసెఁ
జేరోలగమున॥ 63

గీ॥ అట్టికొల్వునఁదనరిఠానచటమూఁగి। యున్నతబుసులఁగనియిట్లువి
న్నవించె। ముజ్జగంబులెఱింగినయొజ్జలీరు। గానమీకెంచుఁదెలి
యనికతలుగలవె॥ 64

చ॥ కడచినవారిలోనిపుడుగల్గినవారలలోనలేకమున్।
బొడమెడువారిలోఁబలికిబొంకనియేలికముజ్జగాననే।
యెడనన్గలయిండెవిననింపగుపల్కఁలనానతిందునా।
వుడునటవారలట్టియుఱిప్రోడయెవండనియెంచితోఁచమిన్॥ 65

గీ॥ వినివిననితీరువారుఁబైఁగనెడివారు। మగుడనానతిండనువారుమ
ఱుఁగువారుఁ। బెద్దలెఱిఁగింతురనువారుఁబెడమొగంబు। గలుగు
వారైరికొందఱాకొలువులోన॥ 66

గీ॥ కొందఱెఱిఁగియునేలొకొయుందఱూర। కుండుటదిగాదువేల్పు

రాయొడయఁడిప్పు। డాడినది వేఱటంచెంచియవలియివలి। వా
రిగుసగుసనడుగువారైరిమఱియు॥ 67

గీ॥ తెలుపనేరకచ్యవనుండు దెసలుగాంచె। నింగిఁగనెనత్రిజమదగ్నినీ
ళ్ళునమలె। వామదేవుండు నేలపైవ్రాయుచుండె। శేవఁదలపో
యఁగడఁగెగౌండిన్యుఁడెడఁద॥ 68

సీ॥ అపుడు లేనవ్వుననని దిండిజడదారి పలుకుఁడంచుఁబులస్త్యుఁబలుక
రించె। నతఁడుముందరనున్నహారితుఁగనుంగొనెనతఁడగస్త్యుఁడు
గలండనుచునుడివె।నతఁడుజైమినివంకనారసికనుగీఁటెనత్తఁడుభ
రద్వాజునడుగుఁడనియె। నతఁడుమున్నరిగికశ్యపుఁజేరి మెయిగోఁ
కెనతఁడుకణ్వుఁడుదెల్పుననుచుఁజూపె॥ నిటులజడదారులెల్లరీ
వీవటంచు। నొండొరులుదారుగన్గొనుచుండనపుడు। గొలువుదీరిన
తెఱగంటివలఁతిఁగాంచి। పలికెనిట్లువసిష్ఠుండుకలతెఱంగు॥ 69

క॥ వినుమోవేల్పులవజీరా। వినుకెంపుకొలంబుకడలి వెన్నెలఱేఁడై।
తనరారుహరిశ్చంద్రుం। డనుదిట్టయయోధ్యకొడయఁడగుచుజగా
నన్॥ 70

గీ॥ ఆతఁడీరేడుజగములనాడిబొంక। నట్టిమన్నీఁడు వెండియుగట్టిదిట్ట।
దెసలనిండినయసముచేనెసఁగువాఁడు। నెఱిగొనంబులప్రోకక్రొ
న్నెనరువాఁక॥ 71

గీ॥ అనినగాధిపట్టిగినిసిపేరుఱుమున। కట్టెసింగమార్చినట్టుచదురు।
బిట్టువడఁకఁదబిసిదిట్టవసిష్ఠుని। ఁగాంచిపలికెనిటులఁగఱకునుడు
ల॥ 72

క॥ ఏలాయీతెఱఁగుననీ। వేలుపుదొరకొల్వునందు వినదబ్బఱలన్।
బాలసుఁడవగుచుఁబల్కెదు। వాలముగదదొరలునిజములాడుదుర
నుటల్॥ 73

క॥ ఈనిశాత్రిలియనయముజ। వ్వానుల౯ దమిఁదగిలివలపువలలకులో
నై। మనువారలకునిజమెక్కఁడ। పనిమాలివసిష్ఠయిటులఁబలెక్కఁ
దవేలా॥ 74

క॥ కనియు౯ గానకవినియు౯। వినకయపెఱవారికెగ్గువెసఁజేసిపా
ర౯। గని నేలమానిక్కసతమని। పొనరారెమపుడమిదాలుపులుని
జమరులే॥ 75

గీ॥ కానవారెడనిజమేడల్రాఁచులకును। మేలుగానముండునేనీవుమి
కుక్కటముగ। ఁదెలిసినట్టులవేల్పురాదిట్టమొాల। ఁజిగురునకుఁజే
వయిమమూడిక్కఁజెప్పెదంత॥ 76

గీ॥ పొలువతనమాఁగివినుతల్లిపుట్టినిల్లు। మేనమామకుఁదెలియదామే
టిరాచ। వాఁడనైవోరతనమదివట్టిదనుచు। ఁదోలఁచిపొఱుఁడయి
ననాకుఁదెలియకున్నె॥ 77

క॥ అనవుఁడువసిష్ఠుఁడంతట। ఁగనుఁగొనియోగాధిపట్టికర్జంబునకె।
కక్కనిమాటలాడఁగడఁగితి। గొనకొనునీసాజమైనగొనమదియొక
దా॥ 78

క॥ తెలిసిననదిగావనియిట। ఁబలువురుమెచ్చంగఁదెలియఁబలుకఁగ
వలెఁగా।కలుక౯ దొలఁక౯ గలఁక౯।బలుక౯ దగవను నెతబిసిబా
గరివంమ౯॥ 79

కం॥ పెఱిగితివితబుసకలిమి౯। వఱలితివలనలువసవతువాఁడవటం
చు౯। మెఱసితివినెఱుకనకటా। తొఱఁగఁగలేవైతికొనకుదొసఁ
గనుకినుక౯॥ 80

గీ॥ అనుమగాధిమాలియజ్జడదారివ। సిష్ఠుఁగాంచికనులుజేవురింప।
ఁబలికెనిటులనోరిపాడియొఱంగిన। వానిఁబోలిమిగులవదరెదిచ
ట॥ 81

క॥ ఎఱుఁగంగ "వట్టుగొడ్డున। కఱపులు మెండ" నఁగఁ జబాసులఁ దో
ఱునిచోటన్। గోఱలఁ దెగవ్రాఁనియుత్తఱి। మొఱకుఁ జనంబునను బ
లక్క మొనసితి వేలా॥ 82

క॥ నెలజోడు కొలఁపుటోడయల। కిలునొజ్జవుగాన వారికిచ్చుకములనీ।
కొలువుననుడి వెదుబట్టున్। బలెఁబొగడుచు నే నెఱుంగు వారలు
గారే॥ 83

క॥ కలఁడే నిజమరియనిలోఁ। దలఁచుచు నెఱతబుసులుండఁ దఱుసలివ
సుచున్। "బిలువని పేరంటము" నాఁ। బలుకఁగనీ కేలతగవు బాసి
వసిష్ఠా॥ 84

క॥ నిన్నెవ్వరైన మిన్నక। నెన్నియుటన్ దెలియఁ బలుకరే యనిమిగు
లన్। మన్నించి నారె వేలుపు। మన్నియకడఁ దగునె యిట్టిమాట
లువలుకన్॥ 85

గీ॥ సరె యొకప్పుడు తబిసిరాసకియకోడె। కానికింపగుఁ గానిమ్ముపూ
నినీవు। వలికిన తెఱఁగు వెండియుఁ గొలువునందుఁ। దక్కఁగలవా
రికద్దియితంబుగాదు॥ 86

క॥ అనవుఁడు వసిష్ఠుఁడంతటఁ। గనలుచు నలగాధిపట్టిఁ గనుఁగొని యోరీ।
వినరాని రజ్జులీయెడఁ। గొనకొనిపలెక్కదవ దేల కొంచెతనానన్॥ 87

గీ॥ గిబ్బఱుంకెకుఁ దలఁకు నే బొబ్బ మెకము। వినుము నీయార్పులకు నేను
వెఱచువాఁడ। గాను మిన్నక చెనఁటి వైకయ్యమునకు। గాలు
ద్రవ్వెద వేటికి గాధిపట్టి॥ 88

ఉ॥ ఎక్కుడుకినక్కఁ బూని వెరవించుకఁ గానక పోసరంబునన్।
నిక్కుచు నార్వ్యాజంకుము నె నేను దలంపఁగ జాతిబొమ్మకా।
చక్కిలిగింతలీ తబిసి చందురులీయెడ నేవగింపనీ।

వికఱరణిన్ బిసాళితనమేర్పడఁ బ్రేలెద వేలకాఱులన్॥ 89

చ॥ గరుడునికీడెపిచ్చుకలు గానవు గాకల హెచ్చుతక్కువల్।
చారవతనానసిగ్గువిడిపోటికవీడ్వఁడఁబల్కుటొక్కటే।
యరయనెఱుంగుదీవువినుమా తెలియంగఁద్రిశంకుపట్టితో।
సరియొక ఱేఁడువచ్చునె నిజంబునఁబాడినిముజ్జగంబులన్॥ 90

గీ॥ ఆహరిశ్చంద్రు నీవిట్టులలఁతిఁ జేసి। పలికినంతనె నీకేమివచ్చె హె
చ్చు। వెండితగ్గనెయాతనిదండియసము। కొనకునినునీవెఱింగిం
చికొంటివిపుడు॥ 91

క॥ కల్లైనబొంకియెఱుఁగని। వలఁతిహరిశ్చంద్రుదూఱఁబాడియెనీ
కున్। దలఁచితివో వానిఁబుడిమిన్। గలయొడయలనొకనిఁగాఁగ
గాధేయయన్॥ 92

చ॥ ఒఱటుతనంబున్ మిగులనుక్కవమూనిపరాకుసేసిప।
ల్లఱపులువల్కినంతనెతలంగుదురేయిటనెవ్వరైనన।
న్నెఱుఁగవెయోవసిష్ఠచదలేటిమగండును వెన్నుఁడున్ గడున్।
వెఱతురుగాదెనాతబుసుపెద్దఱికంబునకంచుఁబల్కుడున్॥ 93

సీ॥ నగవులాటలుమీఱితగవులాటలకెక్కి రనవీరుపోరికిమొనసిరిపు
డు। చనుటమేలనిదండఁదనరారువిన్నాణి కెసగంగఁగనుగీఁటెరు
సియొకండు। తడయరాదిందనిజడదారియొక్కండు జింకతోలు
విదిర్చి చంకఁబెట్టె। మనకేలయిందుండననిలేయనొకకేల నూ
నెనూఁతగలాతమొక్కతబిసి॥ వచ్చెదరెమీరటంచటఁబజ్జవారిఁ।
జీరికకపాలనిడెనిరాఁబారియొకఁడు। పొదఁడుపొదఁడింకఁజూచి
వచ్చెదమటంచుఁ। గొందఱాగినిల్చిరటమోనపుంమునీంద్రు॥ 94

సీ॥ అగుహరిశ్చంద్రుండెయానౌనునిజమరి కొఱలడింకెవ్వఁడంచుఁగొం
దఱందు। కనుఁడువసిష్ఠుండుగలసుద్దిఁదెలిపినఁగూఁడె వేరమటం

చుఁగొండజంపు। ఎప్పుడుముకుట్టనఁగనఁయీఁగాధిపట్టికిఁ జెం
డఁడోరుపటంచుఁగొండజంపు। తెఱఁగంటినోరమాట తెఱఁగెద్దిపే
రాడుకొను కెద్దిపినుఁడంచుఁగొండజంపు॥ లేరె? తగవ్రానియిట
వీరిపోరుపేర్చి। సందియము మాన్ప వారంచుఁగొండజంపు। ఁజడు
రుగూడినవిన్నాణిచదురలిటులు। నొండొరులతోడననుకొనుచుం
డిరప్పుడు॥ 95

గీ॥ వెండిగాధికొమారుండుఁ గిండుమిగిలి। తీంద్రుమౌకినర్కఁ జూడుర్కలు
వేంద్రమెనయఁ। బంట్లుపటపటఁగొఱికియేర్పడఁగఁగాంచి। కరు
సులడరవసిష్ఠుతోఁదరకటించి॥ 96

సీ॥ పుడమినంతయుఁదనతొడమీఁదదాల్చిన జడదారి మేటికశ్యపుఁడ
టుండ। కడలినంతయునొక్కపుడిసిటఁగైకొన్న పరఁటిపుట్టువుని
రాబారియుండ। అలగట్టుదాయమేన్గలుగు లేర్పడఁదిట్టి దట్టించిన
ట్టిగౌతముఁడటుండ। బటువుఁగైదువజోదుఁజాటింపక ఱకాలబిట్టు
దన్నినమేటిభృగువటుండ॥ నుద్దవిడి వేల్పుపెద్దపెన్నుద్దియనఁగఁ।
దద్దయును మీఱి నేనుండఁదక్కనట్టి। దండిజడదారులుండ నీదుండ
గంపు। టుబుసుపోకలునీకేటికో వసిష్ఠ॥ 97

క॥ ఈమాయందఱకంటెఁ। గామిడివాయేలమించి గెలువంబలెనా।
గాములుదలఁపక పలికితి। వామేటికినింతనీకు నోరవసిష్ఠా॥ 98

క॥ నెలదారియానమెయిదా। ల్పులఁజిల్వలఁదొంటివేలుపుల వేల్పుల
లో। గలుగఁడు నిజమరియొక్కఁడు। గలయఁగ వెదకినను ముజ్జగం
బులనను డెఁ॥ 99

మ॥ పెఱవారిఁ గడులొచ్చుగాఁగనుటకీవింమీఱితం దానుబల్।
గఱువంగాఁదగవింక వాకొనుటలేకర్జంబు దానంగొలల్।

పెలుచుగ నేనికఁ జెప్ప నేటికిఁ జటులఁ బెంపారు విజ్ఞానబలం
దలుచుచుం దేనన హిమ్మత్క్షత్త్ర వలచందంబుగ మదింగానరే ॥ 100

కం. పలుపున కూడిన పట్టున గలిగిన నొక సందియంబు కనుఁగొనితన
కుఁగ దెలిసెయుఁ బలుకమి దోసము గలుగునటం చెలుఁగఁ బల్కఁ
గల్గిన జనమున్ ॥ 101

కం. పటికిని యొడఁ దగవుఁగ బాటింపక జగడమునకు వచ్చెను వినుము
మ్మాటికి లహరిశ్చంద్రుఁడ పోటరి జనమరియు మఱియు ముజ్జగమం
మన్. 102

కం. తలఁపునఁ బలుకునఁ జేతను గలనైన న్మాజ వఱ్ఱైనఁ గడకెట్టి దె
సన్. దెలియఁగఁ బొంకియెఱుంగని వలఁతి హరిశ్చంద్రుఁ డొకఁ
డవనిజగానన్ ॥ 103

కం. పెఱచే డెత్తల్లికర్మె నెఱనెచ్చెలియో స్వకల్మి నెనరదెత్తొడ
వ్రున్ నెఱితగ వెనడకగాఁగల యొయిపరియతఁ డెంతకేని మానను
నెబొంకున్ ॥ 104

సీ. అలఁ బ్రొద్దు పడమటి ములచక్కిఁ బొడమినఁ బొన్నెలదాలుపు బ్రుంగు
వడిన। జలఁగిగాములు మింటఁ దమపోక మానినఁ గరువలి నెచ్చెలి
కాఁకవిడిన। బ్రాఁతమిన్కఁల జేజెవ్రాఁత దప్పిన ముజ్జగంబులు దల
క్రిందుగాఁగఁ బడిన। వేలుపుదొరచేతి వేఁడివాలఱిగినఁ దొనికి వ్రా
తేఁటులిం కినను మఱియు। బుట్టరానట్టి గోరపుం జెట్టులన్ని। పుట్టి
నను హరిశ్చంద్రుఁడు బొంకఁడనిన। నిసికనుఁగవమిము మఁగులుల్
గెలలగాధి। పట్టియున్మాడిఁ జలికెఁ గోల్పోస్టెతలఁక ॥ 105

ఉ॥ ఒట్టుసుమీ వసిష్ఠతుదకోటరి వామ త్రిశంకు పట్టిదాఁ
గట్టిగఁ బట్టినట్టి నుడి కారముడింపఁగ డించిచెట్టలన్ :

బెట్టిదిటంబుపట్టుడిపి బెట్టెడలం బెనుఱట్టువోట్టఁగా।
బిట్టలయించి కట్టలుక పెట్టునఁగల్లరిజేపెచేసెదన్॥ 106

చ॥ తలఁపుసెలంగ నేనిఁజనితద్దయు వానికిదీని మున్నుమున్।
దెలపితిరంబు సైరణయుఁదిట్టతనంబెనయంగఁజెప్పియే।
వలనున నైనబొంకకని వైపొగి నేరిపి వేఁడుకొమ్మునీ।
యలవును వాని పెన్నెలవు నాపయి నేఁగను గొంచు నావుడున్ 107

క॥ వింమునుడి ‘‘తాను బట్టిన। కుందేటికి మూఁడె కాళ్ళు’’ గూడెననంగా।
ఁబొందెఱుఁగ వొరులవినవే। మందును నెఱజాణనంచు ననుకొం
దువెదన్॥ 108

క॥ తగవునకు టెంకిపుడుకుం। దెగువకు నెఱపాదినిజము తెఱకువకిమ్మై।
తగువాఁడదినీ వెఱిఁగెదు। ‘‘జగమెఱిఁగినపాఱునకఁనుజన్నిదమే
లా’’॥ 109

గీ॥ తొలుతఁబుట్టించినప్పుడే నలువ వానిఁ। గడిఁదినిజమురిగాఁ జేసెఁ
గ్రమమునకుఁ। బుట్టుతోడనె నెత్తావి పొసరినట్టు। లతఁడునికరంపుం
బ్రతినకు నైనవాఁడు॥ 110

గీ॥ పొరిదినినుఁబోలు వేవేలుజోగితేలు। గూడియూతని డెందంబుగుత
లపఱిచి। దెప్పరంబునముంచినఁ జెప్పఁడెపుడు। మఱపునను నైననొ
కకల్లమాటనోట॥ 111

చ॥ విడిముడిఁ బాసినన్ నెలవువీడినఁజుట్టలఁగోలుపోయినన్।
బడఁతిదొఱంగినన్ బరువుబన్నముఁ జెందినమాలఁగొల్చినన్।
గొడుకటునీల్గినన్ దుదకుఁగొంతము చేఁదలఁద్రేయనున్న నె।
ప్పుడును ద్రిశంకుపట్టివినుబొంకఁడు వెండియు నెట్టివంతలన్॥ 112

గీ॥ అటులబొంకినఁదబిసిరాతుటుమునకును। దొలఁగివెలినయినేర్చిన
తొంటిమిన్కు। లెల్లదిగనాడిజందియమెటఁగలిపి। బోడినైనమాఱు
వేసంబుఁబూనిచనెద॥ 113

గీ॥ అనుడుఁగొల్వట్టెబెగ్గిలమందగాధి। యనుఁగుఁగొడుకుదిగ్గునలేచి
యగ్గలంపు। టలుకవొడమఁగనటదండనడరుతబిసి। మిన్నులను
గాంచివేలుపుమన్నెఁజూచి॥ 114

గీ॥ వినుఁడునేహరిశ్చంద్రునివెగ్గలంపు। టుక్కివములకులోఁజేసియు
కుఱగెడపి। పెక్కుకడగండ్లపాల్పడఁబెట్టిమాట। ఁదప్పఁజేయు
దుఁజేయకతప్పిచనిన॥ 115

సీ॥ ఓలిగాలియునీరుగ్రోలిపెకేఁడులు వలిమలనెలవుననిలిచితొలు
త। ఁగడిఁదినేమంబునవెడకన్నుదొరఁగూర్చి తనివినేఁజేసినతబు
సులోన। సగమిచ్చియాపైనజగములుదగునన దడవువేలేఁడులు
పుడమివాని। యసముదెసల్ నిండఁబొసఁగంగనేలించి వెండి
యువానినీవిన్నవీట॥ ఁగడిమిఁబమనాల్గుమనువులుగడచుదాఁక।
ఁగ్రాలునీతేనిదొరసరిగద్దెమీఁద। బటువుఁగైమువవేల్పునిన్పుఱత
దాల్పు। నలువయునెఱుంగనిలుపుమఁదలఁగకనుడు 116

కం॥ చదలదిరెఁబుడమిప్రిదిలె౯। జెదరె౯సంద్రములుమొదటిచిల్వ
యుఁగదలె౯। విదిలె౯జుక్కలుదెసలు౯। బదరె౯రొదలాదవ
వేల్పుపమగు౯బెదరె౯॥ 117

సీ॥ చూచెదీవనిపోవఁజొచ్చెవసిష్ఠుండు కనిమొదవనిలేచెగాధిపట్టి। ప
రిందుగెలిచెడివారంచువేలుపు దంటవీడ్కొనెఁదెఱగంటితబిసి।
వీరలనడుమహా వెతలపాలౌ హరిశ్చంద్రుఁడంచనిరుసుల్ జాలిఁ
వెడలి। రింతమట్టుననన్నునేమనకేవీరు చనిరంచుమలసూడుచదు

గుపిడిచె। తకప్పుగల వేళ్లులకెక్కు తాతబునుఁ జేసె। యీసలను
గోసి చెడురోసి యీనుఁమదకు। బాయలేశైరి యీనిరాబారులఁ
చు। వెడలిరఁ తటతపతమవిడుదులకును॥ 118

ఉ॥ మావులనోఁ ముపంటమరు మావులపండువు జాజిమంచునె
త్తావులపట్టుఁ గొమ్మబలితంపువిరాళికిఁ బుట్టినిల్లు క్రొం
దీవెల పెట్టుఁ జెట్టువిరిద్రిమ్మరి తుమ్మెద దాఁటు మేలుబల్
కోవెలపండుతోడు కడుఁ గోమున నామని వచ్చెనంతటన్॥ 119

గీ॥ కానసిరి వచ్చు నామని తేనిఁ గాంచి। తమనిఁ గేల్సాఁచి సిరివచ్చె తావి
రూప। ముని చెనఁ దీవియల బారు నలఁగాలు। తేనియలసారు
క్రొందేఁటితీరు మీఱు॥ 120

సీ॥ కమ్మని నెత్తావి గ్రమ్మెడు క్రొమ్మావులరుగు దెంచిన పేరఁటాండ్రు గాఁ
గ। చెలువు బల్గులుకు రాచిలుకు క్రొంబలుకులు దనర మ్రోసెడు
వాయిదములు గాఁగ। నోలిమైనన తేనెఁ గ్రోలి యాఁడెడు తేంట్ల
తెగ కప్పు వ్రేలిమిపొగలు గాఁగ। చలువ తెమ్మెర నేలవలపుగొల్పఁగ
రాలుపూలు పైనిడు సేసఁ బ్రాలుగాఁగ। బూవుఁదీవియ తెవతాలి
బొట్టు గాఁగ। నలరుపుప్పొడి చాల్పెండ్లియరుగు గాఁగ। బరఁగెలగ
నంబు కన్నులపండువగుచుఁ। గానకన్నెకు నామనితేఁకపుడు 121

గీ॥ కానఛానకు నామని తేనికపుడు। పరఁగముత్తైదువలు సేరి పాటపా
డి। దిగదుడిచి తీయఁబట్టిన తొగరు నీళ్ళ। నంగఁదీవెలఁ జివురులున
లువు మీఱె॥ 122

గీ॥ చెలిమిననకారు దొరకానచెలియఁ గూడి। యొండొరులు దండఁ బా
యక యుండునట్లు। బాసగొనఁ దాము వ్రేలిమిఁ జేసికొనిరొ। యనఁ
గనును కెంపు మోదుగ యలరులలరు॥ 123

చ॥ పుడమిపడంతి వేడ్కఁ దనముద్దుకొమారితఁ గానకన్నెన
ప్పుడునన కారుమన్నియకుఁ బొల్పుగనిచ్చియుఁ బచ్చవన్నెమే
లుడుగరలూనవారలకు నోలినొసంగెననంగఁ జెట్లనే
ర్పడఁదనరారె నంతనునుపచ్చనియాకులు దట్టమై రహిన్॥ 124

సీ॥ గొనబుమీఱఁగనల్లుకొనియున్న మవ్వంపుటీరంబుపడకటిల్లై రహిం
ప। లలిఁగ్రిందఁ బ్రాఁకుమల్లెలపూలజొంపంబుతలిమంపుపానుపై
చెలువుగొలుపఁ। బొన్నగున్నలఁదీవెప్రోవు పెనంగినడంబుపూవి
ల్తుకయ్యంబుఁ దెలుప। నొగిఁ గొమ్మలనుఁ గ్రమ్ముచిగురుక్రొమ్మొగ్గలు
వొడముమైపులకలపొలుపుఁ జూప। ఁదలిరుఁదిండులనులిగిల్కుఁప
లుకుగాఁగ। చెలఁగుననతేనెసోనమై చెమటగాఁగ। నొలయుపవ్యో
ర వెడలు నిట్టూర్పుగాఁగ। ఁగలసిరయ్యామని వలంతి కానచెలి
యు॥ 125

సీ॥ చలువతెమ్మెరలఁ జెంగలువ కేళాకూళినొలయుతుంపురులు చిట్టి
ములుగాఁగ। నెత్తావిక్రొంబూవుగుత్తులపై వ్రాలుబలు తేంట్లుచ
న్మోనలుపుగాఁగ। బొలుపొప్పుబలువిప్పు తెలిదమ్మిపూఁ జొప్పు చెలు
వార నెమ్మోము తెలుపుగాఁగ। గలువదూఁడుల మెక్కికదలనొల్లని
యంచనడలు బత్తిన్నని నడలుగాఁగ। నటులఁ జూలాలుఁదనమున నద
నెఱింగి। యొట్టకేలకునకాక్కనయి గురుబోఁడి। కోరెక్కలలరంగఁ గొ
మరులన్గొమరుఁ బండ్లు। ఁగాంచెఁ గన్నులపండువ కలిమిదోఁప॥126

గీ॥ అట్టిననకారు నేలఁ బేరరిదిఁ గ్రాల। జన్నమొనరించి వెసహరిశ్చం
ద్రుఁడప్పు। డీవులను నేల వేల్పుల నెల్లఁదనిపి। పరఁగుటయునంతవిని
గాధిపట్టియపుడు॥ 127

క॥ ఇదియదను నేనువడిఁజని। పదపడిజన్నంబు పేరుఁబన్నిమునీని।
గొదగానియొడమె వేఁడియు। మదిగలఁచియు వానిప్రతినమాన్చె
దననుచుఁ॥ 128

సీ॥ తొగచాలునగఁజాలువగడాలు తెగనేలు నిడువాలు జేగుఱుజడల
తోడ। లలివెన్నెలనుగన్ను తెలివన్నియలఁజెన్నుదేఱుడి వెల్లజం
దెములతోడ। తెలిమబ్బుబలుగెబ్బు వెలిబ్రొబ్బుచెలువబ్బుబను
మంబుతిగరేకనొసటితోడ। నును కెంపులనునొంపుపనిపెంపుఁగని
మంపుఁబొనరుమేల్ రుమరాకప్రోవుతోడ॥ వెలయ మొలఁగ్రాలు
పులితోలువలువతోడ। నోలిఁ బ్రేలెడుచిఱుకకర పాలతోడ। ప్రాఁ
తమినుక లతుది వేల్పుపలుకుతోడ। ఁగ్రన్ననసయోధ్యకరుదెంచి
గాధిపట్టి॥ 129

సీ॥ మగరాలనిగనిగల్ జిగులీన నొకచోటనొకచోటఁబచ్చరాలొరిమ
ఁదెలుప। ఁగప్పురాల్నిడలుగుప్పింప నొకచెంతనొకచెంతఁగెంపు
జాలొఱపునింప। ఁబిల్లికన్రతనాలబెళుకొప్ప నొకమ్రోలనొక
మ్రోలముత్తెంబులురువడింప। ఁజిలువరారాడాలుదులకింపనొ
కక్రేవనొకక్రేవఁబవడాలయొప్పుగుప్ప। ఁనొకర పజ్జనువిన్నాణు
లోలిఁగూడ। నొకర చకిర నిమన్నియలొదిగికొలువ। నిండుపేరో
లగంబుననుండుతేని।లలిహరిశ్చంద్రుఁజేరముంగలికిడాయ॥130

గీ॥ అటులఁజనుదెంచుజడదారినరసి తేఁడు। గొలుపుపీటనుడిగిబత్తి వె
లయనతని। నెదురుకొనియజ్జదమ్ములకెఱఁగి తెచ్చి। దీవెనలుఁగాం
చిపలికెఁదా దెలివికలిమి॥ 131

గీ॥ వాసి నేఁడొలిబాములఁజేసినట్టి। తబుసుకతనఁగడామీరుదఱలియి
టకు। వచ్చుటలు లేక నాబోంటివాని కెటులఁ। దమ్ముఁగన్గొనుటబ్బు
నోతబిసిమేటి॥ 132

గీ॥ నే నొనర్చిన జన్మంబు నేఁడు గాదె। తనరఁగొనసాగఁగోర్కులు దని
విఁ బండె। తాము వేంచేసినట్టి కతంబదేమొ। యానతీయ రెయన
గాధి యనుఁగుఁబట్టి॥ 133

గీ॥ అలర మానిసి రూపూనినట్టి యీవి। చెట్టటంచురు నిను ఈఁడ బెట్టు
లోన। ఁబెట్టులోనను నినుబోలు దిట్టలెచటఁ। బొడమియుండరు లే
రిప్పు పుట్టరింక॥ 134

గీ॥ చెల్లఁబో? వేల్పు మొదవును జిక్కెడంత। పాలు వేఁడెడు కరణి నిన్నొ
ల్లి నేఁడు। సుద్దులాలయంగ నేనొక్క కొద్దిపాటి। యీవి నడుగంగ
వచ్చితినో వజీర॥ 135

క॥ నిడుపల తోడవుల యొడయఁడు। గడు మెచ్చఁగ జన్నమూన గడఁగ
తినాచే। విడిముడి లేని కతంబున। నడుగన్ వచ్చితిని వ్రేల్మి కైతగుల
పకన్॥ 136

గీ॥ ఎదిగి మానిసి యేనుఁగు నెక్కిగవ్వఁ। జదలమీటిన పొడవు సామ్మొదవ
వ్రేల్మి। పూరటిల్లును జన్నంపుఁ బున్నెమునను। బొమ్ము విడిముడి నొ
సఁగిమో పుడమి ఈఁడ॥ 137

క॥ అనుఁడు హరిశ్చంద్రుఁడు మఁది। దనివిన్ సంతసముఁ గాంచి తబిసివ
లంతి। కొనుఁడిదిగో యొడ మెఁగడుచ। య్యనని౦తటి పున్నెమబ్బె
నానాకనుడున్॥ 138

గీ॥ ఏను నీమదిఁ గననంటి నిటులఁ గాక। ఈఁడ జగమున నీవంటి వాఁడుగ
లుగ। ఁగొఱఁతయే నాపఁ బసిఁడికిములు వక్కైన। వచ్చికొని యెదనె
ప్పుడే వలయునెడల॥ 139

క॥ అనిపలికిగాధికొమరుఁడు। చనియెఁదనత్రోవఁ బోఁడుఁ జాలఁగ్రుధు
డిలో। వనటఁగనితబిసియొడమెన్। గొనకేటికినపట్లవెక్కిపిగొబ్బు
ననరిగెన్॥ 140

క॥ అనివగచియొట్టితప్పిఁదాఁ। జనుదెంచునొ నొత్తుగొనఁగజడదారియ
టం। చనియొట్టకేలకాలన। గనుఁగలిగియొనర్పుచుండఁగౌశికుఁడం
తన్॥ 141

క॥ ఎక్కరణిసైన ఈేనిన్। నిక్కముమాన్పించు వెరవు నెమకీవడిన్ దా।
నెక్కువగుతబుసుబలిమిన్। జెక్కువెకంబులనొనర్పఁజెనుపడి
యవియున్॥ 142

సీ॥ ఆమెకిఁ యొక్కఁడుఁగామన్నైయుచ్చకు వచ్చినట్టుల నెల్లపట్లఁదిరిగి।
యూళ్ళపై కెగఁబ్రాఁకియురవడివరిచేలఁ గడుమేసితోఁపులఁగడ
కుఁద్రోసి। యారాములనుజొచ్చియారంబులనుకుల్చి వాట్లాడి
మావులఁగొల్లలాడి। మడుగులఁగలగుండువడజేసిచెలరేఁగి కం
చికొట్టంబులఁగుప్పళించి॥ వెండిపల్లెలఁగలపెక్కుబీదప్రజల। యు
సురులెడలంగఁ గుమ్మివమ్మెసఁగఁదొమ్మి। సేయసైరింపఁజాలక చేరి
యూరి। కాఁపులరుదెంచిచాఁగిలికాంచి ఈేని॥ 143

చ॥ ఇదివఱకెప్పుడేమెఱుఁగమే వెతలున్ దమిఁదల్లిబిడ్డలన్।
బొదిగిఁటనుంచి పెంచువపిఁబ్రోచితి రెంతయు నేఁడు వంతయున్।
గొదవయుఁజెందనీకముఁగూరిమిమీకడకంటిచూడిక్కచే।
బ్రదిమినిగల్మిబల్మినెఱిపాడినిఁబాఁడినిఁగంటిమర్మిలిన్। 144

చ॥ కొనఁటిచెనంటియున్ ములచకూళ [illegible]
ననకలిదేమఖున్ దెఁగుద్రాబయుమంమన్ [illegible]

తనఁబజవారి వారి చెయిదంబులఁ దప్పక పూని యొండొరుల్।
చనువున సంమరేపగ బసంచడి దండడిఁ గానకేయెడన్॥ 145

చ॥ వలసినయప్పు డేపరియు వానలు మున్నుగ రాలినట్టిగిం।
జలుపడి పంపుచున్నకయ సంతసమందుచ మయ్యనిచ్చలున్।
గొలుచులఁ బాఁడి చేఁబసులకున్ గడుఁ బచ్చికలేమి యొట్టిదో।
తెలియక యుంటి మైనవిను దేవరనిన్నఁటి నేఁటి నుండియున్॥ 146

సీ॥ పలువన్నెపులుఁగులు వాత్మైకంబులు నేలయీగానినక్రైవడి నెన్నరాని।
వగుచుఁ గానలవీడియత్త్రాడి పజ లెల్లమండాడఁ జెఱువుల మంటగెడ
పి। దొడ్డితోఁటల నెల్లఁ దోనబోకారిచి మళ్ళఁ బైరుల రూపుమాపి
యంతఁ బోవక పెంపెక్కు కావరంబునఁ గొట్టికలఁ జొచ్చి పజలపైఁ
గవిసి మిగుల। గాసిపఱచుచునున్న పికాఁపురములఁ జేయనీయవు
మాస్మైంచు సిలుగులంది। యాలుబిడ్డలవదలి నేఁడరుగుదెంచి। నా
రమాదటఁ బ్రోవు వజీరమమ్ము॥ 147

చ॥ అనవుఁడు గాఁపులన్ మిగులనక్కటికంబొలయంగఁ గాంచి వేఁ।
జనుఁడిపవచ్చి మీ వెరపుజాఱఁగ వేఁట మెకాలఁ జంపి మే।
లొనరఁగఁ గూర్తు మీకు వగపొందకుఁడుల్లమునందు నంచుఁ జ।
య్యనదొర వారి వీడ్కొలి పెనంతటఁ దోఁచెను సంజ క్రొంజిగుల్॥148

సీ॥ వల్లైగ్రాడుము నీని వాల్గంటి కెంగేలఁ దనరంగ నిడ్డ కెందమ్మియనఁగ।
మాలవింటిదొరగొండ్లిసలు పనజ్జఁదొఱంగి క్రిందికైపడునందె కెం
పనంగ। దఱిబోయచేఁ గూలి యొఱగిన పగలను నెరసరి మెడనె
త్తురు సుడనంగ। కటిక చీఁకటికాటుక నుబట్టఁబడమటి తెఱవమున్వె
ట్టినదివ్వె యనఁగ। గ్రుంకు చట్టునకవ్వలఁ గొఱలుపుడమి। సరవి నే
లంగ వెసహరిశ్చంద్రుఁ డేని। పనుపునను బోవు బలుచుట్టు వాలనం
గ। బొసఁగఁ బడమటిగుబ్బలిఁ బ్రొద్దు వ్రాలె॥ 149

గీ॥ ఇంతపఱకును నన్నేలియిపుడుపీడ। నగునెముందెన్నిపాటులకే
నినిన్ను। బాయననిప్రొద్దువోఁడమెడుచాయకపుడు। చనియెననని
డతోలిగట్టుదనుకసాగె॥ 150

సీ॥ తెఱగంటిచెలుబుపిన్నబఱతనిరాఁడమున్నారగట్టినకెంపుచీరలేమొ।
పడమటిగట్టెక్కి వడిఁ బ్రొద్దుతేజీలకాళ్ళరేఁగిన దుమ్ముకావియే
మొ। మునిమాపుచీఁకట్లుఁగనిజేపెతెగటార్తునని ప్రొద్దుసూపుకన్ని
నుకయేమొ। సూడురాకాసులతోడఁబ్రొద్దనిఁజేయఁబాఱిననెత్తు
రువఱదయేమొ। పడమటిపడంతితోవసూడువచ్చుటరసి। యలరి
యారతినిడనెత్తినట్టికెంపు। పళ్ళెరపుఁజాయలోయనఁబరఁగన
పుడు। జగ్గునిగ్గులకెంజాయసంజదోఁచె॥ 151

గీ॥ నింగిపైదలివంటఁజేయంగడంగి। పరఁగుపడమటిసంద్రంపుబావినీ
రు। గోనఁగహొన్వ్రాళ్ళబలుకెంపుఁగుండఁగట్టి। విడిచెననఁబ్రొ
ద్దుపడమటికడలిఁబడియె॥ 152

గీ॥ వేల్పురాచానజడిసామివెలఁదికపుడు। సందచెలికత్తెచేజగాచెం
దిరంపు। బరణిఁబంపెనోయనఁబచ్చవారువంపు। టొడయఁడు
మునింగెఁబడమటికడలిలోన॥ 153

గీ॥ చనెడుఁజెయిదపుసాకిరిజంకకింక। వచ్చిమావలవంతఁదీర్పంగరా
దె। యనుచునెలఁగూర్చితొవకన్నెలడిగిరనఁగ। నెలవులకుఁజేరఁ
బులుఁగులునులివొనర్చె॥ 154

చ॥ వెడలఁగనెట్టితిన్ బగటివేల్పువజీరునినెవ్వఁడింకనన్।
దొడరఁగలండటంచుబలుతోరపుటాముననేనువెంబిపే।
రడరుచురేయిపోఁతుబువియాకసమున్ వెసనిండనెల్లెడిన్।
గడఁకఖరుండెనోయనఁగఁగాఱిగులొవ్వెజగానసంతటన్॥ 155

సీ॥ ఇదిగదా వెలిగొండ వేఁకిసీనికత్త్రుక గౌణనింపగు మేల్మిరవణము
య్యె। ఇదిగదా నెఱజాణ పదివేసములసామి పూయని నైకప్పు
పూఁతయయ్యె। ఇదిగదా తొగచాలు నేలుచల్వలతేని కెదఁగ్రాలు
చెన్నారుపసకమయ్యె। ఇదిగదా జేజేలయేలికకింపైనరతనాలకీత
పుఁడాల్జతనవయ్యె। ఇదిగదా జగములగలయింటిబంటి। నెఱులనూ
గారుకుదులకు నెఱిబెడంగు। వన్నెయయ్యెనటంచెల్లపజలువలుక।
నెసఁగజగ మెల్లఁగార్కొ నెనిరులనలుపు॥ 156

గీ॥ ఇరులనెడుదొంగ పగటిత్రోవరిపసిండి। నాఁచికొనిపాఱిగీముల
దాఁచుకొనుట। గనుచుఁబట్టుటకై ప్రొద్దుపనుపవచ్చి। నట్టిబంట్లన
దివ్వియలమరెనిండ్ల॥ 157

సీ॥ తఱివేగు రేఁతేఁడుదరలివచ్చునటంచు వినువీదినిడినదివ్వె లనయ
నంగఁ। గ్రొన్నెలరాకకై పిన్నకేళాకాఁళ్ళిచ్చిన తెలికల్వఁరుల
నంగ। దనముగండరు దెంచునని వేడ్కఁ బడిరేయిఋషుదకొప్పనని
ష్ఠమొల్లలనఁగ। గటికచీఁకటిమబ్బుగా నెంచి వెఱపొందియరుగఁ
బైకెగరినయ చఁసఁ॥ సందియపటయుఁజెన్నారు చందమా
ల్పు। నట్టువమొనర్పనాదలిపట్టువాఁక। నుండిమొగిరినతుంపరలో
యనంగ। నుప్పరంబునరిక్కఁ చాలొప్పెనపుడు॥ 158

చ॥ కొమరుసెలంగఁగల్వతెగకుందెడలంగఁగనింగిపీదిరే।
కొమరొమొడయుండుస్వారినిటకుఁ జనుదెంచుచునున్నవాఁడటం।
చమరఁగఁదెల్పముస్పయనమయ్యెడివేగులవారివెండిబె।
త్తములబెడంగనంగఁదొలితట్టునముద్దెలుపొప్పెనొప్పుగన్॥ 159

సీ॥ అదివేలుపులబువ్వయాకాదుమిన్నేటఁదొరుగంగఁదేలెడునురుగు
గాని। అదినిండురేవెలుంగా కాదు జేజేరాచెలియచేఁగలమల్లె

చెండుగాని। అదియిర్ల వేరుపిత్రాకామవారుఁడొత్త డంబుమైనె
త్తువిందంబుగాని। అదికల్వచెలియవిందాకాదు రే చానక్రొ.వ్వా
దముగత్రాలకప్పగాని।అదికి డలివెన్నయాకామపమురునిరుల।గౌ
రుజంపంగఁగడఁగుసింగంబుగాని। యంచుబఁజలాడనించుపిచ్చిం
చుటనుఁగు। మించుసంచులమినుపంచమించెనపుడు॥ 160

చ॥ విసురతనంబుగ్రుంకనెల వేగిపరాళ్లిఁదలిర్చుచూడిరఁగ।
గ్గౌనపిరిసమ్మిగోష్మణసకూరిమియేలికి మోముఁదప్పలాఁ।
తినిదిలకింతు నేయునినతీరున మోమ్మెచ్చె మొగంబుఁగల్వజ।
వ్వసు లెగలాళ్లి రేవలఁటిఁబన్నిరనక్ వెసపిచ్చె మోముఁలక్॥ 161

సీ॥ తమ్ములఁజెనపు రేద్రిమ్మరియని పేరు వాసిపై వాటినవాఁడితండె।పిన
నాఁడెవంకరతనమూని యొరుల మేల్వులుమాడ్కి కఁగానివాఁడి
తండె। రూపరియునినికి రూపజెప్పైచనుఁబదియాఁజుపాళ్ళ మైప
లఁతియితఁడె। పుట్టిననాఁట నేపుట్టినింటినిఁబోటు పాల్పడఁజేసిన
వాఁడితండె జాలునీరుగఁగరగింపఁజాలుకడిఁది। వేఁడిఁడె తెడు
చూడుకలవాఁడితండె। యనుచునత్తజీవలవంతయగ్గినుడుకు। మి
గుదలాడంగఁదోఁచెఁజెందొగవటూరి॥ 162

గీ॥ విన్నుకల్వంబునసుదటి వెజ్జుపుందు।నూఁదినూఁబంగఁజెదరినపాద
రసపు। సుళ్లిగెలనఁజుక్కలమరెను కూర్చికలుప। నిడినవెన్నయన
న్నెలపొడుపుదోఁచె॥ 163

చ॥ తజియను నేఁతగాఁడుదొలిఁడానొడఁబట్టవితంబుదోఁపవి।
న్నైజవకు వెన్నెలక్ జిలుఁగుఁదెల్లని రెంటము నేసి వెండిపూల్।
గౌజలఁగనంతటక్ బయఁటకొంగున మేల్జరిఁదమ్మిన ల్లెనా।
వజలెన్నుచుక్కలుక్ నెలయు వాసిగ నాకసమందునత్తజెక్॥ 164

గీ॥ రేవెలందుకచను దెంచు రేవలంతి। గప్పఁగలిం చినఁదినమ చన్దవన
లంచ।పునుగుకస్తూరియొదనం టెననఁగ నెలను।గంమవోడగ క్రైఁజా
డిక్రీ కినందముగను॥ 165

సీ॥ మల్లెమొల్లల కెల్లువల్లిబిల్లిఁబెనంగి వెల్లయొల్లుల డాలుఁగొల్లలాడి।
వెండికొండబెడ కుపింజు మెంజుగఁ జెండ కండచక్కె రపిండిదం
డఁబండి। కంమవ చెందమ్మియందంబుగ్రందించి చిందంపు బిందం
పుజంద మొంది। ముత్తెంపు టెత్తులన త్తమిల్లి చెలంగిస త్తితత్తడితో
డ నెత్తమాడి। పాలనిగరాలనగిమూలజాలవ్రాలి। క్రాలు నెలరా
ల నేలికప్రాలఁ దేలి। సోలిమిను ప్రోలిజాలుఁగోనోలలాడి। యలర నె
ల్లెడ వెన్నెలలల్లుకొనియె॥ 166

గీ॥ కొమరుపుట్టిన వేడుకఁగూడిమిగుల। బాలసంద్రంబుమిన్నందఁబ
రఁగన యు। గ్రాలు వెన్నునికై వడిఁగానుపించు। నందముగఁగం
మ చెందొవవిందునందు॥ 167

క॥ అడలకుఁడుమిమ్ము నేలెడు। నొడయండరు దెంచునంచు నొగిఁదమ్ముల
కుఁ। నుడువఁగ వేగరివచ్చిన। వడువునముసు వేగుచుక్కవాసి
బొడిచె॥ 168

చ॥ తొలిదెసవాలుఁగంటి నెలతోడు కొమారునిఁగాంచఁగాన్పునొ।
ప్పులువడుచుండఁగాఁ గెలనఁబ్రోడలుగన్గొని తాఘుమజ్జగం।
బులనడరించు మేలొగ్రడుకుపుట్టెడు నీకిపుడప్పుసైఁచుమం।
చలరఁగనూఁజడించిరన నత్తఱిఁబుల్గులుగూసెనెల్లెడ॥ 169

చ॥ తొగలుగలంగఁదమ్మిెతెగదోరపు వేడ్కఁజెలంగఁజక్కవల్।
బెగడెడలంగఁబేరడలి వెన్నెలపిట్టలుబల్వలంగని।
గ్గొగిఁదొలగంగఁ దేఁటిగముల్ రెమ్ములఁ గోఱలంగనింగిపై।

ఁబగటి వెలుంగుఱేఁడపుడు ప్రాఁకెఁ బెడంగు మెఱుంగు రంగుగన్॥ 170

సీ॥ తొలిదెసమాగాణిదొరపాన్పుపైనిడ్డ చిట్టవకా కెంబట్టుదిండనంగ।
సందతిర్నాళ్ళకై చనుతఱిదాహరి తైనమ్మి వెలయు జేగంటయనఁగ।
పడమర దెసచానయడరఁగ్రైసేయ ముందరనిడుకొన్నయిద్దంబనం
గ। తొలిగుట్టగవియనుకొలిమినితఱికమ్మ తీఁడుకాచినయుక్కు తేట
యనఁగ॥ ఁగడలిదొర వేల్పుసామికిఁగానుకఁగాఁగ। ఁబంపినని
గారపుంగెంపుబంతియనఁగ। ఁదోఁచె నెలజోడు చీఁకట్లఁదోలువా
ఁడు। కలువవిరిసూడు కెంగమ్మివలపుఱేఁడు॥ 171

కం॥ తెలతెలవేగెన్ జుక్కలు। పలపలఁదే జెడలి తెల్లవాఱెన్ బులుఁ
గుల్। కలకలకూయఁదొడంగెన్। దొలిమలపైఁబ్రొద్దు దోఁచెఁ
దోరపుజిగితోన్॥ 172

క॥ అనిమార్కండేయుఁడుచ। కన్నిమాటలవిన్నమానికపుమనుమ
నికిన్॥ వినిచిననవ్వలికతయున్। వినిపింపుమటంచుఁదమ్మవేఁవేఁ
డుటయున్॥ 173

శా॥ ఎన్నేవేఁడివెలుంగు వేలుపులపేరేరాళ్ళపుం దేజుచే।
నెన్నంగాఁగడుమించిముజ్జగములన్ హెచ్చిల్లఁగాపాడిపా।
డిన్నిండించి నెఱాజగాముగిలిపాటిన్ జేర్పఁబ్రాపౌచుఁగ్రా।
లన్నేటించినచుట్టువాలువల్లకేలన్ దాల్చు పెన్వేలుపా॥ 174

క॥ సరిలేనివేల్పసోఁకున్। దొరఁచాల్పునడంచుపైఁడిమప్పటిదాల్పా।
ఉరుకూర్మి తావకోరిన। సిరులిడు వెలియావచేన చెలువులప్రోవా॥
175

భాస్కరవిలసితము॥—గొల్లతలనుదమిగొల్చినవాఁడా కూరిమినెన
రులకుమరగువీడా। వెల్లువయడుగునవేల్పడుఱేఁడా వేనుఁలుఁబగ

తుఱవిఱవినప్రోడా। కొల్లగసిరులిడుఁగుబ్బెతతోడా సుబ్బలికొమ
రితఁగొనుదొరయీడా। కల్లరతెగలఁబోఁకార్చెడుసూడా కాపు
రమునుబలుకడలికినోడా॥ 176

గద్య॥ ఇదిశ్రీనీలకంఠేశ్వరాభిధపరమేశ్వర వరప్రసాదసంభూతసకల
కలాకుశలకులాలకులపారావారకళానిధిమండలమండనాయ
మానోర్వీమండలాఖండసత్కీర్తివిభవమండితగుండయ శ్రేష్ఠి
నామార్యకులసంజాత శ్రీమద్వైష్ణవసిద్ధాంతోద్ధారకాద్దంకితిరు
మలతాతాచార్యవర్యశిష్యప్రశిష్యవట్టివేళ్ళగోత్రోద్భవ అయ్యా
నకోటతిరుమలశ్రేష్ఠితనూభవ ఆంగ్లేయభైషజ్యకర్మచాతురీధౌ
రేయసరసకవితానికాయ విద్వజ్జనవిధేయపార్థసారథిశ్రేష్ఠి
నామధేయప్రణీతంబైన శుద్ధాంధ్రనిర్వచనకావ్యంబును సత్యవి
జయనామాంతరంబును నగు హరిశ్చంద్రోపాఖ్యానంబునందుఁ
బ్రథమాశ్వాసము॥ 177

శ్రీ

—*ద్వితీయాశ్వాసము*—

క॥ సిరులడుగఁబడుగుపాఱుం। డరుదెంచినఁగాంచితొంటియనుఁగగు
టమదిఁ। గరమలరిపూజెలిడియ। బ్బురపుఁగోరికలనిడినపున్నె
పుదిట్టా॥ 1

క॥ వినువాఁకయలలరవళికిఁ। బనుపడుక్రొన్నెలుఁగుసుడులపన్నికవె
లయఁ। వినిచెమృకండునికొడుకి। య్యనువుననాగొంతిచూలిక
వ్వలికతయుఁ॥ 2

గీ॥ అట్లువేఁబోకయగుటయునవ్వజీరు। ఁడగుహరిశ్చంద్రుఁడట ము
న్నెయలరమేలు। కాంచివఱువాటిచేయ్వుఱఁగడఁకఁదీర్చి। వేఁ
టఁబోవీటఁజాటింపవేడ్కనంత॥ 3

సీ॥ పల్లజుంజులు నెఱుల్ పసదువ్విపైఁగోర తలరుమాలులఁజుంగులో
లయఁజుట్టి। గజ్జెలంచులబ్రామోయఁగావిచల్లడములఁ దొడిగిదిండీఁ
డుప్రైపిడియములను। బూనిజేగుఱ్ఱుచుక్కఁబొట్లునైమ్మాముల నిడి
పూసలసరాలమెడలఁదాల్చి। గిలుకుగొంబువులసజ్జలఁబెట్టి యొడ
యీఁక కప్పరొప్పవొడ్డళ్ళఁగావిమెత్తి॥ కత్తులుఁగటార్లుఁగేడె
ముల్ కరగసములు। బల్లెములుబొంగ్రకోలలుఁబట్టియములు। గండ్ర
గొడ్డండ్లుబలువిండ్లుఁగరకణోల్లుఁ। గొలిచితనుదెంచిరట వేఁటకెరులు
మఱియు॥ 4

క॥ సెలకట్టెలురులు తెరలుగ। జిలుకులుదీమములువలలుఁజిక్కెంబు
లుబో। నులుఁద్రాళ్ళుఁబసులుఁబోఁగులు। గలిగిరపేఁగొందఱం
మఁగన్గొని ఱనిగ॥ 5

సీ॥ బూచిదేవర కేలఁబూనరు లేడిన్నైన వలలకులోఁజేయునలవు నేర్తు।
మిత్తిదేవర మోయుతత్తడి నెనుఁబోతునైనఁ జేతులఁగ్రుమ్మి మేనుద్ర
త్తు। మలపట్టికడదాసి మెలఁగుసింగమునైనఁ గఱకుమీసలఁబట్టి
కదిసితెత్తు। కడలబల్ రెంటఁద్రాగుడులనైనఁ బెనంగి తొండముల్
తుండింపఁదొడరనోర్తు॥ వెకరిదన మొప్పఁదోలిమెట్టె మెకమునై
న। బట్టిగిట్టింపఁగలగట్టిదిట్టనయ్య। నంచు వేర్వేఱఁదమతమయల
వుబలువు। నుగ్గడింపుచునుండిరి పెగ్గలెసఁగ॥ 6

సీ॥ గొలుసులుసడలింపఁబులులఁబట్టెదమంచు నెఱఁగించువహిముం
మకీడ్చునవియు। మేకొల్పఁదొంటితామేటిఁజీల్చెదమనుతీరుఁదె
ల్పఁగనేలజీరునవియు। నుసికొల్పనిరునాల్గుదెసలహత్తులఁద్రెత్తుమని
తెల్పుమాడ్కిబిట్టఱచునవియు। చెలరేఁపమెకపురాచియ్యఁబ్రింగె
దమంచుఁదెల్పునై వడినోళ్ళుఁదెఱచునవియు॥ నగుచుబెబ్బులిసు
డిగాలిబిగితుపాకి। యడవిఁద్రిమ్మరిగడివోతుపిడుగుతునియ। మొద
లుగాఁబేరులందిన మొఱుసడముల। సరిపెణలఁబట్టి తెచ్చిరాకరులు
వేగ॥ 7

గీ॥ ఇటులఁజెంచులుబుజములుపట్టిశిల్లింది। కొనుచునటవేఁటకేఁకారి
కొనుచురాఁగ। గనిహరిశ్చంద్రుఁడడవికిఁగదలఁదేరు। నాయితం
బంత్రగావింపనానతీయ॥ 8

సీ॥ పసిఁడిపొబ్బరంగుబల్ పడగలచిఱుగాలిఁ దెలివాఁకఁగలనీళుల
లలునెఱప। గట్టినగంటలఁగలుగురాయిడివించుఁ గొమరునచ్చ

రు లెల్లఁగొండ్లిసలుప। వెలిజల్లియొల్లులఁ దిలకించి తెలిదమ్ము లంచు
మి న్నేటిరాయంచలడర। మగఱాలబండ్లబల్లిఁగఁగాంచి నెల ప్రొద్దు
లనివిచ్చితొవతమ్ములలరనొకట॥ బుత్తళి హొంబరంగుబత్తళియత్త
ళంబు। గత్తళంబులుఁ జెలువారఁగత్తళాని। మొత్తమెంతయుహ
త్తినక్రొత్త తేరు। మ్రోలఁదెచ్చినఁగనుఁగొని నేలఱేఁడు॥ 9
సీ॥ పులుఁగురాలబెడంగుబొమడికంబును దాల్చికట్టాణి మేలుచౌకట్లఁ
బూని। హురుమంజిముత్తెంపుసరములఁ గీలించి పగటుచెందమ్మిజా
పదకమూని। తలిరుచందురుకావిడట్టి గట్టిగఁగట్టి వలిపె రెంటము
వల్లెవాటువైచి। సిరిగందముఁ దావిచెలువులీనెమెత్తి కస్తురినా
మంబుఁగాంచినుదట॥ ఁగేలసింగాణితూపులు గీలుకొలిపి। కెంపు
పావలమెట్టివినెఱింపు తేజు। నను హరిశ్చంద్రుఁడుప్పుపతన నెలం
తఁ। గొమరునింగూడి తేరెక్కఁగోరివచ్చె॥ 10
ఉ॥ వచ్చికొమారుఁ దేరుపయి వైశ్యమువంగరుపీఁటనుంచి కేఁ
లిచ్చి వెలందిచంద్రమతి నేర్పడనాయరదంబు నెక్కఁగాఁ।
బుచ్చి పరాకు వేగరులు షోల్పఁగఁ దెల్పఁగ నెక్కి తాను పెం।
పచ్చువడంగఁ దేర్నడుపనానతి నిచ్చిననంతఁ గ్రచ్చఱన్॥ 12
ఉ॥ బంగరువాగెయున్ దళుకుఁబక్కెరయున్ నునుపట్టుపల్లమున్।
సింగిణియున్ లకోరి తెగఁ జేర్చినబల్పాదియున్ సిరాజిడా।
ఘుంగరవాలు చేసురియలోనగుకైమువలున్ దలాటమున్।
రంగుగఁ గ్రాలు తేజినడరన్ వెససాహిణి దెచ్చెఁ దెచ్చినన్॥ 11
చ॥ అరసిజరీరుమాలునిడి యంగిరకంబుగఁ దాల్చి జాళువా।
సరిగహొంబరంగులాగునఁ బసంమగఁగా సెబిగించి వల్వఁ జె।
చ్చెరఁగయి సేసి బత్తళికఁ జిలుక్కలు డాలునఁ గేలఁ బూనివం।
తిరియగు సత్యకీర్తియటఁ దేజిపయిన్ వడి నెక్కె వేఁటకున్॥ 13

సీ॥ కైదువల్ బట్టియాకరులు రా నొకయోర నొకయోరఁ బలుచెంచు
లుఱిదిఁ బాఱ। బాబాలతుటుములు బలసి రా నొకప్రక్క నొకప్ర
క్క నేనుంగులోలిఁ గదల। బల్లిదులగు పెక్కు బంట్లు రా నొకచక్కి
నొకచక్కిఁ గాలరులుబికి నడవ। తగువారు జోదులున్ దవిలి రా నొ
కచాయ నొకచాయఁ బ్రెగ్గడలోరిమఁ గ్రాల॥ ఁదప్పెటలు బేర్లుఁ బ
లువాయదములరవలి। ఁగడలగారుల జానుగుల్ గడెలువడఁగ। ఁబ
డవలంబున నడిదంపు బెడఁగులడర। వెడలె నొడయండు గడువడిన
డపికపుడు॥ 14

సీ॥ వరికయ్యలకు నీళ్ళు వాఱించి కోలఁదిగఁ గలబెట్టి మడకలఁ గట్టువారి।
ఁగనిమ లేర్పరచి చిక్కఁగ నాకు నెరువులఁ ద్రొక్కి వెంబడిమ్రాను
దోలువారి। విత్తి పైరొక యింతయెత్తు ప్రోదిని ఁగన్నఁ దేకువఁ గలుపె
డదీయువారి। విరివి చోటుల పైరు వెలితిపట్టుల నెల్లనాటుకొననా
టునాటువారి॥ ఁబండగాఁ గోసి కట్టలఁ బన్ని తెచ్చి। కళ్ళములఁ గొ
ట్టిబంతులఁ గట్టఁ జేసి। గడ్డిఁ ద్రొక్కించి వడ్లు రాఁ గాంచువారి। ఁగ
నిహరిశ్చంద్రుఁ డవ్వలఁ జనుచుఁ ద్రోవ॥ 15

చ॥ ఉలవలుఁ గొఱ్ఱలున్ బెసలు నుద్దులు నూవులుఁ గంది ప్రత్తిస।
జ్జలు నలసందులున్ సెనగ చాములు మున్నగు మెట్టపంటలన్।
జెలఁగెడి చేలయొప్పిదముఁ జెంతలఁ బ్రెగ్గడలోలిఁ దెల్పరాఁ
వలఁతి పొలంబులన్ గనుచు వైళము మున్ననుచుండి వెండియున్॥ 16

సీ॥ పసులెంపఁ జేలపైఁ బడునంచుఁ జెలకోలఁ గలిగి యిట్టటుఁ జూచి కా
చువారి। మంచెలనుండి హాహాయంచుఁ బుల్గులు డాయ నీయక వ
డిసెల లేయువారి। నఱచేత నలిచి పొట్టూఁటగనూది నజొన్నపిసుకుళ్ళ
వాయూఁడ మెసవువారి। కంకిఁ బట్టినఁ బాలుగాఱు దంటులఁ బంటన

ములిపిప్పి యొకింతయు మియువారి। ప్రత్తి విడిపించు చేలలఁ బాఁడు
వారి। పెరిగియదనైనయులవను బెఱుకువారి। కొఱ్ఱసజ్జల చాము
మలఁగోయువారి। ఁగాంచు చూరులఁ బల్లెలఁ గడచి యిట్లు॥ 17

క॥ వంటెంబుల వణితంబుల। బంటల మఱితనవిలాతి పజసుకములఁ
దా। గంటఁ గనుచుఁ దనవా। ల్గంటికిఁ గాన్పించు చరిగెఁ గానఁ
దఱియఁ॥ 18

చ॥ చనఁజన తేఁడుకొ అడవిచాయ నొకానొకచోటఁ గాంచెఁ గా।
రెనుముల పాలుజాలుగొని యేర్పడు నావఱదఁ మునింగిచ।
య్యనఁబడి యీఁద లేకసుఖులయ్యెడఁ బాసిన వాత్మకాలవే।
ఁదిననరుదెంచి వెల్లువను ద్రెళ్ళిన పిక్కుమెకాల పెక్కువఁ॥ 19

గీ॥ పనుఁగుల మస్తి వెల్లువ లేదుపంది। నేయికాల్వలుఁ జేరి మున్నీరులగు
చు। నడరె వెదురులనుండి రాలెడిసుపాణి। సందరపు ముత్తియం
బులజాడఁ దెలుప॥ 20

సీ॥ చఱియలపైనుండి పఱతెంచు సెలవాఁక యొసగనొదల వేల్పుటే
ఱుగాఁగ। విన్నంటు మ్రాఁకుల ప్రేలు పేరూడలు బెడఁగులీనెడు కా
విజడలుగాఁగ। ఁదవిలి వేసఁగిగానరవులు మంటల తేజు కనలెడి చి
చ్చుఱకన్నుగాఁగ। ఁదెఱనోటి మెకముల తెలివన్నెయల చెన్ను రా
ణనొప్పారు మైరంగుగాఁగ। వ్రాలు మొయిలుల డాగ్గారుతోలు
గాఁగ। గ్రాలు వెదురులు మ్మొనవాలుగాఁగ। విన్నసిగదాలు పరిఁ
బోలు వింజగట్టు। ఁగదిసి యద్దొర యట నాల్గుకడల నరసి॥ 21

మ॥ నేరెడుల్ కలజువ్వి మోదుగు నెమ్మి గుమ్మడు నిమ్మలుఁ।
మారెడుల్ పులిచింత కానుగు మావి క్రోవులు రావులుఁ।

బూరుగల్ గలగొట్టుబొట్టుగుబొద్దిలొద్దుగుమద్దులున్।
బీరలున్ మొదలైనచెట్టులపెంపునన్ గడుదట్టమై॥ 22

సీ॥ మెకపురాదారిబీతి మెయిఁజిక్కిఱ తలఁకునేని కలెల్గులొదుఁగుమ
న్నీలుగాఁగ। ఁబ్రబ్బునీఅపుటిర్లమబ్బులంచనియాండుసిగపుల్గులెల
యాటచెలులుగాఁగ। ఁబండువెదుళ్ళపైనుండిరాలుసుపాణిబలు
దీపిదారలకప్పములుగాఁగ। నెడనెడఁబలుఱకోయిలలుఁజిలుఱలుఁ
గైతఁబరఁగించుమేలుఱయీసరులుగాఁగ। ప్రోలప్రాఁకులనొం
డొంట్లమొనయుకొమ్మ। టెంకిమెకములుగరిడిజెట్టీలుగాఁగ। జడ
లమెకమొండుదొరగాఁగఁజదురుఁబోలఁ। జాలునొకకానఁగని
హరిశ్చంద్రుఁడెదుట॥ 23

సీ॥ మత్తిల్లుపెనుహత్తిమొత్తంబువడిమొత్తి మెదడుమెక్కుడుగండు
మెకపుదొరలు। పుట్టపట్టులబారుగట్టికన్పట్టెడు చలిచీమలనుబీల్చు
నెలుఁగుపరులు। చఱియలంగలకొండగొఱియలన్నుఱుమాడియె
ఱనెత్తురానుబల్చిఱుతగములు। కుబుసంబులనువీడుకొనిరొండు
సందడిసైఁచనిమసకపుంద్రాఁచుగుములు। యీరములఁదూఱిపా
ఱెడునేదుబందు। లేటులాడెడియెనుబోతులెగుగుకొదమ। లేళ్ళ
దుప్పులుదంతతోడేళ్ళుకణుజు। వఱడుకుందేళ్ళువెలసినవలఁకుల
రసి॥ 24

క॥ చెంచులనుగాంచియిచ్చట। మించున్ గడుమెండుగండుమెకము
లుమీరల్। డించనియలవునబైఁజని। త్రుంచుండనఁజోపువెట్టితొ
డరుచువారల్॥ 25

ఉ॥ కాంచిమెకంబులన్ వలలఁగాలురులన్ బఱపించజాడలే।
త్రించిమెఱంగుబల్లెములనీటెలబల్పిగుడించిప్రోగువా।

టించిరకంపుదీములగుటిఁ మెలఁగించికడంగిబోనులోఁ।
డ్డించిహుటాహుటింబరఁగిరేఁడ్డలవేఁటకుఱేఁడునత్తఱిఁ॥ 26

ఉ॥ తేరును వేగడిగ్గితనదే వెరిముద్దుకొమారు వేఁటతీ।
రారయనొక్కచోనిలిపియంగుగనంగిబిగించిచుంగులఁ।
జేరిచివల్లెవాటుడిపిసింగిణిఁగోలలదూసిసింగపుఁ।
బారులనేసెవేఁటరులుపల్మఱుఁదన్గనిమెచ్చఁబెచ్చుగఁ॥ 27

క॥ ప్రుకిక్కడిమెకములనొడయఁడు। లెక్కింపకతక్కువానిలేసునసె
లలఁ। జక్కాడెమొక్కటీలఁ। జిక్కనిసింగములఁబులులఁజీఱు
తలనంతఁ॥ 28

సీ॥ నెరసరిపిండుపైనెఱసరుల్ గండుమైఁదాఁకిరిబాకుతుపాకులూడి
సి। యొంటరితెగదూలనొంటరితెగవ్రీల కరిగిరిగరగరసురియ
లెత్తి। మొక్కటీలడలంగమొక్కటీలడరిరి ప్రబ్బియోదంబులఁ
బాదుకొలిపి। వేఁగులువడిహూలవేగులువడిఁగ్రాల వెడలిరికోలల
విండ్లుఁబట్టి। మఱియువేఁటరులెలుఁగులమందజల్లి। మెకములనుద
చ్చియడుగులమెకపుగముల। ఁగణఁతిమప్పులులోనుగాఁగలమెకా
ల। ఁజెండిచెక్కాడిరెంతయుగండుమిగిలి॥ 29

సీ॥ తాముగుబ్బలిపట్టితట్టులైవెతఁబాపు కొనెదమంచెగురుచుగుండ్లు
దాఁటు। తామునిలక్కడనేలతట్టులంబడిదాడి విడిమందమంచున
ల్గడలఁబాఱు। తాముచుక్కలఱేనిదండనుండినఁజేటు వీడునంచ
డలివిన్వీదికెగురు। తాముముక్కంటికైదండఁగ్రాలినబాము లుం
డవంచటువెలిగొండకేగు॥ తాముచిల్వలనేలకుఁదరలిమేలు। ద
నరబ్రతికెదమనిమంటిద్రవ్వుచుండు। సింగములనేనుఁగులలేళ్ళజిం
కగుములు। నేదులనువేఁటఁద్రుంచిరేనాథులపుడు॥ 30

లయగ్రాహి॥ పొంచి పొదరిండ్లఁ దెరలుంచి మలలెక్కి యడరించుచు
మెకాలనడలించియల వారన్। మించి వెసఁ దోలుచును గాంచి య
టఁ గొన్నిటినిఁ ద్రుంచి బలుకైదువులనొంచి పొరిఁ బొట్టల్। జించిము
ఱిపోటు విడికుంచి వడి లాగులిడుకొంచుఁ జనువానిఁ బడలించి పలు
తూపుల్। పించమడరంగఁ బఱపించి యసుఱుల్ దోలఁగఁ ద్రెం
చి చెలువొప్పి రొగిఁ జెంచులట తేఁడున్ 31

స్రగ్ధర॥ గాలించెన్ గాననెల్లన్ గడిఁ దిబిఱుతలన్ గాల్చె సింగంపుమూ
ఁకన్। దూలించెన్ హత్తిపాళిన్ దనిమెగొఱియలన్ ద్రుంచెఁ దో
డేళ్ళ బారున్। గూలించెన్ దుప్పి పిండున్ గుదిమెసలుగులన్ గూ
ల్చె మన్బోతు చాలున్। వ్రాలించెన్ దచ్చి కాళ్ళన్ వఱలు మెకము
లన్ వాల్చెఁ బేరేదుగుంపున్॥ 32

గీ॥ సరి పెణలవిచ్చి విడిపింప జాగిలములు। వెడలి పసివట్టి తోఁకలవిసిరి
కొనుచు। మొనయఁ బరుగిడి నెమకుచు మోరలెత్తి। కాంచి పందు
లజకాఁడుఁ గడగెనపుడు॥ 33

క॥ అత్తెంబులఁ గల డేగల। మొత్తము నెగిరింపఁ గౌజుపూరేళ్ళవడిన్।
దత్తఱిలఁ జేసె వెండియు। మొత్తెన్ ననుగోళ్ళకొనలఁ బులుఁగుల
నెల్లన్॥ 34

క॥ కడిమి మెఱుని టులఁ గోయలు। పడుకులలోయలను పెలలవలకుల
గొబలన్। వడి మెకములఁ జంపగనౌడ। యఁడుచాలింపుఁడిఁక వేఁట
యనన టవారల్॥ 35

మ॥ పునుఁగున్ గస్తురి డాకయున్ సలుగు కొమ్మున్ దేనె మేల్చ్వాఱప।
ష్షును జవ్వాది ననంటిపండ్లు సవరంబుల్ నెమ్మలన్ గప్పురం।
బుమ బీలుఁ గెంచెలు నక్కఁ కొమ్ములు జగా పూరేళ్ళులోనైన వా।
నిని శాజాఖిలి మొద్దబుట్టె మొలమిన్ నించంగఁ గేల్మోడ్చినన్॥ 36

క॥ మన్నించి మిగుల తేఁడమి। యన్నియుఁ గొని యొరిమఁదనమన స్త్రిలి
నవలా। మిన్నయగు చంద్రమతికిఁ। జెన్నలరనొసంగి కానఁజెం
చులకంతన్॥ 37

క॥ తనివారవిలువ గల పసిఁడినములఁ గడు నిచ్చి తేఁడు తన పెద్దడఁగాన్నో
ని వేఁట పెంపునన్ గడ। చను దెంచితిమింత దవ్వు చగలేటి కరిన్॥ 38

గీ॥ కలమతబిసివసిష్ఠుజోగం పుటికిఁ। యచ్చ్పాటకిఁబోయియాఁడొ
జ్జహజ్జదోయి। ఁగాంచి మఁఅలుమమి దపీచుకమ్మవలపు। పద్యాఁలు
దెల్పు మయ్యెలు పజ్జసుంట॥ 39

క॥ అనితనకొమయున్ గొమరుఁడుఁ। ఁజను దేరఁగ వెంటఁ బ్రెగడ చం
మరుఁడును రా। ఁగనుఁగొను చుములల సెలలన్। మునుకొని పోఁబో
వనొకట్రుమురువగుకోనన్॥ 40

సీ॥ జిలవొలంగఁగ నేనుఁగుల మేనుముని గోళ్ళ చేసయుంపుగ గీలు సిం
గములను। చింక హూనలఁ జెజ్జెఁపియాఁకలిదీఁఱఁ బాలొసంగెడు పు
షుటాలు పులుల। ఎరకే గుతల్లుల నెడసిన బిడు త్రాఁచు మొత్తంబు
జోకొట్టుముంగిసలను। గూరొంచు చిట్టెలన్గుమి లేయునని స
ద్దుఁ జేయక చను ప్రామును చీలిపించు॥ ఏంతదనరారసొద్దిక వెలసివి
న్నఁ। గరవిఁ జెరలాడు పులుఁగుల సాళువముల। నరసితమ యొజ్జతబి
సిచంమరుని నెలవు। గాఁగమది నెంచి కడు వేడ్కఁ గ్రాలి తేఁడు॥ 41

సీ॥ తిగనిల్లు బొట్ల క్రొంబగటు మించిన వాని మించు సంచు డిగించు మే
ను వాని। ఁదులకింపు బలు పెంపు తొలసి పేరుల వానిఁ బేరగు జడదా
రి పెద్దవాని। చిందంబు సుడి వాలు చిన్నె దండల వాని దండనొప్పా
రు లాతంబు వాని। జింకకళ్ళాసంబు చేలచందము వానిఁ జెందమ్మిన
దముల చేతి వాని॥ సంజ క్రొంజిగులీను వాల్జడల వాని। డంబు తెలి

- చాలుగ్రాల్గందియుఁ బువ్వాని। మినుకుకొన మేటినోటఁ జేర్చె నె
డువ్వాని। జేరికె నిజడదారి వసిష్ఠునంత॥ 42

గీ॥ భామిడికపు జన్నువానికంబుల బెడంగు। లూని రాబారియడుగులనల్లు
కొనఁగ। జాఁగిలి మెరఁగి దొరహరిశ్చంద్రుడచట। లేచి కేల్మో
డ్చి నిలుచున్నఁ జూచి తబసి॥ 43

గీ॥ అలరదీపించి కెలనజోహారులొడ్డు। చంద్రమతిలోహితాస్యుల చం
దమరసి। కూరుచుండఁగ నేమించి గారవించి। యింపు పలుకుల రా
నెలకిటులఁ బలికె॥ 44

క॥ ఒప్పుగ నెతగవుఁ గనుఁగొన। కిప్పగిదిన్ వేఁటఁ దవిలి యేతెంచఁగ
రా। నెప్పుడుల కనుఁగుఁజెలితో। నిప్పుడు కులకంటఁ జంపమేయిది
నీకున్॥ 45

క॥ అదిగాక మొదటఁ బాడికి। గుమరైతన రాజుమనువు కొలముననుఁదో
లిబ। ల్లిమఁడన జగమునఁ జేరిమిఁ। బొదలితి నీకెటుఁ గరానిపఁడిమి
గలదే॥ 46

క॥ సతవెసనంబులఁ దవులక। సతవెరవుల నెఱిఁగి కడిమి సతపరిబలి
మిన్। బ్రతుకూనుటూప్ప తేనికి। సతతే జీవలఁ దికొలఁపు సంద్రంపు
నెలా॥ 47

కం॥ దొరతనము ముగితి సరవికి। దరిమతియే వేల్మితబుసు దానికి నెన
యా। సరబడిఁ దొలఁగిననయ్యది। గరముర్ బలుకొలలముఁ పఁగల
దసు తేనిన్॥ 48

సీ॥ తగు మైఁబదింబది తగవెన్ని పజనేలు నొడయనికీ కానయునికి యేల।
యోలివిన్నాణులనాలించి పాటించు తేనికీ మోనంపుఁబూని కే

ల। నిజముఁ దప్పక పాటి నేర్పు మైఁ జెలు నారు నేటికీ వేఁ మిపాటు
తేల। యంతఁ జనోకక ంటు నరసిమ స్నేహము రాజ ంటకీము రాఁ ఁక
తబును లేల। మండగిడులదండి మైగండడంచి। ఓసి సాదల నాడల
నేవిప్రోడఁ। బరఁగు నెఱ రాజగఱువ వరతనంబు। సేరఁ జెలు
నారముని త్రిరాదారిగాదె। 49

క॥ బడి పైదలు నెడుగానిన। సడియుది యొజ్జలదిశులవసంగడిఁ గోవు
రుల్। వడనడి తండ్రిదివజమే। లడ రెజు తెఱఁగెడల దోసము య్యా
దినోరగా॥ 50

కం॥ ఏలుబడి నుండు పజలకు। మేలౌ చందంబ దెల్లు వెయికోసునోవు
దిఱ। హోలెము నెఱింగియవ్వహి। నేలిక సేయంగడంగు టెంత
యునురవా॥ 51

గీ॥ పదపం మిబలిమి చదలంబుఁ గడుఁ గల్గి। చాలినంత పుడమి నేలఁ గల్గి।
తగిన ప్రెఁ లేనిజగ తేనియేల్పడి। గాలిఁ గూలుది వ్వాకన్మిఁ బోలు॥ 52

చ॥ చెరవరి యైమనీఁ డెప్రుడు వేడు ఱుఁ గోటలుఁ గోత్తళంబులుఱ।
దిరమయి యుంటదండు దెఱది యమియుఱ గనిక్రిందిమన్నెలె।
ల్లరుఁ దమకప్పముల్ గజిదోలంగకయుఁ గోని వేసవారిచే।
నరయుచు సుద్దులఱ బ్రెగడలందజివంతన మందఁ గావలెఱ॥ 53

క॥ తప్పొప్పులరసి చొప్పుఱ। దప్పిన నొప్పింపఁ దగును దగవరియగురా।
నెప్పరి కప్పట్టులఁ జను। వొప్పమిచుట్టంబుఁ గాంచు టొప్పమమది
లోఱ॥ 54

సీ॥ చనియప్పుడప్పుడుఁ గనయేఱువలనూళ్ళఁ గలకాఁపుల తెఱఁగుఁ గాం
చవలయు। వరవలఁ జెఱువులవలనుగఁ గట్టించి కెలఁకులబీళ్ళు సాగిం
పవలయుఁ। గరణీకములనమ్మకయ పొలంబులఁ బంటఁ గాంచి పజమొ

యానలికిఁబాఱఁదోలిమించున్।మిఱుఁగలనైతభుసఁజాఱికలఁజూ
పినయివాఱఁగనిగొల్పిపలుమాఱుదొరచెంతన్। నాఱుఁటననిల్పి
యలుషాఱుమఱిఁబండిపలుకాఱియలువడ్డవగదేఱు పఁగనెంతో।
నూఱడిలివెండితనవేఱడముఁజూపవడిజాఱిమెయిఁ గొమ్ములనుగీ
ఱుకొనుఁజింకన్॥ 66

సీ॥ పట్టడాసిననద్దిపట్టికమున్నెగునలుకనొంపఁగనున్నఁగెలనదోఁచు।
ఁజక్కనంచొడియఁబోఁజేయింకపరుగెత్తుఁగదియఁగాఁగాన్పిం
చకయమొఱంగు। వలలొడ్డనావలివలనికిఁగుప్పించుఁ బొంచి
చేరినఁజుమాయించిమించు। దొరికెనంచాఁచినఁదొలఁగిదవ్వునకే
గుఁజమునవిల్లెత్తఁగట్టెమటమెలఁగు। నందఁజేఁజాఁపనెగిరిమున్ముం
దుకరుగు। నొక్కచోడాఁగివేఱొక్కచక్కికేగు। నవ్విధంబున
నెలయించియవ్వజీరు।గాధికొమరునియారాముకడకుఁదెచ్చె 67

గీ॥ పట్టువిడకిత్తెఱంగునవట్టియాసఁ।గొలిపికిఱరించితెచ్చినకొఱమఱిం
క। నలుకనొంపంగదొనఁదీసియమ్మునేయ। విచ్చుమొగ్గయ్యెఁదు
దకదివేడబమున॥ 68

క॥ జడదారిగాధికొమరుని। యెడకుంజనిపంటవతియేలికతనవె। న్బ
డియేతెంచినవైనం। బెడపకయెఱిఁగించియతనియెదుట మొఱం
గెన్॥ 69

గీ॥ అంతనగ్గారడపుఁజింకనంటికడిఁది। కాలుకొనలఁబడుకులఁగట్లఁజె
ట్లఁ।గ్రంతలంబడివచ్చినకతననొడయఁ। డలసిదగఁదీర్చుకొనవెం
చమరయఁజనఁగ॥ 70

తరళ॥ కడిమిమేడులుఁదాండ్రజువ్వలుగంగరేనులుమఱ్ఱులున్। గొడి
సెచింతలుదేవదారులుఁగ్రొవిపొన్నలురేఁగులున్। గడుమరీడెలు

మాపులిప్పలుఁగానుగంముగుతేఁకులున్। గడపనిమ్మలనంటులున్ గ
లకానఁగన్గొనియయ్యెడన్॥ 71

చ॥ చెలిమినిగోరులున్ గొదమసింగములున్ బసిదిండులిబ్బులున్।
జిలువలుఁజుట్టుపుల్గులును జిట్టెలుకల్ చిఱుచీలిపిండ్లుఁజా।
గిలుములు నేవరుల్ దపిలి గ్రేణిసినొండొరులోలినొద్దికన్।
జెలఁగుటఁగాంచియచ్చెరువుఁజెందివజీరుఁడు వెండిమున్జనన్॥ 72

సీ॥ ప్రాబినుక్కొనల నేర్పడు తెల్విమిట్టిదం చంకించిపలుకుగోర్వం
కగుముల। ముక్కలన్ బనసలనొక్కమెక్కసారాలఁ బనసలనుడి
వెడుబరితములను। పరికించిడీక లేర్పఱచిపున్నెపుకబ్బ ములచొ
ప్పుఁదెలుపు రాచిలుకపముగు। వేల్మిక్రొంబొగనింగి వెడలుమబ్బు
లటంచు నెమ్మిఁబాతరలాడు నెమ్మిగుంపుఁ। గాంచియదియొక్కతబి
సిముకఱంటియుండు। పట్టుగా నెంచితనదునీర్వట్టుఁబాపు। కొ
నగఁనయ్యెడనీర్పట్టుఁగనఁదలంచి। ముందునొకకొంతదవ్వేగమ్రో
లజేఁడు॥ 73

సీ॥ జానొప్పఁగానీటిపైనల్లుకొనియున్న నింపునాఁచదిజడగుంపుగాఁ
గ। తమ్మిపూఁదులమెక్కఁగ్రమ్ముఁరాయంచల వన్నెమై తెలిబూది
వన్నెగాఁగ। విచ్చుచెంగల్వక్రొవ్విరిబంతియొడలున దనరినరుచు
రాకదండగాఁగ। ప్రోవులైయల్లుపూదీవెలుమైదీఁగెఁదాల్చినను
నుజన్నిదములుగాఁగ। వ్రాలుతొవరేకుచిఱుకక్కపాలగాఁగ। నీ
టిబొట్లూనుపటికపుపెజైరుగాఁగ। బరఁగజడదారిచందరుపగిది వెల
యు। నొండుకెందమ్మికొలఁకువుదండఁగాంచి॥ 74

క॥ కనిచెలియుఁబట్టితానున్। దనరిన పేరెలమిఁదేరుఁదటుకునడిగిచ।
ల్లనికీరుఁగ్రోలియమ్మడు।గునదరినీఅంపుఁబొదలగున్నలనీడన్ 75

క॥ అలపెపలఁజంద్రమతితోడ। తలయంపిగఁజేర్చితలిరుఁదలిసంబు
పయిన్। జెలువుగఁబరుండియుడయఁడు। కెలనసురటివీచుసత్య
కీర్తిన్ బ్రెగడన్॥ 76

క॥ కనిమిసులఁజూటిక్రింపై। పొనరెడినిచ్చోటువేళ్ళిపొవలునుగడుఁ
గా। ళ్ళౌనుచున్నవిద్దియెరుసి। మనికియొతెలియంగఁదగునుమన
కననాలోన్॥ 77

సీ॥ పండ్లుగోయంగనపుడొక్కవడుగఁడటకు। వచ్చియచ్చక్కిరుసిగా
ధిపట్టిదనుచు। దెలియఁబలికిననాప్రొద్దుకొలపుటోడయ। డగుహ
రిశ్చంద్రుఁడెడఁదనుమిగులనొగిలి॥ 78

క॥ ఇఁకనేమిగాఁగనున్నదొ। యకటాయిందరుగవలవదనిమునునెం
తో। సకునికినుడివినవహిమ। చ్చికనువసిష్ఠుండెఱుంగఁజెప్పెన్
నాకున్॥ 79

గీ॥ చెప్పియునుజేయమఱచితిముప్పమూఁడు। టకుఁగతంబయ్యెఁగా
కున్నమెకమదేమ। కెలనఁగాన్పించియెలయించిమలలసెలల। నె
డఁదఁబురికొల్పితెచ్చునేయింతదవ్వు॥ 80

గీ॥ నలువకట్టడిదాఁటఁగానలవియగునె। కాఁగనున్నదితప్పకకాకమా
న। దైనవెరవొందునారయమాకడింది। తపసిడాయుటోలేకిం
మఁదరలిచనుటో॥ 81

గీ॥ అనిరాజాబారియిసుమంత యలిగికనిన। బొన్నుగట్టైనఁబడిక్రుం
గుఁబుడమిదాలు। పైనవడిబ్రుంగునెలప్రొద్దుతైనబ్రుంగు। మరుస
తంబలక్కముక్కుపైదొరయువాఁడు॥ 82

క॥ అనితలఁకుహరిశ్చంద్రుని। గనిప్రెగ్గడసత్యకీర్తికరమికరణిన్। వన
రఁగనికేటికినో। వినుకెంపుకొలంబుకడలివెన్నెలతేఁడా॥ 83

కం॥ వాఁడిగలాఁడవు ప్రోడవు। వేఁడెడిసజపాలిపాఁడి వెలిమొదవవు
బల్ల। పోఁడిమిఁ బాడియుఁ గాంచిన। వాఁడవు క్షైననలుగువా
రుంగలరే॥ 84

ఉ॥ అంమజగంబుపొంమడిగియాముడిగించికిరెఁబురెంబునా।
సందిగనాడియీ నెడలి సైరణచేమదిసించి గాకనే।
రందికడిందికాఅడవినాఁకలికిఁ బలికెంఁడకోర్చి యో।
జందబుసూను మేటిగసిచంమరులూరకకంటగింతురే॥ 85

చ॥ అదియునుగాక యిందడరు నాతఁడు గాధియనుంగుఁ బట్టిము।
న్నొదలఁగ మీకొలంబునకుఁ బొంపుననింపిన మేటియాతఁడే।
కదనినుఁగన్నరాచతలకట్టుఁ ద్రిశంకుని బొందితోడ మే।
ల్పదవికిఁ బంపినట్టినుడివాల్గొరమేటికి జంకెదివ్వగన్॥ 86

చ॥ అరుమగఁగల్గుఁ బోకసరొకప్పుడు గల్గిన ద్రవ్యస్తు వేగవా।
విరిఁగడుఁజల్లనొ నెనరు వెల్లువలుల్లము లెప్పు వారికిన్।
గెరలియువారలొకట్టిరికిఁ గీడొనరింపరు మేలునేతలం।
తురుతలఁకీఁగిభూరుమిటఁదోడెమువచ్చిన సేగదీఱఁగన్॥ 87

కం॥ అననలపుసనఁగనించుక। ఁగను మోడిచియంతలోనెకనరానిక
లన్। గని జేఁడుగలవరంబునఁ। దెనమణకటు లేచినాల్గు దెసలుం
గనుచున్॥ 88

గీ॥ కన్నుఁగవనీరుగాఱ నైగరమువణఁక। ఁదత్తరముఁగన్నయలసతక
త్తళ్ళొగి। తగవరికొలంపుదొరయగుమగని వెన్నుఁ। జఱచి చెలిచం
ద్రమతియంత వెఱపుఁ బాప॥ 89

క॥ పులుదిండిరాలుఁ బచ్చులు। ఁదఘుకున్ మగరాలు గ్రాలుతన చేకజై

మున్। వెలయంగనూడ్చ్యముఖ్యము। వలఁతికిదిగఁబడిబిత్తిసిపైవి
ఫిరానన్॥ 90

క॥ మిన్నొఱగిపైనఁబడినన్। జెన్నెడలవుచిన్నఁదనముఁ జెందవునుఁది
గా। మిన్నాయెన్నండియ్యెడ। బన్నమువడియిటులనులికిపడెదవి
దేలా॥ 91

సీ॥ కడిఁదివేరంపురాపుడమిదాల్పులపాలి వాఁడిక్రొమ్ముగరాలవాలు
దొరవు। మఱుఁగుఁ జేరినరాచగఱువలవెఱమాన్పు నుఱవుగాంచి
నమేటియుఱియవీవు। సతసంద్రములుదాఁక చనునేలనేలఁగాఁ
గ్రాలినరాచముకుటంబివీవు। సతమునికటముజగాప్రతినమాఱల
లేని ప్రొద్దువంగడపురాపెద్దవీవు। నిండుదిట్టంపుజాళువాకొండ
వీవు। తగవువెరవులనెఱిఁగినదంటవీవు। బేల్తైవడిరహిఁ జెడిబెద
రియిటులఁ। దలఁకెదేటికినిన్నాడిక్కఁగలవరించి॥ 92

క॥ అననాలోపలనెమ్మదిఁ। దనరినవాఁడగుచు రాచపణిచంద్రమతిన్।
గనియిపుడొకకలఁగంటిన్। వినుమది నెఱబీతిగొలుపు వెలఁదిరొమ
దికిన్॥ 93

మ॥ చెలినేఁగొల్వయియుండఁగా నటకునం జేరన్ వడిన్ డాసిబి।
ట్టలుకన్ బాఱుఁడొకండునాబొమడికంబంతన్ బడన్ ద్రోసిప్రో।
ద్దులఁగన్ జేసినఁ బాసిగాసిలియుఁదోడ్తోవాసిమున్నట్లురా।
కలిమిన్ గుబ్బలిదాల్పుక్రొన్నెనరుచేఁగంటిన్ జగంబౌననన్॥ 94

చ॥ అనివినిపింపఁ జంద్రమతియంగదఁగుందియుఁ బైకిదిట్టముగ్।
గనిమఱిదీనికింతవగఁగందఁగనేటికి మేటితోఁడనె।
కొనకడిందివంతలవిగూలుఁ పదంపడినిండుపేరిమిన్।
గనియెదవెట్టులన్నఁగలగన్గినచందమువిన్నవించెదన్॥ 95

గీ॥ కలఁగనుంగొన్నపాఱుఁడే గాధిపట్టి। పిదపఁబొమ్మనుటకె మొదలినపిత్ర
ముఁదలఁప। నడలి రాలఁబిడ్డఁజూసి పెంపఱుచు వెండి। తొంటిసిరిఁగాం
చుటదిగంటవోరతనంబు॥ 96

క॥ వచ్చుఁగీడదియప్పుడె। విచ్చుఁ బ్రౌఢ్దుట్టగుంచుపిచ్చినకరణిన్।
అచ్చపడనేటికిడుములు। వచ్చుఁబోనెడపకెట్టివారికినైనన్॥ 97

క॥ అనియిట్లుతను తెఱంగులఁ। దనపెనిమిటినూఱడించి తత్తరమెడఁ
దన్। గననీకమిగులదిట్టం। బొనరఁగఁజంద్రమతినుడువుచుండఁగ
నాలోన్॥ 98

క॥ కినుకయునుక్రొవ్వమున్లో। గని గాధియనుంగుఁబట్టికడకొలఁపుజ
గా। ననబొంద్రనిరువురన్ వడిఁ। బొనరించెన్నలువనెనయుప్రౌఢ
లుతబుసుల్॥ 99

సీ॥ దరిఁగ్రాలునేనుంగుపరిఁబట్టియవ్వాని తలలఁబాలిండ్లుగఁసలిపెనే
మొ। కడనున్నసింగంపుగమిఁదెచ్చియవ్వాని నెలఁతలకౌనులన్ని
లిపెనేమొ। కుఱఁగటంజనుజింకకొదమలఁగైసేసి యువిదలకన్ను
లనునిచెనేమొ। సరసఁదైవాఱెడుసవరంపు మెకములఁ గొని
వానిజడలనుగూర్చెనేమొ। యొండుకొఱముట్లులేకయయొద్దమె
లఁగు। మెగపుఁగుమిఁజేర్చివ్రేల్మిడి మెలఁతదోయి। వాసినొనరించె
బళిగాధిపట్టినేర్పు। విప్పనేమనినోటనుజెప్పనొప్పు॥ 100

సీ॥ గోములైరేయెండగాములైనను వళుల్ గీములై కొమరునెమ్మోము
లమరు। మెప్పులైకప్పురాచొప్పులై తేంట్లడాల్ వొప్పులైగొప్ప
లైకొప్పులొప్పు। పప్పులైవలరాచతూపులైతరితీపు దాపులైక్రొ
వ్వాడిచూపులెసఁగు। సొంపులైనిద్దంపునింపులైయద్దంపుఁ బెంపు
లైపొంపాగుచెంపలొనరు। కుచురునెలరేకచమురులైనుదురులొ

•దవు. కావిచవులేనుదవ్వులై మోవులోలయు। నజ్జతలిరాకునొజ్జలై
హాజ్జతెలయు। పల్లితలడంబునుగ్గడింపందరంబె॥ 101

చ॥ చిలువపసిండిరేఖ్ఖ నెలవిందముపుట్టలఁజూఱచిచ్చులో।
పలుఁబడిఫూరిమేసిమినుఁగ్రాఁకియడంగుచునీటడాఁగియూ।
చలినతిపంచెఁగ్రాఁగె వెఱదాఁటులఁబర్వెడెఁగండెనార్చెబి।
ట్టుజడమేనుగన్ను మొగమాఱ్ఱులకున్ దొరగాకసిబ్బితిన్॥ 102

క॥ చెండ్లాపాలిండ్లానురు। పిండ్లాకన్బొమలు విల్కపిండ్లాపలుకుల్।
దూండ్లా కేల్గవలపూవు। బోండ్లన్ బొగడంగనేండ్లుఁ బూండ్లుంబ
ట్టున్॥ 103

సీ॥ తెఱమవిల్లూనివా తెఱతీపులొనరించియలరుఁదూపులఁజూపులంద
మర్చి। తుమ్మెదనారిబల్తుమములనడరించి చిలుకతత్తడిఁబలుకులో
లుకఁగూర్చి। తెఱగంటిఱెక్కయఁదెలికన్నులన్నిల్పి గాడ్పు తేరూ
ర్పులకడఁదలిర్చి। తొగనంటుచెలి కాని మొగములనలరించి కోయి
లదండెలుంగులనుబేర్చి। చెలులనలగాధికొమరుఁడు సేయమ
రుఁడు। "బలిమిచెడెనింకసిగ్గేలబతము సెడిన।సుకముఁగనఁడగు"
నంచుఁదాసమలప్రాపు। ఁగాంచెనోయనఁబొల్తురమ్మించుబోం
ట్లు॥ 104

సీ॥ నెలయిరులొక్కచోఁగలుగు నేకలిగెఁగా నెమ్మోముక్రొవ్వెదల్
నెగడుకతన। విరిదమ్మివెన్నెలలొరిమనుండు నెయ్యుండెఁ గన్నుల
నవ్వులకలిమికతన। సంపంగి తేఁటులుజతగూడు నేకూడె ముకు
చూడ్కులొక్కట మొనయుకతన। సింగమేనుఁగులొలిఁజేరు నే
చేరెఁగాఁ గౌను పెందొడలుదాపూనుకతన। నారజగము పెద్దయ
గునంచరారౌతు। సేఁతకొండుక్రొత్త సేఁతగాఁగ। గాఢపట్టిసే

సెఁగాఁబోలుననియంప। జాడుకొనఁగఁబొల్తురలరుబోండ్లు॥105

క॥ మీలాకన్నుంగవపగ। ఢాలావాతెఱలుపైఁడిఢాలామేనుల్। వా
లానెఱులుజగామగ। రాలాపల్వరుసకప్పురాలాపలుకుల్॥ 106

గీ॥ గాధికొమరునిచేఁతలైక్రాలుచెలుల। మొగములనుగాంచియటు
లసేయఁగను నెలను। పురుడురామియు నెలనెలఁబూనిచెఱచి। చే
యుచున్నాఁడుముదిమిఁదాఁజెడియునలువ॥ 107

సీ॥ చిలుకలనొనరించి కెలన మెక్కఁగఁజవుల్ మించుమేల్దొండపం
డ్లుంచినాఁడొ। వెన్నెలపిట్టలన్ బన్నియానఁగనండనించి రేయెండఁ
గావించినాఁడొ। చిలువలంబసఁజేసి కెలఁకునఁగ్రోలంగఁబయ్యెరల
ను నేఱుపఱచినాఁడొ। గొరులంబొనరించియొరెమ్మలనుగూర్ప న
నఁటికంబంబులనునిచినాఁడొ। యనఁగఁబలుకులుఁబెదవులుఁగను
లునగవు। లారునూర్పులునడలునునడరుతొడలుఁ। దనరియొనలేని
సింగారమొనరిమిగుల। జిగులమీఱుదురమ్మాలచిగురుబోండ్లు॥108

చ॥ చెలులబెడంగుక్రొంజడలచెల్వునకున్ సరిరాకబీతిచే।
ఁజిలువలువిన్నజుట్టుదొరచెంగటఁజేరిననందు నెమ్మియా।
నెలఁతలపజ్జనాటఁదొలినేర్చినదాటనుగొంచగొంగరా।
యొలిమెపటాణియైపగఱనొజ్జలడెందమెలర్పనేఁపెడిన్॥ 109

సీ॥ మోములునెలలయి మొనయుఁగాకుండిననింతులనగులు రేయెండ
లగునె। కెంపువాతెఱలుచక్కెరలుగాకుండినఁ దెఱవలపలుకు
లుదీపులగునె। పొక్కిళుల్ కొలఁకులైపొనరుఁగాకుండినవిరిబోం
డ్లతఱులుచాత్తురఁగలగునె। మేనులుమించులై మెలఁగుఁగాకుండిన
మడఁతులక్రొవ్వెదల్మబ్బులగునె। కన్బొమలువిండ్లుగాకున్నఁగ్రా
లుగంట్ల। చూపులవితూపులగునెయీసొబగుచెలులు। మరునిపై

చెల్వు నెల్లఁ దాల్చిరి కడంగి। కానిచో వాఁడు మైకల్మిఁ గనకయు
న్నె॥ 110

గీ॥ పుడమి మఱుఁ బుట్టు టెట్లొక్కొ యబ్బుర మెయనుచు। దలఁచి యుప్ప
రమున నొండు కొలఁకు గాధి। కొమరుఁ డొనరి చెననఁగ నాకొమ్మలకు
ను। వెలయుఁ గాసులఁ బొక్కిలుల్ చెలువు దొలుక॥ 111

గీ॥ కన్నుఁగవ కోడి పాఱిన కన్నె లేడి। కెడ మొసంగిన నెలమోములో
డిచి తెచ్చి। విదిరియిరు చెంపలను నొంప వేఁడఁ గొమలు। చుక్కలో
గిఁ గాళ్ళఁబడె ననని కుక్కగోళ్ళు॥ 112

సీ॥ జడలఁ జిల్వాలగా మునడరించి పగయింక మెడసంకువలఁ తిగ మెలపె
నేమొ। చనుఁగొండల నొనర్చి చను వుంపఁబన్నులమగరాల డాల్లో
రమని చెనేమొ। మేనఁ బూవిల్తు చెల్వానించి దెసఁ బాప మొగము
ల నెలదారిఁ బూన్చెనేమొ। కనులఁ గల్వలఁ జేసి కంటూఁడఁ బాలిం
డ్ల జక్కవ పొందు మంట సలిపెనేమొ। నలువ సేతకు మాఱూనఁ దలఁ
చి వేర। మొండొరులకొందనీయక యుండనిటుల। మాటవాసిగ గా
థికొమరుఁ డెసఁగ। (జే సెనోయనమించు నచ్చెలుల రూపు॥ 113

సీ॥ చందురువంకలా చానల నుదురులు కస్తురి నిగరాలెక టియ నెఱులు।
సంపఁగులా ముద్దు జవరాండ్ర ముక్కులు గుత్తిలు గుత్తులా కొమల చ
నులు। బంగారుతీఁగెలా పడఁతుల మేనులు మెఱుఁగుమం కెనలె వా
తెఱల బెడఁగు। పగడంపుఁదీవెలా మగువల కేల్దండలలగవ్వ సరులె
యా చెలుల గోళ్లు। వెలయలత్తుకబొత్తులజ్జలుబళీర। మరులుమరు
వంపు మొలకలో మానికములో। కలిమిపంటలో చామలో కన్నెస
రులో। యనఁగ మీఱు మరవమ్మాలయలరుఁబోండ్లు॥ 114

గీ॥ అంచఁ జిలువఁ బ్రైఁడిన నఁటి సంకుల గెల్చు। నడలు జడలు నొడలు దొ
డలు మెడలు। తరఁగ చాలు మొయిలు దాఁటులఁ గదలించుఁ। దరులు

నెఱులుకురులుమరులునురులు॥ 115

గీ॥ కలిమివెంటనె లేమిడిగలుగునంచుఁ। గడఁగిజగములకెఱిగింపఁగా
ధిపట్టి। కలిమిగుబ్బలమఱిలేమికౌనులందుఁ। గలుగఁజేసెనోయన
మింత్రుక్రాలుగంట్లు॥ 116

గీ॥ కౌను లేదనినూగారుకలువకలము। బూనిపొక్కిలియను ‟కలం
దాను" నద్ది। యచ్చటనెమూఁడుబంతులునలరువిల్తుఁ। డెలమిఁవ్రా
సెనోయనఁదరుల్ చెలులకెసఁగు॥ 117

గీ॥ కేలులేఁదీఁగెలలచనులూప్వాలగుత్తు। లడుగులిగురాకులలమోవులో
డియునలరుఁ। దేనెసోనలుఁదలఁపనత్రీవబోండ్లు। కోలఁదికెచ్చినచ
క్కనికొమ్మలౌర॥ 118

గీ॥ నిమ్మపండ్లుచనులునేరేడుపండ్లుక్రొ। వ్వెదలుదొండపండ్లుపెదవు
లౌర। కనులపండువొప్పఁగన్నులమ్రాన్పండ్లు। నాగమించునౌరి
మనాతిదోయి॥ 119

సీ॥ ఓమనగుంటలాచాములపొక్కిలుల్ చీఁకటిమొటికాయచెలులకు
రులు। జాబిల్లిమొగములచందమామఱిపుట్టచెండ్లాబిటారినెచ్చె
లులచనులు। దాఁగిలిమూఁతలాతలిరుబోఁణులకౌను లలపిల్లగ్రోవు
లాచెలులమెలుఁగు। వెన్నెలకుప్పలావెలఁదులనగవులుతుమ్మెద
రేఁపుళ్ళుతురుములౌర। యాటలకునెల్లవాటంపుటాటపట్టు। లై
చెలంగఁగనలగాధియనుఁగుఁబట్టి। దనదునేరుపుఁజూపట్టఁదలఁచి
మలచి। చేసెనోయనమింతురచ్చిగురుబోండ్లు॥ 120

గీ॥ పరువమనుతోఁటఁబూవిల్తుఁ పంటకాఁపు। చేరిపొక్కిలిదొనసుండి
యూరుకాల్వ। నీరుఁగట్టినఁబండిననిమ్మపండ్లు। నాఁగనొప్పారుఁ
జనువెలనాఁగలకును॥ 121

గీ॥ చనులనొకప్రక్కఁ బిఱుఁదులజంటనొక్క । ప్రక్కఁ ద్రాసునమరుఁడ
సెబచ్చుచూఁచ । వ్రాలువ్రేఁకకుఁజూసినకేలునాబి । దారమునఁగను
జెలులకొప్పారునారు॥ 122

సీ॥ క్రొల్లంట్లకన్నవక్రాంచియాసొబగందఁ జేతబిత్తరిచూపుజింకఁదా
ల్చి । యన్నులజడతీరునరసియవ్వాహిఁగాంచ నిడుపమున్నియలఁ
దామెడనమర్చి । నెలఁతలకొనులఁదిలకించియాచొప్పుఁ జెండ
నొదలమినుసిగనుగూర్చి । జవరాండ్రనుదురుల సొవఁజూచియా
సొంపు నలవడనడినెత్తినెలఁగుదిర్చి । కొండవిలుకాఁడుదబుసూ
నికొంతపాటి । యలవడఁగఁగొమ్మసామురూపమరినిండు । చెలువు
వొలయమిఁగాటగుట్టలనుదబుసు । ఁజేసెఁజేయుచునున్నాఁడుచే
యునెపుడు॥ 123

చ॥ అలజవరాండ్రజవ్వనపుటామనిమోయనమీఱుఁబలుఁకఁచి ।
లుఁబలుమల్లెమొగ్గలునుగమ్మనివాతెఱతేనెలొలిఁబొ ।
కిఁలిసురపొన్నపూవులునుగేల్నునుదీవెలెలుంగుగండుఁగో ।
యిలలునుగొప్పుతుమ్మెదలునెంతయువింతసెలంగఁజూడ్కికిఁ 124

క॥ లేళ్ళాకన్నులుమావియి । వుళ్ళావాతెఱలురవలపొళ్ళాపలుతాఁ ।
బేళ్ళామీఁగాళ్ళరయమె । గుళ్ళాసిగలెన్నఁ జెలులగొళ్ళాచు
కఱల్॥ 125

గీ॥ పేర్చిముజ్జగములవలపింపఁజేయఁ । గలుగునీవల్లెతలఁదనకడిఁదితబ
పుఁ । గలిమిఁగావించితనపూనిఁకఁదలఁపుఁజేసి । వారిఁగనుఁగొ
నియాఁగాధిపట్టియంత॥ 126

గీ॥ ఇచ్చటికిహరిశ్చంద్రుఁడువచ్చివేఁట । తమకమునవిండునలసటఁడ
విలితనము । నింతిఁగొమరునితోఁగూడియుప్పుడింము । నొకఱయాను
టీరంబుననున్నవాఁడు॥ 127

గీ॥ తఱిసియాఱేని డెందంబుఁ దనియనోరసి। యాటపాటల మెప్పిం
చియడుగరాని। క్రచ్చుఁగనుటొండెనుల్లంబుఁగలఁచుటొండెౘ న
నువు మెయిఁజేసి రండుఁబొండనిన వారు॥ 128

లయగ్రాహి॥ సొమ్ముల బెడంగుల బిగ్రమ్ముకొన మేనమురిపెమ్ములఁ జెలం
గిమరునమ్ములనసింగా। రమ్ములనుమీఱిచనికమ్మవలి తెమ్మెరల నెమ్మిఁ
గనిపుష్పాళులఁజిమ్ముచును పేరి। రమ్ములనొకింతబలునిమ్ములుగఁ గాం
చియట నెమ్మిపరినట్టువులఁ దుమ్మెదలపాటల్। కొమ్మల మెలంగుప
రితమ్ములరొమ్ములుంగులఁగరమ్ముఁగనివించుఁజని రెమ్మెనలకొమ్మల్।129

సీ॥ విరులఁగోయుచువంకదరులఁబాయుచుజింకపరులడాయుచుఁగొం
కకరిగితిరిగి। పొదలడాఁగుచు లేళ్ళుగదల నేగుచుఁద్రాళ్ళు మెదలనా
ఁగుచు నేళ్ళముదలఁబొదలి। నడచిసోలుచుఁదేనెలాడిచిక్రోలుచుసో
నవిడిచివ్రాలుచుఁగోనఁ గడచియెడసి। కొలఁకుతమ్ములఁజించి కె
లఁకుటిమ్ములనెంచితలఁకు నెమ్ములమించికులికిబెళికి। కెలనమావు
లఁజూచిక్రోవులనునూఁచి। కలువబావులఁగాంచితావులగడించి।
యలరుఁద్రోవల మెట్టిరావులనుజుట్టి। క్రాలి రెంతయునమ్మాలక్రా
లుగంట్లు॥ 130

సీ॥ గుజ్జుమావులపజ్జగజ్జురంబుల ఁగాంచిగొజ్జంగినీరు మైనుజ్జగించి।
ప్రోఁకమ్రాఁకులదాఁకిప్రాఁకుదాకలసోఁకి తేఁకుటాకులనూఁకివా
ఁకలీఁది। మిన్నలౌసురపొన్నగున్నలఁగామన్నించికన్నెగన్నెరుల
యచ్చెన్ను నెన్ని। వెంచంబులలరించునంచల మెదలించిమించునిం
చులఁజప్పరించిమించి। దంటనంటుల గెంటిగోరంటలంటి। యుప్పర
మురొప్పుపుప్పొడితిప్పలెక్కి। తేఁటికూటువపాటనోనాటబాట।
ఁదలఁకిచనిచనిచిలుకలకొలుకులపుడు॥ 131

సీ॥ మింటిస్రోల్పుఁగంబుమీఱులాగున మేటితెఱఁగంటిదంటలతఱచుఁ
గలిగి। నికటంపుజగముమున్నియనవ్వ్వకైవడిఁదోరంపురాయంచ
దొరలఁజెలఁగి। పాలసంద్రముబాగునోలిగేరెడుమాడ్కివలమురి
వలఁతులకలిమిఁదనరి। కలిమిపైదలిచూలివిలుపొల్పుపోలికఁదమ్మి
ఘ్రాసములయంవమ్ముఁబొనరి। కన్నువలిగాడ్పుసోఁకుల గలఁగున
లల। ఁగ్రాలుపుత్తడికలువయుయ్యేలలూఁగు। జమిలముకాక్కలిగో
లలకొమరుమీఱి। యలరుతెలిసీటికొలనొందుకెలనఁగాంచి॥132

గీ॥ తూలితిమినేఁడు పుప్పొడిబ్రాలిబిట్టు। సోలితిమిత్రోవజవ్వాదిజా
ఖులీఁది। యలయికదొలంగనిఁకనింధుజలకమాడి। చనుదమనియా
కొలఁకువమునిఁగివారు॥ 133

గీ॥ తడుపులూడిచివలిపెపావడలుదాల్చి। వాలునెఱులార్చికొనఁజి
కుక్కవాయఁదీర్చి। కీలుగంటులనమరించిక్రాలుగంట్లు। దొరహారి
శ్చంద్రుఁడాయఁబోవెరవునెంచి॥ 134

సీ॥ జాబిల్లిమిసుబ్రాఁకుచందంబు రహిఁదోఁపమగఱాలబిళ్ళలసిగలఁ
దాల్చి। యేనుంగుతలలసువ్వాణులొప్పఁజూపఁజనుకట్లముత్తెఁ
పుసరులఁబూని। పగడంపుఁదీవెలుచిగురుదార్చెనసంగఁగ్రాలుకేల్గ
వలఁజేకట్లమర్చి। చెందొవవిందునంగందంట నెఱిఁగింపఁజూచి
మోములనుగస్తురినిదిద్ది॥ మలలమొయిలులకలిమిఁజన్నఱుగుదార్పు।
నీలిహొంబట్టుకంచెలనోలిఁదొడఁగి। బెడఁగుబలుమానికంబుల
తొడవులంది। రాణవెల్వడిమరునిపటాణులనఁగ॥ 135

మంగళమహాశ్రీవృత్తము॥ పోలికగనవ్విసురపాన్నఁగనుసన్నలనుబొ
ట్టుగులఁదన్నులనువేఁగం। గేలినుడిగోఁగులనుగేలినుమిఁగ్రొంబొ
గడఁగేలు నిడిమావులనుబాటఁ। గ్రాలుదరిమోరటులఁగొఁగిలి

నిగోరఁటులఁగట్టులుకసంపఁగులనూర్పుల్ । బోలఁపిడివాపిలినిఁబూ
లనలరించినబోఁటులుసారంగులలరంగన్॥ 136

సీ॥ కౌఁగిలిసుగమెట్లుకనుఁగొనెనిక్రొవియందనెట్లొందెనోహొళిమా
వి। కంగేలిమెటువిరుల్ గైకొనెఁదనుఁదన్నఁనగనెట్లుకాంచెఁగ్రొ
న్ననలుపొన్న। కినియనెట్లలరులగెననెనీసంపంగికనినబొట్టుగదెట్లున
నిచెఁబొంగి। ప్రేంకడంబెట్లుతాఁబెంపొందెనును బాటఁబూలగొఁ
గెట్లుతాఁబొదలెమాట। ఎవ్వహినివాపిలికలిర్పనెలమినూర్ప।
మెటులఁబూచెనొపొగడతానెమ్మెనుమ్మి। చూడవింతగనివియును
గోడెతనము।జాడలెఱిఁగినకొమ్మలచవినిదెలుపు॥ 137

క॥ అనుచున్ బులుఁగులవినుచున్। గనుచున్ దీవియలననుచుకసుమొ
..లఁజే। కొనుచున్ననబంతులమూ। రొ..నుచున్నరిరెమ్మలంమ
కొనుచున్ జనుచున్॥ 138

చ॥ కొమ్మలనొంచిజొంపములఁగొంతవడిన్నిమరించినీటనె।
త్తమ్ములముంచిమేలువలితావులచొప్పలరించినింపునీ।
రమ్ములఁబొంచిక్రొవ్విరులురాలఁగఁదీవెలవంచిపూఁమవా।
రమ్ములమించితావులఁజరన్ముదలించిగడించియించులన్॥ 139

ఉ॥ జాణతనాననిట్లలరుచాయలనేగుచుమ్రోలనిప్పపూఁ।
దేనెలుసోనలైకురియఁదేఁకువఁగన్గొనికోర్కెలూరఁగా।
నానుదమంచుఁడాసియరఁటాకులదొన్నెలఁబన్నికేల్గవన్।
మ॥ అనితానాయితమైపడంతిఁగనిడాయఁవచ్చునీచిచ్చుఁజో।
చ్చినెజొచొప్పుననగ్గిదేవరకునాసిఁగోరెలుప్పొంగనో।

జను మేఁ వేఁడ్చెద,నంతఁ దాఁదనివి మైఁజల్లారు,న వ్వేళన్ నీ।
కనువాఁ బాఱునిబట్టినిన్ మనుపనంచజ్జల్ వడిన్ బెట్టుడున్॥ 147

మ॥ వడిమున్నాఁచి వెలందిబ త్త్రియుటీవిన్ వాటిల్లనాతేని మే।
లడుగున్ దమ్ములఁ ద్రావిలియిట్లు సెలవియ్యన్ మీకుఁ జండం బెనే।
గడెయేనిన్ మిముఁ బాసినిల్వఁ గలనే కారగ్గినన్నేఁగఁ బం।
పుఁడు వే బాముల కేని నే నెడయ మిమ్మున్ గూరిమిన్ బేరిమిన్॥ 148

క॥ వగ తెగుదలఁ గనుఁగొని మదిఁ। దెగు తెంపొనరించినాల్గు దెసలున్
దెసలందఁగ వచ్చెడియీ యావెరగలి। సెగనా మెయిఁజలువ గొలుప సె
లవిమ్మనుడున్॥ 149

మ॥ సకినీవిట్లు గడంగిచిచ్చు ఱక నిచ్చన్ గుందియీ యాపట్టిత।
ప్పకనీపై నితలంపు మైగెడయు, నాపై సేగి నేనుండనే। [యిం।
టికి, నెట్లో మెయిఁ బాయుదున్, వడుగఁ డొంటిన్ వెన్క నేమానొ
తకుఁ దాఁ ద్రెళ్ళిన మోసమా, రవడినాదన్ దీర్చు టట్లుండఁగన్ 150

చ॥ హరువది గాదు కాన, ననునగ్గిఁ జొరన్ జననిమ్ము నావుడున్।
గరితవళావళిన్ మగఁడు గాలిడకుండఁగ నాఁగి మీకు నే।
వెర వెటిఁగింప లేనయిన విన్నప మొండు వినుండు నిండుని।
బ్బరికముని౦చి, కొఁ గలుగు పాట్లవి పాటిలుఁ దప్ప కాపయిన్॥ 151

క॥ మీ రేగినపిమ్మట నే। తీరుననిలు టొప్పునదియుఁ దెఱకు వెచెలికిన్।
మీరున్న నీవికల్ములుఁ। గోరికయున్ ముగితి నాలుగును జేకూఱున్ 152

చ॥ అదియును గాక గాధికొడుకంపినపాఱునికిందు నే వెతల్।
పొదుగక యుండఁ ద్రోవఁ గలపోఁడిమియున్ మతియప్పఁ దీర్పఁ గాఁ।
నదనునుగల్గు దీనమన కొఱడియున్ దుదముట్టు, లేనిచో।
నొదవుఁ బసిండి కైవడుగునొంట మిఁ జంపితిమన్న యూడికల్॥ 153

క॥ తడవిఁక నొనరింపక నా। కిడుఁ డానతిఁ గత్తిఁ జొరఁగ, నేర్చుచు వడిఁ
గా। రడవిరగు లొక్కనిమంటలు। మిడుఁగుఱులరుదెంచె మంటి
మింటికిఁ గప్పఁ॥ 154

గీ॥ అనుడు నివ్వెఱఁదల వ్రాల్చి పోయటంచుఁ। గలఁగి నిట్టూర్చి యేమి
యుఁ బలుకలేక। యున్న పెనిమిటి వలగొని యువిదబత్తి। పరఁగఁ గే
ల్మోడ్చి కారగ్గిఁ జొరఁ దలంచి॥ 155

గీ॥ అగ్గి కెమరజనఁగ నాలోహరిశ్చంద్రు। నక్కఁ జూసి లోహితాస్యుఁ
డంత। నమ్మ నేను వత్తునని పోరు వెట్టితె। న్నెత్తుకొమ్మటంచు నేడ్వ మ
ఱి॥ 156

గీ॥ నాయనా కన్నతండ్రి చిన్నారి యదిగొ। వచ్చుకార్చిచ్చుఁ జల్లార్చి
వత్తునంచుఁ। దలనివిరిచుంచు ముద్వి చెక్కిలి నినొక్కి। తండ్రికడఁ
బంచి తా నాయితముగ నడచి॥ 157

సీ॥ నీటఁ దోఁచెడు వాఁడ కాటి నేఁ చెడు ప్రోడ యంటఁ గారాని క్రొమ్మం
టదంట। కప్పుదాఁగుల చాల్పు మెప్పుతీరుల వేల్పు యుల్లంబగు తే
జుబల్లిమండ। బలుమినుక్కగమి నిట్టతొలి పలుక్కు గుమి తిట్ట యింపు
బల్ తగరు వార్వంపుదిట్ట। మంబరంబు తిరంబు సంబరంబుఁ గరం
బు గ్రాలు జంట మొగంబు కడిఁది జాణ। అరిలినామది వాసేఁతలం
చుమగని। నెపుడు వేల్పని పరఁగితి నేనిదాను। నిజము విడఁ డేని జల్ల
నై నిలిచి వడుపు। నరసిమును పవె పెనిమిటి ననుఁగుఁ బట్టి॥ 158

గీ॥ అనుచు నొడయనిదన డెందమునను బేర్మి। నిలిపి గెంటని యుఱిదియు
నిబ్బరంబు। గ్రాలఁదలఁపును సమకట్టి కేలు మోడ్చి। పరఁగఁ బేర్చె
డిమెరగలి నరుగుటయును॥ 159

సీ॥ చెలువారు చెంగల్వకొలఁకునఁ జెరలాడు మించునందంపు రాయం
చయనఁగఁ। దొగరుజొత్తిల్లు మోదుగపూవు గుత్తులఁ జేరిన సొబ

గురాచిలుకయనఁగ। సంచుమైఁబోడగట్టుసంజకెంజాయల రే
కెత్తుక్రొన్నెలరేకయనఁగ। తొలిజన్నిగట్టుమైతొవరుఁజాయలేదం
డ నెలకొనుపలుకునెచ్చెలియనంగఁ। దీడుమంటలఁదలపూవువా
డకింత। చెక్కుచెమరకమైదీఁగెచెన్నుదఱుఁగ। కుండునాచం
ద్రమతిమీఁదనుప్పరంపుఁ। దెరువరులుమెచ్చిననవానఁగురిసిరపు
డు॥ 160

క॥ కరువలియడంగె,మంటల। యురువడిగడముట్టె, నెగలయుల్లఱము
డిగెన్। బొరిఁబొరిఁబొవలణఁగెనుగా। రెరగలిసల్లారె వేల్పు లె
ల్లరువొగడన్॥ 161

క॥ ముందఱఁబరుగిడుతనయొఱ। గందన్ గనిచన్నుఁజేఁపి కౌఁగిటికటు
డా। నందుకొనిగారబంపున్। బొందికఁజంద్రమతిచెక్కుఁబుడు
కుచుఁగూర్మిన్॥ 162

గీ॥ వేడ్కనురలెడికన్నీరువెల్లిగొనఁగ। సరగనే తేరిపెన్మిటికెరఁగఁ
గాంచి! గరితసీయట్టియిల్లాలుగలుగఁగాదె। యెరియుమంటలను
నగల్గుటించుమనకు॥ 163

గీ॥ ఇంకనెవ్వాడిక నేనిమున్నీయకొన్న। తబిసిరవడినిదీర్పఁగాఁదగిన
యుపమ। చిక్కనని తేఁడువడుగని జెలినినిసువుఁ। దోడుకొనిమె
ల్లమెల్లనద్రోవఁబట్టె॥ 164

క॥ ఇల్లలుకఁబండువగునే। బెల్లింపఁగఁగలవు వెరవు పెక్కువలనితా। ను
ల్లమునఁదలఁచి మెఱకరి।యల్లననడుగిడుచుఁగదలనాలోఁదనకున్॥
165

గీ॥ ఏకతంబునఁగౌశికుఁడేమటఁదోఁచి। యేకతంబునఁగంటె నేనెన్ని
యుపమ। లెన్నినకొలందికంతంతకెదిగివీరి। పాటిమెఱయుచును
న్నదివీటిఁబోక॥ 166

శా॥ కొండల్ మాఁడెను, జొంపముల్ మలసె, బొగ్గుల్ గాఁగడున్ [మ్రాఁకులున్।
మండెన్, గండు మెకాలు గాలెఁ, బులుఁగుల్ మాట్లాడ కేకూలె, బి।
ట్టెండెన్ బ్రంతలు, కాని, చంద్రమతి యొక్కింతేని మైగందదే।
వండన్ జెందదు, చిన్నవోదలుక దావంతేని గార్చిచ్చునన్॥ 167

ఉ॥ ఏఁడులు బూఁడులున్ గడఁగి యేఁచెడు లోపలి సూడు మూఁకఁ బో।
నాడియు నెండవానలకు నాఁకలి దప్పుల కెల్లనోర్చి మై।
వాడియు నెన్నియో వెతలపాలయి మించి గడించినట్టి బల్।
వాఁడి తబంపు నింపుడిగె వారడిఁ గ్రొత్తడి పెంపు ముందరన్॥ 168

కం॥ పెనిమిటియసతము వేల్పని। తనమది వాసెఁ దలంచుఁదన రెడినవ
లా।గొను నేయంకిలిమనచే। సినబూమెల, వెరవొకండు సెప్పెద
నైనన్॥ 169

మ॥ చెలి పేరిలువుఁ జేసి నా పనుపు గాసిన్ వీఁడు లోఁగండునీ।
యలవున్ బేరిమి వీరలిర్వు రెడబాయన్ జేయు మవ్వెనఁటేఁ।
డలఁతిన్ బ్రుక్కిడిటంబు దక్కి వెతలాయన్ బొక్కి పట్టంతన।
క్కిలివోని కక్కమడంచునంతదనుకన్ గెల్వొంద మెంతేనియున్॥ 170

క॥ అనివాక్రుచ్చి మొఱంగినఁ। బనివినియవ్వాడు గఁడలఁత వాటిల్లినలా।
గునఁ గొంతనడచి తేనిన్। గనినోరాఱుకొని వచ్చెఁ గ్రమ్మఱ నాకున్॥ 171

క॥ వడిఁ జనియిందే యెడనేన్। బడియనొకండరసి దప్పిఁ బాపుకొననీ।
ర్పుడి సెఁడు దెమ్మన, దొరసన,। వడుగఁడు చంద్రమతికపుడు వాకొ
నెనిటులన్॥ 172

క॥ తల్లీయీలువుగల పే। రిల్లాలవు గానఁ బేర్చి యేర్చెడు చిచ్చున్। జ
ల్లార్చి నన్నుఁ బ్రోచితి। వెల్లివిరి పెనీదు పాటివిరివిజగానన్॥ 173

క॥ ఆరంజోతియు, నుడిసిం। గారియు, ననసూయ, పనఁటికానుపు
చెలియున్। దూరుపుమాఁడెపుదొరదే। వేరియుఁబురడింపఁగల
రేపేరిమినిన్నున్॥ 174

గీ॥ అగ్గిఁద్రెళ్ళనీకయర్త్మలిఁదోలినన్ను। మంచినట్టినీమముఁ జిమదిని। ము
అవనమ్మనీకుమాఱు మేలొనర్పఁగా। నెంచియితవొకండునెఱుఁ
గఁబఱతు॥ 175

సీ॥ పేర్చియూరంజోతి పెనిమిటి వెఱగొల్పఁడబుసానర్చికరంబుఁబ్రబ
లువాఁడు। తీవంచమోములదిట్టకట్టుడిగించి, జగము రెట్టించినతె
గువవాఁడు। వినకున్నతనకొమాళ్ళనెయగ్గిపాలదిండులైకుందానె
పిలుంచినట్టివాఁడు।తిగకొట్టికలఁగాల్పఁదగునాఁటిముకటికం
టెఁబేరలుకనుగన్నవాఁడు। నరగజగములఁదలఁకింపఁజాలువాఁ
డు।గాధికొమరుండుమఱినీవుకారుచిచ్చు। దఱిసినట్టులనజ్జడదారి
కనలుఁగడవనేర్తువెతల్లిచీకాకువడక॥ 176

చ॥ మనమెఱుఁగంగనాఁడురుసిమన్నియచీరిమనీడమేటికీ।
యనువునవేఁదుత్రైయిడుమలందెదు, రాచఱికంబుమాటవా।
సినిదొలినీయకొంటిమఱిసేయఁగఁగాదనిపల్కఁ, నీకుహా।
యినిమునుకల్మినిత్తుననఁడే, యటులాడఁగరాదెమన్నన్॥ 177

క॥ ఒల్లఁడుచెప్పిననేలిక। వల్లడికెదురెక్కఁగానివలనిదియనితా।
నుల్లమునఁదలఁపఁడకటా। తల్లీనిన్నేమిచేయఁదలఁచినవాఁడో 178

క॥ ఎఱుఁగనివానిఁదరంబగు। నెఱిఁగింపఁగ, ఁదరముమఱియునెఱిఁ
గినవానిన్। గుఱినెఱిఁగింపఁగ, నెఱిఁగియు। నెఱుఁగనిమొఱకు
నకుఁదెల్పనేరికిఁదరమా॥ 179

గీ॥ ఎఱిఁగియే గాలి కాచాపఁ నెత్తఁగాదె। కలముదరిఁ జేరుఁబదిలమై తె
లిసి తెలిసి। యెదిరి మెచ్చులకొకయింతయునుటువ్రానఁ। బట్టుని
ల్చు నెతుదకుఁ జేడ్పాటు గాక॥ 180

క॥ నొగులువడ జిగురు గండన్। దగిలినపులుఁగట్ల తేని దవిలివితాసీ। వ
గుడువడ వలసె నెన్నఁడు। వగఁగాననిదాన వీవు వలఁతిరొపుడ
మిన్॥ 181

ఉ॥ ఈవయినన్ దలంచి వినుమీ, వెడయేలిక వెంటనంటియే।
లా, వెతలందియియ్యడవినాఁ కలిదప్పుల నెండవానలన్।
వావిరిఁదోఁగి వచ్చెదవు, పట్టినిదోడ్కొని ప్రోలుసేరరా।
దా, వలదంచుఁబోఁబనుపునా? మిము గాధికొమారుఁడక్కరో॥182

క॥ అప్పింతకుఁదీఱమునుడి। దప్పను దానను చుఁదలముదప్పినపట్టున్।
మెప్పనకో మున్పనకో। చొప్పెఱుఁగక తేఁడువ్రానెఁ జొరవత
నాన్॥ 183

చ॥ గడువెడలంగ వచ్చెడి, నిఁగన్ బదినాళ్ళెడగల్గు, నింతకే।
ర్పడనొకగవ్వకాసుఁగనుపట్టదు మీకడ, గాధిపట్టిదాఁ।
ఁగడువడివచ్చియప్పనకుఁగస్తియొనర్చిన నేమి సెప్పనో।
యొడయఁడు, దావినండకటయూరకయాఱడి బ్రుంగ నెంచెడిన్॥
184

క॥ తానింతకుమిమునమ్ముడు। వోనిచ్చిపసిండినీయమొనసెనొకంటే।
తానుజెడిమిమ్ముఁజెఱపఁగఁ। బూనెడినా వెంటరమ్ము ప్రోల్ సేరం
గన్॥ 185

క॥ వడినరిగితబిసికాళ్ళనొ। కడుపునొపట్టుకొనినీకుఁ గాఁ బ్రమొక్కెడినీ।
బుడతకుఁబట్టముగట్టఁగ। నెడ రెంచెదనింక నూరికే తెమ్మనుడున్ 186

క॥ ఓరీ వెకఱరువడుగా। కారానితలంపులెత్తికారించెమన।న్నా
రికిరన్మనిమఱినా। గారవపుఁమగనివిడిచికారడవిఁగటా॥ 187

సీ॥ మగనిపైఁగూరిమిమానిచేడ్పడునదికలికిగాదది పాముటాలికిఁగా
ని। పెనిమిటిపైబాళిగనకవీడ్వడునదిగోలగాదదిజముకోలగాని।
మనువునఁగొన్నవానిని మేలుపడనదికొమ్మగాదదిపెనురిమ్మగాని।
చేపట్టువానిమచ్చికద్రెళ్ళమనునదినాగగాదదిజగజాఁగగాని।య
ట్టివెలఁదుకగాన్పించునరువుబరువు। చేయునెయ్యంబుకయ్యంబు
చేఁతరోఁత। పన్నుకోలుపులుపలుపులుబత్తిమిత్తి। యదియుజగము
ననోకఱయిల్లాలెతలఁప॥ 188

క॥ పడఁతికిమగండెచెలువము। తోడవుఁజుట్టంబువేల్పుఁదోడుఁగడ
కే। ద్దడయునుదానేగదయో। వెడపాఱుఁడనీదనుడులువినవె
కఱసవహా। 198

క॥ నెలలేనిరేయిపోలిక,। వెలుఁగులమొకిమీఁడుగానుపింపనిపగలుఁ।
బలె, దివ్వెలేనిమాడుగు। పొలకువ, గదమగనిబాయుపొలఁతుకబ్ర
తుకుఁ॥ 190

క॥ నేర్చితివిపెకఱ, రుసికిఁ। గూర్చినమెణకరివి, నీవుక్రొత్తడిపెం
పుఁ। గూర్చిమెఱుంగకకఱతలఁ। దార్చెదవాయిటులఁబలికితల
ఁపకపాడిఁ॥ 191

క॥ పలాజన్నెలు, తేగము। లేలా, కతలేల, నుంకులేలా, క్రుంకు। ల్చే
లా,మేలానోములు,।హాలెముఁదనమగఁడెవేలుపనుపైదలికిఁ 192

సీ॥ అగ్గిసాకిరిగఁగేలందినచెలువుండు పడఁతికిముంగొంగుపసిఁడిగా
డె। తొలిమినుకలెలగాఁగఁదోడుగొన్నవలంతిముగుదకుఁడెఱగం
టిమొదవుగాడె। నెలప్రొద్దులెఱుఁగఁదన్వలచినయొడయండునె

లఁతకుఁదలఁపుమానికముగాదె। పెద్దలారయఁదన్నుఁబెండ్లియా
డినప్రోడమగువకునఱచేతిముగితిగాదె। చిగురుబోఁడికిఁగనఁదన
మగనికంటె। నెక్కుడగువేల్పుగలదెయెందేనిదలఁప। నతనిబాసి
నయిల్లాలికరయనెల్ల। జగములుండియులేనియప్పగిదగాదె॥ 193

సీ॥ కాటిగస్తెల్లనాకాటపట్లయ్యెను జెనిమిటిదండనేదనరఁజేసి। గం
డుమెకాలెల్లదండు గుఱాలయ్యెనోడయనినేఁబాయకుంటఁజేసి।
పులులదొందడులెల్లచెలులసందడులయ్యెఁజెలువునికడ నేనునిలు
టఁజేసి। మేఁచుహోవడులెల్లప్రోచుమేవడుల య్యెమగని వెన్నంటి
నేమనుటఁజేసి। మెగ్గులెల్లనునాకిటలగ్గులయ్యెఁ। గాంచితివినీవ
ముంజేతికడియమునకు। నద్దమారయవలెనెనాయొద్దనిట్టి। సుద్దు
లాడకుమవిపాడిచొప్పగావు॥ 194

క॥ మఱియుహరిశ్చంద్రునిద। బ్బఱిచేయఁదలంచియుపముఁబన్నెద
వీవా। తెఱగంట్లుగాధిపట్టియు।నఱలెన్నేఁగుడుపబోంకునా? దొ
రకలనే॥ 195

గీ॥ ఇటులనిడుగడదోఁపఁగా నెఱుఁగఁబలుకు। చంద్రమతిఁగాంచి
యామెనిచ్చలపుఁబేర్మి। కరిదివడియింకనో రెత్తుటరువుగాద।టం
చుమదినెంచిమఱియునాయన్నుఁగూర్చి॥ 196

గీ॥ వారివారినెత్తిర్వాలదెట్లుండునో। యట్లుగాకమానదన్నునీకు। ను
డువఁజాలఁగరముఁ బడలితినింకయు। రాఁడుతేఁడునీరుదేఁడు
నేఁడు॥ 197

గీ॥ అనుచులేనివిన్నఁదనముదోఁపగనుండ। నంతలోనలోయలరసి
తేఁడు।నీరుదెచ్చితడుపుదారికిఁద్రాపిప్రో। యాలుఁగాంచిచనుచు
ననియెనిట్లు॥ 198

వ॥ పొలఁతీముందిఁకమూఁడుకోసులరుగఁ బొల్పారముక్కంటికిన్।
నెలవై, సింగపుమెక్కిరింతచెలికిన్లిమై, నిరాబార్లకున్।
వలనై, పున్నెపునిట్టయై, మునికికిన్ వాటంపుఁగాణాచియై,।
వెలయున్ గాశియనంగఁబ్రోలచటికిన్ వేవేగఁబోవందగున్।199

గీ॥ అచ్చటికిఁబోయితగు తెఱంగరసితబిసి।యప్పుఁడీర్చ్ఛదమునితనయ
నుఁగుఁబట్టి। మూఁపుపైఁబెట్టుకొని వెంటమగుదఁజెట్టఁ। బట్టికొ
ని తేఁడుసనఁగొంతవడికిముం మ॥ 200

సీ॥ తెలివాఁకనీరాడుచెలులమైనును తావిగిలుబాడు తెమ్మెరలలరపీవ।
విన్నంటుతిగకంటివేల్పుకోవెలలపైఁగలపైఁడిసి గరముల్లానుపిం
ప। తెఱగంటిదొరక్రిందదిగఁగప్పుటా మెట్లుఁ బొనరించిరనవేల్మి
పొవలుదోఁపఁ। దెరువరులకుసేదఁదీర్చ్ఛదమును సైగదెలుపునా
నూఁగుమ్రాఁకులుచెలంగఁ। గనులపండువుదోఁపఁగాఁగనుచుఁజ
నుచు। నాడకాడకుడగ్గఱియల్లనల్లఁ। గాశిఁజేరిరి తేఁడునుక్మలియు
లోహి। తుండువడుగఁడునక్షత్రకుండునంత॥ 201

క॥ అనిమార్కండేయుఁడుచ। కనిమాటలవిన్నమానికపుమనువ
నికిన్। విని చిననవ్వలికతయున్। వినిపింపుమటంచుఁదన్నువేవేఁ
డుటయున్॥ 202

శా॥ కొండల్ పిండియొనర్పఁగాఁదొడరునుక్కున్ గల్గుతో ల్వేల్పులన్
దుండింపన్ మఱివారియాందలలఁదోడ్తోడుల్పఁగన్ వెండియేఁ।
చండికోఁగడుబల్మిమీఱిమగటాసత్తై నెటాయొత్తుమై।
గండున్ గాంచినతోరపున్ గుదియడాకైఁ దాల్చుపెన్వేలుపా॥ 203

క॥ తొలిప్రాప, మినుకు తెకఁలి। చలమడఁచిన చేఁప, బాముసంద్రపుఁ
దేపా। లలిముగితిదాప, సోఁకుల। వెలువఱచినతూప, కాప, వ్రే
పసిపాపా॥ 204

మాలినీ॥ సిరిపడఁతిబోజుంగా, చేవరాకాసిగొంగా।
బిరుమలతలకట్టా, పేర్చు పెంద్రోవపట్టా।
ఉరుగోనములప్రోవా, యొప్పు పెన్గార్మితావా।
వరవుగరుడిరౌతా, వ్రాతపెన్వేల్పుతాతా॥ 205

గద్య॥ ఇదిశ్రీనీలకంఠేశ్వరాభిధ పరమేశ్వరవరప్రసాద సంభూతసకలకలాకుశలకులాలకులపారావారకళానిధి మండలమండనాయమానోర్వీ మండలాఖండ సత్కీర్తివిభవమండితగుండయశ్రేష్ఠినామార్యకులసంజాత శ్రీమద్వైష్ణవసిద్ధాంతోద్ధారకాద్దంకి తిరుమలతాతాచార్యవర్య శిష్యప్రశిష్య వట్టివేళ్ళగోత్రోద్భవఅయ్యన కోటతిరుమలశ్రేష్ఠితనూభవ ఆంగ్లేయభైషజ్యకర్మచాతురీధౌరేయసరసకవితానికాయవిద్వజ్జనవిధేయపార్థసారథిశ్రేష్ఠి నామధేయ ప్రణీతంబైన శుద్ధాంధ్రనిర్వచనకావ్యంబును సత్యవిజయనామాంకితంబునునగు హరిశ్చంద్రోపాఖ్యానంబునందు తృతీయాశ్వాసము.

శ్రీ

* చతుర్థాశ్వాసము *

క॥ సిరివెంటనంటజగము। బ్బురపడఁదబుసులును వేలుపులుబలుకుము
లై। పరుగిడఁగవచ్చి మొసలిన్। బొరిగొనియెనుంగుమిన్నఁ బ్రో
చినవేల్పా॥ 1

క॥ విను వాఁకయలలరవళికిఁ। బనుపడుక్రొన్నెలుఁగునుమలపన్నిక వె
లయన్। విని చెమ్మకండునికొడుకి। య్యనువున నాగొంతిమాలిక
వ్వలికతయున్॥ 2

తే॥ గీ॥ అటులనక్షత్రకుఁడు లోహితాస్యుఁడనుఁగు। ఁజంద్రమతియు
నుమతిహరిశ్చంద్రుఁడంత। వేడ్కఁ బెనుమసనముఁజొచ్చివి
న్నవాఁకఁ। బొడగనఁగ దాసియొకర్తిఁగడచిమోల॥ 3

సీ॥ కెందమ్ములజ్జలైకీలార్చన నేనుంగుతొండముల్ కుసురగుతొడలు
గాఁగ। నిసుకదిన్నియలు జానెసఁగుపిఱుందులై పొదలంగ నుడి
గుంతబొడ్డుగాఁగ। తరఁగల మొత్తంబు తఱులై తలిర్చఁగనలతీవె
నాఁచునూఁగారుగాఁగ। జక్కవల్బలితంపుఁజన్నులైయొప్పఁగఁ
దోరంపుఁదూండ్లు కేల్దోయిగాఁగ। వెల్లదమ్మి మొగంబయి వెలయ
మీలు। కన్నులుగ మీఱియెలనాఁగకరణి మెలఁగు। చదలుపఱతనుగని
హరిశ్చంద్రుఁడలరి। కేలుదమ్ములు మొగిచియిట్లోలిఁ బొగడె॥ 4

ఉ॥ ముమ్మొనవాలు దాల్పుదొరముద్దుపడంతుక, ముజ్జగంపు మే।
ల్మిన్నిమ్మరి, పక్కిరౌతు బొటవ్రేలిని గారపుబిడ్డ, పంట లేఁ।
గొమ్మ బెడంగు పైఁట, సిరిఁగొల్పెడిక్రొత్తడి మేలుబంతి, మా।
యమ్మజొహారొనర్తుఁగడునర్మిలిఁ బ్రోవఁగదమ్మ మమ్ములన్॥ 5

తే॥ గీ॥ అమ్మనీచల్లదనముననలరి కాదె। వేసికను వేల్పునీర్వామిఁ బెల్లు
సెకలఁ। గొలిలిన విసంపుటగ్గినిగ్రోలిమనుట। మేలుగానముల
ప్రోకయోమిన్నువాఁక॥ 6

తే॥ గీ॥ తల్లినినుబేరుకొనినయంతట నెకొలలు। వడిఁబటాపంచలౌనిం
కఁబొడగనంగ। గలుగుబాగెమటుండనీకడుపుఁజొచ్చు। వా
రికెంతయుఁబున్నెమువారిగాదె॥ 7

క॥ అనివారాముయ్యేటన్। మునుకలునొనరించిబత్తిమునుకొనఁగజగం
బునకెల్లవలఁతివేల్పగు। వినుసిగదొరగుడినిజూచు వేడుకపడుచున్।
8

సీ॥ ఒకెర్ఁడఁ జౌవంచ యక్ఁరంబుల వేల్పు నెంచిలోననెసంతసిం
చువారి। నొకచాయముచ్చిచ్చు సెకలఁగూర్చొనిపట్టు రెకొఁనఁ
దబమొనరించువారి। నొకపజ్జనెటిమోనమొలయఁగన్నులమో
డ్చియెలుకువలోచూడిఁనెసఁగువారి। నొండెడరుచు రాకదండ
లఁద్రిప్పుచుమినువెల్లిదాల్పుఁబేరొఁనెడువారి। నొకఁకడఁబ్రొ
ద్దుపైఁజూడిఁజకఁనిలిపి। జోతలిడువారి వేఱొకఁచోటవినికి।
యొదవఁబున్నెంపుఁబొత్తముల్ చదువువారిఁ। గనుచువారలు
గాశియుకఁళముఁబట్టి॥ 9

సీ॥ చిటుతజవ్వనపుమైచెలువొప్ప, మొలముంజిదొట్టఁగ్రొమ్మడిపిరిచు
ట్టుఁజుట్టి। జన్నిగట్టుబెడంగుజగతేజుగాన్పింపముప్పోఁగుజందియ
ములనమర్చి। జింకకళాసముల్ చేర్చికేల్దమ్ముల, వడుగుకోలలఁజి
ట్టితడుపులంది। పదటుక్రొందెలిబూదిపట్టెలునెమ్మేనసొబగొప్పఁ
గాఁబిల్లజుట్టులొలయ। నొజ్జలొగినేర్పఁబనసలనజ్జములను। బ్రాఁ
తమినుకులఁదవిలికవల్కవొక। యొకఁతకఁవసొరములఁజకఁ
నెటిఁగి। నుడువువడుపులఁబొడగని వెడలిముందు॥ 10

సీ॥ ఎకరాలఁగోరాడు నేనుంగులనుజూచి పొడవు తేరులక్రిందఁగడవుఁ
బోఁగడి। సాహిణంబులఁబెక్కుజక్కులఁగనుఁగొని సూయాణ
పుదండుచోట్లఁగడచి। తెలివాఁకతోఁబుట్టువులవాడలను దాఁటి
బచ్చుబాజాఱులపజ్జుపుఁగాంచి। రాచయుప్పరిగలరవణమేల్ పరి
కించి పాఱులనల్లిండ్లబంతికలరి॥ నింగిముట్టెడుగుళ్ళయలంగము
లను। గనుచునాహరిశ్చంద్రుఁడుదన నెలంత। చంద్రమతిఁగనుంగొ
ని కంటెజగములందు। నెందుఁజేర్కొన్నయీగాప్రోలి చందమి
పుడు॥ 11

సీ॥ ఎన్నఁడేపున్నెంపుటేటనీరాడని చెన్నంటితలఁదాల్చుమిన్నవాఁ
క। బిచ్చంబు చేఁబ్రొద్దుఁబుచ్చెడి నిఱుపేదనిచ్చనచ్చికమించుద
చ్చిసిరుల। బూవుఁబోఁడులచెంతఁబోవనొల్లని పేడి సామేనఁదా
ల్చు లేలేమ నెపుడు। ఁగఱకువాఱినవాలుకైము వఁగనియళుక్కపం
దము మ్మొనవాలుఁబట్టనేర్చు॥ ముఱికి నెమ్మేనువాఁడయ్యు వెఱఁగుఁ
గొల్పఁ। దెలిపెఱరంగులమించును దెలివిలేని। మొమకయయ్యు
నురుసులకుఁజమవు నేర్పు। మించియిప్వీట మేనుజ్జగించె నేని॥ 12

క॥ అనిమఱియుమఱియునవ్వీ। టనుగలపజపెంపుఁదనమిటూరికినుడు
వన్। వినివడుగుహరిశ్చంద్రుని। గనుచుబళ్ళాయంచు గేలిగదురఁ
గనగుచున్॥ 13

సీ॥ ఎప్పుడాలినిదలకెక్కించుకొనువారు. చెనసియాళ్ళను బాడుసే
యువారు। బిడ్డనిచ్చినమామబిలుకుమార్చెడువారు చేసెడిజన్నం
బుఁజెఱచువారు। జన్నిగట్టన్ననోఁ చంపఁజూచెడువారు బికిరంపు
బ్రదిమిచేఁబేర్చువారు। ఒలికిమిట్టయనిల్వ నెలవుగాంచి నవారు
విసమానిమనుగడవిసపువారు॥ దిస్సమొలవారుదయ్యంపుఁదెగల

వారు। వేఁడిచూడ్కులచేవిల్లువీగువారు। నగుమరిటద్రెళ్ళువార
న్ననందుఁదలఁపు। నరసినగిఱేఁడుతనకూర్మియతివఁగూర్చి॥ 14

సీ॥ కొండలొక్కుమ్మడిబెండులైదొర్ల వావిరినేడుగాడ్పులువీచెనేని।
సంద్రంబులింకనజ్జమునయ్యె యీరాఱురూపులబేరెండఁజూపె
నేని। నింగిఁగాఱొక్కనియొక్కనెగ్గడంబున మొయిళ్ళట్టెయేఁడు
లుజడిఁగొట్టెనేని। ముజ్జగంబులనీళ్ళముంపఁగడళ్ళేడు వల్లడిగొన
మీఁదవచ్చెనేని॥ గడకుజగములభ్రమింపఁగడఁగునాఁటి। నలువ
మాఱుపులెన్నియేఁగలిగెనేని। వణఁకదెంతయుఁదనుకడుమునుకువ
డము। చేటుఁదాఱొక్కనదిప్రోలుచిగురుబోఁడి॥ 15

క॥ వెలఁదీయిప్పటికడన్। వెలసెడివెలివాఁడకొలపు వేఁదుఱుతో
నేన్। దలమొందఁడించుకయునల। వెలియేనుఁగుమావటీఁడువిను
పున్నెమునన్॥ 16

సీ॥ పడ్డలివ్యొడవేల్పు గిడ్డలవెలిబెట్టుమోకలిచ్చుటఁదెల్ల ప్రమాఁదుతె
న్నుఁ। గుంటలిచ్చొటమింటినింటలలోగొనుజాలిందుఁదలఁపురా
జాలఁగేరు।గుట్టలిచ్చుటవెండిగట్టులఁగడనెట్టు మేడలీకడజేజెవీడు
లరయు। మానుసుల్ తెఱగంట్లబానిసలుగఁగొండ్రునిలువుగొంటి
టిముత్తివిలువగంటు। చెలియయిప్పనుమసనంపుఁజెలువొకింత। నె
న్నఁగాజేజెదొరయొజ్జకేనినలువ। కేనివేనోళ్ళఁగలచిల్వకేనిఁదర
మె। యనిహరిశ్చంద్రుఁడెఱిఁగించు చవలఁజనుచు॥ 17

సీ॥ నలుమవారంబులనరగతమ్మెటలబల్దిమిడిమిమ్రోఁతలతెవసెలంగ।
నెడనెడలోని దద్దడములగంటలగలుగల్లుసద్దింతగ్రందిలంగ। రవ
ళించుపచ్చతోరణములగరగరవీనులకొక్కింతవిందుసేయ। సొర
మేలుపడఁగఁబూజరులువల్కెడుతొంటిపలుకులకలకలబ్రౌఢికొ

నఁగ। బత్తులటఁగప్పురంపునివాళులీయ। వెలయుమకరంటిక్రోవె
లనలరఁజొచ్చి। యందునవ్వేల్పుపొడగాన్పునందఁదాను। జెలి
యుఁగామరుండుదటియలోపలికినేగె॥ 18

సీ॥ బుత్తిముత్తులప్రోవమిత్తిమొత్తినచేవగలజాణసంద ప్రెకరణపు
గాణ। తలనొప్పవెలిజాలుమొలఁగప్పఁబులితోలుఁగలదంటతబు
సులకలిమిపంట। మేనఁబాములుప్రేలఁదోనగాములుగ్రాలఁబోద
లుజాబిలిదాల్పమొదలివేల్ప। కప్పుమైదువతేఁడ మెప్పుకైదువ
ప్రోడమరుగొంగగట్టుమోపరియనుంగ। గొరురాకాసిమ్మొడయ
నికానివాఁడ। నివ్వటిలులిబ్బిమేలికనేస్తకాఁడ। కడిఁదివేలుపుద
ళవాయిఁగన్నవాఁడ। చెన్నుమడికాసుగట్టురామన్నకాఁడ॥ 19

శుద్ధనిరోష్ఠ్య సీసము॥ తిగకంటిసెగఁజిల్కతేజిజాణనడంచినట్టికిరి
తిఁగన్నదిట్టరాయ।రానరకసిడింగరీనియానతినింటలెంకయై
కాచినజింకదారి। తనకంటెలాఁతిలేఁడని హెచ్చిమెసనసినతా
ఁతజెండాడిన దండిదంట। తెఱగంటిదాఁటెల్లమెఱఁగఁగ్రచ్చ
ఱనాఁచికడలిచేఁదానినకడిఁదిజెట్టి। తనియనెచ్చెలికాయకన్దర
టకలరి। మెన్నికఁగడానితిట్టలనిచ్చినట్టి। జేజెతెలిగడ్డయేత్తైఱ
చేగకాఁడ। సిరిదలిర్చెడిజకరచెలిగలాఁడ॥ 20

మదనవిలసితము॥ మలకొమరితమ్మ। వెలయుఁగనెఱుకమ్మ। దెలియఁ
గఁబలుకమ్మ। గలిగినవలఁతీ॥ 21

కుసుమవిచిత్ర వృత్తము॥ నుమటనునిప్పల్ నుసుమునగ్రాలన్। బొద
లినచేవన్ బులితోలివేల్పున్। సదమదమొప్పన్ సలిపికరంబా।
ముదిపసింతోలున్ మొలగలవేల్పా॥ 22

కందగర్భితమణిగణనికరము॥ నిడుపలతోడవులనెఱిఁగొని పెడక్రొం।
బెడిదపుటడిదముపిడికిటనడరన్। దోడరుచుఁగడిమినిమడుకలఁ
బడవన్। బడఁజెడఁగెడపినవడిగలబిరుదా॥ 23

తోదకవృత్తము॥ మనసముకూరిమిమన్నెముగాఁగన్। బసుమమ్మునై
కలపంబయిక్రాలన్। ఓసమఱుతన్ నగవీఁకఁదనర్పన్। బసవ
హుమాపయిఁబమ్మెడు వేల్పా॥ 24

అలసగతివృత్తము॥ తొలినలువఁగోరి నెఱి,దోరమగు మెప్పుల్। గలు
గఁగనికావరముఁగాంచి తెఱఁగంట్లన్। సొలయనలయించునల
సోఁకుతెగఁబోరన్। వెలసిమడియించితివి వేల్పనెలదాల్పా॥25

దండకము॥ ఓ మేటివేల్పా, జగాజింకదాల్పా, నెఱా మేలుచాల్పా
కరంబొప్పఁగా నేఁడు నిర్పేదకున్ క్రమోలఁబెన్లిబ్బిప్రోవబ్బుచం
దంబునన్ నేనునీప్రాపునంజేరఁగంటిన్, రువారంబునన్ మే
లుగైకొంటి, బున్నెంబునన్ మంటి, ముకఱంటి, యీ వేగదాము
జ్జగంబెల్లఁబుట్టింపఁగాఁ గూర్మిరెట్టింపఁగా నల్గిగిట్టింపఁగాఁగల్గు
మున్నీఁడవయ్యా, నిరాబారిజియ్యా, పురాయించినీహజ్జకెంద
మ్ములన్ వెండినీమిన్నుజుట్టుంగనుంగోఁదలంపొంది మున్నోలివె
న్నుండునున్ దమ్మికన్నుండునున్ బన్నిదంబెన్నియీ రేడుపట్లన్
గడున్ రోసితారెంమనన్ గానకేపీడరే, మోడరే, పట్టు, పు
న్నెంపునిట్టా, కొలల్ నెట్టుదిట్టా, సుకంబిచ్చుపట్టా, తొలిన్ జే
రిమైబల్మిరోకల్మియున్ జెందఁగాఁగోరి, రేద్రిమ్మరుల్ మీఱి, రా
యంచవార్వంపువజ్జీరునిన్ గూర్చి. డెందంబునన్ జేర్చి, లో
చూపునన్ దార్చి, వేవేనవేలేండ్లుదట్టంపుఁగాటిన్ దిరంబైనజో
గంబుఁగావించి బల్మెప్పులన్ గాంచి సోలంబునన్ మించి, వేగం

టివేరంపుఁబంచాణపున్ జాణచేనంతముప్రోలుఁగట్టించియుండుం
డియవ్వారిఁగ్రొవ్వ్వని జేజేలపైఁగూడిదండెత్తుటో, చిల్వరాతే
నిపైదాడిసాగించుటో, మూలవజ్రీలపైఁబూని సూయాణమున్
బంపుటో, జోగిసింగంబులన్ గాంచి కొఱంచి పెన్రాయిడిన్
బెట్టుటో, సామలంబట్టుటో, పేదలంగొట్టుటో, ముజ్జగంబిట్లు
పాలార్పసైరింపమిన్ వేల్పులున్ బాసవాల్మాఁకలున్ బీతిఁబం
కించినిగ్గాంచి తారెల్లరా కాసిరాపాజు చేఁబడ్డపాట్లన్నియున్
విన్నవించంగనవ్వారియాత్రంబులన్ బాపఁగా నెంచి, తోరం
పుబీరంబునన్ మించి, యోలిన్ జగంబొందు పెన్బండివై, ప్రొద్దు
రేగ్రుస్సురుల్ గాడిగాండ్లై, వడిన్ బ్రాఁతమిన్నుఱల్ దువాళించు
వార్వంబులై, నల్వతేర్దోలువాఁడై, లలిన్ జన్నపున్ దిండ్లుదండై,
తలిర్పందుఱంబున్ గరంబొప్పఁగాఁజేసి, మేటిల్లఁగాఁబక్కి
ఱారౌతుఁ బేరమ్ముగాఁగూర్చి, వేదూసియత్తుల్వతొల్వేల్పులన్
ద్రుంచవా, నించవా వేడ్కనీముజ్జగంబంచు, విన్జుట్టుఱేఁడా, సి
రుల్ పెట్టుప్రోడా, తొలిన్ సోఁకులున్ వేల్పులున్ జేరి మున్నీరు
ఁద్రచ్చంజగంబబ్రమున్ జెందమిన్నన్నునొకుఱ్ఱ్మడిన్ నాకుచున్
గాల్పఁగావచ్చునాపాలసంద్రంపుఁజేఁదంత నోరూరఁగాఁబీల్చ
వాత్రిమింగ కద్దానితొల్మ్లాలప్రోలేలురాదిట్ట జానౌరునందంబుఁ
గాన్పింపఁ వైసేఁతగాఁగుత్తికన్ దాల్చవా, గట్టురావిల్లుకాఁడా,
యనిన్ మెప్పులన్ గన్నవాఁడా, దిటంబొప్పఁగా నెప్పుడున్ గొల్చి
నీబత్తుఁడై మించుబల్జోగిరాపట్టినిన్ బట్టిరా పెట్టి మిట్టాడుమ
త్తిల్లుమిత్తిన్ వడిన్ మొత్తవా, గిత్తరారౌత, నేనేకదా యెల్ల
ఁబుట్టింపఁగాఁగల్గు దిట్టండనంచెంచి పేరామికన్ మీఱనేకారు

బంగారపుంబొజ్జసర్దారినిఁ బుట్టించెండాడవా, పెక్కుజంబొ
ప్పఁగానాడవా, పాడవా, చెట్టులఁజీరిపూగిట్టలందాల్చి పైడా
యురాచిలుక తేజీమ నేదారినీ కంటిమంటంబొరిఁ దేర్చవా, యే
నుంగురాకాసివానిందలంకించిపోకార్చవా, సేమముఁ గూర్చ
వా, సామి, జన్నంపుసూడా, నినుఁ జిల్వ తేఁడల్ల జేజేల పెన్నొజ్జ
యుఁ నల్వపూబోణియుఁ దిన్నఁగా నెంచియగ్గింపఁగాఁ జాలరిం
కేవితం బొప్ప నేనేర్తు, ముప్పేల్పు వేల్పా, జొహారుల్ జొహా
రుల్ జొహారుల్ గదుఁ॥ 26

సీ॥ బొమ్మయబ్బురమొప్పనిమ్ముగాఁ బలుకులజాణయైప్రబలినచందమ
రయ। వఱలియుప్పరవీది వాఁడువింతగఁ దీవి వేల్పుల తేఁడైనవిత
ముఁదలఁప। కాయకన్నొక్కనటియక్కజమొప్ప నెన్నికఁ బెనులిబ్బ
లందిపెత్తనముఁ గంట। వేసాలమారితా వెలఁగొప్పఁగా నొక్క వె
లిదీవిరాకన్నెనలరు టెన్న॥ సైదుకనికరపుంజూడ్కిఁ గాదెమఱి
యుఁ। గొండబెండుగబెండునుగొండగాఁగఁ। జేయఁగలిగిననేర్పు
ను జేవఁగన్న। వాఁడ వెంతయు ముమ్మొనవాలుదాల్ప॥ 27

క॥ మెట్టినది వెండికేలం। బట్టినవది పైఁడియనఁగ మడికాసుమలఁ। బ
ట్టముగ నందిబంగరు। గట్టుఁ విలుగాఁగఁ గేలఁగలిగితివనుచుఁ॥ 28

సీ॥ జగముల వెలిఁగింపఁ జాలుకన్నుగలానికీ దివ్వెలొకయింతయెక్కు
వగునె। పూపజాబిల్లిక్రొంబుప్పంపుదారికీ యలరులుంపమిఁ జె
ల్వ మలఁతియగునె। దిసమొల తెఱగంటిదిట్టకీముది నేతవలువ లేమి
కొకింతవన్నె చెడునె। యడుగంటనట్టిమిన్నడుగు మోపరికీయలం
తిసీరిడమిఁ గొఱంతవడునె॥ మెసవనాపోవకాఁకట విసముఁగొ
న్న। వలఁతికీపండ్లుతనివినీఁగల వెన్నైనఁ। జందునకునూలిపోఁగ
న్నచందమునను। నున్నకొలఁదికిఁ బూజింపను అవుగాదె॥ 29

క॥ అనిపలుతెఱఁగులఁ గ్రొన్నెల। ననదారిన్ గొలిచి తేఁడునవలయు
ఁగొమరుం। డునునలఁ దడిఱ దేవళ। మునసించుక తడయవడుగుము
నుకొనుకినుకన్॥ 30

క॥ రావెంమనొడమెఁ జేర్పవు। కోవెలఁగనియింటికం టెగుడిపదిల
మునాఁ। దావుకొని ప్రొద్దుగడపఁగ। నేవము లేమే మొపలుక నేర్చి
తివరయన్॥ 31

సీ॥ ముయ్యేటనీఫ్రాఁటమునిఁగివచ్చి పసిండినొసఁగెద నేనంటివొక్క
నాఁడు। నెలదాల్పునీప్రొద్దుగొలిచి పల్కినపల్కు దక్కింతునంటి
వీవొక్కనాఁడు। గట్టుకూఁతును నేఁడుకాంచి యీఁగలయప్ప
రొక్కమెన్నదనంటివొక్కనాఁడు। నెలకొన్నకడమవేల్పులఁ
జూచియిపుడు రొక్కలెక్కచెప్పెదనంటి వొక్కనాఁడు। తేఁడతే
పుమాపనియెల్లి నేఁడటంచు। నప్పుముప్పనియెఱుఁగక త్రిప్పఁగడఁ
గె। దొరపీనుంగుతోడ జాగారమయ్యె। నాకునీవెంటఁబడిసొత్తు
జేకొనంగ॥ 32

మ॥ గడువున్ డాసెను, గౌశికుండిఁక పయిన్ గాతాళపుం బేరిమిన్।
వడినేతెంచి, పసిండిదండితివె. వేవంబోయి రాదూకలో।
తడుపుం దాల్ప, యటంచు నన్నడిగి తాదట్టింప, నేనే మొగం।
బిడుకొంచింకయు లేదటంచు, వినితానేమంచు నన్టిట్టునో॥ 33

క॥ నేనీవెంబడి వెతలకు। లోనైవచ్చినదిగాక, లుగచెడి, నీకై। నేని
పుడు కౌశికుని బి। ట్టానన్ బడి బ్రుగ్గవలసె, నారాతుదకున్॥ 34

క॥ తానముఁదబమున్ వేలిమి। నూనితి, ఁదొలిచదువులెల్లమఱచితి,
సందెల్। పోనయ్యె, నీదువెనుబడి। కానని సీమలను దిరిగి కాఁటియ
ఁబడుచున్॥ 35

క॥ విడిముడిఁగూర్పవు, లేదని। నుడువవు, కౌశికుఁడునన్నునొప్పించె
డిపో। న్మిడుమని, మీనడుమను నే। నడకొత్తునబడినపోఁకనైతిఁద
లంపన్॥ 36

క॥ అడిగినవిసువకయిదిగో। యొడమెనొసంగుమనటందు వూరకర
యనీ। కడనొకఁగవ్వయునునగ। పడదెమ్మెయిరవడిఁదీర్చిపంచె
దొనన్నన్॥ 37

గీ॥ గోరఁబోవుపనికిగొడ్డలిఁగొనుచంద।మల్లనాఁడుతబిసిబల్లిమనకుఁ।
బొల్లొకింతనుడువఁబోఁగల్గుదానికి। నింతసేసికొంటివెఱుకమాలి
38

శా॥ ఐనన్గర్జముమించలేదిపుడు, ఈఁడూనాఁడెయప్పంతయున్।
నేసీనేయని, యేదిలేదనుము, నీనేరంబులన్సైఁచివి।
న్నాణెంపున్జడదారికౌశికుఁడుగ్రన్నంజీరినీకేల్బడిన్।
రాణింపన్సెలవిచ్చు, నీకతనిమేల్రాపందఁగాఁగల్గెడున్॥ 39

ఉ॥ నావుడుఈఁడువలుకఁదగునాతొలినాడినమాటదాఁట, నే।
నేవహినైనఁబాటువడియీకొనఁగల్గినయప్పఁదీర్తుఁగా।
కీ, వెఱఁగించుమాడ్కిఁబలుకీఁగుదునే, యదియొక్కపాడియే,।
యోవడుగా, యిఁకన్నెలగనోటిలకిచ్చెదనేఁటతేపటన్॥ 40

క॥ అన,మ్ముంజదారి, ఈనిం। గని, నీవెతలరసిమేలుగదురఁగనిట్లం। టి
నిగాక, యేలనాకా। పని, కందకులేనిదురదబచ్చలికేలా॥ 41

క॥ బొంకనని ప్రతినదోఁపఁగ। బింకంబులువలికితుదకుబేరజమేమో।
యుంకించిచేయఁదలఁచెద। వింకన్నుడికారముడిగియిమ్మీసొమ్మున్॥
42

తే॥ తడవు వేచితి నిఁక నొక్క యడుగు నేని। గదలనీ నన్ను నా సొత్తు గడ
నపఱచి। యిచ్చినన్గాని, నీతోడఁ జెప్పు లేల.। వచ్చు నే వంచనమ్మా
టలవలననప్పు॥ 43

చ॥ అనవుడు ఱేఁడు వల్కెఁ, బడుగా, తొలినుండియు నన్ను నావెతల్।
గనియు, నొకింతయున్ మదిఁ దలంచక, నేనిపుడీక సొత్తు దాఁ।
పన మొనరించుకొన్నటులఁ బల్కెదు. నిన్ను బ్రామియొంచు నేన్।
జని యొడమెన్ గడించితినె, సైఁచుము కించుక యిచ్చిపుచ్చెదన్.44

గీ॥ అనుడు నీవెంటఁ దిరుగాడు నాలుబిడ్డ। లెన్న నీసొత్తుగారె, సొమ్మిఁ
దలంచి। వారిఁ దెగనమ్మి లేకయుండెదరికేని। గుడువయిడియక్క జను
దీర్చికొనఁగరాదె॥ 45

గీ॥ వెన్న నిడికొని నేతికి వెదకినట్లు। విలువఁదగు నాలుబిడ్డల కలిమి నొద్దఁ
గలిగియును, రోయుచున్ జేత నెలగ లేదఁ।టంచు, నటమటింపఁగని
ట్టులాడెదీవు॥ 46

మ॥ అనినక్షత్రకుఁ డాడినన్ గలఁగుచున్ హాయంచు వేఁదూలి, యే।
మనలేకొదల ద్రావ్చి, వందురుచుఁ గట్టా యెట్టిమాటన్ మదన్।
వినఁబాలైతినటంచుఁ బేరనరునన్ వెల్వెల్లఁబోఁ, గాంచి చ।
య్యన సేదన్ దగఁ దేర్చి చంద్రమతి నెయ్యంబొప్పఁ దానిట్లనున్॥ 47

గీ॥ నేల నాలుగు చెఱఁగుల నేలిమంతు। గ్రాలఁ గన్నట్టి కట్టుపకాసు వీ
వు,। వెండి నెట్టిక సీలవు బేలవగుచుఁ ।బనవుచు వె, నేఁడు తగు సేఁత
బాసియిటుల॥ 48

క॥ గంటిత్తు సైఁచు నాపైఁ। గంటెన యనుమనినఁ దరువు కాఁడొర్చునె,
తా। నింటరమందక, నెమ్మిలి। కంటన్ నీరిడిన వేఁటకానికిమ్ముద్దే॥
49

క॥ నేఁడీతబిసికొమారుఁడు। పోఁడిమిఁ జెప్పిన తెఱంగు పొందగు వెఱ
ంవా,। ఈఁడా! తనమగనికి దెస। మూఁడినతఱిఁదోడువడనిముది
తయ దేలా॥ 50

క॥ పోలంజూచినఁదమివిడి। యాలనకిటనన్నునమ్మి, యప్పఁబసిండిన్।
వాలూరకిడుటతగు, నది। మేలైన తెఱంగుఁ జేయ మేకొనుమను
డున్॥ 51

చ॥ కలికిరొ యేటికిక్లైడఁదగాఁడఁగముల్కలఁబోలు కాఱులన్।
బలికెద, వెందు నేనిఁదనపైదలినమ్ముడుబుచ్చు వెఱ్ఱియున్।
గలఁడెజగంబునన్, దలఁపఁగన్ వినఁగూడనిసుద్దులివ్విఱ।
ట్టాలయఁగ నాఁడెఁబోవడుగఁడొంటమి, నీకును బల్కఁజెల్లునే॥ 52

చ॥ అలమట నెన్ని యేని వెతలందియుఁ దానెపుడాలుబిడ్డలన్।
జెలిమినిబ్రోచుటొప్పనల సేఁతయటుండఁ,బసారుబండమున్।
బలెననునమ్మిరోఁబడసిపాయునికిమ్మనిపల్కెదేటికీ।
కొలకొడిగట్టఁజేసెదవుకొమ్మరొ నన్ను దలంపకెంతయున్॥ 53

సీ॥ మగఁడుంగదనుచోఁగినొగిలియున్నఁ బడంతిగాకెవ్వరాదటఁగాం
చువారు। చెలువుండు దేవులమైఁజిక్కి యున్న నెలంతగాకెవ్వరో
దార్చికాంచువారు। పెనిమిటిదఱిఁద్రోక్కిపనుపుచున్న మడంతి
గాకెవ్వరక్కఱఁగాంచువారు। తనుఁగొన్నవాఁడింతదాఱియు
న్నఁబొలంతిగాకెవ్వరోపికఁ గాంచువారు। కలిమిలేములఁబా
యంపుబలిమిముదిమిఁ। గలికిగాకెవ్వరర్మిలిఁగాంచువారు। మఱి
యుఁబెన్మిటిసామేను తెఱవయనఁగ। నెఱిఁగియునుబల్కఁదగవె
నీకిట్లు నేఁడు॥ 54

క॥ కనికరముఁద్రోచిపులుఁగులఁ। గనికరమున్ గలఁచికుత్తుకలఁగోసి

వేసరన్। మనుగడబుచ్చెడుబోయయు। వినవొల్లండీకడింది వెడను
డులుచెలీ॥ 55

గీ॥ ఆలినమ్మినకటికపీఁడాయటంచు। నెల్లరును వ్రేలఁజూపింపనిందనం
ము। మాఱుపాల్పడిపదవికిఁదొలఁగికలఁగి। బ్రతుకుటదియొక్క
బ్రతుకెచెప్పకుముదీని॥ 56

తే॥ గీ॥ అప్పుఁదీర్పమినిక్కంబుదప్పననుచు। మనికితంబంమనాడెం
దమునుమఱింత। తలఁకఁజేయకుకడుబెట్టిదములువలికి। మగు
వయనఁజంద్రమతియంతమునఁగాంచి॥ 57

తే॥ గీ॥ ఆలిఁబ్రోచుటతగవగునంతకంటె। నాడిబొంకమియొక్కఁడు
పాడివినవె। పుడమిచెలియొండుకల్లరిఁబుచ్చియెట్టి। చెనఁటి
నేనియుఁదాసైఁతుననినపలుకు॥ 58

చ॥ సరగుననాలినమ్మినదొసంగది తానెటులైనఁబ్రాచితం।
బరసితొలంపవచ్చుఁదొలినాడుకొలందికిఁదప్పుదోసమే।
సరబడినేనిఁబాపుకొనఁజాలఁడెఱుంగవెనల్వయంతవాఁ।
డిరవిటలేకపెంపెడలఁడేమనుదానొకకల్లపేరిమిన్॥ 59

క॥ దొరువునకుఁగట్టపసనై। మురువునకెలజవ్వనంపుమురిపెముపస
మే। లరువునకునెఱుకపసనుడి। పరువునకున్ నిలువరంబు పస
యెందేనిన్॥ 60

సీ॥ కొమరారునీటిపల్లములునూఱిటికంటెవిరివిఁద్రవ్విన యొక్కవెం
చమేలు। విరివిఁద్రవ్వినవెంచలరయనూఱిటికంటెనడపింపనొక్క
జన్నంబుమేలు। నడపింపఁగలుగుజన్నములునూఱిటికంటె కొల
ముఁబ్రోచెడునొక్కకొడుకుమేలు। మఱియట్టికన్నకొమాళ్ళునూ
ఱ్వురకంటెనిలువరంబగునొక్కపలుకుమేలు॥. సరవినూఱాఱు.

వార్వంపుజన్నములను। నిక్కవంబును ద్రాసుననిలిపితూన్న। బ
రువుచేముల్లుసూపునిబ్బరమువలన। నట్టినిజములంతిగఁజూడనగునె
మఱియు॥ 61

క॥ మనువెనయించెడితఱిఁజెలి। పెనిమిటిసొత్తనుచుఁదెలుపుపెద్దల
పలుకుల్। వినవేయమ్మయిననునీ। పనికిఁ వెలకమ్మఁగంటపాడియ
కాదే॥ 62

మ॥ తనమేనేనిఁదోలంచి పెన్మిటికిఁదర్దఁగీషఁదప్పింపఁగాఁ।
జనుటెందుఁ నెఱపాడివైదలికినెంచంగానఁబంటింపక।
ప్పనుదీర్పఁ వెరవొప్పవిల్వవడనన్నోనిచ్చియమ్మంగవ।
చ్చినసొమ్మిచ్చిననిల్వకుఁ వెరవుమున్జేకూఱెడిఁ వెండియుఁ॥ 63

తే॥ తానొనర్చినపున్నెంబుదక్కమేను। దొరఁగిననునుంగుఁజెలులు
బందుగులుమఱియు। బ్రతికినన్నాళ్ళు తెమ్మనిపడసికుడిచివెలయు
నీయాలుబిడ్డలువెంటరారు॥ 64

క॥ వగదెంచి నేఁడునాపైఁ। దగులంబెడసేసిపాడితగువరసిననుఁ।
దెగుబడినిడుమనికేల్గవ। మొగిడిచితను వేఁడుకొనెడు మగుదఁ
గనుచుఁ॥ 65

గీ॥ అల్లనాఁడుకటికమైనిన్ను నేర్చెడి। కారుచిచ్చుఁజొరఁగగదిమినట్టి।
కొడిమెలానికొక్కకడిఁదిచెద్దంబెయి। త్తలఁపుగొనుటనేఁడుత
లిరుఁబోఁడి॥ 66

క॥ మున్నేబాములనెవ్వరి। కన్నెంబెంచితినొయిప్పడగడందితినే। ని
న్నమ్మియింకముందే। బన్నమువడియొట్టికొలకుఁబాలొదునొకో॥ 76

సీ॥ కలికిమార్తుకమేనఁగలపంబులనలందగరిత మోర్తుకచల్వసుర
టివీవ। పడఁతిమార్తుకమేనఁదొడవులుగై సేయవెలఁదిమార్తుక

తావివిరులుముడువ। నెలఁతయోర్తుకకమ్మ నెలవత్తులందింపఁ గ్రా
ల్గంటియోర్తుబాగాలొసంగ। నువిదయోర్తు మెఱుంగుటుదిరిపా
వలమర్పనండనొక్కరితగ్గై దండనీయ। నెన్నికకుమీఱఁ జెలులుక
న్నన్నమెలఁగ। నూడిగంబులు సేయఁగ్రొమ్మెడలందుఁ। జలువనెల
జాల నెలవులఁగలిమినొలసి। నట్టినీవొక్కరికివరవగుటయెట్లు॥ 68

సీ॥ చేరరానిదట్టంపువిరివికారడవులు బోఁటిరో నాకెలదోఁటలయ్యె।
నెరగలినెనయబిక్కెరియఁగాచిన యెండలింతిరో నాకు రేయెండల
య్యెఁ।బఱపుగట్లకడిందిపడుకు రాపజ్జలుచెలియరో నాకుఁబూసెజ్జ
లయ్యెఁ। బెల్లగిల్లినవేరువెల్లంకికసుగడ్డలు పిదరో నాకు మేలోరెమ
య్యె॥ గరితరో నాకు మెకములు కాఁపులయ్యె। నన్నరో నాకుఁగా
ర్పట్టుమన్నెమయ్యె। నిన్నుఁగవగూడి కానలనున్ననాఁడు। అకట
నిన్నెట్లు నేఁడు బాయంగనేర్తు॥ 69

చ॥ పరఁగఁబసిండిమేడలబవంతులఁజెంతలరానెలంతలె।
ల్లరుఁదమిఁగొల్వఁగల్మివొదల౯సుకమందిననిన్నుఁగానల౯।
గరువలవెంటఁదెచ్చినదిగాక, తొడింబడఁగారుటగ్గిఁపైఁ।
బరపియుదానితక్కువకుఁబాల్పడితి౯ నినునమ్మఁగాఁదుది౯॥ 70

క॥ వేడబమనితలఁచకనిను। నేఁడొకనికిఁదొత్తుగాఁగ నెనరూడ్చి క
టా। రోడకొక్కనినమ్మఁగన। న్నాడించిననలువనేమి యనఁదగుఁ
బొలఁతీ॥ 71

క॥ అనిపలు తెఱఁగులవగల౯।బనవుహరిశ్చంద్రుఁగాంచివడుగఁడుమి
గుల౯। గనరువడియింకయునుసొ। మ్మొనగూర్చెడువెరవుఁదలఁ
పకుండుటయురవే॥ 72

క॥ ఒఱపొప్పఁగల్లపసిఁడికిఁ। గఱుసులు మెండనఁగనీవు కఱటిదనంబుల్।
మఱుఁగిడినిజమేమఱనని। తఱిఁబుచ్చుచు జాఱుఁజూచెదవుకద తె
లిసెన్॥ 73

మ॥ ఇఁకనిన్నాఱటి దినాటలేటికిటమున్నే యోర్చితిన్ జాలు, నీ।
సకివోనమ్మెదొ లేకనీవె వెలకోఁ జన్ బోదువో, వచ్చినా।
మ్మోకయింతేనిఁగొ ఱంతకాకిడుమునీయోదార్పులన్ బ్రొద్దుపు।
చ్చకఱేఁడాయని, దట్టిఁబట్టిదొరబాజాఱెక్క నెట్టెన్ వడిన్॥ 74

ఉ॥ నెట్టి, కబాయిఁబట్టి చెలినిన్ వెలకమ్ముడువుచ్చి రొక్కముల్।
బెట్టుము పెట్టకున్న వెత పెట్టెదఁదిట్టెదనంచు గట్టివా।
కట్టడిఁబాఱుబొట్టెమదిఁగాడఁగ నాడిబజీతు సేయ, న।
ప్పట్టుననున్న వారపుడు పాఱికనుంగొనవచ్చిముందఱన్॥ 75

సీ॥ తలిరుఁబాయమువానివలఱేని చెలువూనిమొలవోని తేజుచేనొాల
యువాని। పఱపుపేరెదవానిబంగారుసింగారముంగేరు మేని
హొబురంగు.వాని। నిడుదచేతులవాని నెలతీరువెలజీరుపొలుపారు
నెమ్మోముకలిమివాని। నలువుమీఱినవానినందంపుఁ జిందంపుఁ
జందంపుఁగుత్తుకఁ జెందువాని। మొలకమీసంపుఁదళుకుచేఁగులు
కువాని। నీలిరంగులనిడివాలు నెఱులవాని। నేనికగుగాని మెకపు
రాకొనువాని। నరసియెవ్వాఁడొయనిసందియంబువడుచు॥ 76

సీ॥ తలిరువిల్తుఁడొ కాఁడుతలిరువిల్తుండేని వలనొప్పఁజిలుకరావార్వ
మేది। చలువఱేఁడో కాఁడుచలువఱేఁడేని మేన్గ్రాలంగనందం
పుఁగందదేది। గట్టుసూడో కాఁడుగట్టుసూడేనిఁ జేవఱలునూఱం
చులవాలదేది। వెన్నుండొ కాఁడల్లవెన్నుఁడేనిఁదలిర్పుచెలువంపు
బలితంపుఁజిందమేది। పచ్చఱెక్కలపులుఁగుఁబోఁబుచ్చిమచ్చ।దు

డిచిమగజాలవాఁడికైమువఁదోలంగి। వలమురినిబాసివచ్చునీనలు
వురందు। నొకఁడుగానుండునీతఁడింకొకఁడుగాఁడు॥ 77

సీ॥ ఈలేమయెవతొతొల్మ్లాలవటారంపుమన్నియప్రేముడిపఁగువయే
మొ। ఈయింతియెవతొకోరాయంచవార్వంపురవుతురువారం
పురాణియేమొ। ఈబిడయెవతొకోజాబిల్లిపూదాల్పుచెట్టబట్టినగ
ట్టుపట్టియేమొ। ఈగోలయెవతొకోవేగంటితెఱగంటిసైదోడుసిరి
దొరసానియేమొ। గాకయీచెల్వమానిసిగరితలందు। జక్కులం
దునువేలుపుఁజానలందుఁ। బక్కిదొరవంగడంపురావడఁతులం
దు। నెందుఁగనుఁగొనియెఱుఁగముముందుమనము॥ 78

సీ॥ మోముగాదిదినిండుసోమానితోలిఁ బాముగాముగాననిచందమా
మగాని। కురులుగావివినీలిసిరులడాల్గల తేఁటిపరులదార్కొనుక
ప్పటిరులుగాని। కనులుగావివిమొల్లపనులసాకిరిచెమ్మిదోనలవిచ్చి
నతమ్మిననలుగాని। మోవిగాదిదిమేలుతావిపట్టుగుకావిదీవెఁగాచి
నకెంపుతీవెగాని। మించుమెయిగాదునిలుచుక్రొమ్మించుగాని।
కొమ్మగాదిదినుడిపైఁడిబొమ్మగాని। యనుచునవ్వాడవాడలనరిది
వడుచుఁ। జేడెలారసియచ్చోటరాచిఱతఁగాంచి॥ 79

గీ॥ పాలబుగ్గలుచేరెలక్రాలుగనులు। మొలకనూఁకటులపరంజితళు
కుటాడులు। సిగ్గెఱుంగనిపిఱుఁదులుఁజిన్నినగవు। లలరనడచెడుఁ
బడితప్పటడుగులిడుచు॥ 80

తే॥ గీ॥ అనుచుదమలోనఁదామువాకొనఁగవీని। వడుగువాఁడగనిచల్ల
కువచ్చిముంత। దాఁచుకొననేలయొలుఁగెత్తితడయకింకఁ। బ
జలువిననింతికొనుగోలుపలుకుమనుడు॥ 81

క॥ మనికితపాటందఁగనిఁకఁ। బనిగాదని తేఁడులోనఁబరికించితనుఙ।
గినుఁగొనగుమ్మౖెయటవ। చ్చినవారింజూచియిటులఁ జెప్పఁదొ
డంగె॥ 82

సీ॥ వినరెనా తెఱఁగింత విన్నవించెదమీకుఁగలువలదాయ వంగడపు
వాఁడ। బొందితోమింటిప్రోలందినట్టి త్రిశంకుపుడమివలంలికిఁబు
ట్టినాఁడ। నీరేడుదీవుల నేలిన మన్నీఁడనలరహరిశ్చంద్రుఁడ నెడు
వాఁడ। కోరగాధియనుంగుఁగొమరున కేల్పడి నెల్లఁదేగంబుగని
చ్చినాఁడ। దనకుమునుజన్నమునకునీకొనినజాడ। నొడమెనిడలే
మి వెఱపు నేఁడెడఁదఁగాఁడ। నప్పుఁదీర్చుటకిట నామనను గుఁబ్రో
డ। నొడకమ్ముకు వెట్టుచునున్న వాఁడ॥ 83

చ॥ అనవుడువిన్న వారలవురా! కడునచ్చెరువిట్టివేడబం।
బునుమునుజూడమెందనుచు ముకుఁనవ్రేలిడిమూఁగినివ్వెఱఙ।
గనుఁగొననంతఁజైతరువుకాఁడెడరింపఁగ తేఁడయెల్లరుఙ।
వినవెలుఁగెత్తిబిగ్గరగ వెల్లడిఁజాటుమనందునీఁడునుఙ॥ 84

సీ॥ తనపెన్మిటియ వేలుపనుచునోముపొలంతి మంచిగొనంబులమనువ
లంతి। పాడియీలువులఁదప్పకపెంపుఁగను చామక్రొత్తడియనఁ
గఁబేర్కొనినలేమ। కలిమిలేములనుబ్బుగలఁకలొందని జోటితన
నుమాటినను సైఁచితనియుబోఁటి। బొంకెట్టిదో దానిపొల్పెఱుంగ
నికొమ్మ పెద్దలన్న నెఱంగుముద్దుగుమ్మఁ। బఁడతినమ్మెనవిల్కుఁడీపా
ఱులార। పేరుకొను మేటిరాచవజీరులార। తొరపుంగమ్మిచేమీటు
బేరులార। కఱవువడిఁబాపఁగలపెద్దకాఁపులార॥ 85

గీ॥ గరితతనముగ్రాలఁగార్చిచ్చుఁజల్లార్చి। యుసుఱుబొందిఁబొంది
యుండమమ్ము। నాఁడుబ్రోచినట్టినాపాలి న్నెంపుఁ। బొలఁతినిది
గొ వెలకుఁబుత్తుఁగొనుఁడు॥ 86

గీ॥ అనుచుఁగనుఁగవక్సరింత దోనఁకమునుకు। చసరిడగ్గుత్రికమెలర్ప
నాడుటరసి। జాలివడికొందఱటఁదనచాననమ్ము। వేఁదుఱుగలండె
యిదియేటివెఱ్ఱితనము॥ 87

మ॥ తనకీపైదలియాలటంట, మతీముద్దానొక్కఁడేఁడంట, యీ।
వినెఱామేల్పడిదారవోసెనఁట, తీవిఁవేల్మికైయొక్కబా।
పనికిఁసొమ్మిడమాటనిచ్చెనఁట, యప్పైకంబుచేలేమిని।
ననఁబోఁజిఁవెలఁబుచ్చువాఁడఁటకడే! నంజెల్లరే!! వింటిరే!!!॥ 88

గీ॥ కొలఁదిగుర్తెఱింగితలకొని తేగంబు। నిడఁగవలయుఁగాకయెవ్వరే
నిఁ। గన్నువోవునంతకాటుకఁబెట్టుకొం। దురెతలంపనెంతమూఢు
కుఁడనము॥ 89

క॥ అనిపలుకఁగొందఱువ్యేడ।వినియాసౌనచ్చినట్టివిడిముడికకటా।త
నయాలునమ్మువేటిడి।మునుగనివినమింకనెట్టిమొఱకులుగలరో 90

ఆ॥ తన్నుఁగట్టుత్రాళ్ళుదాఁదెచ్చికొనుమాడ్కి। నితఁడెతలముగాని
యీపినిత్తు। నంచుఁబలికియతివనమ్మెడినెవరేమి। చేయఁగలరుతా
నచెడఁగనున్న॥ 91

తే॥ ఎవఁడొనిజమురిమ్మైయొకండెచ్చిమున్ను।పదవిఁగనెనంచునితఁడు
నప్పగిదినడువ। నమ్మెఁగాఁబోలుపులిఁజూచినక్కవాఁత। వెట్టు
కొనెనంటయిట్టిదావినఁగఁబుడమి॥ 92

మ॥ తనకుఁమాలినదమ్మమెందుఁగలదే, తాఁబెట్టఁగానున్నమ।
న్ననవార్వంబులో, తేరులో, నవరులో, నల్లిం[illegible]లో, యేనుంగులో,।
గొనబౌసొమ్ములో, గాకమన్నెటికముఁగోల్పోవఁగానెల్లని।
చ్చి, నెఱాపైదలిమిన్ననమ్మిపసిఁడిఁజేఁగూర్పుచోప్పొప్పునే!॥93

మ॥ సరె, యిప్పింగ యిట్టులేకొనియెఁబో, జాణండునన్నింటనే।
ర్పరియాగాధియనుంగుఁబట్టి, యకటాపాటింపకౌగాములన్।
వరకల్ దార్చిపసిండిదండఁదగునే, వాలాయమున్ బెట్టకీ।
వరిమేమిచ్చినఁగొంచుఁదాఁదనివిఁబోవంజెల్లుఁగా కెప్పుడున్ 94

క॥ ఇచ్చెడివానింజూచినఁ। జచ్చెడువాఁడేనిఁజేయిజాఁచునన్ ఱేఁ।
డిచ్చినఁగొనితనియకమఱి। నచ్చికఁగొనఁజూచుఁదబిసిన్నైతాన
వురా॥ 95

ఆ॥ గీ॥ అటులవలయునన్నయానాఁటికానాఁటి। కరుగుదెంచిసొమ్ము
దిరియరాదె। బళిరపాదుగుఁగోసిపాలుఁద్రావెడుమాడ్కి।
మొదలుముట్టఁగొనఁగ మొగియుటురవె॥ 96

తే॥ గీ॥ ఇంతకునుదొల్లిఁదావట్టిదంతయనుచు। వీడువిడిజోగిముదుకఁ
డైనేఁడుముసలి। ముప్పునఁదొలిసమర్తనామొనసిమరల। ఁగ
ల్మినాడేలఁదలఁచెఁగాగాధిపట్టి॥ 97

క॥ ఈగాధిపట్టిగాదే। తాఁగోరివసిష్ఠుఁడోముతనవెలియావున్। వేఁ
గొనఁగనిపోరాటన్। వీఁగినవాఁడిప్పటికినివిడఁడాచలమున్॥ 98

గీ॥ మున్ను నేల్పడిఁజలమూనుకెన్నసాజ। మగుఁగదా, పాఱుతబిసి
తానయ్యెఁబాము। ముదిరిగామైనక్రైవడిమొదటిపూళ్ళ। తనమున
మఱెంతకంతకెచ్చెనుదలంప॥ 99

క॥ అనివారివారికటిఁదోఁ। చినక్రైవడినాడనాడఁజేరంగావ। చ్చిన
మఱికొండలువొడగని। కనుఁగొనుఁడీపాఱువారికఱ తలుపుడ
మిన్॥ 100

ఉ॥ అక్కట యయ్యె మొగ్గ దెరిదియన్ జడదారికి నంచు నుల్లసున్।
జక్కపడంగ వేఁడిన దెజాగని రాచ జకంబు నెల్లఁదా।
మక్కువ దారవోసెఁ గదనాన్నియు, యింతకు జోగి వేడ్క పెం।
పెక్కుడుఁ గాంచె నే, తనివిమొక్క డదీయెడఁ బాఱువారికిన్ 101

క॥ తనివిన్ గాంచుటటుండఁగ। బనివడి జోహరొనర్పఁ బాఱుండు
గొహో। రొనరించు నన్నవాడి। పినియున్ గనఁగ దైనట్టి పితమీక
నులన్॥ 102

చ॥ వడుగఁడు జన్నిగట్టాకఁడు వాపిరి లేమిడిఁ దోఁగి నన్నిమై।
బడలిక వేసమూని తిరిపంబుఁ గొనంజను దెంచి నేలమూ।
డడుగుల వేఁడి వేఁడి బలి నక్కట క్రిందికడంగఁ ద్రొక్కఁడే,।
తడవినఁ బాఱుటయ్యలకతల్ గలవివ్వహి నెన్నియేనియున్॥ 103

చ॥ కొలఁదిగఁ గశ్యపుం డుమజి గొండటు బెట్టుదలిర్ప గంద్రగొ।
డ్డలిమ నెదారి చేఁదముకు తావుగఁ బంటవలంటి నెల్లఁడా।
మలవడఁ గాంచి తుట్టుమద కాతని నెంచ ననుండనీక పోఁ।
గలఁచరె, యింక నెంతటికిఁ గారు తలంపఁగ నేల వేలుపుల్॥ 104

ఉ॥ వాసిమనీఁడొ కండుమును బత్తియడంకువ లొప్పఁ బూజలెం।
తోసమ కూరఁ దెచ్చి తిననోగిరముంచిన రేఁగి జోగిడు।
ర్వాసుఁడొకింతయెంచ కెసరన్ గన రెత్తిక వించి తేనిదా।
గాసిలఁ జేయఁడే హితవు గాంతురె పాఱులు మేలొనర్చినన్॥105

చ॥ ఎడయక పాడి చొప్పాకరి కేర్పడఁ బెక్కలు నీతకంబులన్।
నుడువ గలారుగాని మదినూలొకనవ్వహిఁ దారొకప్పుడున్।
నడువరు, మేలుఁ గొన్న తొలినంటుఁ దలంపరు, కంటగింపఁదో।
డ్పడుమరు, చూడఁగుచ్చితులు బాపలు, వారలమాట లేలొకో॥106

చ॥ అనిపలుతీరులన్ దెగువనాడికలాడఁగ నేలవేలుపుల్।
వినిమనవారిసేఁతలకువీరలపల్కులకున్ సరే, మొదల్।
గొనియెఁగదానెఱిన్ దబిసిగోరినకైవడినంతఁబోకకొం।
జినఁబరువుండునేయనఁగఁజేరువనందొకపాఱుఁడోర్వమిన్॥ 107

చ॥ తనకలివైతలంపఁగనదల్ పచరించెదవిట్టిఏండ్రఁగా।
కనదలవేఁడవారిదుదురా, యితఁడింతకుదీననేకొదల్।
గనిమె, నెఱుంగవామనముకాచినచెట్టుకెరాళ్ళదెబ్బలం।
చనినుడువంగ, వింగడములాడకుమన్నమఱొక్కఁడంచులోన్॥
108

చ॥ సరెసరెనేలయెవ్వరిదిసాకతమొప్పఁగఁబాఱులీఁగదా।
దొరతనమందిరీదొరలుదొల్త, నటుండఁగనట్టివారికిన్।
మరలనునేలఏలిడుటమంతగు, నెందునుసొమ్ముసొమ్ములోఁ।
బొరయుటనాయమంచునగుపోఁడిమిఁ బల్కుచునుండనత్తఱిన్॥
109

ఉ॥ కొండఱుసాహులంచుగుమిగూడికటామనకింతసొమ్ముగ।
ల్గెందనివారనంచుఁబనికిన్ గరువంబునరాణివాసమం।
మందనరారురాచచెలిఁదొత్తుగవిల్వఁగఁబాడియానెయొ।
య్యందమయంతవారెమొగియందగుదీనికటంచువెండియున్॥ 110

క॥ ఏనుంగురొంపిఁజిక్కిన। నేనుంగయయోపుఁగాకయెత్తఁగఁబూ
వున్। దూనిఁగజాలునెమనమా। వానీంద్రులమైనవిలువవలదీవె
లఁదిన్॥ 111

క॥ అనివెనుదీయఁగఏనిం। గనివడుగక్కఱకువిలువఁగలవారినయం।
బునరాఁబట్టుముబేరం। బొనగూర్పుమటంచుఁగ్రుచ్చుచుండఁగ
నంతన్॥ 112

శా॥ ఆలోఁగౌశికుఁడేగిచాయచొఱనొయ్యంజూచినాకింకరయై।
మేలుంజేయుము నేల వేల్పవయి నెమ్మిన్ గౌశికస్వామిచెప్పఁబో।
యాలిన్ విల్చెడిప్రొద్దువంగడపు తేఁడా నా హరిశ్చంద్రుఁడనిన్।
వాలాయించి వినిజంబు పట్టుడిపి నాపంతంబు నెగ్గింపుమా॥ 113

క॥ అదితప్పిననయ్యేలిక। ముదితన్ గొనిపనుల గొనుము మోమోడక చె। ప్పెదనొకట్టిటిమజవకుమ। య్యదిక్రొత్తడి, వేఱుగాఁగనర యకుమనుడున్॥ 114

సీ॥ నుమటఁజొత్తినమూఁడుపుడియబొట్టులతోడ గాఱొన్ననలుపు
మైకఱకుతోడ। పిసకనైజడగట్టిపిరిగొన్నసిగతోడఁ గనటుగా ఱె
డుగుంటుకనులతోడ।గుముఱుగొన్నట్టిగడ్డము మీసములతోడ నొచ్చి
ళ్ళువడుబొకిఱినోరితోడ। పయినెమ్ములేర్పడుఁబడుగుటొలముతో
డగవులబోలెడుతొల్త చెవులతోడ॥ నిడుపు మెడతోడముమకజం
చెములతోడ।కుంటికాల్దోయితో వెన్నుగూనుతోడ। నేవఁబుట్టించు
రూపొందియాపిలాతి। కరిగియటఁగాల కౌశికుండన జెలంగి॥ 115

ఆ॥ కాఁపురంబు సేయఁగానందుగంతకుఁ। దగినబొంత వారి కేఁడన
కనంగఁ। గలహకంటినాఁగఁగలికినోర్తుకఁజెట్ట। వట్టిసతము లేకిబ్ర
తుకుగొనుచు॥ 116

సీ॥ సబములమోచిబిచ్చములెత్తికానియావులకొగ్గి సీరుకాసులుగడిం
చి। అళదిప్రాలిన్నియాదలమీఁదఁబడఁజల్లిగొనిగిడుడ్డం లేనిఁగొ
నఁగగొంజి। వ్రేళ్ళన్నిబాగోగునాళ్ళనీకిపియంచుఁగితయాయ
వారంపుగింజలెత్తి। కుడవకొకట్టిరికిఁదానిడకకకుట్టి జీతిమైమిండ
వడ్డిఁబసిండినిండఁజేర్చి। యరసిచావెంమగిలవొత్తానందుఁబంచితి।కు

డుపులకు నేగి తేన్పఁగాఁగుడిచియిట్లు। ప్రొద్దుగడపుచు నానాఁటి
ఫూఁటఁగాళి। వీదిఁజనుచుండియటఁగుంపు వెలయుటెఱిఁగి॥ 117

చ॥ ఎడనెడవావిరిన్ బికిరమెత్తినగింజలమూటలట్లుపైఁ।
దొడిఁబడఁజింపి పేలికలదోవతికాళ్ళ బెనంగమాసిప్రాఁ।
బడునులిజన్నిదంబు లెదఁబాటిలఁగాఁ గొడుగొండుమూఁపుపై।
నిడికొని చేతనూఁతఁగొనియే మొకొ గుంపనివచ్చియచ్చటన్॥118

చ॥ తననన బోణివిల్చుఁడనితద్దయునందఱవేఁడురావలం।
తినిదోవసూడువంగసపుదిట్టఁగనుంగొని నేఁడుచికెఁజే।
కొనఁగదునీఁడటంచుమదిఁగోరికలీరికలెత్తఁజేరడా।
సినమగపుట్టురాయనికిఁజెచ్చెర నేలిక్రమొకెఁక్రమొకిఁనన్।119

తే॥ గీ॥ ఎవఁడవో నీవు నీకొలంబే మొతొలుత। తెలిసికదనిన్నుదీవింపవ
లయుమాకు। నైననినునీతెఱంగునునరయమదికి। నొండువిత
ముగఁదోఁచుచున్నదిందు॥ 120

చ॥ కడుగడిపోతుమాడికిఁ మెయికండలునిండఁగబల్మికల్మిఁజే।
వడిఁబరువంబునన్ గనినవాఁడవుపాలికిఁగూలికేగుటో।
మడఁకలమున్నటో పసులమందలఁగాఁచుటొకట్టెలమ్ముటో।
కడఁగియొనర్పకీక్రబదిమిఁగాంచుటకంటెనుజాపువోలదే॥ 121

శా॥ ఆలాయిచ్చెలినీకు, ఁగామనుమి, యట్లైనన్ వెలంబుత్తువే।
పోలంజూడఁగఁదెర్వుఁబట్టిచనుపూవుంబోఁడినొకర్తులో।
జాలిన్ బోకడవెట్టిపట్టితొడవుల్ జంకింపఁగాఁదోచినేఁ।
డాలంచీయెడఁదెచ్చియమ్మైనవు, నాకా నేర్పఁగాఁజెప్పటల్।122

చ॥ తెలియఁగనయ్యోనీవుగడిదేజీనదొంగవెఱింగిరేఁదలా।
రులునినునిప్పుడేకొఱతఁద్రోయుచురచ్చలమ్మూని, కానని।

చ్చలి నెటకేనిఁ బోఁబనిది చెచ్చెరఁ బాసి మొఱంగు, కానిచోఁ
దొలఁచుము వేగ నాకిపుడు తొత్తుగ నేనిను గాచి పుచ్చెదన్॥ 123

మ॥ అనుచున్ ఱేఁడను నవ్వి, యోపుడమి వేల్పా! చెప్పెదన్ విన్మిత్ర
చ్చనగా దేను త్రిశంకుచూలిని, హరిశ్చంద్రుండ, మున్గాధిరా
యనుఁగున్ బట్టికి జన్నపున్నెలగనీయన్ లేమి వాతప్పగ
ల్గున కానెంచి వెలందినమ్మైదను గొగ్గోలందఁగా నీయెడన్॥ 124

శా॥ నీవీపైదలి విల్వనున్నఁ బసిఁడిన్ జేఁజేర్పు, కాదేనినీ
త్రోవన్ బొమ్ము తొలంగి, రజ్జులిట నాతో నేల ప్రేలంగ, ము
న్నే వేలేఁడులు నేల నేలితిఁగదా యెన్నండు మ్రుచ్చన్నప
ల్కే వీటన్ విన. నేఁడు నీవలన నేనిన్నాళ్ళ కాలించితిన్॥ 125

మ॥ దురమున్ జొచ్చి, నరాజిఁ బూనివగలన్ దోరించి గెల్పొందివా
విరి నేలన్ వడి నేలు ఱేఁడు, తఱిదప్పన్ బోయొకష్టింత, చె
చ్చెర నేదో తగుపాడి సేఁతమనఁ దాఁ జేపట్టుఁగాకెందు దోఁ
గురుకర్జంబున కొగ్గనే, విడువు నీకు వ్వాడపుం జెట్టలన్॥ 126

శా॥ ఆఁకొన్నన్ దఱిఁ ద్రొక్కి చిక్కి వడిపే రాదన్ గరంబున్నన
త్తాఁకన్ గూలిన సింగమా మొఱయన్ హత్తిన్ వడిన్ మొత్తి చే
పీకన్ జీలిచి నెత్తి క్రొత్తమెదడే వేమెక్కఁగా కెందుఁబు
ల్చేకోనెంచునె, చెల్లమ్రుచ్చిలఁగ వజ్జీరుండు దా నేర్చునే॥ 127

శా॥ అంమున్ బాలుఁడవీవు, పాడి తెలుఁగుల్ హాలెమ్ము వా క్రుచ్చునే
ర్పుందోరంబుగఁ గాంచు ప్రోడవు కదా, పోలంగనీ విట్టులా
డందోసంబనఁగాల కౌశికుఁడు కట్టాయేను దొల్తొల్తనీ
చందంబింత యొఱుంగ కంటి మదినన్ సైరింపు దీవించెదన్॥ 128

మ॥ అకటా యీనాపుత్రి శంకుబొట్టియవె, యయ్యారే హరిశ్చంద్రమే।
లికవే, నీ కెటువంటిపాటొదవె యాలిన్ విల్వకమ్మంగ, నీ।
వెకదా జన్నమొనర్చి పాలులకుఁ దన్విన్ గోరినట్లీవి నీ।
డకె మునిన్నిచ్చిన వాఁడవా హా! నినుజూడన్ జాలినాకయ్యెడిన్।129

గీ॥ పని సేయువారలిట నెందఱున్నను। నాదు వారుగాని తీర్చువా
రు। గారుపినఁగ నింతకలఁగకుమంచురు। కానితోడువడఁగఁబూను
వారె॥ 130

పంచపాది॥ శా॥ ఐనన్ నీకు నితంబుఁ జెప్పెదను తేఁడా! యింతపాటం
పునీ। తో నా కౌశికుఁడంపినట్టి వడుగున్ దోడ్తోనఁబంగించిము। న్నినే
సొమ్ముఁ కయే దినొమ్మునుము, తా నేగున్, నిరాబారియున్। బోసీరాని
టిరామగాయనుచు నాపోవున్, గటా దీనికీ। చానన్ బోకడ వెట్టె
డెలవినుమీ చందంబు మేల్గాదొకో॥ 131

క॥ కడఁగి తనవారు లోఁతుకుఁగాని వారు। కడకుఁ దీతురనం దొల్లినుడు
వవినవె। మైన నారేమి చెప్పిరో యేను వింత। వాఁడనయ్యు నుదగ
వింతవలుకువాఁడ॥ 132

గీ॥ పెండ్లి నెనయించు తఱిఁబూవుబోండ్లయెడల। నాలఁబాఱులమను
పునవీలువుసుఱు। లాఱగనుండిన విడిముడిదఱుఁగుపట్లు। బొంక
దోసంబుగాదంద్రు ప్రోడలెల్ల॥ 133

శా॥ ఈ నాపుట్టిన నాఁటఁగో లెకలుముల్ హెచ్చిల్లఁగా నేల్బడిన్।
తీవిన్ గాంచిన వాఁడవౌట నిటఁగం టే నీకు నీ పట్లమే।
త్నైవం బెంతయుఁ దోఁచదయ్యె సరవిన్, నీవీ జగంబందుఁ గ్రాం।
ప్రాపున్ జేకొననున్నఁ జెప్పెదను లోఁ బాటింపుమచ్చొప్పునన్।134

క॥ తెలిసియు తెలియనినోఁ దొలి। నెలఁగని రాఁబారికిత్తు నేననియెల్లుఁ
గన్। బలికితివిప్పుడుసరెనా। పలికిన వెరవునను వడుగుఁబంచెదవు
కదా॥ 135

సీ॥ కలవారికడనమ్మికలనొడంబడికలనక్క అకనివడ్డికప్పులంది। ఎల్లినేఁ
టఁబసిండిఁ జెల్లింతుననిపల్కి గడుపింతకడపికన్పడక మొఱఁగి। పె
అయూరి కేగిదబ్బుఱ పేరుఁగొని తొల్తనప్పులిచ్చినవారలడుగడా
య। నెటకేనిఁ గాఁపురంబెత్తియయ్యెడను నుగొనఁగవారరు డేరఁ
గినుకఁబూని। వనరియీరెవ్వరనిక్రుచ్చి వాదులాడి। క్రంతకీడిచి
తెలిగొన్నఁగానరవడి। యెకఁడిదటంచుఁగికురించి యేలినొట్టు।
ఁబెట్టుకొనిగంటుముంచఁగాఁ బెనఁగుటొప్ప॥ 136

చ॥ అనవుడు నేవగించుకొనియార చెనంటి తెఱంగులిందువా।
కొనియెదనానగండవయి, కొల్పవుసుమ్మ యియింకఁ బైదలిన్।
గొనుతలఁపున్నఁ గైకొనుముకోరినలిబ్బినొసంగి, కానిచోఁ।
జనుమనతేనినిబ్బరముసారెదలంచుచుఁ బాఱుఁడిట్లనున్॥ 137

చ॥ మనువుకొలంబునన్ దగవుమన్నిఁ జెలంగినరావలంతివీ।
వనుకొనియయ్యెమిన్నకయయాఅడిబ్రుంగుదువంచునీకు నే।
లెనయఁగఁ జెప్పితిన్ దలఁపవీవిఁక నీతలవ్రాలదెట్లొయి।
ట్లొనరెడినద్దివోఁ దుడువనోపుదు రేయెవరేమి చెప్పినన్॥ 138

గీ॥ ఎందురాచవారలందునమిను కెంపు। వంగసంబువారుపాఱువా
ని। పలుకుప్రాఁతబలుకుబలెఁగొందురిటనీవె। వండవోనయంబు
వలుకవినవు॥ 139

గీ॥ ఈవురాజవొ రౌతవొ యేరికెఱుఁగ। నగుసుబాఱుండనొట నేజగ
ముహితవు। నరసిపలికితినాలిఁబోనమ్ముని కె। జాలిలేదఁటయింక
నా కేలవగపు॥ 140

గీ॥ ఇంతకీవిట్టులనుమాటి కెల్లిదముగ। ఁబలుకుటఁదలంపనన్నొకబడు
గుఁబేద। పాఱువానిగఁజూచియిప్పుడఁతిఁగొనఁగ। ఁజాలఁడనికద
యెంచెదుసరకుగొనక। 141

చ॥ కొలఁదియెఱుంగవోరివిను, గోణముగట్టిననాఁటనుండిపీ।
నులవెసమోచితేగములగోఁజిపసిండిగడించివడ్డివ।
ట్రిలఁగనుటంకమొక్కటికిరెండునుమూఁడునునాల్గుఁగట్టిసా।
త్తెలయఁగఁజేర్చితిన్ మదినినేమనుకొంటివొనేనలంతినే?॥ 142

మ॥ అనితానప్పుడుమాటదించికొనిచయ్యన్విప్పియొందుండితె।
చ్చెనొపాఱుండుపసిండిటంకములరాసిన్బోసి. కైకోలె, చెం।
దెనె, నీజట్టియటంచుమేకొలిపితేనిన్, గినుకజాగేమిఁకన్।
జనుదెమ్మంచుఁగడంగిచంద్రమతిఁగ్రన్నన్జీరఁగానంతటన్॥ 143

మ॥ తెరలన్వంతగనుంగవన్వఱదలేతేరంగ, నజ్జోటిలో।
దురపిల్లన్జనమూఁడునాలుగడుగుల్ దొట్రిల్లము న్బెట్టిఁజె।
చ్చెరనమ్మాయనికొంగువట్టిపసిగాసిన్లోహితుండేడ్వవం।
దురితేఁడిట్లనెఁగాలకౌశికునకున్బోలంగడగ్గుత్తికన్॥ 144

గీ॥ ఆవుఁగొనిక్రేపుఁబాపుదురే! వటింప। విలువనున్నవరాలిన్నివేలొ
సంగు। మిపుడుతనతల్లివెనుబడినేగవేగఁ। బనిచెదనువీనినాముద్దు
టనుఁగుఁబట్టి॥ 145

మ॥ అననాకల్లరినేలజేజెయనునారావింత! యెంతైననొ।
ప్పనెనీవాడుతెఱంగులావుఁగొనఁగ్రేపున్వెంటఁబుత్తెంపఁగా।
ననువౌచందముఁబాడియున్గలుగ, నీవానాకడన్నేఁడుసా।
త్తునురాఁబట్టుటతల్లిపిల్లలకుఁదోడ్తోజట్టివేర్వఱుగన్॥ 146

గీ॥ పలుకకున్న నావుపలుపునకొకజట్టి। యనుచునింక నేమియటమటిం
చి। వామలాడనున్న వాఁడవా నిలుపునీ। జాణతనములిందుజరు
గవనుడు॥ 147

క॥ బళి! యమ్మడుతజి నాగా। దిలిపైదలివిలువనీకుఁ దెలిపితిఁగానీ।
యెలకందఁబేరుకొనియ। వ్వేలలో వాఁడనుచుఁదొలుతవినిపించి
తినే?॥ 148

క॥ ఏలా వెడపలుకులుకొనఁ। జాలితి వేసికన్ బసిండిచౌకంబిడునా। చూ
లినొసంగెద, లేదా। ప్రేలకపొమ్మనుడు, నేల వేలుపుగినుకన్॥ 149

గీ॥ పిలువఁగను దాఁకనీ వేమిపలుకనున్నఁ। బలుకఁదగుఁగాని కైకోలు
వడయబేర। మాడియీకోలుఁగొను గోలులైనపిదపఁ। బొసఁగద
ననేను బోదు నేనిసువు వదలి॥ 150

ఉ॥ ఇంతకు గాధిపోఱనికినీకొనఁగల్గినతొంటిలిబ్బికిన్।
గొంతకొఱంతయవ్వ్యోననికూళతనంబుననిట్టులాడెదో।
క్రంతలనెంమ నే మొఱఁగికన్నము వెట్టియొ దారిగొట్టియో।
సంతనఁదెచ్చియిమ్మిచటసాగవునీ వెడవాదులెంతయున్॥ 151

క॥ అనికాలకౌశికుండటు। పెనపరిమ్యైకినుకదొనఁక బేరజములువా।
కొనుచుహరిశ్చంద్రునితోఁ।జనుదెంచినయల్లబమ్మచారింగనుచున్
152

క॥ ఈవాగాధికొమారుని। వావాదులఁదడవుఁబాడివహి నేర్చితిము।
న్నీవైనఁజెప్పవలదే। మావాకాటుడుగఁదగవుమారామిచటన్॥
153

గీ॥ నావుడాముంజిదాలుపారావలంతి। నరసియదినీకునీయకొలైనఁ
దోఁచి। నదియొజెంగింతునీకిందునాయమనవు। డొడఁబడెదఁదె
ల్పుమన వేడ్కనుబ్బివడుగు॥ 154

చ॥ తొలుత వెలందినమ్ముగణికేఁ దోఁపఁగఁ బట్టికి వేలుజట్టియీ।
వలెనని తేటతెల్లముగ వాకొనవందునఁ జేసితల్లినిన్।
పిలిచితనర్చునిప్పుడమివేల్పునకిచ్చెఁ జనీయఁ బాడియా।
గలిగినచొప్పుఁ దెల్పితినిఁకన్ వెనుదీయుట మెప్పుగాదనన్॥ 155

ఉ॥ అప్పుడు కాలకౌశికుఁ డహోయనియార్తిలిఁ బాలుపోఁ అనిన్।
మెప్పునఁ గౌఁగలించికొని మేనిమురన్ దమిఁ డాయఁదీసి మా।
యప్పకనుంగొనన్ జెలుతవయ్యొగొనంబులఁ బెద్దవీవటం।
చొప్పిదమొప్పనొండొరులునొద్దికలాడుటవించునయ్యెడన్॥ 156

గీ॥ తగవుఁదీర్చెదనని వచ్చితడు పుడారి। యిచ్చకంబులు వల్కెఁగానిం
కనేమి। సేయఁదగుఁదొల్తఁదానేమి సెప్పనదియ। నాయమని
యొప్పిమఱిదాని ద్రోయుటురవె॥ 157

గీ॥ ఓటఁదలఁబెట్టి రోఁకటిపోటునకును। వెఱవఁజెల్లునె తనతల్లి వెంట
వీని। బనుపఁదగవని తెగువనూఁకొనియుఁబనవు। మగనినూరార్చి
మఱిచంద్రమతిదొడంగి॥ 158

క॥ మదినింకమమ్ముమఱవుము। పదపడి వెతలెన్ని పైనఁబడిననిజం
బున్। వదలకుమీపాలుండొగిఁ। బదరిననొకకొదవగాఁగఁబట్టకు
మెడఁదన్॥ 159

గీ॥ నవయనక్షత్రకుఁడిన్నినాళ్ళుమనల। గదిమిబెట్టిదములువల్కె నది
తలంపఁ। జీరిచెక్కిలినులివెట్టిచిఱుతకెలమిఁ। బాలుద్రాపినచం
దమైమేలొనర్చె॥ 160

చ॥ అనిమొఱఁగించియున్ మగనియండ దొలంగుతలంపునెక్కొనన్।
గనుఁగవనీరు చిప్పిలఁగన్ ధురటిల్లి కరంబు విన్ననన్।

బనవుచుఁ గొంతగ్రుక్కి గొనిపాసెదనేఁటికినిన్నటంచుఁ జె|
ల్వునికౌఁగిట మొక్కి యంతనిసువున్ దమిఁ జాఁగిలఁ జేసి వెండియున్ 161

చ॥ నెనరునఁ గాంతు వెల్లపుడు నేరములుండిన నైఁతు వెన్నఁడున్|
గనలియెఱుంగ వెందు నొడికంబుగ నాలుడిసూటిపాటి మే|
కొని మెలఁగంగ నేర్పుదువు కూర్తువు నామదికోర్కెలకటా|
పనికికడింది నల్వ మముఁ బాపె నెనీదగు హజ్జదోయికిన్॥ 162

మ॥ అని వాక్రుచ్చుచునున్న చంద్రమతిఁ జయ్యన్ జూచి, యిందేమి మై|
దొనరింపన్ దరవాయి వేచెదవె, యోహోహో చాలు నీబైజలె|
ల్లనుమున్నే విని కాంచినాఁడ, నిఁక వాలాయించి నెట్టింతు, నో|
య్యనసీమాటల నెత్తిమోచి కొనిరమ్మా వేగఁ బ్రొద్దయ్యెడున్॥ 163

గీ॥ కరముఁ గడుపున లేనిది కాఁగలించు| కొనిన వచ్చునె బాళిలో నెనసి
నటుల| మగనిఁ గనిపలెక్కిదిఁక నేలి మాటలుడిగి| కదలుమనియేర్చి
చును గాలకౌశికుండు॥ 164

మ॥ తనపైమూఁపున నొదలన్ వెలయ నెత్తన్ మోయఁగాలేనియ|
ప్పెనుమూటల్ నెనరూడ్చి చంద్రమతిపై వేఁబెట్టియాపై వెసన్|
దనపావల్ గయిఁ జేర్చి చేతిగొడుగున్ జక్కంపఁగా నిచ్చ క్రి|
న్ననఁ దోఁ దెమ్మని, లోహితున్ గదిమి విన్నన్ జేయనయ్యమ్మయున్ 165

మ॥ పలుమాఱున్ దనపెన్మిటిన్ గనుచు నాపన్ రానివంతన్ మదిన్|
గలఁగన్ గొనసియాడమైఁ జెమటదోఁగన్ గన్గవన్ నీరుపి|
చ్చిలి చన్గట్లపయిన్ దొరంగ వెతను న్నెక్కిళ్ళు జొత్తిల్లన|
జ్జలు దొట్రిల్లఁగఁ గాలకౌశికుని పజ్జన్ గాశిఁ గాసిన్ జనన్॥ 166

క॥ ఎడనెడఁగల పైఁదలుల। పొడఁతిగ నియబ్బురంబు వడుచుఁగటా
ఢు। యొయ్యెడయని చెలియొకదయి। న్మడఁతుక, తన కెట్టి వెతలఁ గుంది
లవలసెన్॥ 167

సీ॥ ఇరు చేరలను గొల్వఁదరము గాదు మకదమ్మ కనుఁగొనసీ చానకన్నుదో
యి। కొసరినీడలు జూచుకొనఁగఁ బోలుఁ గదమ్మ తలఁపనిమ్మగు వచె
క్కిళ్ల చెలువు। ప్రతినకై పిడికిటఁ బట్టవచ్చుఁ గదమ్మ వెలయనీపైద
లియుఁ దితికౌను। అలరింత సోఁకినఁ దలఁగి కందుఁ గదమ్మ యొలమినీమి
సుదగ్రొందళుకు మేను॥ ఏలనో చెల్ల! యీకొమరాలు మేలు। రా
చజవరాలి పోలికల్ రహిని గనియుఁ। గ్రాలకెంతయు నొక పేదరా
లికరణి। నడిగహూదలపైఁ గొని వెడలుచునికి॥ 168

ఉ॥ ఇక్కడఁ జూడరమ్మ చెలు వేర్పడఁ గ్రాలెడు పాలబుగ్గలున్।
జిక్కని కేలుదండలును జిన్ని చొకాటపు ముద్దుమూఁకటుల్।
చక్కని మేనిపొందళుకుఁ జాయలును న్నెలి గొప్పకన్నులున్।
స్రుక్కులు వాలుబొజ్జయును జొప్పడవచ్చెదు నిక్కి మారునిన్॥ 169

ఉ॥ ఏరొకొ వీరు, వీరియుని కేర్పడఁ దోఁచదు గా! కదమ్మయే।
పారఁగ ముందుఁ బొమ్మనుచు నచ్చెలియాఁదల మోయలేని పె।
న్బారకముంచి వేగముది పాటుఁ డొకండదె వెంట నంటిపోఁ।
గారుచు, పీనినీ చిఱుతఁ గాఁ జెయ వెట్టెడు నిందుఁ గంటిరే॥ 170

క॥ అని మేడల నుండి కనుం। గొని చేడెలు వలుకుచుండఁ గుమిగొని యు
టదా। రిని వాడలనన బోఁడులు। విని మోడుల కెత్తి నేల వేలుపుఁ గ
నుచున్॥ 171

క॥ ఎడపక తిరిసి యొయ్యేఁడుడి। కుడుపుల నోపోట్టవోసికొన కెందితఁడి।
వ్వడువునఁ గొనెఁదనకున్నర। వుడు గానీ రాచకొమరుఁ బూవుం
బోఁణిన్॥ 172

గీ॥ అంచు వేర్వేఱఁ బేరిసడించువారు। వ్రేళ్ళు పెళ్ళన నెటికల విఱుచు
వారు। నగుచునుండఁగ నంతలో నవ్వలంకు। లందుఁ జనుచున్న మే
ణకరుల రసి డాసి॥ 173

సీ॥ నాఁడు గేస్తుఁడు చాగి నాఁడె మీఁద నకనిముందుఁ జేఁ జాఁచిన మొఱ
కఁడితఁడె। అలనాఁడు మనలఁ బోగిలు బాడి దారపోఁతల కాసులం
దినములు చయితఁడె। సోమాసులటులుండఁ దా మొనగాని కైవడిఁ
దేగముఁ గొన్నవాఁడితండె। బంతివిందుల మెక్కపడ మొన్నమ
నలఁ ద్రోపాడి యీవులఁ గన్నయతఁడితండె। దొరికెనే డని యొ
కఁడు చేమడ్డు నాఁచె। తివిరి జన్నిద మొక్కండు ద్రెంచి వైచెఁ। గెర
లి యొక్కండు మును బోరగిలఁగఁ ద్రోచె। నిటుల నక్కల కౌఁగిసు
నెడరు గుడుప॥ 174

చ॥ కనుఁగొని యంతఁ జంద్రమతి గ్రమ్మఱి వారి కెరంగి యార్తిలిన్।
గనుఁగొనుఁ డయ్యలార మఱి కాఱియ వెట్టకుఁ డంచు నెంతో వి।
న్ననమది జాలి నెక్కొనఁగ నచ్చిక వేఁడిన వారలమ్మెయిన్।
గనికరమూని పోవిడువఁగా నటనమ్ముది పాఱుఁ డావలన్॥ 175

గీ॥ వడుగు లేగుటఁ బొడగని కడకు లేచి। వలువ సవరించి కొని జందెము
లఁ దెమల్చి। కొని పదంపడిఁ జేయూఁతఁ గొనుచుఁ బదరి। చంద్రమతి
ఁగూర్చి కినిసి హైన రెపి సాళి॥ 176

చ॥ మడుకుఁ ధనాననన్నిటులఁ దొందరఁ బెట్టిన ముంజిదారులన్।
జెడుగులఁ బట్టి కొట్టుఁడని చీరి తలారుల కొప్పగింపకే।
యెడవడి వారిఁ బోఁబనిచి యేమి యెఱుంగని దానిఁ బోలెనా।
కడనయగారముల్ వలికి కన్నులఁ గప్పెదనే నెఱుంగనే॥ 177

గీ॥ ఇంటఁదినియింటి వాసంబు లెన్నినటుల। నెలమి నే లెడువారి కేమె గ్గుదలఁచి। తివిబళ్లా యీవ దెట్టిజంతవో తలంపఁ। గదలునీ పెండ్లి నడకలుగట్టి పెట్టి॥ 178

క॥ అనియీతీరునఁగినియుచు। గొనుఁగుచునల కాలకౌశికుఁడుఁగనవెం టన్। దనపట్టిఁదోడనిడికొని। మనికితమున వెడలిచంద్రమతియుట వీటన్॥ 179

సీ॥ గాలికి నెగరి చిక్కనదప్పు పైకప్పుఁగుండ నయ్యెయ్యెడ నెండగాయ। వంగి నేలకుఁగూలు వాచూరు బరువునకలఁతిగుంజలొకింత నిలువ కురల। నెటేయుదం తెలనంటి కటిపాలు పాదొట్టు వ్రాలిదండెం బులవహిఁదలిర్చ। పనాఁడొయూఁడ్చిన బానసంబున నెందు మొల బంటి పెంటకుప్పలు సెలంగ॥ తొల్లి యెన్నొండొకురిసినజల్లువాన। చాలలవి గోడపట్టైలచందమెనయఁ। జెలఁగుతనయిల్లు కాలకౌశి కుఁడుగాంచి। లోనికేగుటయును వెంటఁదానుజొచ్చి॥ 180

గీ॥ క్రోఁతిమొగమ్మొంటె మెడపుప్పి గొగ్గిపండ్లుఁ। జప్పిముక్కునుమిడి గ్రుడ్లుదొప్పచెవులు। వెడదనడుమును నిడుఁగూనివీఁపుఁగలిగి। పరఁ గునాకాలకౌశికుపడఁతిగాంచి॥ 181

క॥ ఆపాటుతవెడిదంబగు। రూపునకున్ బెగ్గలించిరుటమటెన్నైతా। నేపగిది నేనినయ్యను। ప్రాపున్ గననొదిఁగి యొక్కప్రక్కనునిలు వన్॥ 182

గీ॥ ఇంతలోఁగాలకౌశికునీసడించి। కలఁగియా గేస్తురాలగుకలహాకం టి। యెపుడువోయినపోకయీవిప్పుడింటి। కరుగుదెంచితివిక్కింత యభుకులేక॥ 183

క॥ ఓసరె! నాయమ్మనతిలే। కీసరినొక మెఱుఁగులాడి నింటికిఁ గొని॥
రా। మీసరమాయిదిగో నీ।పోసరమడఁగింతు ననుచు మూఁతులువొడి
చెన్॥ 184

చ॥ పొడిచిపిసాళియచ్చెలియ, ప్రోవఁగ దేయని చేతులొగ్గి వేఁ।
డెదుత నపెన్మిటిన్ మొనసి డీకొని పెత్తనమేటికింతయో।
కఱడనయినన్ బొకాలిమటె గాతికిగింజలు దేక తెత్తెయి।
ప్పడుచునటంచు మీఁటిసిగపట్లకు నెత్తిన జంకిపాఱుఁడున్॥ 185

గీ॥ ఈవలావల నొదుఁగుచు నింతినీకుఁ। గరముఁ జేఁదోడు వాదోడువర
వుగాఁగఁ। దెచ్చితి. నిఁకొండు తెఱఁగుగఁ దెలిసికొనకు। మన, మ
ఱంతయు నలిగియయ్యతివ రేఁగి॥ 186

మ॥ బళిరా! కాఁపురమేటఁ బుచ్చి బ్రతుకున్ బాటింపకిమ్మాడిఱ్ఱరె।
చ్చెలనొక్కొఱ్ఱుక నాకు బానిసి పనిన్ జేయంగఁ దెమ్మంచు నేఁ।
గలలో నైననుసీకుఁ దెల్పితినె, రొకఱంబెంత పోకార్చితో,।
వలదంచెంతగఁ జెప్పినన్ విడువవీ వయ్యంపుఁ జెయ్దంబులన్ 187

మ॥ అని తాఁ బెన్మిటిమూతులం బొడిచియారాయొంత హెచ్చిల్లితే।
దనుకొందించెద, నీమొగంబునను మొద్దుల్ వెట్ట, మాటాడకిం।
కనటంచాఱడి వుచ్చి పైఁ జఱవఁబోఁగా, గాంచి వల్దంచుఁ జ।
య్యన నప్పాఱు తనాఁచి చంద్రమతియయ్యాయనా నెయికఱ్జముల్॥
188

క॥ అగడిదిపదుగురు విన్నన్।నగుదురు కడు అవ్వపాలు నలుగురిలోనన్।
దగదిద్దిసిగ్గు చేటులు। మొగపానరించెదనుమగని మోదకుతల్లీ।189
క॥ పనీకుఁ జెప్పఁగలిగిన। దానసెమాబోంట్లకెల్లతగ వెఱఁగింపం। గా
నేర్పుప్రోడవెంతయు। జాణవునీకెఱుఁగరాని చందముగలదే190

చ॥ పెనిమిటినివ్వహిన్గినిసిపేర్మిదొలంగఁగఁదూలనాడివా।
దునకుఁగడంగిపైఁజనుటముండఱికంబదిగాదుచేడెకున్।
జెనకియొకప్డుతాఁదగవుసేడ్పుడఁదప్పినఁదిద్దుకొంచునా।
య్యనఁదగుసమాడ్కిన్బాడిదెలియన్నుడువందగునెందునింతికిన్॥
191

గీ॥ మగనికెమరెత్తిమాఱాడఁదగునటమ్మ। వెలఁదికనయమ్ముఁదనపా
లి వేల్పటంచు। దలఁపువాసేఁతలనుగూర్మివెలయఁగొలిచి। ప
రఁగుటదియిందునందునఁబదవితనకు॥ 192

సీ॥ కొలసంద్రమునుదాఁటఁగెలనఁజిక్కినకలంబతివకుఁబెనిమిటియం
దుఁగూర్మి। కోరికలీడేర్చుకొనువేల్పు వెలిగిడ్డియతివకుఁబెనిమిటి
యందుఁగూర్మి। మూదలగనుదోఁచుముంగిటిపెనులిబ్బియతివకుఁ
బెనిమిటియందుఁగూర్మి। పొలుపారుతమిబత్తిబుత్తిముక్తులప్రోవ
యతివకుఁబెనిమిటియందుఁగూర్మి। అనయమర్మిలిఁబెనిమిటియం
దుఁగూర్మి। గలిగిదైవాఱుపున్నెంపుగరితకింక। నేలనోములుపా
సంబులేలజన్నె। లేలబతములుఁగ్రుంకుడులేలతల్లి॥ 193

క॥ అనితానీలువుతెఱఁగుల। వినిచినరాకాసివోలెవేఁడిమిచూడ్కిన్।
గనికలహాకంటిమిగులన్। బనుకుచునోచివ్వలాడిపాడిఁదెలిపెదే॥
194

చ॥ ఎవతవెనోరుమూసికొనకీవొకక్రొత్తడివోలెనిల్చి, నన్।
దెవడినయంబుచొప్పెఱుఁగదెల్పెదు, నన్నరయంగనీకునున్।
జవకఁగఁదోఁచెనే, పొలువజాణెత, కూయకుమింకఁజీపురన్।
జవిరెదనోసియంతరువుచందమెఱుంగకమాటలాడుదే॥ 195

చ॥ తగవునుదీర్పుమంచునినుఁదద్దయునిందెవరేనివేఁడిరే।
తెగుబడిసొత్తువోసినినుదెచ్చినదిందునకాపిసాళి? యా।

తగులమటుంచి గోటుడిగి దండుగుఁ దిండి మెసంగ కింక వా।
సిగ మెయి వంచి యింటఁ బని సేయుము పెత్తన మేల నీకిటన్॥ 196

శా॥ ఈవా నన్ను నెఱుంగ వెంతయు, మగండేఁ బొందినా కిర్వ్యేడన్।
జేవిప్పుల్ హానరించు టారసితివో సీ, మ్రోలమా ఱోడ్డినా।
కీవీటన్ మగనాండ్రు మందు రెకడున్ హే రాములన్ దోరకే।
వేవన్ బూతము లైన బిట్టభుకు నా పేర్వెన్న నీ వేమిఁకన్॥ 197

చ॥ అనుడు కరంబుఁ జంద్రమతి యళ్కుచు నియ్యమ కింక నేవితం।
బున మగనాలి పాడి తెఱవుల్ వినఁ దెల్పఁగ నౌనటంచుఁ దాఁ।
బనుల నొనర్చి యీఁగ కిలి పాముసకున్ బలి పుట్టనీని యి।
ప్పనుఁ గుఁదనంపు బాపనితఁ బేరిమిఁ గొల్చుచు బీతినిచ్చలున్॥ 198

సీ॥ తెల్లవాఱక లేచి యిల్లు వాకిలి యూడ్చి ప్రాఁచి పనుల్ దీర్చి బావి కేగి।
గ్రుంకి వల్వలు గుంజుకొని నీరు గొని తెచ్చి యాలు డివండి యయ్యాలు
మగల। కిడి యోగిరం బింత బుడతకుఁ గుడిపింప మిగిలిన సరె లేక మె
లఁగి నిట్రఁ। దలియ యాకులు గుట్టి పొలము పట్లను రోసి పరఁటలు గొని
రేయి పొరటము గుడ॥ వండి వడ్డించి యాపాఱు వారు గూర్చు।
వొందు దనుకను వారి కొల్వునను మెలఁగి। వచ్చి దనపట్టి నిదుర వో
ఁబుచ్చి యంత। నేమికను మూయు నోకొంత యొడము తాను 199

క॥ వెతగుడిచి చంద్రమతియి। వ్వితమున బానిస మొనర్చి వెగచుటయున్
బా। ఱుతకలహాకంటి గొదవలు। వెతకుచు సిలుగులకు ఱింత వేఁపు
చునెంతేన్॥ 200

క॥ కొట్టినఁ దిట్టినఁ బడియటఁ। గట్టిఁడి కట్టడుల మెలఁగి కాఱియు వడు
చున్ గుట్టు మెయి నొదిఁగియుండిరి। పట్టియుఁ దానున్ గడంగి పదవ
డి తేఁకున్॥ 201

గీ॥ చంద్రమతిలోహితాస్యులజట్టిపసిఁడి। నోరసిల్లకవడుగునకొప్ప
గించి। యరిగెదవెనేఁడుజడదారియప్పుడీతె। వనుడుతహతహప
డిఈనినరసినవ్వి॥ 202

మ॥ బళిరా! నీవిపుడిడ్డపైకమదినేపారంగనీవెంటఁగొం।
దలమందర్ బడివచ్చినందునకునాత్మంబయ్యెఁగాదేని నే।
సిలుగుల్ దూఁకొనివత్తునే, రవడినాచేఁజేర్పు, నేవచ్చియేఁ।
డులుఁబూంఢ్లాయెనటన్ననవ్వడుగువెడ్డర్ గూర్చిఈఁడంతటన్॥ 203

మ॥ మునునావెంబడినిన్నుఁబంచునెడనామోనంపువిన్నాణిక్రి।
కుక్రనన్నప్పెల్లయుఁదీర్చిపుచ్చుమని నాకున్ జెప్పె, నీబత్తెమి।
మ్మని చెప్పండు, నయంబువోవిడిచియేలామాటికివ్వాడిక్రఅ।
ట్లైనయన్ దార్చెదునన్నుమిన్నకయనాకిమ్మంచుఁగ్రైజీతమున్॥ 240

గీ॥ ఐననెందుబత్తెమడుగుటగలదు, రూ। కలనురెండొమూఁడొకలిగి
నటుల। నిచ్చుటయునుగలదు, పెచ్చుగనిటువేల। కొలఁదిపైకమి
డుటగలదె? యనుడు॥ 205

శా॥ ఈవున్ గన్గొనుచుండగాధికొమరుండెంతేఁదమిన్నాఁడునన్।
రావోయీయనిచీరియేకతమునన్ రాఁదీసినిన్ జూపిసా।
త్రీవజ్జీరుఁడొసంగుఁదేఁజనుము, నీకీతండెనానాఁటికిన్।
ద్రోవన్ జీతమునిచ్చుఁదాననఁడెవాదుల్ వూనియిట్లాడెదో॥206

శా॥ నేనీవెంబడివచ్చివేత్మితగవున్ నేజేయక్రొన్నీతమున్।
నాణెంపున్ మడుఁగుల్ నెఱాచదువులున్ నానేర్చుతొల్విద్దెలున్।
మోనంపున్ సమకోలుసందెలుఁదబంబుల్ నేలపాలయ్యె, నే।
మీ, నీకైనిటులెల్లవీడుకొనినేనేతేరనీబంటనే?॥ 207

శా॥ ఎండల్ వానలు నాకనాడి వగుడై యేపాటినీ వెన్బడిన్।
గొండల్ గోనలు మెట్టి, వంకలును వాగుల్ దాటి, పేరాకటన్।
దిండింగానక యెన్నిపాట్లొ వడియే తేరంగ, నీ నేడుడ।
బ్బుండ కిట్లంచు కొనంబురే! తుదకు బేల్బుచ్చంగ నిట్లాడు దే॥ 208

ఉ॥ ఈవిటులింతలో మఱచితే, మది నేటికి నీకుదోచు? నే।
నావగ పార్చిలో మఱచిన న్మఱపొందము డెందమయ్యొ! యా।
దేవర గుళ్ళు గొట్టములు దిన్నెలు దీవులు నిండ్లపంచలన్।
వావిరి నొండిలిన్ దవిలి వచ్చిన దంతయు నీమ వెన్బడిన్॥ 209

క॥ నీతోడం గూడియివ్వగ। జీతము నాతంబు లేక సేకులం బడినా। నీత
ములు వదిలి క్రుమ్మర। నాతల వ్రాలాం బలారె? నాయంబిదియే?॥ 210

శా॥ పనినాళ్ళు సయించియయ్యొ! యనినీ హేరాములన్ జూచియా।
గానీ, నేటికొ తేపొయిచ్చెదవు రోకట్లంబంచు నిజ్జాలిచే।
బోనీయంగదయిట్లు వలికితివి, బోముల్ దార్చి జకిట్లంపని।
న్నానోడేయిటం బెట్టిపొమ్మనిన మేలై యుండియుండుం గదా॥ 211

గీ॥ ఇకట్లు లస్రుకిట్ల వస్తులం జికిట్ల త్రోవ। దూలినీకు నే జేసిన మేలు
తుదకు। వేమునకుం బోయు పాలయ్యెగా! మ తేమి। సెప్పుదు నట
న్న తేడు నచ్చెరువు వడుచు॥ 212

గీ॥ నీవు నీ మొజ్జలగు గాధిని సువునాన। నప్పుగండంగ నా వెంట నరుగు
డెంచి। తివి, కతంబేమి నీకుబ త్తెంబొ సంగ। నిచ్చవొడమిన నిత్తుం
గా కేలబోము॥ 213

మ॥ సరవిన్ నీ వెను వెంట వచ్చి, మెసవన్ జానొప్పు మేల్వంటకం।
బరుదై యుండుటటుండ బండుకొనం బాడౌ గుళ్ళు జావళ్ళు నా।
కిరవయ్యెన్ గద యంచు నన్ను నెదవోయీ, యప్పి గాకబ్బునే।
పరువొప్పన్ దెరువర్గ కోవరులు బూబాన్పుల్ తివాసీలు నున్॥214

గీ॥ అనవుడబ్బినసిగమజెయబ్బకున్నఁ। గాళ్ళనఁగసన్నునిన్నాళ్ళుఁగ
రముఁజెరిమ। గడలుకొనఁదెచ్చియీనాఁడుగడచినట్లు। పలికెద
వునీవదెంతటిములుచవనుచు॥ 215

గీ॥ మీఱివడుగఁడువలుకఁబాజాఋవీది। నరుగు వారండఱిదియేమియా
గడంపు। వైనమరయుఁడు "కూలికివచ్చిపాలి। కడుగుటిది" గద
యనుచుండనొడయడపుడు॥ 216

మ॥ నను నేలాపరుసంబులాడెదవు, క్రన్నఁ నన్నుమన్నింపు, చే।
సినతప్పుల్ గల వెన్నియేనినిటనీచే నేఁడు నేనొప్పగిం।
చినసొమ్మాజడదారియప్పునకు వాసిఁ గొమ్ము, నీసంబళం।
బును నెందేనిగడించియిచ్చెమజిఱేపోమాపొనిప్పంచెదఁ॥ 217

మ॥ అనుడుఁ బాఱుఁడునవ్వి వెంగలి నె, యొయ్యందొల్తనా చేతఁజి।
క్కినరొక్కంబిటనీదునక్క అను నెగ్గింపంగమున్నిచ్చి నే।
వెనుకఁ దేవురిలంగఁ, గావలసినఁ వేంద్రంపునీకత్తిఁజ।
య్యనన్ద్రెంచిపసిండిఁ గైకొనుముసొత్తుంచాఁక నేనీననఁ॥ 218

గీ॥ "హరిహరీ" యెట్టిబెట్టిదవాబెడంద। నుడువువినఁగల్గెనాకునివ్వ
డువువలన। ననుచుఁగటకటఁబడియనరందియేమి। సేయునదిలేక
యాజడిఁజిక్కియపుడు॥ 219

క॥ ఓవడుగయేటికివ్వాఁహి। దావంతంబొదవనీఱతాఱలువలుకఁ। నీ
విపుడుకోరినట్టులె। యీవిడిముడిఁగొనుమిఁకేమియేనొనరింతుఁ
220

గీ॥ అనవుడుప్పొంగిఱేఁడనాయమునకిపుడు। వచ్చితివిగాధిపట్టిసొమ్మి
చ్చెపనుపు। తడవొనర్చినఁదానేమిదొడరియనునొ। యాతఁడం
దునసాజంపుటలుకతవిసి॥ 221

క॥ ఎనుబోతుపైనజడిగొ। ట్టినవగనేమనకయటమటించితివిన్నా। ళ్ళు
ను, మదకిచ్చితిబత్తెం। బొనకూర్చుటలెన్నినాళ్ళకోయిఁకనవ్వన్
222

చ॥ అనవుడు ఈఁడుపలుక్ నిపుడప్పనకైననబోణినమ్మవ।
చ్చినపయికంబుబత్తెమనిచేకొనితింకగడించికాదెయా।
కొనినపసిండినీవలయు, గోఁజుచుసారెకువాలయుంచితే।
న్మననెటనుండితెత్తుఁ, దడవాఁగుమొసంగెదనన్నఁబాలుఁడున్॥
223

గీ॥ లగ్గుబల్లియినుముఁగూటిచి। యగ్గికిఁబెట్లనెడిమాడిక్ ననయమునీకై।
వెగ్గలపుఁదబిసితిట్టుల। బ్రుగ్గన్ దఱియయ్యెనింకమన్నియనాకున్।
224

గీ॥ ఇట్టినెపములుగలవెన్నియేనిబలుకఁ। జెప్పకవినాకువినివినిచెవులు
తూంట్లు।వడియెఁ, దొలినుండినిన్నునేనడిగియడిగి। నోరుగాయ
గాచెనుదలయేరువట్టె॥ 225

క॥ మొగమోడ ఈఁడనీపిఁ।దగుసొమ్మిటఁబెట్టితొలఁగుతడయక, నీకేఁ।
బగవాఁడనైనఁగాని। మ్రింగనీసొకులనొకింతయేవిననుడున్॥226

ఉ॥ ఆఁచక నాఁడెరాచఱికమంతయొసంగితి, నాలుబిడ్డలన్।
దాఁచక నేఁడునమ్మినదినారినిబోసితి, జాలియేరికేన్।
దోఁచఁగఁగట్టుఁబుట్టములతోనిటనిల్చితి, నింకనేటికి।
ట్లేఁచెదు,నన్నునమ్ముకొనుమీ,నుడిపల్దారయప్పదీఱఁగన్॥ 227

గీ॥ అనవుడదిగదానాకునునునువువెరవు। నురవనితలంచి ఈనికేలాడి
సిరమ్ము। విలిచెదనటంచువాడవాడలనుద్రిప్పి। వీటనెల్లరువిననిట్లు
చాటఁదొడఁగె॥ 228

సీ॥ ఈరేడుదీవుల నెల్లఁగట్టడిఁబాడిపోఁడిమి నేలినతఁడితండు। పుడ
మినంతయుగాధిబోదకుఁదేగంపు వాసిగనిచ్చినవాఁడితండు। ఎ
క్కటీఁడ్డైపాటురక్కసినడు కానవడి వ్రక్కలించినవాఁడితండు।
ఎట్టియిక్కట్టుల నేనినొక్కింతయు వాతప్పఁబోరయనివాఁడితం
డు॥ పుడమివేలుపులార పేరోడయలార। కలిమిచేహోరులార మో
కాఁపులార। బానసీనిగనమ్మెదవీని నేఁడు। వలసినఁగొనుండు నేఁ
గోరువిలువ మొసఁగి॥ 229

క॥ అనివాప్రుచ్చుడుఁగడువెరఁ। గున నెల్లర దేమటంచుగుమిగొనికను
చున్। మనమెచ్చటయీతనిన్। గొను టెచ్చటయనుచు నటముగు
డఁగావడుగున్॥ 230

గీ॥ తఁనిఁగనియేలనినుగొనఁబూనరెవరు। నీడ, నే తెంచుమిఁకమాల
వాడనేని। విలువ చిక్కన నేరికేఁదోలఁతునిన్ను। ననుచుఁజనుడు వి
శ్వామిత్రుడంతమున్నె॥ 231

చ॥ తనమతబంపుబల్మిఁమరితంబుగనయ్యెడఁగాటినొండువి।
న్ననువునఁగల్గఁజేసియటనమ్మికమైఁదనట్టుదీరుపన్।
బనుపరినుంపమిత్త్రిఁదలఁపన్ వెసవచ్చియతండుబత్తిమైఁ।
బనివినమ్రొక్కిమ్రోలనిలువంబడనజ్జడదారియిట్లనున్॥ 232

క॥ నీవునుమునువినియుంమవు। కావాయలవేల్పుతనికక్కైమటను
నేఁ। జేవమెయిహరిశ్చంద్రుని। చేవాతప్పొండువోరయఁజేసెద
ననుటల్॥ 233

ఉ॥ దానికిఁగాబవంతములఁదార్చితి, నేల్చడికల్మిఁబాపితిన్,।
గానలకీడ్చితిన్ వెతలఁగందనలంచితి, నప్పు మోపితిన్।
బూనిపడంతికిన్ దనకుఁబొందెడసేసితి వెండిమియేటన్।
దావొకయింతయేఁబలికితప్పఁడదేమిబతంబొపంత మో॥ 234

గీ॥ అలవసిష్ఠునిపద్దెఁగలిపి పేరు। వడసెదనటంచుఁదలఁచిన, వడ్డి
యాస। మొదలు చెఱచెనన్నట్లునా మొదటిపలుకు। ప్రతిన కే చేటు
నేఁడుపాల్పడఁగనయ్యె॥ 235

ఉ॥ నన్నుగుఱించిసీవిపుడునానుడిఁ జేకొనియీవిలాతినా।
పన్నినకాటిగాఁపవయిపంతము మైనల తీనిపిల్చియె।
న్నెన్నియొబన్నముల్ గుడిపియేఁచినఁగానినిజంబుబింకముల్॥
సన్నగిలండువాఁడనహసాదనివిచ్చు మొగంబునన్ వడిన్॥ 236

గీ॥ వాలకంబుననాకాశివల్లకాటి। పారుపత్తెంబుగొనివీరబాహుఁడ
నఁగఁ। బేరువడిహరిశ్చంద్రుమవజీరురాక। వార్చుచుజముండు తీని
పోవడి నెఱింగి॥ 237

సీ॥ కండెనకొకవింతకటిపన్నెఁదేఁగల్లు మొగమునజేగుఱుబొట్టునుని
చి। తలకుఁజుట్టినపచ్చిపొలవల్చుబిఱుపేలికలతోడఁ గుఱు వెంట్రు
కలనుజెకిరి' వాఱంటఁగాఁగొంగవాలిడిపెనఁచిననడికాసెచుం
గులునిడుపువిడిచి। మదురువానఁగఁగాఱు మైచాఱలకుసీఁగమూఁ
గఁజాలనిపాఁత మొలబిగించి। కోరమీసలనులి వెట్టికొనుచుఁబొల
సుఁ। గల్లులొట్టియుఁగైకొని ప్రల్లదములు। కె క్కి వెడపాటఁబాడు
చు నెమరుఁదన్నుఁ। గాన కెంతయుమత్తునఁగదలియపుడు॥ 238

గీ॥ పాడిపోఁడిమిదప్పనివాఁడితఁడు। పరికడ నేని లెంకయ్యై చేరితగిన।
పని యొనర్పఁగ మైదాఁచుకొనఁడితండు। వీనిఁగొనరయ్యన మ్మెద
వెలకటంచు॥ 239

క॥ మొలదట్టిఁబట్టి మెణకరి। చలమురియైరమ్మటంచు జడ్డిగమునముం।
గలకీడ్వనించు కేమదిఁ। గలఁగకయే లెంచు తీనిగని తాను వెసన్॥
240

గీ॥ ధర్ముఁడే నేఁడు నా చేతఁ దగులువడియె। గాధికొమరుని పద్దు నెగ్గంగఁ
జేయ। ననువు వడెనంచుఁ జింపులనవలికి వలె। కడుఁగు ద్రొక్కుచుని
క్కుచు వడుసు నరసి॥ 241

క॥ పడిగాపై నాయింటన్। బడియుండఁగ వీని విలిచి పడసెద వెలయే।
ర్పడఁ దెలుపు బేరములతో। నెడసేయకుమ నిన వడుగఁ డిట్లనె వే
డ్కన్॥ 242

క॥ ఏనుంగు మీఁద నిలఁబడి। మానిసి రవమీటు పొడవు ముట్టు పసిండిన్।
జేనొసఁగి వీనిఁ గైకొను। మేనిచ్చెద ననిన నద్దియెంత నినగుచున్ 243

శా॥ ఆలున్ బిడ్డలు లేరు, వీనికొక యూరా! కానమూరూరుఁదా।
నోలిన్ ద్రిమ్మరు వాఁడు, నొంటరియు నాకోసందియం బయ్యె, ముం।
దేలిన్ నాళ్ళొకకొన్ని పుచ్చితుదఁదా నేరేయి నజ్ఞాఱునో।
యేలాగీతని నమ్మి విల్వఁదగుఁ, బోనీ, వీనికీవీయెడన్॥ 244

క॥ పూఁటవడ నేరి నేసి। వీటన్ జూపింపు నమ్మి విలిచెద ననరా। పోటరిఁ
గని వడుగఁడు నీ। వేటికి నన్నుం గఁబలుక విదితగ వగునే॥ 245

గీ॥ రాకరాక వచ్చినది బేరంబు నేఁడు। తొలఁగఁద్రోయక వెరవగు పలు
కులాడి। వడినొడంబడుమీ మాల వానికనిన। గరము నవ్వుచు నగ్గొడ
గరిని జూచి॥ 246

ఉ॥ ఏను ద్రిశంకు పట్టి వినుమీ విగ గాధియనుంగుఁ జాలికిన్।
నా నెఱి నేల నిచ్చి తొలి నచ్చిన జన్నపుటప్పుఁ దీర్పఁగాఁ।
జానఁగొమారు నమ్మియది సాలమి నమ్ముడువోదు నింతకున్।
నే నెవ్వరైన నేమి మది నింపునఁ గొల్చెద నేలు వారినిన్॥ 247

గీ॥ తండ్రియొఱకువ, ననుగన్న తల్లి నిక్క। మాలు తాలిమి, కొడుకు పేరడ
ఁకువయును,। పాడిసైదోడు, దిటవె పెందోడు గాఁగఁ। బరఁగు నేనిం
క నెట్టులొంటరినిః యనుడు॥ 248

క॥ ఎందఱిఁగనుఁగొననీవలెఁ। బొందుగనీతంబులాడి పోరఁజూపితు
దన్। సంముగనిజాఱిచనుపని। పందలవందలకొలందిఁబలుమఱుఁ
బుడమిన్॥ 249

చ॥ అదియునుగాకనీయునికివారయ, ఁగోమలికంబుడంబుచేఁ।
బొమపునుగాంచియుంటఁదెలుపున్, మఱినాకడఁజేరిరోయకం।
గదలకునోర్చియేపగిదిఁగర్జములన్ మెయివంచిచేయనో।
పుమవిట, లావణంబునకుమున్నెయొఱంగినమంచిదవ్వలన్॥ 250

గీ॥ పనికిపోమరిపోతవైపరఁగ, నీవు। సలితముననాకుమరలునేపిలువ
రోయి। యింతగాదంతగాదిప్పడిచ్చుటరియఁ। బసిఁడిఁజదలంటఁ
బోయఁగావలదెయనుడు॥ 251

ఉ॥ ఓఁడనునవ్వుచున్, ననుగుఱించినిజంబుగనమ్ము, పానలున్।
లోడిగనాడు, నీముదలలోఁగకచెప్పినకర్జమేదియేన్।
బాడినెఱంగిపోఁడిమినొనర్చెద, మాటలవాఁడఁగాను,న।
న్జాడుమునీవమెచ్చెదవుచొప్పడనాపనిపేర్మికింతకున్॥ 252

చ॥ మఱచిననానతిన్, ఒనికిప్రమాలిన, ఁబెట్టిదమంచుఁజకట్టటిన్।
వెఱచిన, ఁగర్జమున్ సలుపవీడిన, నోడినెపంబులాడినన్,।
బఱచినఁ, బందయైసురిగిపాసిన, నీబెడిదంపుఁగైదువన్।
గఱకఱనాతలన్ దఱిగికట్టడనీకడకాళ్ళఁబెట్టుదున్॥ 253

గీ॥ అనవుడమ్మాలయంతలోనటమటించి। యెడదెచ్చెనొజాలెలఁబైఁ
డిఁబోసి। వడుగునకునిచ్చితేనిఁదాఁబడసెనప్పు। డరుదుపడిచూడ
మింటిత్రోవరులుఁగరము॥ 254

క॥ వడుగంతటవోడయనిగని। కడువడినీతలఁపువెలయఁగలిమిన్ బలి
మిన్। బడసెదవీవనిదీవన। లిడిగాధికొమారుఁడున్నయెడకున్
జనియెన్॥ 255

క॥ అనిమూర్ఛం జేయుండుచ, కని మాటలవిన్న మానికపు మనుమ
నికిన్। విని వినవన్నొలికతయున్। శిక్షింపుమటంచుం దన్ను వేవేం
డుబయున్॥ 256

శా॥ మట్టున్ మీఱి జగంబునింబరముల స్పష్టించివిన్నాణరా।
దిట్టల్ వట్టినవేళ్ళిపట్లుంజెఱపన్ ద్రెకోర్ట్టి దిట్టల్ గడున్।
బుట్టన్ జెట్టలుదోట్టమిట్టుతొలి వేల్పుంగట్టగిట్టింపఁగా।
పట్టంబైకనుపట్టుపట్టియముంజేతన్ దాల్చు పెన్వేలుపా॥ 257

క॥ నెలదార్కైలకోరి। పొలుపారుబిటారి వేసపున్ మనెదారి। కలిమి
మిటారివటారి। బలువిసుపున్ దారి వేడబంపుఁగిలారి॥ 258

తరళ॥ తలఁకుక్రీడికి బాసయైయరదంబుఁదోలిన నేర్పరి।
మొలక లెత్తెడి వేడబంబులముజ్జగంబులకూర్పరి।
సొలయకోజ్జలకాన్ క్రాతనిచూలి ముంచిన పోటరి।
మొలమికల్మిసతంబుబత్తులకిచ్చు వేలుపు మేటరి॥ 259

గద్య॥ ఇది శ్రీనీలకంఠేశ్వరాభిధ పరమేశ్వరవరప్రసాదసంభూతసక
లకలాకుశలకులాల కులపారావారకళానిధిమండల మండ
నాయమానోర్వీమండలాఖండసత్కీర్తివిభవ మండితగుండ
యశ్రేష్ఠినామార్యకులసంజాత శ్రీమద్వైష్ణవసిద్ధాంతోద్ధార
కాద్దంకితిరుమలతాతాచార్యవర్యశిష్యప్రశిష్యవట్టివేళ్ళగోత్రో
ద్భవ అయ్యనకోటతిరుమలశ్రేష్ఠితనూభవ ఆంగ్లేయభైషజ్య
కర్మచాతురీధౌరేయ సరసకవితానికాయ విద్వజ్జనవిధేయ
పార్థసారథి శ్రేష్ఠినామధేయ ప్రణీతంబైనశుద్ధాంధ్ర నిర్వచ
నకావ్యంబును సత్యవిజయనామాంకితంబుననగు హరిశ్చం
ద్రోపాఖ్యానంబునందు చతుర్థాశ్వాసము.

శ్రీ

—* పంచమాశ్వాసము. *—

క॥ సిరివెలఁదివలఁతియొంమన్। నెరసినవేల్పనుచుఁదండ్రినేరమిఁదర
వన్। బోరినుడువుసోఁకుఁబోఁ అనిఁ। గరిగాఁగంబమునఁబుట్టి కాచి
నజెట్టీ॥ 1

క॥ పినువాఁకయలలరవళికిఁ। బినుపడుక్రొన్నెలుఁగునుడులపన్నికవె
లయన్। పినిచెవ్వృకంఠునికోడుకి। య్యానువునగొంతిచూలిక
వ్వాలికతయున్॥ 2

గీ॥ అటులమోసంపుటాసాదియవ్వజీగు। విలిచి, కొనుమనితనచేతిపా
లసుఁబులుసు। మదురువుపనంటిగదురింతగమరనొసఁగి। వెంటఁ
దెమ్మనఊఁడువెన్నంటెఁగంటె॥ 3

క॥ ఎగ్గనితలఁపఁడుమదిలో। సెగ్గంతయునందఁడేవఁజెందఁడొకింతే
సిగ్గొందఁడుబాపురే! తన। యగ్గలపున్ నిజముప్రతినయడియెట్టి
దొకో॥ 4

మ॥ సిరిముగ్గోల్పడె, నాలనంబుఁదోలఁచెన్, సీమాటినిన్ పిల్చె చె।
చ్చెరఁబట్టెన్ వెనుబుచ్చె, గట్టువడిగాసిన్ గాశినేఁడొకర్ గూ।
బరికిన్ దానునుమేనునమ్ముకొనియేవంబైనకర్జంబులన్।
దిరుగన్ మేకొనెఁగానియాఁకొనఁడొకింతేఁబొల్లునేజాడలన్।5

క॥ వెడలిహరిశ్చంద్రుండటు। గొడగరిముదలన్ మెలంగిక్రోలఁగఁదా
నే। కడఁబెట్టుమన్నఁగల్లా। కడనిడియెత్తుకొనుచవలఁగడువడిఁజ
నుచున్॥ 6

సీ॥ పచ్చినెత్తురువాఁగు పసరంపునంజుడులాఱఁగిట్టిన జంపువాఱు
త్రాళ్ళు। ఇడియించిగసికలకీడ్చి చాఁగఁగ నేల నెండింపఁబఱచిన
యెద్దుతోళ్ళు। ఎఱచియొల్చినబోరయెమ్ములుఁ బుఱ్ఱియ లేదింపఁను
నిఁగినగేదెకాళ్ళు। గోఱజంబెడసిపోఁగుగనిడ్డగుండెకందెనకాయ
దొమ్మలు నెనడువాళ్ళు। ముడుసు లెడనెడఁగలమలకడపుదడపుఁ। దో
లుమురియలకొండొంటి తోడఁ బోరు। మొఱసడంబులుఁగఱకుట్ల
కొఱగుగ్రద్ద। బోరువలఱంతుగలుగు గొడారిపెండ॥ 7

గీ॥ పిఱుతివియకద్దికడుపులోఁ బ్రేవులెల్ల। వాతికే తేరఁ జేయువివ్వాచ్చ
మయ్యె। పైఁచియమ్మురిత్రోవగోసంగినంటి। కొంకకటవానియి
ల్వొచ్చికొలువుగుదిరి॥ 8

చ॥ తెగుబడికీరువెత్తుకొని త్రిప్పుటా, చచ్చినయూరియెడ్లనా।
దిగలనుగూడి మోసికొని తెచ్చుటా, వీటనుగస్తుపోవుటో,।
నగరున వెట్టిసేయుటలా, నమ్మినబంటయివీరబాహురేఁ।
బగలనకోలగించి నెఱపఁదగుకర్జములెల్లఁ జేయుచున్॥ 9

ఉ॥ వెండియునొండురేయిముఱి వేసటదోఁపఁబరుండితన్ను మా।
లండొగిఁగాళ్ళుబట్టుమన, లంపటవోవఁగనజ్జలొత్తుచున్।
దొండొరుగాకయుంటఁగని తోరమునక్ఱజమొందికూరిఱ్న।
ట్లుండిమనీనిదీమసపుటునిఱ్ఁదలంపునసిల్పి బాపురే॥ 10

ఉ॥ పస్తులఁజిక్ఱఁడేకఱటిపాట్లకుఁజొన్పినఁజొచ్చుఁగాని తాఁ।
గస్తివడండులొచ్చనఁడు కాదనిరోయఁడు విన్నఁబోఁడు పై।
బిస్తదలంపఁడాదవిడి ప్రేలఁడు తూలఁడు నాఁడు నాఁటికిన్।
సిస్తునెలంగి నాపనుపుఁ జెట్టలబెట్టిమఁడవ్యె నెంతయున్॥ 11

గీ॥ తమకపడిగాధికొమరుండుతానుజెడ్డ। కోఁతివనమెల్లఁజెఱిచెనాఁ
గొదరితాను। జెడునదియుఁగాకనన్నునుజెఱుపఁదలఁచి। పంచెఁ
గాకున్నవీనినోడించుటెట్లు॥ 12

ఉ॥ ఏటికిఁదాననుందలఁచె, నెట్లొతలంచెనుబోతొలంగకే।
నేటికివచ్చితిన్, ముదలనేర్పడవచ్చితిఁబోకడంగితా।
నేటికిఁబంచె, నిట్టిపనికెంచకపంచెనుబోయెఱుంగకే।
నేటికిరానొడంబడితి, నెవ్వహినాతనిపద్దుదీర్చుటల్॥ 13

ఉ॥ మంచిదిగాధిపట్టినుడిమానకవీనినిగాటనుండఁబం।
పించెద, లేనిబీతిగుడిపించెద, గాములతోడుపాటుజెం।
దించెద, రేఁబగళ్ళనరునించెద, నొంచెద, ఁజేతనైనదాఁ।
కెంచెదవంచనల్, పిదపనింతకునోర్చిననేమిసేయుదున్॥ 14

క॥ అనితలఁచియపుడెతామే। లోఁగానినటులన్నుసలిలేచికూర్చొని
మ్రోలన్। దనకాళ్లొత్తైడుఈసిన్। గనుఁగొనియిట్లానతిచ్చెగా
రముదోఁపన్॥ 15

మ॥ మదినిన్మెచ్చితినమ్మితిన్గరము, నామాటొప్పనివ్వాటికా।
టినరిన్గాపయివీరదాసుఁడనవర్తిల్లంగఁబేరంది, బె।
ట్టిదమొప్పన్మునుగాటిసుంకమునుబాటిన్దండి, పీనుంగుకై।
సొదఁబేర్పన్నెలవిమ్ము, సొమ్ము, నిలువచ్చోఁగొమ్మునాచేగుదెన్॥
16

క॥ అనితనచేగుదెనొసఁగినఁ। బనివినియానడికిరే యిఁబ్రాఁబడుది
ట్టం। బునఁగదిలియూరివలకడ। గనువచ్చితుపాసివెఱఁగుగదురఁ
గనెమటన్॥ 17

సీ॥ కటకట కీఁకటికితోఁ ద్రాఁగ మిన్ముట్టముగాఁ ద్రిమ్మఁద్రొంబోగ రాజి
కనలుసాదలు। సాదలఁ గాలికరంబు సుడిగొని నరముల బిగినీడ్గి లేచె
డిపీనుఁగులును। పీనుంగలను గాఱి పెలుచఁ జుయ్యనమంటలను బొ
ట్లుగాఁ బడు నెనడుజిడ్డు। నెనడుజిడ్డు అది మెక్కఁ నపోతరంబున నఱ
చెడికొ అవిదయ్యములతఱుచు। తఱుచు బొఱియలఁ దోఁడేడు వఱపు
పిండు। తిండ్రుసుండ్రలు గొలుపు కోటండ్రదండు। గండుసోఁకుపిసా
సులు మెండు నెంచు! వఱలఁ జూడఁ కి వెఱగొల్పువల్లకాడు॥ 18

గీ॥ తలఁకకటఁ జొచ్చి, కడునిట్టతాటిపగిది। నుండునొక సోఁకుఁ దడవి
యొవండవీవు। తలఁప నా చేతఁబడిన వేతాళుఁ బోలు। పోఁడిమియుఁ
బోలికలుఁ గన్న వాఁడవనుడు॥ 19

మ॥ అనరుల్లంబునఁ గాఁడఁ గన్గొనుచు నయ్యాతొట్రనీ చేతఁజ।
చ్చిన వేతాళుని తమ్ముఁడన్ వెడఁగునై చే తాఁకునన్ గొంతనే।
నుచు నీతోనని నీఁగి పాటికడకిందున్ సోఁకు పెన్మూఁకకున్।
ధణినై నిల్చితి నయ్యన్వయించు వేతాళుండు నా పేరునున్॥ 20

మ॥ అనుడున్ జంకకు రోరి యియ్యెడకు నేరైనింకఁ బీనుంగుఁ దె।
చ్చిన మో మోడక కాటిసుంకమును జేసేవారి చేదండి వె।
న్కనిటన్ గాల్పనొ పూడ్పనో నెలవొసంగన్ వీరబాహుండు న।
న్పనిచెన్ జూచితె మచ్చమీఁగుదియ, చేవన్ దాల్పనాకిచ్చెఁ దాన్।
21

ఉ॥ కావున నీవునున్ గడమ గాములు నెల్లరు నేఁటినుండి నే।
నేవహించాన వెట్టుమనొ యేమఱకట్లు మెలంగి కర్జముల్।
వావిరిఁ జేయుటొప్పు, నిఁక వాయపుఁ బోకలు సాగి రావుముం।
దేవల నొప్పఁ జెప్పితి సుమీ, పఱిమార్చెదఁ ద్రాలుమాలినన్॥ 22

క॥ నావుడుఁ "బుద్ధి" యెఱింగితి। దేవర యానతి మెలంగి త్రిమ్మరి పను
లన్। గావింతు మున్ను మీచే। పోవడిఁ బడి తప్పిమంటి నని నుడువుట
యున్॥ 23

మ॥ సరె నాకియ్యెడఁ గాచియుండుటకు నోజన్ మీఱనీ విప్పుడీ।
దరినెత్తౌ తమగంబు వేగ నొకటిన్ దాపించుమన్నన్ వెసన్।
బరువౌ బండలు వాఁడు దెచ్చి యిడి యప్పై మన్నుఁ జౌకంబుగా।
పిరివిన్ బోసి మెదించి మంచియను గావింపంగ ఱేఁ డవ్వలన్॥ 24

ఉ॥ దానిపయిన్ మెలంగి నలు తట్లుగ నుంగొను చెవ్వ రెప్పుడేన్।
బీనుఁగుఁ దెచ్చి రేనిఁ గని పేరెమునన్ జని కాటిసుంకమున్।
బోనియ కందియవ్వెనుకఁ బూడువ కాలువ చేయ నిచ్చుచా।
వాణసి ఱేనిఁ దాఁ గొలిచి పాయక కాటిని నిల్చి యెంతయున్॥ 25

గీ॥ తలఁక కొడలెల్లఁ గన్నులు గలిగి కూఁకు। టుడిగి తెఱగంటి కలిమిఁ
దానుండెఁ దనకుఁ। గలుగనుండెడు తెఱగంటి గద్దెపదవి। చిన్నెలవి
మున్నె కనుబడకున్నె, ఱేఁడ॥ 26

గీ॥ అప్పుడటఁ జంద్రమతి దాను హంసనారి। పేరఁ బరఁగుచుఁ జిన్నికొ
మారుతోడఁ। గాలకౌశికు విరిబోఁడి కలహకంటి। తమకిమ్మై పెట్టు
కట్టుదిట్టముల మెలఁగి॥ 27

సీ॥ కాలఁ జూపించిన కర్జంబులను జేతఁ జేయుచు వనట మైఁ జిక్కి పొక్కి
తన కూర్మి పెనిమిటి యునికిఁ దాఁ దెలియమిఁ గంటికిఁ బుట్టెఁడు గాఁ
గ నేడ్చి। యొడ కింత యోరెంబు వడయమిఁ గొడుకుఁ దానాఁకటికం
గ దనడలి బడలి। మురిపెంబు మెయిఁ బెంచి ముద్దాడవలసిన తనపట్టి
వెతఁ గూర్చి తలఁగి కలఁగి॥ యొట్టకేలకుఁ దన వ్రాఁత యిట్టిదనుచు।

నెంచి మఱి తన్నుఁ దా నూఱడించుకొనుచు। నొక్క నాఁడొక యేఁ
డు గా నొక్క యేఁడు। గడపుటయుఁ గాంచి యటఁ గాలకౌశికుండు॥ 28

మ॥ ఒకనాఁ డాపయిలోహితున్ గదిరి రానోజన్ దగన్ బిల్చియం।
జికదోఁపన్ జిఱుబుగ్గలన్ నులిమి గాసిల్లం గనున్నాఁకటిన్।
నికటంబొప్పఁగఁ బట్టి యూడ్చియు పురాసీయీడు వారందటో।
కొక్క చెయ్యం బొనరింపఁగా మెసవి నీవో యింటఁ గూర్చుండుటల్ 29

మ॥ తెక తేరన్ దినియున్ని నాళ్ళిటులఁ బ్రోదిన్ గాంతువట్లొప్పదీ।
వికఁ పైవస్తులతోడ నెల్లపుడు వోయిన్ గట్టి వేఁబోకఁద।
ప్పక యెందేఁజని పుల్లలాకులును దబ్బల్ వేళ్మిక కట్టైల్ తోలం।
గక తెమ్మంచు నదల్ప వాఁడవుడు వీఁకన్ జెందివాపోవుచున్॥ 30

చ॥ చనియపుడింటఁ బ్రాఁచిపనిఁ జక్కటి దీర్చెడు తల్లినింగనుం।
గొని తనుఁ గాలకౌశికుఁడు గొట్టిన వైనమ దెల్ల దెల్పినన్।
బనవికరంబు సారెదన పైఁట చెఱంగునఁ బట్టికన్నుదో।
యునిదడి యొత్తి యొత్తుకొని యొత్తెఁడు నంగద నంగలార్చుచున్॥ 31

చ॥ నిను, ఁబసిపాప, లేనినువు, నేరమిఁ దేఱని చిన్నపోఱనిన్,।
గనుఁగొని కాలకౌశికుఁడు గట్టడిఁ బెట్టి కడింది చెయ్యుఁబో।
న్మనఁదననోరెటాఁడె, నకటా నిను నేనిముసంబు నేనియు।
న్గనుఁగొనకున్న నోర్వ, నిఁకఁ గానకు నిన్నెటుఁబుత్తునన్నరో॥ 32

మ॥ చికటారిన్ గయిసేసి మేననగలున్ జిన్నారిఁ గైకొల్పి, కోం।
కక తేజీపయి నుంచి లెంకలిరువంకల్ గొల్వ మన్నీండ్రు రా.
నికటాఁ గానసి వాఱు వోవు పదవిన్ నేటించి రాకత్మిమీ।
ఱుకొనన్ గాంచిన నీవు నేఁటికొక పాఱున్ గొల్వఁబాటైతివే॥ 33

గీ॥ అనయమ్ము శ్రీలఁగలుములనలరుపదవి। నోలయఁగరితమఁబుట్టక యొరు
ల పెట్టు। పోఁతలమలోఁగుపోరచిపుట్టువంది। పోఁడిమినడంగునా
కేలపుట్టితయ్య॥ 34

చ॥ అని వెత వేఁడి వెచ్చి మదినాఁగక యుబ్బుచునంతకంతకున్।
బనుపడువంతగ్రుక్కఁ గొనిపట్టిరొయింతకుఁ బాలు నానతిన్।
బనివినకుండఁ గాదతనిపన్పెనరించుట పాడి, తండ్రి, యం।
చనువుగ బుజ్జగించి తనయుకుఁ నఁ జేర్చికొమారు బాళిమై। 35

ఉ॥ కాలియపిఁడునుండియును గండఁబులుంగులదండనుండితో।
ల్వేలుపుదాడినుండియడవిన్ గలదండి మెకాలనుండియొం।
డాలరిమూఁకనుండి చెడుగండసియట్టుల నెల్ల వేల్పులన్।
దాలి వేఁడిపట్టి చెయుఁదాయెతఁగూయిగఁగట్టియాదటన్॥ 36

ఉ॥ తోరము జాలువాఱఁగను దోయిఁదొరంగెడి కటిబొట్లుఁదా।
సారె చెఱంగునన్ మడిచి చక్కఁ దిముద్దిడి మోము మోమునన్।
జేరిచియన్నరోసరసిఁ జెట్లుఁగొలంకులు గట్లుఁ బుట్టలున్।
సాఁగువలున్ దలంచి యొటజంకెదవోపపెలంబునాయనా॥ 37

క॥ అనిగాఁటియుఁ గొమరునడవికి। నననపఁగమది రాక చేతులాడక తం
డ్రీ। యనిపులపొఁచుచుఁగానకుఁ। జనుతడుపుం దార్ల వెంట జతప
ఱచితమిన్॥ 38

గీ॥ అన్నలాఁగవీనినని పెదమీ వెంటఁ। దోడుకొనుచు నేగితోడి తెండు।
మున్ను నెన్నఁడడవి తెన్నెఱింగినవాఁడు। గాఁడు నేఁడు గ్రొత్తక
రము మెదుక॥ 39

క॥ అనిపనిచి, తరలుకొమరుని। వెనుజను, ఁదనినిలచు, నదిగొ వెడలె
డుననిము। న్గనుఁగొను, మరలును, మఱిమఱి। వెనుదిరిగికనున్, గ
రంబు వెనుగొను, మగుడున్॥ 40

గీ॥ మగిడికను చూపుదనుకకొ మారుఁ గాంచుఁ। గాంచియంతంత పొడ
మసకలను జూచుఁ। జూచికంటికిదవ్వైన నంత వేచు। వేచి స్రైఁచ
నితమి వేఁడి వేఁగు నేగు॥ 41

గీ॥ ఇటుల నాహంసనారి తానింటికరిగి। పనులొనర్చుచనపుడప్పుతన
కుఁదోఁచు। చెడుగుఁ జిన్నెలఁ గనియేమి చెడ్డపొసఁగ। నున్నదోయం
చుఁ బొగలుచునుండెనపుడు॥ 42

క॥ పనిగొనికనుకనియునుమదిఁ। గనరనరును బెనఁగొనంగఁ గౌశికుఁ
డాలో। ననెవినుకలికంటివలం। తినిదత్తుకుఁ బిలువనంపితీవసమె
నయన్॥ 43

క॥ మునుపావేలుపుదొరకొ। ల్వునను హరిశ్చంద్రు బొంకుఁ బొరయిం
పవసి। ష్ఠునితోడఁ బ్రతినచేకొని। పొనరిచితి వెతలు వాఁడు బొం
కండెందున్॥ 44

ఉ॥ ఆఁచితిరాసిరుల్, మఱియు నాఱడిఁ బెట్టఁగనైన వారిఁ బ్రే।
రేచితి నాలుఁదానెడయ రేచితి, ఏఁచితి, లొచ్చుఁ జెయ్యువలన్।
వేఁచితి, నేఁచితిన్, దడవు వేచితి, ఁజూచితి, నుల్లమూఁచితిన్।
గ్రాఁచితి, మాయురే! తనదుకట్టడి మొట్టిదొ, బొంకఁ డేమిటన్॥45

చ॥ పలికినలా గొనర్పమిని బైసుకదప్పు టెగాకమోనపున్।
వలఁతులు నల్వురందుఁ దలవంపులునున్ నగుబాటు చేటునున్।
గలుగును, నన్నుఁ గావలసి కాఁదగుఁ జెట్టల నాకుబాసనై।
నిలబడి నేఁడు నా ప్రతిన నెక్కొ-నఁ జేయఁగ నీకుఁ బోలదే॥ 46

క॥ నీవాకొండల నేనినె। జావేంద్రడపు విసము సెగలఁ అంపిల్లెడుపే। రా
వడికో అలఁ గ్రాఁచం। గావలఁతివి. పెఱల దెంతకలఁచఁగ నీకున్॥
47

క॥ పనివినెద వేనిఁజెప్పెద। వినుము,హరిశ్చంద్రు వెలఁది వెతనిపుడిట్లీ।
టనుగాలకౌశికునియిం। టనువరమైకలహకంటకవరవకిరవై॥ 48

గీ॥ ఊడిగంబులొనర్చుచునుండియింటి। పుడమి వేల్పానతీవెళ్ళిపుడక
పోఁపు। పానికతుంగలఁదెమ్మనితనకొమారు। జన్నిగట్టులజతఁబం
చియున్నదిపుడు॥ 49

చ॥ కనుకయి దేమెడంబునుమి, గ్రకుఁ నసీవిపుడేరికీయెడన్।
గనుపడకేగికానవొకకట్టవొపుట్టవొడాఁగిలోహితా।
స్యుని గెడపంగమాకొనుము, చొప్పటిట్టైవిని వానితండ్రివి।
న్ననబిగువీఁగి తానుబ్రతినన్ విడిపట్టుఁదొఱంగుఁదక్షకా॥ 50

మ॥ అనినన్ దక్షకుఁడంతవల్లెయనిమొయ్యన్ బాసి తామున్నగో।
వణపున్ దాల్పులువోపు తెన్నెటఁగియవ్వైపేగియందొకెర్ఁ డన్।
బొనుఁగున్ గందువమ్మ్ట్టిఁగాంచియటవైపున్ జూచియాచెట్టుక్రిం।
దనుబుట్టన్ గనిలోహితున్ గఱచు చేఁతన్ నిల్చెనప్పట్టునన్॥ 51

శా॥ ఆలోవెల్వడిపాఱుబొట్టియలతోడైలోహితాస్యుండుమై।
దూలన్, హజ్జలుగంధ, మేనఁజెమటల్ దోతేరఁగా, గూకటుల్।
వ్రేలన్, మాటికినూరుపుల్ నెగయ,డప్పిన్ డస్సి, యోలంబులన్।
సోలింతల్ వడనిల్చుచున్ బడలికన్ జూఁకించుచీతీరునన్॥ 52

సీ॥ పుంతలగనిమలఁబొలములఁబడి పిల్లకాలువలను మెట్టచేలుదాఁటి।
వడదేఱనటదుగ్గిగుడినొండుఁగనియందుఁదడవాఁగిచని కాలిదారిఁ
జీలి। ఒలుకులకొకయింతవలకడ తెరువందిపొలిమేరగడచి దాపొ
లముఁదటిసి। గుబురులౌపొదలునుగుట్టలుజలజలనులివాడనొడెడు
నూటసెలలు॥ నేలకందెడుకొమ్మలగ్రాలుచెట్లు। పానికతుంగలు

ఈల్లును బోదపట్టు। నరవలును బుట్టలోలముల్ గరువు గట్టు। నాకు
లలములుఁ గలుగు చిట్టడవిఁ జొచ్చి॥ 53

చ॥ వడుగుల దేమొ కౌశికుని వాలక మోముటి వేల్పు సేఁతయో।
నిడుపని యేఁడు తక్షకుఁడు నిల్చిన చోటికి యేగి ముట్టిరిన్।
బోడగని యందు నాకులను బుల్లలుఁ గోయుదమంచు నయ్యెడన్।
విడిసిరి, లోహితాస్యుఁడును వెన్బడి త్రోవ యలంత్ర మూలుచున్ 54

గీ॥ అచటఁ గెలఁకునఁ గొలఁకున నొండరసి డాసి। దగసనఁ గనీరొకించుక
త్రావి మగిడి। మట్టి మొదలునఁ దల మోఁపి ముఖ వినిమర। వోపుట
యు లేపి వడుగులు వోదమనిన॥ 55

చ॥ పానికను త్రవ్వే ల్మికట్టియలుఁ బుల్లలు వారలు సేకరించిప।
మ్మినదది మూచి తాఁ బడయమిన్ దని నాకుల మట్టి కొన్నులన్।
గనుఁగొని నికి యంపకొనఁ గానటఁ దక్షకుఁడుండు పుట్ట పైఁ।
దనకుడి కాలు నూఁదకయి దండ నొకించుక యెత్తెనత్తఱిన్॥ 56

శా॥ పుట్టన్ వేచిన తక్షకుండపుడు నిప్పాల్ గ్రక్కుఁ బల్ త్ర్యేండపున్।
నిట్టూర్పుల్ నిగుడన్ పరీనఁ బడగన్ నిత్రించి తెకొంటుచున్।
గట్టున్ బుసకొట్టి క్రొవ్విసపు నాలుకల్ దేర్చి కేఁగోఱలన్।
మట్టున్ బెట్టఁగ లోహితున్ గఱచె, నమ్మాయంచు నప్పావఁడున్॥ 57

గీ॥ కాటువడి సోలె నట్టియుఁ గాలెఁగాని। త్రాఁచు పనివిని వచ్చియా
రాచపట్టి। మన్నిగొనఁ జాలదయ్యెమున్ దన్నునటకుఁ। బనుచు నె
డఁదల్లి యొట్టిదివనలసి డెనొ॥ 58

క॥ వెఱచఱచియపుడు మెఱకరు। లఱుతన్ బెను విల్వ లోహితాస్యు
నిఁ బెలుచన్। గఱచుటయున్ను గైయ। న్మఱిపొడవడఁగుటయుఁ
గాంచి మరలెడు పూనిన్॥ 59

మ॥ అలరాపట్టిఁ గలంచియచ్చెరువుగాదా! త్రాఁచుకాటందియున్।
బాలివో కల్లవిసంబుఁ దిన్న నెలదాల్పున్ బోలియొక్కింతతా।
సోలసెన్ గాని మఱేమిగాఁ డరయుఁడీ సొంపిల్లమై కెంపుఁ జా।
యలువో వజ్జలుగాజువాఱవు మొగంబా వాడదొక్కింతయున్।
60

ఉ॥ ఆయతపాటుఁ జేసి మఱదినాఁగని జాలిఁగొనూరుపీనిము।
న్నాయమహాంసనారియిటకన్పుచు నేమని కాఁపుగొల్పనీ।
తాయత రెట్టఁగట్టినదొ తప్పక తాఁకిన త్రాఁచుకాటుఁదా।
వాయము వ్విచ్చితొంటి చెలువంబునఁ గ్రాలెడు పీనిఁ గంటిరే॥ 61

గీ॥ ఇప్పుడొల్లనోయొఁడెప్పరిల్లనొకింత। తడవువట్టుపీనితల్లి కెఱుఁగ।
పఱపనురవు మనకుమఱి నాలసింపఁగ। నడనుగాఁగటంచు మదిఁద
లంచి॥ 62

క॥ కడువడి నిండ్లను మగుడుచుఁ। దోడిఁబడమఱ పెడల నొకటఁ దొలిను
డులుగవు। ల్పైడలఁగ మిడియలఁ బలుకుచు। నెడనెడ లోహితుని
చందమెన్నుచుఁ ద్రోవన్॥ 63

సీ॥ ఇంత సేపటికి లోహితుఁడు దాఁగళదేరు, ఁగళదేరిమనలకై కాంచె
నేమొ। కాంచి తానొంటరిగానున్న కతమునఁ గళవళపడి వెఱఁగం
దెనేమొ। వెఱఁగందియింటికి మఱలుచో నెఱుఁగమి దడబడి తాదా
రిదప్పెనేమొ। తప్పి వేఱొండుక్రంతను జీలి మఱపున కట్టంపుట
డవిఁ దాఁదరిసెనేమొ॥ యింతకా పాము విసమెక్కఁగంతుకొనె
నొ।యేమొకో, వానిమన వెంటనెడపకనిచి। తోడితెండనెనయ్య
మ్మతోడనిప్పు। డేమనుచుఁ జెప్పఁగగునంచు నేగవేగ॥ 64

చ॥ వడుగులుపీటికిన్ మఱలివచ్చిరె, క్రుంకెడుఁ బ్రొద్దు, దూడలున్।
దొడుకులువచ్చె, రాఁడిఁకేను, మాపిలి ప్రుక్కెనొ త్రోవఁ జిక్కెనో।

కొడుకనిమాటికిఁ దెలిపికొంతపడఁ దలసాలనంది, లో౹
నడఁగనితాల్మిఁజంద్రమతియప్పుడుకన్గొనుచుండియంతలో॥ 65

సీ॥ మసకలైకనదవ్వుపొసఁగ నేర్పడరానిపొడవుల వడుగులపొడ
పుఁదలఁచుఁదలఁచికన్నాపుమేరలగొంతవోడకట్టుమెఱకగ్లఁగని
వత్తురనుచునెంచు౹ నెంచియంతంతకునె తెంచువారలఁ బసఁగఁ
గన్గొనితనపట్టికరయు౹ అరసిడగ్గఱుమూఁకఁబొరిఁగొమారుఁడు లే
మి వెనుజికెఱ్ఱనో యంచు వెతఁగలంగుఁ౹ గలఁగిడాసినవడుగులఁ
గాంచితంద్రు౹ లారలోహితుఁడేఁడనియడుగవడుగు౹ లదవదలు
వోవుచునుగుండెలవియవాని౹ యునికిఁదెలిఁగును జెప్పనయ్యో
యటంచు॥ 66

గీ॥ వెఱఁగుఁబాటునమొనటికినఱుకఁబడిన౹ యరఁటివహినిట్టనిలువు
నకొరగినేల౹ సోలివ్రాలివితాకందిసుంతదెలసి౹ హాకొమారాయ
టంచుఁజేరాదఁబనవి॥ 67

క॥ నేలందడవుచుఁద్రొఁకుచు౹ వాలుంగనుదోయినీరువఱదగొనఁగా
లో౹ జాలిమునుంగుచుతోలుచు౹ హాలెమునవరందిలోహితా
స్వాయనుచుఁ॥ 68

క॥ పడిచేడ్పుడిబడిఁగళవళ౹ పడిచిత్తరుబొమ్మపగిదిఁబడినుడిసేతల్౹
విడికొంతవడికిఁదేరొ్రని౹ కొడుకాకొడుకాయటంచుఁగుందుచు
దనలోఁ॥ 69

చ॥ పెనిమిటిఁబాసియున్న వెత పెంపునఁ గ్రాఁగియునీకతంబునఁ౹
దనివగపార్చియుంటి, దరిదాపిఁక నెవ్వరునాకు, నెవ్వగఁ౹
మనుగడఁబుత్తు, నేకరణిమానుమునివ్వగ, దండ్రి, నిన్ను నా౹
తనకలిపుర్వుముట్టు నెడఁదద్దఱియెంతతలంకితో మదిఁ॥ 70

క॥ అనిపలువగలన్ వగలన్। బనవెడియాహంసనారిఁబదరికరంబున్
గనలిపరుసంపుఁజూటుల్లలఁ। గనుఁగొనియక్కలహకంఠిగసగు
చుఁబలికెన్॥ 71

శా॥ వాకానేర్పెదపీవగల్ తవళికానా! పట్టిమున్నేడకో।
పోకన్ దారిచినీవునన్ సురుఁగుచొప్పన్ వేచిప్రెబ్బొత్తి, న।
య్యోకుఱ్ఱంబోడపుద్వ్యముత్వైననినన్నూనెటింపఁగానేడ్చుచున్।
బోకిళ్ళన్ బడునీ తెఱంగెఱుఁగుమన్ బో, యోసితొత్తాయిఁకన్ 72

మ॥ పనిపాటెయ్యదిఁజేయకిప్పగిదిఁగువ్యాడంబునన్ జేఱిని।
డినయింటన్ మునిమాపునన్ జెడుగువాటిల్లంగవాపోయినన్।
మనుకొందించెదనోరుమూసికొనియెంమన్ బోకనీ చెయ్డికిన్।
జనునూనాకడసాగిరావివి, గరాసా, హంసనారీయనన్॥ 73

చ॥ అనయముఁబొక్కి, కన్నకడుపాటఁగొమారుపయిన్ దలంపులోఁ
బనుపడియంతకంతకునవారిగవంత నెలర్ప, ఁబొఱుతన్।
గనుఁగొనియాపెకాళ్ళపయిఁగ్రాఁచువెతన్ బడియాదటన్ ననున్
గొనకొనికాచినాయడిగికోలునొసంగవెతల్లిక్రమొక్కెదన్॥ 74

చ॥ అడవినిబాముకాటువడియక్కటక్రమాలియనుంగుఁబట్టి పెం।
పెడలెడు,ఁదల్లి,యేడవిసమెక్కనొ,యొక్కకమున్నెయీడకున్।
దడయకవానిఁదేఁబనిచిదక్కగుమందులు మన్పఁబోసినా।
యెడరెడరింపఁగాఁగొమరునిచ్చినపున్నెముఁగట్టుకొమ్మనన్॥ 75

మ॥ మునునాపెన్నిటివేఁదుత్రైగడనసొమ్మున్ బెట్టిజట్టిన్ నినున్।
గొనితెచ్చెన్ మఱిదానివడ్డికిఁకఁగాన్పున్ మన్పఁగా వెజ్జురాఁ।
బనుపన్ జేసిపసిండివెచ్చమునకున్ బ్రాల్మాలకీనేఁడుమం।
దొనరింపన్ దగు! బాగు!! చెప్పితివినాకోయెమ్మెలాఁడీ, బళ్ళా!!!76

చ॥ వడుగులఁగూడి వేళ్ళి నెఱపన్ గొనఁ దెమ్మని పంప. వారివె
న్పడిఁబడి రాక బల్మిడిసి పాటునఁ ద్రిమ్ముచునుండఁ బట్టక।
ప్పాడవడు నీకొమారుఁడటఁ బుట్టల గుట్టలఁ జెట్టుఁ జేమలన్।
బడుకుల నెక్కె నేటికట ప్రాఁకెడు పుర్వులఁ జిక్కె నేటికిన్॥ 77

గీ॥ అడవిఁ బుట్టలఁ గోమల నడరు పాప। గమికి మును మున్నె వాకట్టుఁ గ
ట్టమైతి। మదిగ దా మే మొనర్చినయట్టి తప్పు। తప్పులోఁ గొని మ
న్నింపు తల్లి మమ్ము॥ 78

క॥ అనియుల్లసముల నుల్లముఁ। బనికెడు ములుకులను బోలు పలుకులు గదు
రం। జెనకియును నెట్టకేలకుఁ। కనికర మెదఁ గొంత దొనుకఁ గాని
టు వలికెన్॥ 79

చ॥ బ్రతుకని బిడ్డ బారెఁ డిఁకఁ బల్మరు వానిఁ గుఱించి యేలొకో।
వెతపడె దిట్లు మందొసఁగు వెజ్జిట లేఁడు కొమారుఁ జూడఁగా।
మతకరి యాసయున్న నొరిమన్ బను లెల్ల నొనర్చి యేమిటన్।
గొతుకులు వెట్టకీ వెడలి గొబ్బునఁ బ్రేపు నరమ్ము పొమ్మనన్॥ 80

గీ॥ సంజవడ దివ్వె లుంచి పసాపడంగఁ। బ్రొద్దునకు వండి వారిచి బోన
ముంచి। మంచముల వ్రాల్చి యయ్యాలు మగలు నిదుర। వోవుదనుక
నువరవుడముల మెలంగి॥ 81

చ॥ వనటఁ గలంగి చంద్రమతి వైశ్యమపట్టినిఁ గాంచు పూసిక్కఁ దా।
రొక్కని నకడింది చీఁకటిని గొంకకయున్న సినొంటిఁ బెన్నిటిన్।
దనమది నిల్పి యత్తలఁ బెత్రాణయుఁ దోడును గాఁ గలోఁ గఁ గ్రాఁ।
గిన వెత ముంజి దారు లెఱిఁగించిన దారిని బట్టి యేగుచున్॥ 82

గీ॥ సైఁపరాని వంతఁ జఱియలఁ బట్టీయ। టంచుఁ బిలుచు నిలుచు నసరుఁ
బెనుచు। గవులఁ దవులు మాఱురవలి నున్నాఁడని। పించుఁ గాంచు
ఁబలవటించు నెంచు॥ 83

సీ॥ గుట్టల గాలించుఁ బుట్టల నాలించుఁ బట్టీయటంచు లోఁ బలవరించు।
పుంతలఁ బొడగాంచుఁ బ్రంతల కడఁ బొంచు బిడ్డాయటంచు రాఁ
బిలువ నెంచు। నీమలఁ బరికించు నేమల దరిసించుఁ గన్నతండ్రీయం
చుఁ గలవరించు। గరువులఁ బఱతెంచు దొరువుల కరుదెంచు హాకొ
మారాయంచు నాలపించుఁ। దఱిసి కనుఁగొన్నచోట్లకుఁ దరలి మ
రలు। నెమకు నెందును గానక నెగులఁ బొగలుఁ। గొడుక యెందేగితే
యని గుందుఁ గందు। నేమి సేయుమనని నేల కెఱఁగి యొఱలు॥ 84

క॥ అలుఁగుల వెలుగులఁ గలుఁగులఁ। బలుఁగుల నెలుఁగులను జిలువప
లుగుల రోయున్। గొలఁకులఁ గెలఁకుల నొలుకుల। కలఁకుల వలఁకు
లను డాయుఁ గానక యెందున్॥ 85

సీ॥ కరలార నీటిజక్కఱలార మీరైనఁ జూపరే నా ముద్దుపాపనిందు। దరు
లార చెంచు చౌదరులార మీరైన నరయరే నను గన్నయనుఁగు నిం
దు। మఱులార రేయి ద్రిమ్మరులార మీరైనఁ గానరే నా మేలికందు నిం
దు। గడులార మెకపు సంగడులార మీరైనఁ గంటిరే నా కూర్మి కాన్పు
నిందు॥ కొమ్మలార నిరాబారి కొమ్మలార। మావులార నెఱా గాడ్పు
మావులార। దారులార జగా జడ దారులార। పడనున్నాఁడొ యె
ఱిఁగింప రే కొమారు॥ 86

సీ॥ పొదలలోని సుమంత మెదలిన నాయనాయని డాసి నెమకి లేఁడను
చు మరలు। సెలలనునులి వాడు జలజల నాలించి తండ్రీయటంచుఁ దా
ఁ దడవి తరలు। చఱుల మువ్వలు వెట్టు గుఱకలఁ బాటించి యయన్నా య
టంచుఁ దానరసి యొఱలు। కెలన మ్రాఁకుల గూండ్లఁ బులుఁగుల రొద
విని యయ్యా యటంచుఁ దానడగి తెరలు॥ నంతకంతకుఁ బట్టి పైనల
ముమురులు। హెచ్చఁబడి సొమ్మసిలుఁ దేఱు నిచ్చ నెరియు। నుదిలగొను.

నేఁడుత్రైమూఁచునొల్లఁబోవు। బిచ్చపడు లేచునిలబడు వెచ్చనూ
ర్పుఁ। బొగులుహాలోహి తాయనిపొక్కి పొరలు॥ 87

సీ॥ కటికలైమీరు నాకన్నతండ్రినడవి పంపిందొనర్చితిరే మొవినుచ రేల।
కట్టిఁడులైమీరుపట్టినాపట్టిని దినినారొయదినాకుఁదెలుప రేల। నె
నరుఁబోకార్చియాఁకొ నిమీరు నాకూననులిమి మెక్కితి రే మొను
డువ రేల। కరకరినైమీరుగని నాకొమారుని సొరిదిద్రింగితి రే మొ
చూప రేల॥ కడిఁదిపసిదిండులారసింగంబులార। మెగపురాగొం
గలారయొంచుగ మొగంబు। పులుఁగుగములారమీరు నాసిలుగుదొ
లఁగఁజూప రే నేఁడు నాముద్దుఁబూపనిం చు॥ 88

క॥ అనితా మెగములగములఁ। గనుమలఁగనుములను, మలలగనులఁ
దొనలఁ। గనుఁగొను నెందుఁగానక। మునుకొను పే రెడరుఁగడ
లిమునుఁగుఁ మునుకుఁ॥ 89

క॥ మఱియుఁ బైకొను నెగులుఁ। వఱదఁబడి తెరలఁదేలివనటకుఁదు
డిగ। ట్టెలుఁగకతొరఁగుచునపుడపు। డెఱకువమఱకువలఁగలఁగి
యిట్లనివనరుఁ॥ 90

ఉ॥ కానఁగదయ్యనిన్నిపుడు, కట్టిఁడిరాలిదిగాకతల్లియా।
నా! ననునీకడిందియెడకంచినదెంత తెగించెనింక నే।
దీని మొగంబుఁజూడ వెనుదీయక తారొకనుదోసమంచు, నీ।
లోనఁదలంచియీరములలోయలలోఁగికురింపఁడాఁగితో॥ 91

ఉ॥ లేక, జగంబులఁ సవతులేనిజగాసిరిఁగన్నరాచక।
న్యాకుననుంగుఁబట్టినయి, నాఁడిక లే లెడు వాఁడనయ్యు, నే।
నీకడనొక్కపాటునికినీకొని లేఁకగనైతినంచునో,।
రాక మొఱంగితింతకనరాయనరానుగన్నయన్నరో॥ 92

శా॥ అన్నాపున్నమచందమామనగునీయందంపునెమ్మోమునా।
కన్నుల్ చల్లనడంగనెంతొ మెలమిన్గ్రాలంగనుంగొంచుఁబై।
బన్నంబుల్ మది నేర్చ నెన్నివడినన్ బాటింప నేనకఱటా।
కున్నానన్నిటు బాసిపోయెదవె నాకున్ బ్రాపుఁ బ్రోపేరికన్॥93

ఉ॥ లాయ, నుసింగితింతకనలాయను, నింకనుదోఁపరాదె బే।
లాయను లేకడించునరులాయను గన్నడ సేయఁగండ్రిమే।
లాయను నేపరింపనగులాయను నింతటి మొల్లఁబోక లే।
లాయను రాచబోట్టియ నెలాయను బాయఁగఁ గోరెఱ లాయనున్
94

మ॥ అనుచున్ గ్రంతల వ్రంతలన్ సెలలలోయల్ గాంచితా నెందునున్
దనకందన్ బొడగానమిన్ నిగుడువంతన్ దోఁగిముమ్రోయుచున్।
జను చేదోయొకయీరెలుంగువిని యాచాయన్ గనుంగొంచుఁ బె।
ల్చనభూతంబులు నకఱలున్ గొజలువోజల్ చూచుచందొకెఱడన్
95

మ॥ కనుమన్ గుట్టకొకింతదాపొలము ప్రకఱన్ వాఁకఁ దాగ్రాణఁగ।
గ్గొనిమున్వ్వశ్వులు దెల్పినట్టియలపుల్గుల్ చూచికన్గంటనం।
డను జెట్టొకఱటి గాలిబూదియయియుంటన్ డాసియా చెంతనా।
య్యనఁబుట్టన్ గనియాదఁ దెర్లు వెత మైపాలొహితాయంచుఁదాన్॥
96

చ॥ అడఁగినపొత్తిబూదిపయినజ్జలు మోవఁదలాఁపిపుట్టగా।
నడరనొకింతలొమ్మపయినజ్జొకయొరకువ్రేల నేలఁజే।
పడియరమోషస్నకన్గవ నెపంబునఁగూరిఱనవానికై వడిన్।
బడినకొమారుఁగాంచిపడెఁబట్టుఁదొలంగినబొమ్మచాడ్పనన్॥97

క॥ పడి మైసుజచి యొకించుక। వడికిన్ దెలివొందిటిచ్చవడికొమరుని

పైఁ బడి మోము మోముఁ జేరిచి। తడవుచు నెదమోమకొనుచుఁ
దల్లడపడుచున్॥ 98

చ॥ జడిగొనికంటినీరురలిజాలొలన నేడ్చుచు వ్రాలి కేల్వరన్
గెడమొనగూర్చి గ్రుచ్చి యొడికిందనకందను జేర్చి మేనము।
న్నుడుచుచు నంతకంత వెతదూకొనపొమ్మునిం గిపోలెన।
య్యెడరునఁ గన్నతల్లికడు పెవ్వహినోరిచియుండునక్కటా॥ 99

క॥ తని తెలిసి మొలుఁగు రాల్పడ। మునకుచుఁ బుడుకుచును గాళ్ళు మొగ
మున్ జేతుల్ । గని వెచ్చ లేమికయ్యో। యనిపొగులుచుఁ నం డ్రియా
సలడఁగించితివే॥ 100

క॥ అనిమఱి మెయిను సురులుగల। వనిముకుఁ జెరములను గేలునను వ్రగ
నిడిక। న్గొని వేచియేటికీవల। వనియాసలు, చనిన వాకువత్తు రెమ
ఱలన్॥ 101

గీ॥ అనికొమారుని పైవ్రాలి యాదమ్రాలి। సెరగుసుడిగొనఁ బరికించి
సేకరించి। యడఁచిననుమాటికుప్పొంగి యెడఁద గ్రుంగి। పేర్చియే
ర్చెడువనట మైబిడ్డఁ గూర్చి॥ 102

ఉ॥ నాయనుఁగా, తొలంగఁదగు నాయను, నన్నిటు డించియేగనా।
నాయనువంత సైఁచఁగల నాయను, నకటా ప్రాపిఁ కేదియ।
న్నాయను, వేల్పుఁదోడుపడె నాయను, నొంటరినైతి నయ్యొకు।
న్నాయనునింక నేమనుదు నాయనుఁ బైఁబడి నాయనాయనన్ 103

॥క వడువుల వెనుబడి వేలిమి। పుడకల నెపమునను వచ్చిపొనుపడి యడ
విన్। బడికడకు నెట్టి వెతపాల్పడితివిరా! తండ్రి! చిలువపాలైయొం
టిన్॥ 104

క॥ పదినెలలుమోసినినుఁగ। న్నదినిడుపనిపాలుసేయనా! తుదకక్క
టా। యాదవదనేకోఁ అనోములు। మొదలన్ నోచితినొయవ్విమూఁ
డకయున్నే॥ 105

ఉ॥ హాయనుజూడవేమిబరువాయనుబల్కవదేలకూర్మిప్రో।
వాయను మోనమూనమురువాయనునన్నలరింపకున్నఁబ్రా।
వాయను నాయలంతవినవాయనునర్మిలిముద్దొసంగలే।
వాయనుగానసీమనిరవాయనునావెతఁదీర్పవాయనున్॥ 106

గీ॥ అన్ననిన్నుఁగన్నదదియొక్కటియగాని। పెంచిగారవించిపెరిమ
ఁజేసి। గోముసోముఁగాంచనోచనైతినినాఁడు। గొంజనైనవెల
యుఁగొంత మేలు॥ 107

సీ॥ పుట్టినప్పుడునిన్నుఁబొడగాంచినిడుమన్నివెలయుమవనిరిజోస్యు
లుకొమార! పొత్తులనుండనీపాలుపెంచిపేరుపెంపులఁగందువనిరి
పెద్దలుఁగొమార। మువ్వంటులటుపోకమున్నెనిన్నని కొలంబెలరిం
తువనిరిపాటులుకొమార। దోఁగాడునాఁడె నీతులకింపుఁజెలు
వెంచిగఱువయౌదనిరి యందఱుఁగొమార॥ అక్కటా వారిపలు
కులనైనఁగొంత। పెనుపుఁగనవైతిమనవైతిననదనైతి। నింకనే
మందునిఁకముందునెటులమందు। నన్ననీవంతనెట్లోర్తుఁగన్నతం
డ్రి॥ 108

క॥ హా! నెలకెల్లతేనిగ। నేనినుగాంతునని యుంటినిట్లాయెఁగటా।
తానొకటివలఁపదైవము। దానొక్కటిసేయుననుట దలకొనెని
జమై॥ 109

క॥ పట్టీపట్టము లేలన్। బుట్టియునీవిట్టులడవిఁబుట్టలఁబడుకున్। గుట్ట
లఁబడనీనుమటన్। గట్టిఁడియలనలువయెట్లుగావ్రాసెనయో 110

గీ॥ నెలఁత బంటిబవంతి మేలుమగఱా నిర్దంపుఁగీల్బోఁగుటు।
య్యాలఁద్రాల్గంటులుజోలఁబాడఁగడుహాయిన్ గూరుౘ నీవెట్లుమ।
వ్వాలుగోఁద్రెంపవఱుళ్ళులార్వ వెఱపున్ బోకార్చియీ కాఱుకో।
నలఁదెన్నుంటివ దెట్టులోర్చెనో డలన్నానీకు నేఁడీయెడన్॥ 111

ఉ॥ వానియదల్పులన్ బరువు వాఱుచువచ్చి చెఱంగుఁబట్టియ।
మ్మానను గాల కౌశికుఁడు హావడిఁగాఱియఁ బెట్టి వేసవన్।
గానను నేగి వేల్మికగుక ట్టెలఁదెమ్మ నెనంటివయ్య నా।
తోనిపు డేల చెప్పవది తూలితొ డీలితొ మ్రాలిదోరితో॥ 112

సీ॥ పలుగుఱా లెకౘ మంపిలనుండియీవింమఁబలుగుఱా లెకౘ మంపి
లితె నేఁడు। మను తేంద్రదొరలమన్న నలందఁగలనీవును తేంద్ర
దొరలమన్న నలుగంటె। వాలమ్ములొర్దఁజేపడఁద్రోపుగనునీవు వా
లమ్ములొర్దఁజేపడెనె నేఁడు। మరమునజము దాఁడిఁబోరయంగఁజె
నుపొందిమరమునజముదాడిఁబోరసితివుడు॥ వాఁగునడపులఁ బెం
పునుబడయఁగల్గి। వాఁగునడపులఁబెంపునుబడసితివుడు। కడిఁదిరా
కన్నితుడకు నెకౘరణిన్నెనఁ। దనరెనని నేఁడు తనివొందిచని తె
తండ్రి॥ 113

సీ॥ నాయనాయన్న నన్నాయంగఁబరు వెత్తి రొమ్మునిముద్దిచ్చు వా రెవ్వ
రింక। ఎట కేగితన్నఁగాఁగిటకాగి యాడఁబోయితినంచుఁదెలుపు
వా రెవ్వరింక। గిలగించిపఱచి చెక్కిళ్ళగుంటలు దేరనవ్వినవ్వించు
వా రెవ్వరింక। చుంచుమువ్వమనన్నజుణిఁగిదవ్వాల కేగిమెలరార
ఁబలుకువా రెవ్వరింక॥ ముడుకొనర్పకుమనవినఁదొకుౘపలుౘ। తె
లయసొగయింపఁజేయువా రెవ్వరింక। గురువు వాఱుచు నావంత
కొంతయింక। నెలమిననుఁబలౘరించు వా రెవ్వరింక॥ 114

మ॥ అని తాఁబల్కుచుఁ గుండియుంకనుసురేలా, బొందిపొందూడ్చుటే।
యనువంచూనియటంతలోఁదలఁచిమున్నమ్మంగనన్ గొన్నబాఁ।
పనిజూటాడినదాననౌచుఁగొలకున్ బాలౌదుఁగానంచు నెం।
చి నెజిన్ బట్టికిముందొనర్పఁగలయాసేఁతల్ కరంబెన్నుచున్॥ 115

చ॥ కనలుచుఁ బేర్చియక్కలహకంఠి, కొమారుని చొప్పెఱింగి ప్రే
పునఁదనురమ్మటంచిలుకుఁబుచ్చెను, దామసమయ్యె, నింతలో।
మనిఁగినవీనికింకఁదగుమంబరపున్ బను లెల్లఁదీర్చి వేఁ।
జనఁదగునంచు లేచి వెతస్సైఁపమిఁ జేడ్పడి వ్రాలి నేలపై॥ 116

గీ॥ పలవరించుచు నొక్కింతయలవరించు।కొనినదిటమునఁబూనిమూఁ
పునఁగొమారుఁ। బెట్టుకొని లేచియటఁగూఁతపట్టు నేలఁ। గనలుసొ
దలుంటఁజూచియక్కడికినపుడు॥ 117

సీ॥ ఉరకహరిశ్చంద్రువరఁకులనలయించి చెందఁగాఁగ్రమ్ముకౌశికునిస
డిఘు। చెలిచంద్రమతిచెంచు చెట్టలఁగని వేల్పుముగుదలువడుజాలి
ముమ్మరంబొ। చెనసిలోహితుని మాకొనినతక్షకునింకఁజలపెట్టఁ
దవులుదోసంబుపెంపొ। వితహరిశంద్రుని వెతనొంపఁదొడఁగినయి
లమిత్తిమఱకువకలిమినింపొ। నాఁగఁజీఁకటినిండ నానడికిరేయి। న
డలువడబడనిట్టూర్పు గడలుకొనఁగ। వెతగరంచఁగఁగనుదోయి వెల్లి
గొనఁగ। దడవలను దారిఁనడవుచుఁదరలిముంచు॥ 118

ఉ॥ త్రోపడిగాములొండొరులెదుర్కొనిఫీన్గులఁదిన్నమత్తులై।
నేపుననార్పుజాపులవిఱ్ఱెడఅంతిలఁబొంతబొత్తిలన్।
గోపునదోఁడునక్కగుమిపూఁతలుగ్రందిలఁబుత్తెలెందుఁదెం।
దేపలుగాఁజెలంగవెఱదికొనుకాటనిడాసిగాసియై॥ 119

గీ॥ ఆఁపుగొను రెండుచేతులమూఁపునుండి। డించియక్కసఁజేర్చితం

డ్రీయటంచు। మునుకుచుననుంగు మోమున మోముఁ దార్చి। యా
లపించుచుఁ బట్టి మేనలముకొనుచు॥ 120

సీ॥ అపరంజితూఁగుటుయ్యాలలోఁ బవళింతగన్న మేనా యిది యన్న
తొల్లి। కప్పుజాలపు రంగుఁ గనఁ బ్రోదిఁ బెంచిన కూఁకటులా
యివి కూర్మి దిఱుత। కడియంబులో లయనఁ గాఁగలించి మొగంబు ని
విరిన చేతులా యివి కొమార। మఱియు నందెలు మ్రోలఁ బరువు వాఱి
నచిట్టి యడుగులా యివి నా మననుఁ గుఁబట్టి। మేలిమి బవంతి నగరుల
జోలవాడి। యేమదాముల వెనుపున కెడసి నేఁడు। చెన్ను విడి కాటి
పాదబ్రుంగ నున్న నిన్నుఁ। గాంచి యెట్లోర్తురా ననుఁగన్న తండ్రి॥
121

గీ॥ అని కొమారుని నేల పైనునిచి పనవి। కెలని యొలుకులఁ గడకొ అవుల
నుదెచ్చి। చేర్చి కుఱు ప్రోగుగాఁ బేర్చి చిఱుతనుంచి। చిచ్చుడఁగఁ జేతు
లాడక సేగిఁ దోఁగి॥ 122

క॥ పట్టిని నా కేటికి నిటు। పుట్టితి వొక పేదయింటఁ బుట్టిననీ వె। ప్పట్టున నై
నఁ సిరిఁ జే। పట్టిసుగం బొందవ బ్రతికి ప్రబలింతువుగా॥ 123

గీ॥ కాలకౌశికుఁ డేమని కసరి నిన్నుఁ। గాటికని చెనొ యమ్మాట దాఁటకీ
వు। వేల్మిక ట్టెలకని వీడు వెడలి కడకుఁ। గాటికే వచ్చితివి నేఁడు కన్న
తండ్రి॥ 124

మ॥ అని చెకుఱ్ఱన్ జెయిఁ జేర్చి మాటికిఁ గొమారా యంచుఁ బేరాడఁ బే।
రోఱనుచంతంతకుఁ బొంగి పొర్లి తెరలై క్రుమ్ముయ్యంపఁగాఁ దెగ్లువం.
తను గన్నోయిఁ దొరంగి నీరురలి వ్రంతల్ గట్టఁగాఁ బేరెలుం।
గున నేడ్చెన్ విని జాలిగా ములటగోల్గోలంచు వాపోవఁగన్॥ 125

సీ॥ ఉ యేడ్పు నులివప్పుడటఁ గాటి కాపరియైన హరిశ్చంద్రుఁ డాలకించి।
ని అవడి చూచి యెవ్వరీ నడురేయి నను గన్న బ్రామి వచ్చినది యి

టకు। మఱియునీయలుకుడు తెఱఁగారయవెలందియొలుఁగు గ్రాఁ
దోఁచెడిఁగలఁకదీఱఁ। జనిచూచివత్తుఁగాకని లేదిమొలదట్టివ్రేలు
గనీబునవాలుఁబోదివి॥ కుదియమూఁపుననిడికొని గుంటినుండి।
దుముకుసింగంబుగమకంబుదోఁపఁదనదు। తమగమునసుండివడి
దూఁకితమకమునను। సొదలమంటలవెలుఁగునఁగదలిముంచు॥ 126

సీ॥ కేలుకెందమ్ములఁగీలుకొల్పినమోము పాయమైదొరుఁగుకన్దోయినీ
రు। వాపోవఁగెంపారువాలుఁగన్నుంగవ విడినేలఁబడిపొర్లునిడు
దకురులు। చన్దోయిపైసుంతజాఱుపైఁటచెఱంగునొలయువేండ్రం
పునిట్టూర్పుసెగలుఁ। బగిలిబీఁటలువాఱినొగిలినకెమ్మోవికుయిదో
ఁపవెగచుడస్గుత్తికయును॥ నెఱియమాపుడుపుట్టంబునెవ్వఁబొర
ల। దువ్వబ్రుంగిననెమ్మేనుదొరయఁగెలనఁ। బేర్పుసొదనిడ్డతనము
ద్దుబిడ్డఁగూర్చి। పలవరించెడుచెలిమ్రోలనిలిచిమఱియు॥ 127

క॥ తనుఁగనుఁగొనిమదినివ్వెఱఁ। గునునళుకున్ నానగడలుకొనఁబైఁట
చెఱం। గునుజకర్నొత్తుకొనియూఁ। గనిజాలిన్ బలవుగరితఁగనియి
ట్లనియెన్॥ 128

ఉ॥ ఎవ్వతవీవుపేరు నెలవెయ్యదియీనడురేయినొంటిమై।
నెవ్వగవచ్చితివ్యేడకు, నీపసిపాపఁడెవండు, వెండినీఁ।
డెవ్వహిద్రైకైదాఁచకవియెల్లనిజంబుగఁదేటతెల్లమిన్।
జవ్వనితెల్పునాకనినజాలిఁగరంచెడునెల్లుపెంపునన్॥ 129

క॥ అయ్యాయేమనినాతెఱఁ। గియ్యెడనెఱిఁగింతు సిరులకెడమైపడి
నే। నియ్యూరనొకర్పాఱుత। కొయ్యనవరవగుచుఁబనుల నొనరు
చుచుండన్॥ 130

శా॥ అల్లోఁ జూపనిపీనినాకొడుకు నేఁడాయింటిపాఱుండులోఁ
జాలిం బోకడవెట్టి వేల్మిదిమసంగం జద్దూడ్చి తెన్నించుఁడా।
వాలాయంబిడి కానకన్నఁజని వేవం బాము కాటంది, యా।
య్యాలా వేడెను జేరుబెంపులిఁక నేలా వ్రాఁతలిట్లుండఁగన్ ॥131

ఉ॥ ఈ రెవరయ్య వేడ్కమెయి నెయ్యెడకో యసివాఱువోవుచున్।
సూరిమిదోఁప నామ నెలుఁగుం విని వచ్చినపున్నెపుం నిరా।
బారులరో, తలంచి వెతఁజూపఁ గొమారుని పీనిఁ గన్న నే।
తేరిన గాము పెద్దలరో, తెల్పరె నా మదివంతఁ దీర్పరే॥ 132

చ॥ అలఁతులరే మొకాఁడు తెఱఁగారయ, నాదటనిక్కొమారుమీ।
వలఁతితబంపుబల్మినో, యవారిగఁదోఁచినకూర్మికల్మినో,।
కెలయఁగఁబొమ్మదే లబ్రతికింపరె, యొప్పరికింపకిప్పుడ।
ర్మిలి మదినింపరే, కనికరింపరె, నాకుములాలకింపరే॥ 133

చ॥ అనవుడు ఱేఁడువల్కు వినుమా విరిబోఁడిరొక్కొమారునిన్।
మనుపఁగబంపుగన్నరుసి మన్నియగాను, మొఱాలకించియు।
చ్చను జెలువారుకోర్కులనొసంగెడిక్రొన్నెలదారిగాను, స।
న్ననుఁగొనియిట్టులేటికివగం దురటిల్లెమనించు వేఁదుఱై॥ 134

చ॥ గొడగరి వీరబాహుఁడిడుకొల్వొనరించుచుఁ గాటిసుంకమున్।
బడయుమ, వీరదాసుఁడను వాఁడ, ఇతారము మానికాటికా
సిడి సొదఁ బేర్చు. కాసిడకయేకిపురింపుచు నీసబంబుఁజి।
చ్చిడనిటఁ దెచ్చితే! పడఁతియొంతటి తెంపరిదానవారయన్॥ 135

చ॥ తెఱవ పుగానని న్విడిచి తిం మఱియేరయు రేనిఁ బూనియు।
త్తుఱఁగలివాలుఁ బైఁబఱపి త్రుంపనె, మూటలిఁ కేల పెచ్చు, క్ర।

చ్చఱనిట వాతిపాతకనాసంగు మొసంగని నోసబంబుతో।
మఱలుమనంగఁ జంద్రమతి మన్నియఁ గన్గొని వేఁడుకొలున్॥ 136

ఉ॥ ఏనొకయయ్యయింటఁ బనికేర్పడి చెప్పిన యూడిగంబులన్।
మానకొనర్పనప్పటికి మాడ్పడు నాఁకలి కింత యోరెమున్।
గానక యెన్నియే వెతలఁ గాంతు, నిఁకెవ్వపి మాడఁ దెత్తు,న।
య్యా, నిఁక పేదరాలనెటులైనను మన్ననసన్నుఁ జూడరే॥ 137

క॥ అనిమఱిమఱి వాచాఱుచుఁ। దనయునుఁగుఁ గొమారు సబముఁ గడవు
చుమదినె। కొఱనువనటఁ దొంటిసిరిపద। వినినప్పటి లేమిఁదలఁచి
వెగచుచునెంతేన్॥ 138

క॥ అడుగులకు మడుగులిడుచున్। బడిదీవుల హేంద్రుగొల్వఁ బరువడిసి
రిఁబెల్లడరెడు నాడయని బుడతకుఁ। గడకానునొసంగఁ గడకుఁగఱ
వయ్యేఁగటా॥ 139

మ॥ అలవున్ బేరిమి నేడు సంభ్రమములు మేరైమీఱు చూఁడెంపుమ।
న్నెలుగొల్వన్ దమసీసకంపుమగజానిద్దంపుఁ గ్రొందాలుని।
గ్గులుని వ్వాళులు హజ్జదోయి కొసఁగన్ గొల్వైలలిన్ గ్రాలురా।
నెలపూఁబట్టికి నేలచేరెడకటా నేఁడింపు లేదయ్యనే!॥ 140

క॥ అని వెగడుపడుచు, నయ్యా,। కనికర మొకయింత నెడఁదఁ గడలుకొ
నన్నా।న్గనిమన్నింపరె తడవ।య్యెను పాఱుతముదల మెలఁగనేగఁ
గవలయున్॥ 141

చ॥ అనవుడునుజ్జవోయియొవతకఱటయిచ్చెలి, యెల్లురూపు నే।
వినికనియున్నయట్లు సరవిన్ మదిఁదోఁచెడి, నీ పెచందమో।
వినవిననా తెఱంగుఁ దలఁపించెడి, నింతటికొకఱపోలికన్।
గనరెడువారలెందఱో, కతన్ ననుబోలినవారలెందఱో॥ 142

మ॥ అనిడెందంబుమఱల్చియవ్వెలఁదిచాయన్ జూచియీయావిత్తైఱం।
గునవేమేఁడులుపీన్గుపైఁబొరలిరొల్లున్ బోవవాపోవఁజ।
చ్చినవాఁడేత్తైఱువచ్చునే, యుడిగినీసేగిన్, వడిన్ గాటిమా।
డనిటన్ బెట్టుము,పాడియకఱటికలీడన్ జూపనేనెవ్వఁడన్॥ 143

క॥ పనుపరిని,వీరబాహుని। మనుపరినిగఁగొలిచియతనిమన్ననినటనే।
ననుపరిగనుందు,ఁదగవున్। బెనుపరినా! మాడవనలిపెట్టఁగమఱి
యున్॥ 144

మ॥ కొలమున్ బెంపువెలార్చి, పేరునువడిన్ గూలార్చి,యీకొన్నయ।
ప్పులకున్ అట్టనకోర్చి,పట్టివెలఁదిన్ బోకార్చి, నేఁడిట్టులీ।
ఱొలికిన్ గోసఁగిఁగొల్చి, గాముతెవతో చూరాటఁబోరాటవ।
ట్రిలునాకెకఱడిపాడియున్ నెనరుజోటీయేటికీచాటువల్॥ 145

మ॥ అడరన్ వీఁడిపుడేడుసంద్రములుహద్దై క్రాలుమాగానినే।
లెడురాసింగపుముద్దుపట్టియనిఱోలిన్ బలిఱతీవట్టిఱొ।
కుఱడురాకల్మివజీరుదేవెరివినీకున్ వీనికీసుంకపున్।
గడకాసున్ జెయిఁజేర్పలేమితెఱఁగున్ గన్గొనిజంబెట్లగున్॥ 146

మ॥ కొతుకింకేటికినీమపేదఱిమినాకున్ బొత్తుగాదింక, గు।
బ్బెత,సుంకంబిడినీకొమారునిసాదంబేర్పందెఱంగెంచుమి।
వ్వితమొప్పన్ బలవింపనేవిడుతునే, వేమాడకున్ వాసినీ।
కుతికన్ గ్రాలెడుతాలినేనినిటనాకున్ జేర్పుతావిచ్చెదన్॥ 147

గీ॥ అనుడుబిట్టులిఱయీలువుఁదనముజేసి। పెనిమిటికిఁదకఱనాతా
లిమినుకిఁకేరి। కగుపడదితండునాచెల్వుఁడకటమొట్టి। సెగికిరవయ్యో
ననిసొమ్మసిలిమెఱింగి॥ 148

గీ॥ ఓహరిశ్చంద్రనీపట్టిలోహితాస్యుఁ। గూర్మిఁగనుఁగొనుతొల్లి నీకు
ఱువుదోయి। నరతినిమరించి నేఁడిందు నాదమఱచి। కాటిసాదమీఁ
దఁగూరుకుగన్నవాని॥ 149

చ॥ అనితనలోనఁదేరి తెరలైపయికుబ్బెడువంత పెల్లునన్।
గనుఁగవనీటిబొట్లురలఁగాదురటిల్లుచుఁగేలుగ్రుచ్చి పే।
ర్చినసాదనుండిమొత్తితనచిన్నకొమారుశవంబునాదటన్।
బెనిమిటియంజదోయిపయిఁబెట్టియొరంగి మొఱంగి యంతయున్॥
150

క॥ చెలువునియునికిఁగనుంగొను। కొలఁదికి మది నెరియు నెగులుగ్రు
య్యింపఁగనొం। జలిదైతొలుతటిరాసిరి। తలఁపునకున్దట్టబి
ట్టుదల్లడపడుచున్॥ 151

సీ॥ మిడుగుఱామొకరాలనడరునీతమగంబుదీవిమానికపుగద్దియమెనీ
కు। క్రీలికకావికవిడిరాలుబిన్నెరుల్ వీచఁగానిడినసీవిరులెనీకు। క
నలుకార్నొదలనుబొనలునీకొఱకచ్చువేలిన చేదివిటీలెనీకు। కొ
ఱవోవఁజేయునివ్వఱళుల యార్పులు తగుగాణకైతసందడులెనీ
కుఁ॥ గాంచనివ్వాఱగొల్పునీగాముతెవలు। కన్నుసన్నలమెలఁ
గువేగరులెనీకుఁ। గరమువివ్వచ్చమెనుపునీకాటిమిట్ట। విరివిసిరుల
కునిరవైనవీడెనీకు॥ 152

సీ॥ పనుంగుగుమిమీఁద నెలరారునీవిందుఁబోనుంగు గమినేదఁబేరువడి
తె। నగరులలోనమన్ననలందునీవిందుడగరులలోనఁబెంపగలవిడి
తె। సాముపట్టులబల్మిచేమించునీవిందుగాముపట్టులకల్మిగలిగిమని.
తె। మంతులచదరూనిమలయు నీవీసోఁకుఱంతులపదరానిఱవ్వ
గంటె॥ కలిమినేడుకడళ్లకివ్వాలివిలాతి। వలఁతి తెవనుండికప్ప

ముల్ వడయు రాచ। మేటిప్రోపరి వైయీవు కాటి కావ। రిగ మెలం
గితె, హానల్వయగడు చెడ్డి!॥ 153

ఉ॥ ఆమెలరారుమై చెలువమాయురళించు నసంబు పేరు పెం।
పాయుడివో నిరాచబలమా సవతొందని రాయసంబునిం।
పాయెదిరింపరాని తిరుమా నెఱ తేగపుఁదెంపు లెల్లన।
య్యా, యిపుడెంమవో యెననియంగడ పెల్లుననంగ లార్పుడున్ 154

మ॥ కలయుంజూచి తలంకి తేఁడెఱుక చికన్ మాలిహానికన్ మో.।
కలమోయియ్యది, యే నెవండ, నిట నేఁగాటన్ గదా యుండుటే।
చెలియెవ్వర్తుక, వీఁడెవండనుచుఁ జేసేనెంచి చొప్పంతయున్।
దెలివిన్ గన్గొని సోలి కొంతవడికిన్ దేఱొంచుఁ బేగాదమై॥ 155

గీ॥ కొడుకుపైఁ బ్రాలి పడఁబడి గ్రుద్దియెత్తి। కొంచునకున్ నఁజెకున్
నఁగూర్మిఁ జేర్చి। మోము మోమునగదియించి ముమ్మరించు। నడలు
నదొరంగుకన్నీరుజడిగొనంగ॥ 156

సీ॥ కొలమును నెగడింపఁగల మేటి కొడక వైకలిగతివనుకొంటిఁగా కొ
మార। పెనుపొందరాచకల్మి నిమేలుబంతి వైక్రాలుదువనుకొంటిఁ
గాకొమార।ముదిమిఁ జికిన్ న నాఁడుమున్న నాకాదటఁ జేకూర్తువ
నుకొంటిఁగా కొమార। మున్నెన్నఁడో మాకుఁబున్నెంపుఁబదవికిఁ
గతమామవనుకొంటిఁగా కొమార। పుట్టుచెలువంబుఁ బోకార్చి
ప్రోదిముంచి। రాచ పెంపూడ్చి పున్నెంపురహిఁదొలంచి।పొదలు
నాకోరిన్ లెల్లనుబదటఁ బుచ్చి। యేపరింపఁగనను బాసి తేకొమా
ర॥ 157

మ॥ అనియెంతేఁ బలవించిలోనెఱుకచొప్పాలోనఁ బాటిల్లఁగ।
గ్గొని యేలామదినిట్లుమేడ్పడితి, నాకున్ వీరబాహుండు చె।
ప్పినకర్జంబదియేది, నేనిపుడువానిన్ జేయుతీరేది, యం।
చనరన్ జీఁకటిఁ దెల్వి ప్రోమ్మబడిఁ బాయన్ జేసి తానంతటన్॥ 158

చ॥ అనుఁగుఁ గొమారుఁ గూర్చి వెతనందు వెలందినిఁ గాంచియీక్షితిం
బునమరటిల్ల నేల, చనిపోయినవారును మళ్ళి వత్తురే।
యొనయఁగ మిత్తిచేఁ దవులు టేరికిఁ దప్పదెఱుంగు మింతకున్।
మనుట మనుంగుటల్ జగమునన్ మెయిదాల్పులకెల్ల సాజమా॥ 159

చ॥ చినిఁగిన వల్లెపోఁ దోలఁచి చెచ్చెర వేఱొక వల్లెఁ దాల్చున
ట్లనయము బొందిడిందువడునప్పటికింకొక బొందిఁ బొందుఁ జేన్।
దనరెడు నావి, యుంగనుకఁ దాఁ గొనియాడ్చిన మేను లెన్నయో।
యొనరెడి, నట్టిమార్పులని దొకఁటి నేఁటికిఁ జూడఁ గ్రొత్తలే॥ 160

సీ। చిగురింపఁ బులుఁగుల చేనొక్కఁబడుటయు, మొగడు వేసిన వాడి మొ
క్క చెడుట,। వెలరారు నరవిరి విడిగి పెంపాఱుట, విచ్చిన విరి దూయ
వీడిపడుట,। కాచిన ప్రూఁబిందె గాలిచే రాలుట, కసుగాయ చీడచేఁ
గమిలిపడుట,। దోరగిల్లినఁ బుర్వు దొలిచిన వ్రీలుట, పండైన వ్రేఁగు దె
బ్బలను బడుట,। ప్రిమలమాఁగుట వ్రుళ్ళుట మొదలుగాఁగఁ। గలుగు
దెసల తెఱంగున గడుపులోనఁ। గరుదుగట్టిన దది మొదల్ పెరిఁగి
పుట్టి। ముదిమిఁ బడు దాఁక బొందికి మూఁడుఁ జేటు॥ 161

ఉ॥ ఎక్కడి తల్లిదండ్రులొ, మఱెక్కడి వారొకొ మాళ్ళు, సంతతై।
యక్కఁడ వచ్చి, కర్గమెనయన్ దమయంతట వారు వారలున్।
జక్కఁగ నూళ్ళకున్ మఁబలు చాడ్పున, బొల్లగు నీ జగంబునన్।
జక్కటిఁ బుట్టుచున్ మగుడఁ జచ్చుచునుందురు మేలు మక్క వల్ ॥ 162

సీ॥ మన్నీరుకరువలి విన్నింగలము లేను నెనసి దైవాఱడి యిల్లు మేను।
ప్రామేని చెల్డు వెంబడిదీన నావికొన్నాళ్ళుండి తఱి దీఱు నాఁటి కెడ
లు। చెడె నేని బొందియ చెడుఁ గాక యల యూపి కెన్నండుఁ జేటొ
కయింత లేదు। అవియు బొందియు నరయ వేఱ్వేఱు గాని యొక్క-

-టిమెప్పగామతలఁప॥ కట్టియలలోన... లముపగిది। నో
లిమేనులనోలసెడుగాలిమాడిరి. నష్ట... లఁగలయూకొ
మ్ముకరణి। నావిబొందుల వే... యువలయు॥ 163

ఉ॥ కానసతంబుగాకొగిఁబొకారెడియిచ్చెఁబొందికిట్టులే।
లానెగులొందెదింతజగమున్ వెడనట్టువసాలనాడఁగా।
నూనినవేసపున్ జతనులొప్పఁగనుండినరెండునాళ్ళనున్।
గానితెలుంగులూడ్చితగుకర్జములన్ బొనరింపమేఁకున్॥ 164

చ॥ కనుకవెడంగువైవెతనుగందకయీవిఁకపీనిమంబరం।
బునకయికాటిమాడఁదటేఁబుచ్చకచేఁబడవేయుమాదటన్।
నినునిటనాపడంతియనినేవెఱగమోడినఁబాడిమే? నిజం।
బునవలవీరబాహునికిమోసమొనర్చినవాఁడనౌదుఁగా!॥ 165

క॥ కావునఁజననీపాఁ...త! వాపిరినీవడిగివాతిపాటికఁగొనితె। వ్యా
వటుకువీనికగ్గికిఁ। డావీయఁగవలనువడదుతగవదియనుడున్ ॥166

చ॥ పెనిమిటిజెల్వమేలెటుకపేర్మికినికరఁపుఁగొల్వుసేఁతకున్।
దనమదిమెచ్చిచంద్రమతితద్దయువంతనొకింతనూనిపే।
గనుజనివేఁడ,రోఁగలహాకంఠియొసంగునొకొట్టవచ్చునో,।
యనితలపోసిపోమగిడియర్మిలిపట్టిఁదొలంగనొచ్చుచున్॥ 167

గీ॥ కన్నకడుపుగానఁగానుపునటుడించి। పోవఁగాళ్ళురాకపొగిలిరొ
గిలి। కొంతవడికిదిటముగొనివానినటఁడన। మఁగనికొప్పగించిమా
టలుటయును॥ 168

క॥ అకటఁటయిందనుకెన్నిన। తకిఁడియుపములుగన... సనెర
పే। రకఁసమున్ వెకఁసమున్। గకఁసమున్... గాఢకా
న్పాకేయిన్॥ 169

సీ॥ మొఱకు వెండ్రుకలును మునురుమీసంబును, గఱకునల్లని మేనుజూఱు
కుఁదనము। మొలదిండుబలపంబు సెలకట్టెములు బంతికత్తినోర
చ్చులుఁగలుగునొకఱ్ఱ। కన్నగానిఁదబాపుఁగలిమిమైఱ్రాఁబంది
పౌరారి [illegible] చేయునియ్యారితేని। నగరునకరిగికన్నము వేసి యొ
కఱటఁజొచ్చిలోపలిపైఁడిముచ్చునందుఁ। గ్రాలుబంగారుదూఁ
గుటుయ్యేలనిమర। వోపురాపట్టిఁజంపియబ్బుడుతయొడలి। రవ
ణములఁదెచ్చివచ్చు చంద్రమతియొడిని। వైచియచ్చానపైరట్టు
వ్రాల్చుననిన॥ 170

చ॥ గవఁకులఁజొచ్చి, వాఁడపుడుక్రంతలనకుఱ్ఱచు, గస్తువారినిన్।
దవళ్ళిమొఱంగి, లోప్రహరిదాఁటి, బవంతికిలాఁగవెట్టి, రా।
తెవదొరలించి, కన్నమునఁదేఁకుచు, దూఱివటారుఁజేరి, తే।
కువననువెంచి, యంతిపురికూటమునన్ నెలఱాలముచ్చునన్॥ 171

ఉ॥ పొంగఱతొట్లదాదికడఁబొత్తులనిద్దురవోపురాకొమా।
రుంగనిడాసి, తానునెనరున్ విడి, కుత్తుకఁబట్టియొత్తిమ।
న్నింగొని, మేనఁగ్రాల్నగలనేరిమిదొంగిలి, తూఱికన్నమం।
దుంగనిపింపకన్నవరుదోరములంబడిదాఁటిచయ్యనన్॥ 172

గీ॥ గవనులనుమించి లెంకలఁగన్నుమఱపి। యరిగియాంప్రోలితలవీటినం
టివచ్చు। చంద్రమతిఁగాంచినమ్మికసరవిఁదోఁప। సరమఁగొనిము
చ్చిరుచునాపెచందమడిగి॥ 173

ఉ॥ జాలిఁగరంగువానిబలెసంతనదానునుగొంతయేడ్చి, యొం।
తోలయకారిమాటతనమొప్పఁగఁదానెచరించి, తల్లి, నీ।
చూలికివాతిపాతికయుఁజొప్పడదా? యిదిగొమ్మటంచున।
య్యాలరిదొంగ, సొమ్ములదన్నొడింబడవైవనంతలోన్॥ 174

చ॥ తరుణి మెఱింగి చన్నుడుపదాదిలి షేలఁ నిగుండె నీరుగాఁ।
గిరగసిసుంగు చందము దిగన్గొని వాచఱిచంగ నారొదన్।
బరువడి లేచి దేవెరికొమారు సబంబును జూచి నివ్వెఱన్।
దొరిగికొమారయంచు వెతతొకఁట నొకఁట నేడ్వ నయ్యెడన్॥ 175

గీ॥ ఉలికిపడి తేఁడు హెచ్చడల్ దెలుప నెఱిఁగి। యూఁదఁగొటవోయి త
ని దేరియూరెకులను। బెలుచ రాఁబంచి బుడుతఁ జంపిన గరాసుఁ బ
ట్టి తెమ్మని కట్టడఁ బనుపవాంఛ్రు॥ 176

క॥ నెలవరులై పాలవరులై। పొలయిక నెటుసందు గొందు పొంతలను
ఱిఫుం। తలఁగల నెలవుల నరయుచుఁ। దలపొలమున వల్ల కాటి దరి
నొకచోటన్॥ 177

ఉ॥ అంతకుము న్నొలందివలదన్న నొడింబడవై చినట్టి సా।
మ్మంతయు నల్ల కల్లరి నయంబుగ మచ్చ మెలర్పఁ జూపుచున్।
గ్రంతలవచ్చు నారెకులఁ గన్గొని రండి దెదొంగ చిక్కెనన్।
న్నెంతయు బేలువుచ్చి వడి నేగడు పట్టుకొనుండు దీనినిన్॥ 178

క॥ అనిపిలిచి తలారులక। న్ననఁ బోణిన్, దొడ్డఁగొన్న నగలన్ దాఁగ్రు।
న్ననొప్పగించి యటఁ బ్రా। మినసందడి సురిఁగి కంచుమిం చైవలు
చెన్॥ 179

చ॥ తలవరులాపయిన్ నిజము దబ్బు నెఱుంగక కావలంబునన్।
సలుచన వచ్చియే యలఁతి దోసమెఱుంగని యల్లక్రొత్తడిన్।
జెలిఁ బెడకేలు గట్టి కరిసించుచు వేఁబిడి కిళ్ళ మోదుచున్।
సిలుగులు వెట్టుచున్ బెలుచ నెట్టుచు ముచ్చని చీరితిట్టుచున్॥ 180

గీ॥ ఇట్లు కావలివారలాయించుఁ బోణిఁ। బట్టుకొని గుంపుగుంపులై చు

ట్టుకొనుచు। పిచ్చుకత్తులఁ దొడ్రాఁగని తెచ్చితమకుఁ। బెద్దయుగ్రక్షిప
ణుని మ్రోలఁ బెట్టినతఁడు॥ 181

చ॥ కనితనకోఱమీసములఁ గ్రచ్చఱఁదీడుచు లేచి వాలు చేఁ।
గొనితలద్రుంతునంచు మదిఁగొంకక తాసముకట్టిదీమసం।
బునసడిదంబుఁ బైఁబఱుపఁబోవుచు నేటికి తేని మ్రోలఁ బె।
ట్టినఁగసిదీఱఁ దాముదల తేవనిడుంగదయంచు నచ్చెలిన్॥ 182

క॥ పరుసనలాడుచుఁ గొనిచని। యరుసుకడన్ నిలిపియిదిగొ యరయు
ఁడునగరున్। బొరిఁజొచ్చికొల్లఁ గొనినె। త్తురుకంచున్ జంపినట్టి
తులువఁ బిసాళిన్॥ 183

క॥ అనితాఁ గాఱణగరాకోమ। రుని పైనిడినట్టినగలఁ బ్రోవుగనటఁ బె।
ట్టినఁ గడు పెరియఁగఁ దాఁ జెలిఁ। గనినికర పుత్రుచ్చటంచుఁ గనర
నరెనయన్॥ 184

ఉ॥ కట్టిఁడి జంతయీనగలకై నెనరోసరఁ దొట్లనున్న, లే।
బొట్టియ, నెత్రుకంచు, నెఱిపొత్తులకున్న, నిసుంగు, ఁజంపితే।
పెట్టుకొనంగ సొమ్ముడుగఁ బెట్టనె, యింతటికాకొమారు పైఁ।
బెట్టిన సొత్తు నాఁచికొని బిడ్డనటంతట మానవైత వే॥ 185

క॥ ఎంతటికోలకొడిగట్టితి। వంతిపురిందాఁగుఁదొట్లనలరెడు నిసు
వున్। గొంతొత్తియుసురులార్చితి। వింతకుఁ జేయొట్టులాడె నేయి
ప్పనికిన్॥ 186

క॥ మగవారికంటె మగువలు। తెగువన్ వెసనాఱు రెట్లు దేరుమరని
చె। ప్పఁగఁ బెద్దలకడవింటిని। దగనీయెడనద్ది నేఁడు తాఱాఱణించె
న్॥ 187

క॥ ఫాలసురాలాయెవ్వగ। జాలిన్ విడియిట్టికడిందిచందంబునసున్।
బాలైతివీవుపొడగన। గోలవుగావల్లజమునికోలవుపుడమిన్॥ 188

గీ॥ నినుఁగనుంగొనఁగొలజుట్టుకొనునటంచుఁ। గినిసియాతేఁడుఘోష
ణుఁగనినిజంబుఁ। గానకాయింతితలను “నెద్దినెనన్నఁ। గొట్టసును
నఁగట్టుమన్నట్లు” కొట్టఁబనిచె॥ 189

చ॥ పెనిమిటికాటికాఁపరిగఁబెంపఱుటాపయి, ఁదానునొకర్తె బాఁ।
పనికొలువందిద్రెళ్ళుశనపట్టికిఁజిచ్చిడఁగాటిసుంకమున్।
బనుపడకుంట, యాపఘుఁగనారిలితన్దలవగ్లురాచొఱన్।
మనిమెనటంచుఅట్టునిచిత్రుంపఁగడంగుటనెంచితానటన్॥ 190

గీ॥ పేర్చుమంటలకునుదోడుపిడుగనంగ। నలయునాకింకసడివొస్తె
నాయటంచుఁ। దలఁచితలవంచుకొనిలాఁతితలఁపునక్తె। మ్రాను
వడియున్నయాచంద్రమతిఁదలార్లు॥ 191

మ॥ వడిగద్దించుచుఁబట్టిగోసడచినొవ్వన్నెట్టుచున్ తేనిక।
ట్టడఁదెల్పంజనివీరబాహుకడఁబెట్టన్ వాఁడుగిట్టించుమే।
వడిఁగాటంగలవీరదాసుకడకావాల్గంటిఁదోడ్కొంచుఁబ్రా।
మిడిదట్టించుచుసూరెలన్ దలవరుల్ మిట్టాడఁబోనత్తఱిన్॥ 192

క॥ బల్లిమఁడైతానిఁకపై। నెల్లరవినుగెంపుకొలపుటేలికపాడిన్। జ
ల్లగనేలెడువైనము। తెల్లముగాఁజలువకస్సుతెమ్మెరలాలన్ 193

ఉ॥ ఎట్టిబవంతపున్ వెతలొయెన్నితి, నింతకునీత్రిశంకురా।
పట్టినిజంబువాయఁడిఁక, వట్టితలంపు, వసిష్ఠుపంతమే।
గట్టిగనిల్వఁజొచ్చెననిగాధికొమారుఁడువిన్నఁబోయిచె।
ల్వట్టులఁబాయునోయనఁగనిండ్లనుదేజుదొలంగెదివ్వియల్॥ 194

గీ॥ చంద్రమతికిని దారహరిశ్చంద్రునకును। దొట్టిన వెతా రమిమ్మడిక్కఁ
దొలఁగుననఁగ। సుఖితువొడకట్టెనోయనఁగ జలునిరులు। దూ
లఁబోఁజొచ్చె వేవేగఁదూర్పునుండి॥ 195

క॥ ఇదిగో మేల్కనిచూడుఁడు। పొదలిహరిశ్చంద్రుడింకఁబొడమిన్ గ
డిమిన్। గమకొనఁగ నేలుననునుడి। కొదుకకచాటెననఁగోళ్ళు
కోయనికూసెన్॥ 196

క॥ కడుపుహరిశ్చంద్రుఁడుఁని। లక్కడపంతము నెఱపి రాచగద్దియ నేఁడీ।
వడుపున నెక్కెడుననని। పొడుపునఁ గట్టెక్కెఁ దమ్మిపూపొంము
వెసన్॥ 197

మ॥ అటనా చంద్రమతిన్ దలార్లగుములైయవ్వీటిరాదారి నేఁ।
కటఁదోడ్కొంచటుపోవమందిగుమి వేగన్ మూఁగికన్గొంచు నా।
కటరా పట్టినిసుంగుఁజంపెనఁటయిట్లౌ కాల్గంటి,యహారౌర,యెం।
తటిదోసంబునకొగ్గఁజూరెయనియాడన్ బోవ వెలొండెడన్॥
198

ఉ॥ గోరపు నాకరానిసువుఁగూల్చి వటూరును గొల్లవెట్టిరే।
నేరమెఱుంగనట్టిపురుషు నేరిమిఁదాలిచినంగ నాచిన్నై।
వేరజపుంబిగాపు, యదె పెల్చనవచ్చెడు, నారదానితీ।
రారయ మేకవన్నెపులి రా! యనికొందఱు వల్కనద్దరిన్॥ 199

ఉ॥ చేగినయమ్మలక్కలటఁ జెప్పఁగ నముక్కనఁ గేలుఁ జేర్చి, ముం।
దారెపలీడ్వఁదొ్రుపడియుంజికఁబగ్గపుఁగట్లఁజిక్కియే।
తేరెడు నా వెలండుఁగని తెంపరియక్కరొమ్మెట్టిసేఁతకున్।
దేరి తెగించెనిప్పాలువ తెక్కలికత్తెయటంచు వెండియున్॥ 200

చ॥ బలిమియుఁ జేవయున్ గలపు, పాయపుఁబైదలి,యెందొయేరినేన్
గొలిచియొ, వేఁడియో,తుషసుఁగాలికినిచ్చియొ, లేక నాలుగిం।

శులకడబిచ్చమెత్తియొ, యెటో, తగుచోప్పునఁబోట్టవోసికో।
కిలువడిపీడియిట్టిపని కేటికిని చ్చెలిపొచ్చె వేఁదుఃత్రొ॥ 201

గీ॥ పుట్టిబుద్ధియెఱిఁగియిట్టి తెకఱులికత్తె। నెంచుఁగనియువినియు నెఱుఁ
గనమ్మ। పుడమిరానురానుముందెట్టివింతలు। గొఱలునోకొఱయ
నఁగఁగొండఱంచు॥ 202

చ॥ కలుగరెదొంగలెంను, మఱికన్నము వెట్టరె, దారిగొట్టరే,।
పొలయికస్తొత్తునాఁచికోనిపోరె, వటారునన్నయువ్యేలఁ।
గలయెఱుగంచుమున్నగలకైయిటుచంపిరె?యంచు నేఁడొ, తె।
కఱులివినఁబుప్పఁబోఁణియఁట!కన్గొనరేయదెకూళవచ్చెడిఁ॥ 203

చ॥ ఎడనెడనేలపైఁగసటుహెచ్చఁగనిట్టిపిసాళ్ళిచేడియల్।
వొడముటఁజేసికాదెజగముచ్చులుపైదలులెంచు, వారినె।
న్నఁడుమదినమ్మరాదనెడినానుడి మేటిలె,నమ్మచెల్లి! యొ।
కఱడనగరేడయివ్వేలఁదిగద్దఱిచెయ్యుమదేడచూడఁగఁ॥ 204

గీ॥ ఇన్నినాళ్ళవో లెనిఁకముందునోయమ్మ। చంటిబిడ్డలకుఱ నంటమా
నకు। నాదమఱదికూరుకంటంగఁదగదమ్మ।యనుచునాడుకోనఁగ
నప్పుడవల॥ 205

చ॥ వలకు లెఱింగి, కోటలదవంత్రులదాఁటి, బవంతిమేడపైఁ।
గలచవుసాలలఁ మమికి, కన్నముదోఁపిడిఁబోతుటేఁగపుఁ।
బొలయఁగఁరానిలోనగరుమ్రుచ్చిలఁజొచ్చుటకొకఱ చేడెపుఁ।
దలఁపఁదరంబె,యే మొయిదితద్దయువింతగనాపఁదోఁచెడిఁ॥ 206

క॥ అందీననఁబోఁణినెఱా। చందముఁగన్గొనఁగనటజగతెగువపఁదా।
నొందిననదసుటకరంబది। పొందనికతగాఁగమదికిఁబోడమెడిమాఱి
యుఁ॥ 207

చ॥ తఱుసలికన్నగాఁడెవఁడొ తప్పకయింతలోనర్పనంతలో।
నెఱిఁగితలార్లు వెంటఁబడ, నెక్కుడఁజిక్కకదూయ, నప్పుడే।
కొఱకయివచ్చుచుండెనో, నొగుల్వడనిక్కొఱమ, దీనిపైనగల్।
కుఱుకుగవైచి పాఱఁగనికొంకక వారలుదెచ్చిరిచ్చెలిన్॥ 208

క॥ ఎఱుఁగమెతలార్లగోహరి। నెఱి, „దొంగలువడినయాఱు నెలల
కుఁగుక్కల్। మొఱిగె"ననిక్కనీలిగి। యుఱికినట్రుచ్చెందుఁబో
యెనోయటమున్నె॥ 209

ఉ॥ ఇంతకువారు తేనిపను పేమఱినన్ దలదీయునంచు, లో।
మంతనమూని, యొక్కతలమాసినదానినిదినిదేర, దా।
వంతఁగలంగి లేనికోలవచ్చెనటంచెదచిక్కనిక్కమున్।
సంతనఁదెల్పనోడిన, వెసన్ దలద్రెవ్వఁగఁబంచె తేఁడునున్॥210

గీ॥ చెవులెకన్నులు తేంద్రకు, ఁజెప్పవిన్న। యదియనిజమనికడగట్ట
కానయుడుమ। రంమఁగదతేంద్రుదొరతనంబవలబిస్త। బ్రుంగు
దురటంద్రుపెద్దలుపుడమినెందు॥ 211

గీ॥ ఇంత కెముక లేనియీనాల్క వేయుతె। అంగులాడునిజమెఱుంగ
ఁగ-గలమె। నీరుపల్ల మెఱుఁగునిజము దేవుఁడెఱుంగు।ననుచుఁబలు
కఁగొందఱందుమఱియు॥ 212

సీ॥ ఎట్టిసే:తకునొడిగట్టెనిచ్చెలిదీని:దునిమినఁగసిదీఱ నెడువారు।
నిజముపొల్లోయిదినిసుఁగుఁజకాడిన దనుమాటయనియాడుకొ
నెడువారు। ఔ నే రెఱుంగుమర న్నెమ్ముఁబు న్నెమ్ము తెలియు వేల్పు
నకంచుఁబలుకువారు। రాజింత దెలియక క్రాల్గంటి పైనిట్టియాఱడి
ఁబెట్టు నేయనెడువారు। నగుచునటఁగ్రిక్కఱిసిమూఁగియరయుప

జలు। గచ్ఛపాదపెచ్చుఁగదలినకరణిసద్దు। హెచ్చుఁదమతమయి
చ్చకువచ్చినట్టు। లాడుకొనుచుండిరప్పుడయ్యతివఁగాంచు॥ 213

చ॥ అరుగుచువీరబాహుఁడును నారెకులుంగుమిగట్టి కాటికాఁ।
పరికడఁబెట్టి, యియ్యెడి నెపంబుననంతిఘురిన్ మొఱంగినె।
త్తురుపసికందు రాకొమరుఁద్రుంచె, దునీఁడదిచేసిదని, సూ।
నరి, తెగటార్పనీకడగొనన్ సెలవిచ్చినఁద్రోయకానతిన్॥ 214

క॥ తొడికొనివచ్చితిమిదిగో। వడిఁద్రెంపుమటంచువీరబాహుఁడువలు
కన్।బడఁతిన్ బోడగనితనప్రేపే। ముడియిల్లాలుగనెఱింగిమనుకొనె
డివెఱన్ 215

గీ॥ సేగిఱాపడికొండొక సేపునకును। సేకరించినమదియుక్కు చిక్కు
ఁబట్టి। కట్టైమటబెట్టిదంపుఁబగ్గంపుఁగట్ల। సలిగగనుచంద్రమతిఁగూ
ర్చిజాలివడుచు॥ 216

సీ॥ చిగురాకు తలిమంబుఁజిన్నబుచ్చెడునీదునును గేలుగవ కెయిప్పె
నపుగంట్లు। నెత్తమ్మిదూండ్లమన్నింపనినీదుమైదండలకాయిట్టిదడ
పుఁగట్లు। పూదుమారంబింతపోలయనోర్వనినీదునంజలకాయిట్టి
యరిదిత్రాళ్ళు। అలరింత మోవఁబేరలయ సీజిగి మేనికాయిట్టికడిఁ
దిపగ్గంపుటురులు। అనయమునవళ్లనైనిండ్లనంటపురిని। గలిమిమె
లఁగెడునీకెయీవెలుచపాటు। కటకటాయిల్లతొలిజన్నిగట్టుత్రా
ఁతఁ। దరమెతప్పింపఁబుడమినెవ్వరికినేని॥ 217

చ॥ అని, యనిఁదీయువాని, ననునారయరేయనివేఁడువాని, ఁజి।
వ్వనుబులునంటువాని, ఁగయివాలిడకేమఱువాని, ఁబ్రోవఁగాఁ।
బనుపడునేను, నేఁడరయఁబైదలి, నందుననాలి, నేతెఱం।
గునఁగొలనాకయిక్కడిఁదికొంతమునన్ దెగటార్తునక్కటా॥ 218

ఉ॥ ఈకొమఁ జంపినన్ గొలయు, నే మొగమోటునఁ జంపకున్ననో।
యాఁకట! నన్ను నేలుధణి యానఁ దొలంగినదోసమౌను, నే।
నీకడఁ జేకొనంగ వెరవెద్దియటంచెదనంతకంతకున్।
వేఁకర మొందికుందు తన పెన్మిటి నచ్చెలి గాంచి యిట్లనున్॥ 219

చ॥ అఱమఱ యేటికింక దొరయానతిఁ ద్రోయక కర్జమూనఁగా।
నుఱవఁగుఁ గాదె, యెందు వినరో, తను నేలెడివాని యానఁ బోఁ।
దొఱఁగుట లెంకకున్ గరము దోసమటంచని వాకొనంగ, మీ।
కెఱుఁగఁగరాని పాడిగల దే వినుపింప, వినుండు వెండియున్॥ 220

ఉ॥ దోసము వాకరానవరు దొడ్డగొనన్ జని రాకొమారునిన్।
మోసన డంచె నిప్పాలువ మ్రుచ్చు, బిగాది, పిసాళి, తాఁగయం।
చీఁసడ మొందితిన్, మనుపి కేటికి, నేఁటికి సామికట్టడన్।
జేసి తెగింపు, మిట్టియెడఁ జెల్మియుఁ జుట్టఱికంబుఁ జూతురే॥ 221

చ॥ అని, వినువీధి వేల్పు లరుదందికనుంగొనఁ దానొకింతయున్।
వెనుబడకర్మిలిన్ దనము పెన్మిటి యంజల వ్రాలి మ్రొక్కి గ్ర।
క్కునఁ దనచీరెఁ జక్కనిడుకొంచట నెత్రుకరళ్ళుగట్టి నె।
క్కొనుపొలిబండ నెక్కి యటఁ గూర్చొని చెల్వునినిల్పి తామదిన్॥ 222

గీ॥ వెలుఁగుమిను జోతిపైఁ జూడ్కి నిలిపి యింకఁ। బుట్టుపుట్టులనినిక్క
పున్ వలంతి। యా హరిశ్చంద్రుఁడే చెల్వుఁడై చెలంగఁ। గనికరింపు
ము నాకుఁ బ్రామినుకుమనికి॥ 223

చ॥ అనిజతనంబుఁ దెంపు వెలయన్, గని యత్తఱి వీరదాసుఁ డం।
దనదలఁ బ్రాపుఁ జేరి మనువారయు వారలఁ, బ్రోవఁగల్గుని।
య్యనువరి కేలు నేఁడు విడనార్పఁగ డంగెడి, నింక నెన్నియా।
కొనలిడు గోరపుం గొలలకున్ ననుబాల్పడఁ జేయనున్నదో! 224

క॥ ఐనన్ వెస నామనుపరి। యానతినడువంగఁ బాడియగు, నా కేలా। ప్రానలుఁ బెఱతలఁపులు.నిటఁ। బూనెదఁగాకింకఁ గర్జమునకనికడఁ
కన్॥ 225

చ॥ వలనుగనిల్చి తానుకయి వాట మెఱింగిగనీబులోనియి।
ట్టలపు మెఱుంగుఁ జాయల బెడంగుఁ గటారి మరీన, ఁదీసి, పే।
రెలుఁగున తేనియానన టనెల్ల రెఱుంగవినంగముష్మలున్।
గలయఁగఁ జాటి,బోటి మెడఁగత్తిగుటిన్ దగనిల్పియూఁకువన్॥226

క॥ వడిఁదీసి కేలు కోలఁదకి।నడిదముఁబై కెత్తి వ్రేయనంకిం।చుడు, నెయ్యె డనుండివచ్చెనో యి। య్యెడ గాఢేయుఁ డెడచొచ్చి యెత్తిన కేలున్
227

గీ॥ పట్టిక్రమ్మరించి పావిహరిశ్చంద్ర। యెట్టి తెంపుఁ జేయఁగట్టికొంటి।వ కటకటిక వాఁడునైననీ బెడిదంపుఁ। బని యొనర్పనిట్లు పాలువడునె!
228

క॥ రక్కసుఁడవుగాకీవొక। నిక్కపుమానిసివె! తలఁప నెలఁతల నిటు లన్। జక్కఁడనినువసిష్ఠుం। డెక్కటఁబనిచెనొకో! యిట్టి వేరా తగవుల్!॥ 229

శా॥ కంటున్ బూని, మరంబునం దెదిరి, బలాక్రాంతా ళపున్ బేర్మిఁబై।
నంటన్ వచ్చు మునీంద్రకుత్తుకల నెత్రాపోవఁగాఁ ద్రావి, యొ।
గ్గంటున్ గాననినీదు పట్టియము, సేగిన్ జెందనిమ్మాడిక్రొవా।
ల్గంటిన్ ద్రుంపఁగనేఁడు పాలువడ నేలా చేసెదీ వీయెడన్॥ 230

క॥ అదిగాకిల్లాలును నెఱ। మొదలున్ బాడిసిరి కోరిక్రముగుతులునా ల్గీఁ। గుదురైయుటన టనింపున్। బొదలించెడు గరితఁగూల్పఁబోలు నెనీకున్!॥ 231

ఉ॥ రాచఱికంబువీడికొని, రట్టడిలాఁతులపెట్టుపోఁతలన్।
వాచరమొప్పఁజిక్కి, వెలిపంనికిబంటయి, ప్రాపుదక్కి, కా।
ణాచిగఁగాటిఁగాచి, ముదినాననెటోవిడి, యంతఁబోకనేఁ।
డాఁచకయిట్టియాడుకొలకక్కటయీవొడిగట్టితేతుదిన్!॥ 232

క॥ తనయాలిఁజంపిపదఁపడిఁ, గనఁగలిగినమేలుమేలె, గరితకుఁగాదా।
వినువాఁకదాల్పుదక్షుని। నణఁచెను, నీకున్న తెలివియతనికిలేదే॥ 233

గీ॥ ఆలిఁదొఱఁగినపదఁపడినందఁగలుగు। నేలుబడియేలసిరులేల నేల
యేల। ఆలుగలిగినఁగాదెపెంపలవునెలవుఁ। గలిమిబలిమియుఁజె
లిమియుఁగలుగుటెల్ల 234

మ॥ తొలినామాటఁదొలంగి, రాచపదవిన్ దూలన్ జనన్ బుచ్చి, ఉ
వ్వలపాలైపడికానలన్ దిరిగి, నీవాల్గంటిఁబోనమ్మి. యీ।
యెలకంమున్ విడిరిత్తఁజంపుకొని. యిందీమాలనిన్ గొల్చి, పీ।
స్గలకాఁపైకుదకిన్నిచాలకువిదన్ గూలార్పఁబాలైతివా!॥ 235

ఉ॥ ఇంతటికైననాదుపలుకించుకనీవిపుడాలకించి, యి।
య్యంతివలంతి, యేదొసఁగునేనినెఱుంగనిక్రొత్తడిన్, విశా।
పంతపుఁబూనిలిఁజంపకుము, పట్టియముంచుగనీబునన్, జగా।
మంతుననీదుతొంటినెఱిమన్నెఱికంబిదెయిత్తునావుడున్॥ 236

చ॥ పకపకనవ్వియొంతబిసిబాగరి, యాఁ!దగవాడితీరలిం।
తకుమునుపిట్టినాయములుతద్దయుమీకడనెన్నివింటి, నం।
దొకటిగదాతలంపనిదియున్, మఱియేటికిఁగ్రొత్తగాఁగనా।
కిఁకనెఱిఁగించుటిందువినుఁడీకలపోఁడిమినేఁడుచెప్పెదన్॥ 237

క॥ మునుమీయప్పనకీమా। లనికమ్ముడువోవుపట్టులనునేఁడాఁజె। ప్పి
నకర్జమేదియైరన్। బనివినియొనరింపఁబ్రతినఁబలికితివినరే॥ 238

క॥ కావునఁబలికినచొప్పున। నేవేనుదీయకయచేయు టేయదినాకున్।
దేవలపుఁబాడియానిఁక। వావిరినాతోడమీకు వావాదేలా॥ 239

మ॥ ఒఱకంబైన, ఁగోలంబుగోల్పడిన, గోడువ్యోష్టునన్ మూఁడినన్।
జెఱయైనన్, జగమట్టైగెంటువడినన్, జేడ్పాటుమైగాములే।
త్తైఱఁదార్కొన్న. దొసంగుఁజావొదవిబిడ్డన్ మాలినన్, బేరుఁబెం।
పుఱిదిన్ రానియసంబుఁబోని, పలుకో హాబాతప్ప నేనెంతకున్॥
240

ఉ॥ పటికినింకమీకుఁబనికెక్కఁ నియ్యానుడులిట్టిపట్లమీ।
బోఁటులునిల్వఁగాఁజనదు. పొందు. చెయిన్ విడువుండటంచు మో।
మోటమువీడి ఈఁడనుడు, మోనపుఁబెద్దదొలంగియారన।
స్టొటనుబుట్టిగూలెననింతకునానుడిరిత్తవోయెఁగా!॥ 241

గీ॥ అనుమహాన్నడియటనుండనంతఁగడఁకఁ। జంద్రమతితలఁదెగవ్రే
యఁజాఁచి కేలు। వడిహరిశ్చంద్రుఁడు మెఱుంగుటడిద మెత్తి। వ్రే
యఁగమకింపనంతలో వెన్నుఁడపుడు॥ 242

సీ॥ ఇదిగదాతటిమెట్టి యిడుమ నేనినొకింత వాతప్పువోరయనివానిఁ
బ్రోవ। ఇదిగదాతరుణంబుమదిఁబెన్మిటియవేల్పుగా నెంచిచెన్నా
రుగరితఁగావ। ఇదిగదా మెడరెట్టి యుదిలనేన్ దను బాయకోలిన
మ్మినడింగరీలనేల। ఇదిగదాపదనుపన్నిద మూని వైశగొల్పగా థే
యుఁడిడుకనుకట్టుఁదెలుప। ఇదిగదాముజ్జగంబులనేమబిరుదు। లాం
నికకఱటికముఁబాడిఁగానుపింప। ఁగలుగునదననియాపాలకడలి
నెడలి। వడిహుటాహుటినడలవెల్వడియెనపుడు॥ 243

మ॥ సిరికిన్ జెప్పఁడు, చిందమున్ గనఁడు, వాసిన్ జుట్టువాలుంగొనం
డరయండొద్దబలంగమున్, గరుడిడాయన్ జీరఁడొక్కఁతయేఁ,।

గురులన్ దీర్చుకొనందు, సాల్వాడలఁ గీల్కొల్పందు, కేల్సాఁచుచోం।
చరితన్ జంద్రమతిం ద్రిశంకుచొ అనొయ్యన్ బ్రోవవిచ్చేయుచో॥ 244

ఉ॥ వెన్నుని వెంట, లచ్చిసిరి వెంటవటారు బలంగమాపయిన్।
బ్రన్ననఁ బకిరి- ఈఁడు, నటవానిపయిన్ సుడివాలు నాబడిన్।
గ్రన్ననఁ జిందమున్ మొదలుగాఁ గలయత్తెలిదీవిపాళ్లెమే।
పన్నినని వ్వెఁ అన్ వెడలివచ్చెను వచ్చినఁ జూచి గుంపులై॥ 245

చ॥ నలువయు మిత్తిగొంగ తొలినాడికమన్నెయునీటి కాన్పుసోఁ।
కులమెకిమీఁదునున్ మొసలిగుజ్జుపు జేజెయు, జింకరౌతునున్।
గలుములబచ్చునున్ మొదలుగాఁ గలముప్పదిమూఁడుకోట్ల వే।
ల్పులుగనియిట్టులెచ్చటికిఁ బోయెదు వెన్నుఁడటంచుఁదారునున్॥ 246

చ॥ వెనుబడఁగా వసిష్ఠుఁడును ష్ణుఁడుఁ గశ్యపుఁడత్రిగౌతముం।
డును జమదగ్నియున్ గపిలుఁడున్ వరతంతువు గార్గిగాలవుం।
డును తృణబిందుడున్ భరతుఁడున్ బకదాల్భ్యుఁడు శక్తి నారదుం।
డును చ్యవనుండునున్ వొలినుడుల్ నెఱిఁబాడుచు వెంటనంటఁగన్ 247

సీ॥ వెన్నంటి తనకల్మి వెలఁదిగా వించెడునను వుకొల్వింతయు నరయఁడ
పుడు। తమ్ముఁ డిచనెనంచుఁ దత్తఱంబున వచ్చు గరుడి కైదువలను
గాంచఁడపుడు। కళవళంబున మూఁగి కదలి తారెడు వేల్పుఁగము
పొక్కింతయు దండఁగానఁ డపుడు। తడఁబాటు మైఁ దొంటినుడులఁ బా
డుచు వెంటఁ బరుగిడు తమ్ములఁ బలుకఁడపుడు। తనర దనుసమ్మినిజ
మూనిమనెడి వారి। సిలుగుఁ బాపఁగఁ దనకెంత తలఁపుగలదొ। కా
నిపంటింపక కరిఁ అగలిగియపుడు। క్రచ్చు అను తెప్పపాటున వచ్చె
వచ్చి॥ 248

గీ॥ ఇందుకేల్దోయిఁబోలిబండనుండిచంద్ర। మతిఁదోలంగించియాడద
ఒమఱియునొండు। కేలుదోయిహరిశ్చంద్రువాలునుడిపి। తనమ
నెఱరూపునను మ్రోలఁదనరఁబోలిచి॥ 249

గీ॥ సైఁచుమెచ్చితిని నుహరిశ్చంద్రనీవు। నిజమునీ రేడుజగము లనిలిపి
తింక। నిన్నుఁబోలినరాచమన్నియలుగలరె। యనుచుఁగడకంటిచూ
పుజాలొఱనఁగఁగాంచి॥ 250

క॥ లలిడాయఁదీసికడుగా। దిలిమైమైనిముర నెలమిఁదెలిపిఁ గనిమై।
పులకలు వొలయఁగ ఱేఁడా। కలుముల చెలిమగని కెఱఁగికడు వే
డ్కఱ మెయిఁ॥ 251

సీ॥ పెకేఱంగ్లుతబుసుమైఁబేర్చువిన్నాణంపు దంటలకందని దంటవీ
వు।పొనరునీజగములఁబుట్టింప రెట్టింపగిట్టింపఁగాఁగలదిట్టవీవు। త
ఱిఁబేర నెడమునఁదఱుఁగ కెయ్యెడనిండియును నెద్దియునునంటకుం
దువీవు। ప్రాఁబలుకొఱ కొనల నేర్పడరోయఁగాఁగల్గువఱలు జగా జే
జెగఱువవీవు॥ జగములకుఁదొంటితాతవుజంటవీవు। క్రాలునన్నిం
టిప్రాపవుకాపవీవు। తోఁచుకనుకట్టుపాదవుతోదవీవు। వెలితిలే
కుండనిండినవెలుఁగవీవు॥ 252

సీ॥ గొనములందియు నందకెనసి వాకొనరాని నలువుమై వెలయువి
న్నాణమీవు। జగమంటియంటకజగమువైయదిగాక యన్నింటిలో
వెలినలరుదీవు। ఇట్టిగట్టినటంచు నెడఁదనోటఁదలంప నెన్నంగరా
నిపేరెఱుకవీవు। పనిరూపు పేళ్ళందియును లేక కొలఁదికందక నిండి
యున్నపెందలఁపవీవు। అలఁతికలఁతివివలఁతికివలఁతివీవు। ఉనికి
కెఱుకకు నెలమికిమనికివీవు। డంబుజగమంతటికినిగతంబవీవు। స
డలునీగారడమ్ముమించుసత్తవీవు॥ 253

సీ॥ పదెనూయిదొరవు లేర్పడియునునందలినలరునీరొకకోటి నైనకర
ణి। దివెపంజులారతిదివ్వెటీలొప్పియునటజోతి యొకకోటినైనక
రణి। కడియంబుతీఁగెరాగడిబిళ్లలొప్పియునటఁబైఁడియొకకోటి
నైనకరణి। గురిగదుత్తపరంట్లునరయవేత్వేఅయ్యునందుమన్నొ
కకోటినైనకరణి। తనరనిమ్మను, వెండియద్దానిమీఁదఁ। బరఁగునెల
వరియును, వానిపైనఁబొలిచి। వఱలుతొంబదియాఱవవాఁడు, వే
లు। వేలునైయుండియును, నంతవెలయుదీవు॥ 254

శా॥ ఆనీవిప్పుడుమమ్ముఁబ్రోవఁగనిప్రాయందమ్మునెఁజుట్టువా।
జ్ఞానాచిందములొప్పఁగా, దొలసిపేర్లన్ దాల్చి, మెమ్మెలుచె।
ల్వానన్ బంగరుసేలయున్, మొసలివాయుంట్లోలిఁగీలొల్పి, వి।
న్నాణెంపున్ సిరితోడవచ్చితిటకున్, మాపూన్కినీడేర్పఁగన్॥255

క॥ అని తెలివికలిమి, వేడుక।కనునీర్వెల్లువలుగట్టఁగాఁజాఁగిలి, బ।త్తిని
మ్రొక్కి, నిలువ, నాలోఁ।గనిక్రొత్తడిచంద్రమతి, నిగారపుటెలమిన్ 256

గీ॥ వెలయఁదా।మొకిల, యోవేల్పువేల్ప, నాదు। నగడువో, వెండి
తలిదండ్రులలరఁ, గాశి। మనిఁగినకొమారురాచూలిమనుపుమను
డు। తోనెయటవాఁడునిటలోహితుఁడనుమనిరి॥ 257

ఉ॥ అప్పుడులచ్చి, చంద్రమతినారసిక్రొత్తడిబంతిలోజగా।
మెప్పునుగన్నదానవుసుమీ. యగడాను నె? నిన్ను, గాధిరా।
నెప్పరిచూలినీమగనినికలమెఱుంగఁదలంచి, లేనిపెం।
ద్రిప్పులఁబెట్టిమోటువడె, నీనెఱయాలువుఁజేసిపైదలీ॥ 258

ఉ॥ ఎంతయువన్నెవాసినెనయించితివీవని తెల్ప, నంతలో।
వింతగఁగాశితేఁడుతనబిడ్డమనన్ గనుగొంచునివ్వెఱన్।

సంతసమంది, మందివలనన్ సిరిప్రోడవలంతిరాకచో।
ప్పంతయెఱింగి, తానుఁదనయర్థిలిదేవెరియున్ బరాబరిన్ 259

గీ॥ వెడలివెన్నునిపాడగాన్పుఁబడయవచ్చి। మ్రొక్కి, తమకూర్మిపట్టిని
మ్రొక్కఁజేసి। యొదిఁగినిలువ, హరిశ్చంద్రుఁడువిదతోడఁ। దె
చ్చిలోహితుమ్రొక్కించి తేరినిలిచె॥ 260

క॥ అత్తఱినవ్యోడఁదనకున్। హత్తినజాపాటొకింతయడఁగినమది
లో। నత్తరమున్ దత్తరమున్। గుత్తగొనన్ గాధిచూలిగోల్పడిపూ
నిక్కన్॥ 261

ఉ॥ ఏటికివేల్పుఱేనికడకేగితి, నేగితిఁబో, యతండునం।
దేటికినిక్కువంబుపలుకెత్తెనొ, యెత్తెనుబో, వసిష్ఠుఁడం।
దేటికివీనినెక్కువగనెంచెనొ, యెంచెనుబో, యెఱుంగకే।
నేటికినామికన్ బ్రతిననెన్నితిఁగల్లరివీనిఁజేయఁగన్॥ 262

చ॥ మునుపొకఱేఁడనయ్యు, నుడివోకగడించినయత్తబంపుబ।
ల్మిసిఁగద, యెన్నికన్ నలువమించిచెలంగితి, నంతఁబోకతా।
నొనరిచినట్టివానికరుదొప్పఁగమాఱొనరింపఁగల్గి, పెం।
పనయముఁదేజిబన్నురుసిమైయసమొందితిముజ్జగంబులన్॥ 263

గీ॥ ఇంతటికిఁదలంప, నీతండునిక్కంబుఁ। బలుకకున్న నేమి, పలికెనే
మి,। దారినున్నపెంటఁదలమీఁదవైచుకొ। న్నట్టువట్టిగొడవఁగట్టి
కొంటి॥ 264

ఉ॥ ఏమిదివింత! తొల్తఁగలయీసుగొనంబులనెల్లఁబాసి, యెం।
తేమదిదిట్టమూని, తబమెక్కుడొనర్చి, వితావితాతలం।
పేమటి, నేఁటికొక్కపనికెక్కనిమాటకుఁబూనిబేలనై।
యేమటి, యేల, చెట్టలకునిట్లొడిగట్టి, నయంబుదూలితిన్!॥ 265

క॥ అనయము నెఱుఁగుదువలు నే। ''వినఁ బెద్దలతోడ వాదుఁ బెతరుల హిం
సన్''। బనుపడదనిరిది యెఱిఁగియుఁ। బనిమాలి వసిష్ఠుతోడఁ బద
రితి నేలా!॥ 266

సీ॥ ఒకనాఁడు వీనితండ్రికిఁ ద్రిశంకునకుఁగాఁ, దలఁకి వసిష్ఠుచేఁ దబము
చెడితి। ఒక తేపఁ దొల్లి మేనకఁ డాసి వలపింపఁ, దగులంబు మైఁ జిక్కి
తబము చెడితి। ఒకమాఱు వేల్పుఱేఁ డోజఁ బంపిన రంభఁ దగఱాయి
వడఁ దిట్టి తబము చెడితి। ఒకతూరి మున్ను కాటకమున గొద మేను న
రికొనఁ బోల మెక్కి తబము చెడితి॥ నరవి నిన్నియుఁ దెలిసియుఁ ''జదు
వ వేయి। నున్న మది పోయె'' ననఁ దబం బెన్ను వెరవు। నిచ్చగొనక వసి
ష్ఠుతో మచ్చరించి। క్రుంగిలఁగ లేని వెతఁ దెచ్చుకొంటి మగుడ॥ 267

క॥ తడవుల నడియల మడువుల। నడవుల నిడుముల గడించినట్టి తబంబుల్
బొడవడఁగ దారవోయఁగ। గడగండ్లిటఁ దాపరించెఁగా! నాకక
టా!॥ 268

ఉ॥ ఇంతటికైన దేమి, మును పేనును ఱేఁడను, వీఁడు ఱేఁడు, నా।
కెంతయు వేడ్క గాదె యితఁ డిట్లు నిజంబు, బతంబుఁ బట్టి తా।
నెంతటి వంతలన్ గలఁగ కే నెలకొల్పుట, దీనరాకొలం।
బంతటి కెంతొ వన్నె నిడె, నట్టిఁడు మన్ననగంట యొప్పదే॥ 269

క॥ అని మది మనికి తమును విడి। మునువల తెఱగంటి ఱేని మ్రోలను దా
నా। డిన పగిది, బాస చెల్లిం। పను మును బడి, తబుసులొదుఁగ బలిత
వు వేడ్కన్॥ 270

గీ॥ వచ్చి యన్న హరిశ్చంద్ర మెచ్చి నాఁడ। నిక్క మీ రేడు జగముల నిలిపి
తీవు। నిన్నుఁ బోలిన రాచమన్నియలు గలరె। యంచుఁ గూరిమిఁ దాఁ
గాఁగలించి మఱియు॥ 271

క॥ ఈవింతదనుకఁ బొందిన। యావంతలకెల్లయేనయరయంగగతం।
బేవాక్రుచ్చెదనదివిను। మీవేల్పులుఁడబుసులందఱుఁగఁగనిచ 272
టన్

ఉ॥ మున్నొకనాఁడు నేనుమినుప్రోలికి నేగఁగ, వేల్పురాయఁడం।
దున్నతబంపుఱేండ్రఁగనియోలినిజంబువలంతియెవ్వఁడం।
చున్నయమొప్పఁదెల్పుఁడన, ఁజూచివసిష్ఠుఁడునిన్నుఁజెప్ప, నే।
నన్నుడిద్రోచికల్లరియయంచునినున్ గడుదూఱిపలికితిన్॥ 273

క॥ అంతటమాకిరువురకున్। గాంతాళముమచ్చరంబుగడలుకొనన్
వా।దెంతయుఁబెరిగినఁజివరకుఁ। బంతంబులువడెనుబాసవాల్దొర 274
లరయన్॥

ఉ॥ అందుననీవునాయిడినయగ్గలపుంగడగండ్లకెల్లనో।
జందయివాఱఁజిక్కియు, నిజంబుఁదొఱంగకనిల్తువేని, నీ।
కందఱుమెచ్చ, నాతబమునందఱపాలునొసంగి, మింటిప్రోల్ ।
పెందొరగద్దెపైఁదడవుబెట్టెదనంచటబాసచేసితిన్॥ 275

సీ॥ దాననిన్నినుమాడఁగానెలగను వేఁడి, యవల నేల్బడిఁబాపి, యప్పు
మోపి। కానపాలొనరించి, క్రొల్గంటినమ్మించి, కాలకౌశికునింటఁగా
సిపఱచి। నిన్నునమ్ముడువెట్టినిద్రపాల్పడఁజేసి, వీరబాహునియొద్ద
వెతలఁగుడిపి।నీబిడ్డఁజంపించి, నెలఁతరట్టందఁగఁగాశిరాజుకొమా
రుగంతుగొలిపి॥ సిలుగులొందించుపూనిక, నాచేతఁజేయఁ। గ
లుగువెరవులనన్నినేఁగొలిపినాఁడ,ఁ। గానియవినీమనికికింపుఁగ
లిమిబలిమి। నంచెలంచెలుగనుబటాపంచెలయ్యె॥ 276

చ॥ గొడవలుపెట్టనాయడిగికోలున, నిన్వొలఁగొన్నవీరబా।
హుఁడువెలివాఁడుగాఁడు, నిజమొప్పఁగఁబ్రొద్దుకొమారుఁడింక
ఁగ్రొ।

త్తడియగు నీపడంతి వెతఁ దార్పఁగఁ బాని సెరాలుగా వెలన్।
బడసిన కాలకౌశికుఁడు పాఱుఁడు గాఁడదె చాయ పట్టిచూ॥ 277

సీ॥ ఇది మసనంబు గా దెల్లకోర్కులు పండవలనైన జన్నంపు వాడ గాని।
ఇవి యెమ్ము తెవలుగా వేపు తేజు ననివ్వాటిలఁ జేయు వేల్మికట్టియలు
గాని। ఇది పునఃక నెనడు గాదిందు వేల్పఁగఁ గిత్తిఁ బోయఁగాఁ గూ
ర్చిన నేయి గాని। ఇవి వెంట్రుకలు గావు తవఁ జకర్తటి నొనర్పఁ బూన
రఁ జేర్చి తెల్లుపోఁపుఁ గాని॥ ఇవ్వికలయఁ జూడు మేవంపుఁ బీనుం
గుఁ। బఱులు గావు వేల్మి పసులు గాని। మఱియు నివ్వి గావు కొంలవిద
య్యములు, ప్రాఁ। బలుకుఁ బలుకు నొజ్జబంతి గాని॥ 278

ఉ॥ కావున నాయొనర్చు కనుకట్టిది, యింకఁ గలంకుఁ బాసి నే।
నా, వినువీట నీకొసఁగ నాడిన కైవడి దారవోసెదన్।
బ్రావుగ నాతబంబుఁ జెయి పట్టుము, నీదగు మేటి పట్టమున్।
జేవను గట్టుకొమ్మిచట జేజె లెఱుంగఁగ నంగనర్మిలిన్॥ 279

చ॥ తడవిట నాల్గుసంద్రములు దాఁకఁ జెలంగెడి నేల నేలు పే।
రోడయఁడవైకరంబు ఱెదియున్ నెఱిపాడియు నిజ్జగంబునన్।
గడుకొని నుండుమంతటఁ దగన్ బదునాలుగు మన్వులైన దాఁ।
కెడపక నిన్ను మిన్గొటిక యేలిక గాసరి గద్దె నిల్పెదన్॥ 280

క॥ అనుడు హరిశ్చంద్రుఁడు గనుఁ। గొని, యోజడదారి, నీదు కూరిమిఁ
గాదే। పను గొన నేనొక నిజమరి। గను వెలసితి, వన్నె వాసిఁ గాంచి
తిఁ బుడమిన్॥ 281

ఉ॥ ఎంతటి మేలొ నాకు నెనయించితి వింతకుఁ బెక్కు వేలయేం।
డ్లెంతయు నిల్కడన్ గడఁగి, యేర్చెడు వేసవి సావి వానలన్।
వంతలఁ దోఁగి, దప్పిఁ బసి వాడి, తబంబొనరించు జోగి రా।
బంతికి నేనిఁగన్నడని వాఁడిటఁ దోఁచెను నీకతంబునన్॥ 282

ఉ॥ ఇట్టియవారిపున్నెమున నేచెడునాకుఁగలంపు లేల, నా।
పట్టినతొంటిబాగములుపండె, నిఁకేటికినీతబంబు, నీ।
పట్టము, మింటిప్రోల్మనికిపట్టును, నామదిఁబాయకీజగా।
దిట్టని వెన్నునిన్ గొలిచి తేఱొఁకనుటొక్కటెయేను గోరెదన్॥283
మ॥ అనినన్ జిర్నగవొప్ప వెన్నుఁడను, ఈఁడా, నేఁడుఁ గాధేయుపం।
పును గావింపు, పదంపడిన్ బదవిపెంపున్ గల్గఁగా, నిన్ననీ।
ననఁబోణిన్ గడుగారవంపుఁబెరిమన్ నామనికిన్ జేర్తు, నం।
దనుకన్ నీవిటఁదొంటియట్లకలిమిన్ దైవాఱుచున్నన్ వెసన్॥284
మ॥ పిని, గాధేయుఁడు, వేడుకమైనచటమువ్వేల్పుల్ నిరాబార్లుదీ।
వనలీ, నచ్చరలెల్లపైవిరులుగుప్పన్, వేహరిశ్చంద్రుఁగూ।
ర్చి నెఱిన్ నికరమునిల్పితీవనుచు వాసిన్ బేర్మి నగ్గించితాఁ।
దనపున్నెంపుఁదబంపుసామొసఁగియంతన్ బూనిక న్నెగ్గింపఁగన్
285
సీ॥ అప్పుడు వేల్పుతేఁడటకుఁబొన్నసఁటులమినువాఁక నీరుఁదేఁబనిచి
యొరిమఁ।జంద్రమతిన్ హరిశ్చంద్రులోహితుఁదావినలుగులొంద
నమర్చిజలకమార్చి। పసనిపసిండి దుప్పటములఁగట్టించి చెన్నుమే
ల్నగలఁగ్రైసేయఁజేసి। నెలత్రాలబెడఁగుఁదిన్నియనొండుగావిం
చివేలుపుగట్టుతోవియ్యమందు॥ వేయివిన్నానికముల పెన్వోలుఁగు
మీఱు। నుదిరిసింగంపుగద్దియనునిచిప్రొద్దు। వంగసపుటొజ్జనువసి
ష్ఠుఁబజ్జఁబలిచి। యెడఁపకిఁకమీఁదిచెయ్వునడుపుమనుడు॥ 286
చ॥ అలగులుసోనవైకుఱియు, నచ్చరలెల్లరుగొండ్లిసల్ప, వీ।
ఱెలపయి వేల్పుగాణలొక నేర్పునఁబాడఁగ, బేర్లుమ్రోయ, ఁజే।
ఱెలుఁగునఁదొంటిమినుకులురహిన్ జడదారులువలుక, నప్పుడ।
బ్బలియుమెడంద నెన్నుదుటఁబట్టియఁగట్టెవసిష్ఠుఁడర్మిలిన్॥ 287

క॥ వెన్నుఁడు,నల్వయు, గుబ్బలి। కన్నియ చెల్వుఁడును, రసులిఁకం
గల వేల్పుల్,। ప్రన్ననిదీవనలిచ్చుచుఁ। జెన్నారన్ జల్లిరపుడు సే
సలు నెలమిన్॥ 238

గీ॥ వెల్లిగుండంబులఁగరంబు వెలుఁగుజోతు। లఱిమివలకడగామించి
తుఱఁగలించె। జగమదెంతయుఁజల్లనై సంతసిల్లఁ। గన్నవలితావి తె
మ్మెరల్ గలయవీచె॥ 289

గీ॥ ఓగిరపుబంతులును, బైఁడి తేగములును,। వలిపరెంటంపుఁబెట్టులు,
వలపుగోలుపు। మేలుకలపంపుఁబూఁతలు, ఁబూలముడుఁపు। లు
ను, బదంపడివీడెముల్ దనరెనచట॥ 290

ఉ॥ అప్పుడు తేనెఁబాలఁ ఱడలియల్లుఁడయోధ్యకు నేగితప్పకీ।
వెప్పటియట్లబల్మిసిరి నేల్బడినిక్కపుఁబాడినుండుమం।
చొప్పుగఁజెప్పివీడ్కొలిపి యొయ్యనలచ్చియుఁదానుఁబక్కరా।
నెప్పరిపైన నెక్కికొని నెట్టనఁదాఁదెలిదీవిఁజేరినన్॥ 291

క॥ కడమ తెఱఁగంట్లురుసులటు। విడితమతమ నెలవులకును వెడలుడుం,
వాలో। వడినారదుండయోధ్యకుఁ। గడఁకన్ జనిసత్యకీర్తిఁ గాంచి
యతనితోన్॥ 292

గీ॥ అలిహరిశ్చంద్రునిక్కంపుఁగలిమి, నతని। రాకయును దెల్పఁబ్రెగ్గ
డరహిఁజెలంగి। వీటనెల్లరునాసుద్దివినఁగఁ జాటఁ। బంచుటయు
వేడ్కనుప్పొంగి పజలెఱంగి॥ 293

సీ॥ కపురంపుటనఁటికంబంబులముంగిళ్లఁగన్నులపండువు గాఁగనిలిపి।
దట్టంబుగా నెల్లపట్టుల నెత్తావిపదనీననగరు ధూపములు పెట్టి। తెలి
ముత్తియపుజాలరులమీఱుపచ్చతాగమిదోరణముల మేల్కట్లఁగూర్చి,
పలుచోట్లఁగురువేళ్లపందిళ్ల నెలకొల్పి తళుకునున్నారిత్త చిత్తరువులు

ఆ॥ నిగనిగనెలంగఁబన్నీటజగితెలలికి। అరిదిజవ్వాదిచేఁగలయం
పిఁజల్లి। యాణిపూసలఁబ్రముగ్గులనమరఁదీర్చి। చెలువునిండారవీడు
గైసేయుటయును॥ 294

క॥ దొరలున్ బ్రెగ్గడలున్ దీ। ర్వరులున్ జెలులున్ బడాళ్ళు బందుగు
లున్ గై। సరులున్ గిక్కఱులు గాణలు। నరుదేరన్ సత్యకీర్తియప్పుడు
వేడ్కన్॥ 295

చ॥ అరదము లేనుఁగుల్, గుదిరలందలముల్, నడజోదు పౌజులున్,।
గర మొలయంగఁ దా నెదురుగాఁ జని, వచ్చు త్రిశంకుచూలికిన్।
దిరముగ మ్రొక్కి యంతఁ దన తెచ్చిన మేలరదంబు పైనన।
య్యరుసుఁ గొమారుఁ జంద్రమతి నర్మిలిఁ గూర్చొనఁ జేసి తానటన్॥
296

చ॥ చనవొకయింతయుఁ బడసి సంతన వెన్బడి, గాధిపట్టిప।
న్పునఁ దొలుతొల్త నేవమునఁ బ్రోలెడఁ బాసిన నాఁటినుండి తేఁ।
డనయముఁ బడ్డపాట్లు, మఱియా పయి నేరికిఁ గల్గనట్టి వె।
న్నని పొడగాన్పు సుద్దిమదినూలొఱనఁగా విని సంతసించుచున్॥
297

మ॥ జగముల్ మార్పఁదబంపుబల్మిగలవిశ్వామిత్రుపంతంబునా।
లఁగనిక్కట్టులఁ బ్రాలియున్, నిజము నేలన్ గ్రాలనెక్కొల్పి, జా।
నుగఁ బేరెన్నిక మీఱి, యేరికిని గన్గోరానియవ్వేన్నునిం।
పుగ రాఁగాంచితివట్టి నిన్గనఁగ మాపున్నెంబ దెంతొ కదా॥ 298

క॥ అనుచా యావంటెంబుల। వణితంబులఁ గోటికయేఁటువలఁ గలసజ
మే। శ్లనయముఁ బ్రెగ్గడ దెలుపన్। వినుచు హరిశ్చంద్రుఁడపుడు వేఁ
జనుదేరన్॥ 299

చ॥ ఎడనెడఁగల్గుమన్నియలు, నేలికలుఁ గామఱిమాఁడెపుందొరల్ ।
కడువడివచ్చిమ్రొక్కి పొడగానుపుమన్ననలంది పెక్కుపో।
వడములొసంగి వెంటఁగొలువన్ జదలంబులతోఁ గరంబు వే।
న్బడఁగనయోధ్యఁ దాఁ దఱిసెఁ బట్టమునన్ బజలప్డువేడ్కమై॥ 300

సీ॥ ఎన్నాళ్ల కెన్నాళ్ల కీమనరాయేఁ గన్నులపండువుగాఁ గఁ గనుట।
ఎట్టిదెప్పరముల నేని నీమనరేఁడు మాటదప్పఁడుక దామఱచివైన।
ఇల్లాలనంగఁ నీయింతిగాకిఁక నేరిఁ జెప్ప నొప్పుజగాన మెప్పువడయ
కలిమి లేములనుబ్బుఁ గలఁకలందకకంటె యెట్లు తాఁ జెల్వాని నెడయ
కుండె' ఈనిసుంగేదివెన్నుని యొలమిచూడిఁకు। నెసఁగిమనెనఁట
యింతటికితనినికకు। మీవెలంచుకయీలువుగా వెకతము। లనుచు
గొనియాడఁ బ్రోల్సొచ్చియంతయేఁడు॥ 301

సీ॥ చొపరుల్ గుమిమీఱిసందడింపఁగ, మ్రోలఁగైవారములుగ్రిక్కు
గములొనర్ప। ఁబలువాయిడములు గ్రందిలగాణలాలతి వీనులకిం
పగువిందుఁగూర్ప। వెలఁదులుసీవిరుల్ వీవ, మేడలనుండివ్రైదు
వల్ సేసలునలరిచల్ల। లలికెంపుటారతుల్ చెలులునివాళింప, వ
డివేగరులుబరాబరులు సేయ। వఱలఁ బాఱులుగూడిదీవనలొసం
గఁ। నెల్లరొక్కటజేజేలునిడఁగనగరు। నింపుమైఁ జొచ్చిపసిఁడి
సింగంపుగద్దెఁ। గలిమిమైఁ బేరోలగమునసుండె॥ 302

సీ॥ నిజముఁ బాడిజగాననిండారనెఱయంగ, మగలెవేల్పులుగాఁగమ
నఁగఁ జెలులు। వడిదప్పకదనున వానలుగురియంగ, మెండుగాఁ
బంటలుపండుచుండ। పసులయం జెల్లడఁ బాఁడి పెంపారంగ, హ్రో
ళి నెమ్మదిమందియలరనొరిమ। తెఱఁగెన్నఁబుడమిపైఁ దెఱఁగంటి
జగమిదిసుమియంచు వేల్పులుసూచిపొగడఁ॥ గలిమిబలిమియుఁ జె

లిమియు నెలమిమీఱ। సంతుమంతును నెంతేఁగొఱంతలేక। పుడమి
నంతయుఁ దేజునఁగడిమిఁ బెనుఁ। వేలయేండ్లుహరిశ్చంద్రుఁడేలు
చుండె॥ 303

మ॥ అని, తొల్ప్రాఁతనుడిన్ గరంబెసఁగియింపౌ నాహరిశ్చంద్రుతే।
నినెఱానుద్ది, మృకండుచూలి పెరిమెన్ నేర్పొప్పఁగాఁబ్రొద్దుమ।
న్మనికిన్ జెప్పినమాడ్కి, గబ్బమెనయన్ నానేర్చునట్లచ్చపున్।
దెనుఁగున్ మాటలఁగూర్చినీకొసఁగితిన్, వెన్నుండ! నన్ బ్రోవవే॥ 304

క॥ ఎవ్వరుదీనిన్ వ్రాసిన। నెవ్వరుచదివినను విన్న నెవుఁడుఁగలిమిన్।
నివ్వటిలసంతుమంతున్। ద్రెవ్వని మనుగడనుదడవు దేరుమ రెల
మిన్॥ 305

సీ॥ కబ్బమియ్యది వ్రాయఁగాఁగొంత. నొకనాఁడుకలలోనఁబుదియ
బొట్టులు వెలుంగఁ। గావివల్వలు దాల్చి కాళ్లఁ బావలు మెట్టినసుఁబ్రో
చునుడయవర్ణనఁ గనొకఁ। యరిదిమానిసినాకునగుపడనేఁ మ్రొక్క
ఁదఱిసి తానన్గొట్టఁదలఁకియేను। అటఁగొలంకువ క్రేవ నలరుదగ్గడ
మొకండరసిడాఁగినఁదానునరుగుదెంచి॥ అరితి నాచేతియీకబ్బ
మందియలరి। యొరినీచేతఁబొత్తమిఁకొండుమంతు। పరఁగఁజే
యుంపవలెనంచుఁ బైనివలువ। కొంతనాకిచ్చిమఱఁగె, ఁదలంతు
నతని॥ 306

సీ॥ వెలయఁగ్రీస్తువుపుట్టి వేయు నెన్మిదినూటతొంబదాఱవ యేటితోడ
నడిచి,। క్రౌలెడుకలినాల్గువేలతొమ్మిదినూటతొంబదాఱవయేటిదొ
రసియపుడు। పరఁగుమన్మథపుష్యబహుళత్రయోదశి, నింగ్లీషుదొ
రతనంబెలయుచుండ। సరవివిక్టోరియాచక్రవర్తినియేలుబడి, ము
న్నుపెద్దనభట్టుమూర్తి॥ రామభద్రుఁడులోనగుప్రభలుకయితి। గ

ఱువలకు నెల్ల నెలవయి క్రాలుకృష్ణ | దేవరాయల పెనుగొండ దీనిఁ
బూని | వ్రాసితిఁ దెలుంగుబాస నేర్పరులు మెచ్చ॥ 307

క॥ ఎందాఁకఁ బ్రొద్దుజాబిలు | లెందాఁకఁ బ్రాఁతమినుకు లెందాఁక
జగం | బెందాఁకఁ జుక్కలుండునొ | యందాఁకీకబ్బ మెందు నల
రున్ గాతన్॥ 308

క॥ కలిగిన యొప్పులఁ గడవిడి | కలగని తప్పులను రోయఁగను కఱుల
చే | తులనీ కబ్బం బెన్నఁడు | మెలఁగమి కల వేల్పు వేల్పు మేటిన్ గొ
లుతున్॥ 309

—:0:—

॥ గొనయంపున్ బిగిమీటునన్ బయిపయిన్ గోలల్ వడిన్ బుచ్చి వెం |
ట నెకంటూనిన తోంటి వేల్పుఁ బెనుదంటల్ మంటలన్ గ్రక్కఁగాఁ |
డను దానన్ దెఱగంట్ల మే లెలమి నింటన్ దేల్పఁగాఁ జేయు పా |
టను బంటింపని తోంటివింటిఁ బిడికింటన్ దాల్చు పెన్వేలుపా॥ 310

—:0:—

క॥ మీనై తాఁ బేలై యే | డైనెరసరిమై మెఱకరిమై పాఱుండై | రానె
లమై గొల్లండై | మ్రాను నెలవరియుఘువముంఘు రౌతగు వేల్పా॥ 311

—:0:—

శుద్ధనిరోష్ఠ్యసీసము॥ చన్నీయ దరిఁ జేరసాగిన రాకాసి చేడియఁ జెండిన
చిట్టికంద | అఱచేతఁ గడఁగి గట్టలఁ తిగఁ దాల్చి నెచ్చెలి కాంద్ర నేది
న చేగకాఁడ | యేడ్తెఱఁగా డెల్ల నేర్చె రా నెరగలి నెడయ నడంచిన
యెకసక్కెటీఁడ | అని కేగఁ గడఁగ నియలకట్టి నెకొఱ డికంగి సకని చిన
కఱతలాఁడ॥ కెరలి యెదిరిన తాటకి తెకిలియ గలానిఁ | గాఁడనే
యంగఁ దేర్చిగికైన రాజిఁ | దాల్చియంతన క్రీడి సంతనఁ దలంచి | తి
రిగిన కడింది చెట్టల దిట్టజెట్టి॥ 312

గద్య॥ ఇది శ్రీనీలకంఠేశ్వరాభిధ పరమేశ్వరవరప్రసాదసంభూతసకల కలాకుశలకులాలకుల పారావారకళానిధి మండలమండనాయమానోర్వీమండలాఖండసత్కీర్తి విభవమండితగుండయ శ్రేష్ఠినామార్యకులసంజాత శ్రీమద్వైష్ణవసిద్ధాంతోద్ధారకాద్దంకి తిరుమల తాతాచార్యవర్యశిష్యప్రశిష్యవట్టివేళ్లగోత్రోద్భవ అయ్యనకోటతిరుమల శ్రేష్ఠితనూభవ ఆంగ్లేయ భైషజ్యకర్మచాతురీధౌరేయ సరస కవితానికాయ విద్వజ్జన విధేయ పార్థసారథి శ్రేష్ఠి నామధేయప్రణీతంబైన శుద్ధాంధ్రనిర్వచనకావ్యంబును సత్యవిజయనామాంకితంబును నగు హరిశ్చంద్రోపాఖ్యానంబునందు సర్వంబును పంచమాశ్వాసము సంపూర్ణము.